తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha



PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-1-2019 బుధవారం సంపుటి : 24 సంచిక : 341 పేజీలు :16 వెల : 6.50

అగ్రవర్ణ పేదల కోటా బిల్లుకు లోక్‌సభ
ఆమోదం



124వ రాజ్యాంగ సవరణకు సభ ఓకే



నాలుగున్నర గంటలు పైగా సాగిన చర్చ

ఈ బిల్లుకు రాష్ట్రాల ఆమోదం అవసరం లేదు: జైట్లీ

ముందుగా ఎందుకు నోటీస్ ఇవ్వలేదని ప్రతిపక్షాల ఆగ్రహం

లోక్‌సభ ఎన్నికల రాజకీయమే రిజర్వేషన్‌కోటా బిల్లు: కాంగ్రెస్


న్యూఢిల్లీ, జనవరి 8: ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేబినెట్ ఆమోదించిన బిల్లుపై మంగళవారం లోక్‌సభలో సుదీర్ఘచర్చ జరిగిన తర్వాత బిల్లు ఆమోదం లభించింది. అధికారమిత్ర పక్షాలకు చెందినమెజార్టీ సభ్యులు రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపారు.మొత్తం 323 మంది సభ్యులు బిల్లుకు ఆమోదం తెలిపారు. కేవలం నలుగురు మాత్రమే బిల్లును వ్యతిరేకించారు. మొత్తం 326 మందిసభ్యుల్లో మెజార్టీసభ్యులు ఆమోదించడంతో ఈ బిల్లు ఇక బుధవారం రాజ్యసభలో చర్చకు రానున్నది. ఈ బిల్లు అమలు కోసం ముందు 124 రాజ్యాంగసవరణ బిల్లునులోక్‌సభలో ≫2



అనుకూలం **323**
వ్యతిరేకం **003**

రాష్ట్రంలో రిజర్వేషన్ల పెంపు అంశాన్ని బిల్లులో పెట్టాలి
ఎంపీలకు సిఎం కెసిఆర్ ఆదేశం 2లో

సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం
అనుమతి



కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి కెసిఆర్

2.72 లక్షల హెక్టార్లకు సాగునీరు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి8: సీతారామ ప్రాజెక్టు పర్యావరణ అనుమతులపై టిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దౌత్యం ఫలించింది. సీతారామ ప్రాజెక్టుకు తుది పర్యావరణ అనుమతిని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ మంగళవారంనాడు మంజూరు చేసింది. ఈ మేరకు మంత్రిత్వ శాఖ డైరెక్టర్ ఎస్.కర్కొట్ల నుంచి ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ వి.సుధా కర్‌కు లేఖ అందింది. గత సంవత్సరం నవంబర్ 27న జరిగిన ఈఏసి సమావేశంలో సీతరామ ప్రాజెక్టుకు తుది పర్యావరణ అనుమతిని మంజూరు చేయాలని సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే.వారి సిఫారసు మేరకు పర్యావరణ మంత్రిత్వ శాఖ తుది అనుమతిని జారీ చేసింది. దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నుంచి గోదావరి నీటిని తరలించి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో 1,33,085 హెక్టార్ల కొత్త ఆయకట్టుకు,1,39,836 హెక్టార్ల స్థిరీకరణకు ≫2

సాయికృష్ణ కుటుంబానికి కెసిఆర్ భరోసా
అమెరికా వెళ్లే ఖర్చులు భరిస్తాం 15లో



భారత్‌లోనే ఐపిఎల్
మార్చి 23న ప్రారంభం
త్వరలోనే షెడ్యూల్ విడుదల... ఆటలో



సిబిఐ డెరెక్టర్‌గా మళ్లీ అలోక్ 3లో



మంగళవారం హైదరాబాద్‌లో ఆందోళన చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

సమ్మె పాక్షికం
యధావిధిగా బస్సులు, ఆటోలు

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మె తెలంగాణలో పాక్షికంగా జరిగింది. రాష్ట్రంలో సమ్మె ప్రభావం పెద్దగా కనిపించలేదు. ప్రజా జీవనానికి ≫2

'క్యూనెట్' ఆటకట్టు!



నిందితుల వివరాలు మీడియాకు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

58 మంది అరెస్టు
రూ.2.7 కోట్ల నగదు జప్తు

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: మల్టీ లెవల్ మార్కెటింగ్ మోసగాళ్లు, వైట్ కాలర్ నేరగాళ్లను వరుసగా అరెస్టు చేస్తూ వారికి సంబంధించి వందల కోట్ల రూపాయల ఆస్తులను జప్తు చేస్తూ హడలెత్తిస్తున్న సైబరాబాద్ పోలీసులు మరో అంతర్జాతీయ మోసగాళ్ల ముఠాను కటకటాల్లోనెట్టారు. క్యూ నెట్ సంస్థ పేరిట కొనసాగుతున్న ఈ గోల్‌మాల్ వ్యవహారం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో లక్షలాది మంది నిండా మునిగారని, వేల కోట్ల రూపాయలను పోగొట్టుకున్నారని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు తేల్చారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన 58 మంది నేరగాళ్లను అరెస్టు చేయడంతో పాటు వీరి బ్యాంకు ఖాతాల్లో వున్న రెండు కోట్ల 70 లక్షల రూపాయలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ≫2



మణుగూరులో గాంధీ బొమ్మ సెంటర్‌లో ఉద్రిక్తత దృశ్యం

ముదిరిన మద్యం గొడవలు
మణుగూరులో రెండిళ్లు ధ్వంసం

దాడిలో వ్యక్తి మృతి

మణుగూరు, జనవరి 8, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో భారీగా పెరిగిన మద్యం అమ్మకాల్లో మణుగూరు అగ్రస్థానంలో నిలవబోతుంది. మండల వ్యాప్తంగా విచ్చల విడిగా పెరిగిన మద్యం వ్యాపారం పలు దాడులకు కారణమవుతుంది. మద్యం ≫2



మంగళవారం తిరువనంతపురం రైల్వేస్టేషన్లో రైలురోకో చేస్తున్న ఆందోళనకారులు

సమ్మె పాక్షికం

>> ఎటువంటి అంత రాయం కలుగలేదు. వేతనాల పెంపు, సమాన పనికి సమాన వేతనం వంటి 12 డిమాండ్లతో దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన రెండు రోజుల సమ్మె పిలుపు మేరకు తొలిరోజు మంగళవారం రాష్ట్రంలో మిశ్రమ స్పందన లభించింది. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ బస్సులు, ఆటోలు యథావిధిగా నడిచాయి. మహాత్మా గాంధీ బస్ స్టాండ్ నుంచి వివిధ జిల్లాలకు వెళ్లే బస్సులన్నీ తిరిగాయి. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం సింగరేణిలో సమ్మె ప్రభావం ఏమాత్రం లేదు. యధావిధిగా కార్మికులు విధులకు హాజరయ్యారు. ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ముందు ఎంప్లాయిస్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు.

బిల్లుకు లోక్‌సభ ఆమోదం

>> దర్శకు ప్రవేశపెట్టారు. అంతకుముందు లోక్‌సభ శీతాకాల సమావేశాల్లో డీఎన్‌ఏ టెక్నాలజీ బిల్లు, పౌరసత్వ బిల్లులను ఆమోదించింది. చివరిగా ప్రవేశపెట్టిన పదిశాతం అగ్రవర్ణాల రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభ సభ్యులు బిల్లును ప్రతిపాదించిన సమయం పైనే ఎక్కువ విమర్శించాయి. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ మాట్లాడుతూ కులపరమైన రిజర్వేషన్లకే 50శాతం సుప్రీంకోర్టు పరిమితి ఉందని, ఈ బిల్లుకు రాష్ట్రాల ఆమోదం కూడా అవస రం లేదని లోక్‌సభలో వివరణ ఇచ్చారు.రిజర్వేషన్ల పరిమితిని 50శాతం దాటలేదని, ఎస్సీ పరిమితి ఉందని అన్నారు. కులపరమైన రిజర్వేషన్లు కాదని, అగ్రవర్ణాల్లో నిరుపేదలకు కల్పించే రిజర్వేషన్ అని అన్నారు. ఈ పరిమితి కేవలం ఎస్సీ ఎస్టీలకు సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు మాత్రమేనని అన్నారు. సబ్‌కాసాత్ సబ్‌కా వికాస్ నినాదాన్ని ఈ బిల్లు నిజంచేస్తోందని, సమానత్వం ప్రాతిపదికన సామాజిక అభ్యున్నతికే ఈ బిల్లును ప్రవేశపెట్టామని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వాదించారు. అన్నిపార్టీలు ఈ బిల్లుకు మద్దతు తెలపాలని ఆయన పదేపదే కోరారు. 1991లో ఆనాటి ప్రధాని సైతం ఈ బిల్లును ప్రవేశపెట్టారని అయితే కోర్టుపరిధిలో వీగిపోయిందన్న అంశాన్ని గుర్తుచేశారు. ప్రస్తుత బిల్లుకు రాష్ట్రాల ఆమోదం కూడా చాల్సిన అవసరం లేదని, అదిరాజ్యాంగ పీఠికలోనే ఉం దని జైట్లీ వివరించారు. పదిశాతం రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టిన తర్వాత లోక్‌సభలో కాంగ్రెస్,ఎస్పీ ఇతర పార్టీలు వివిధ అంశాలపై చర్చించాలని పట్టుబడుతూ నిరసన తెలిపాయి. ట్రిపుల్‌తలాఖ్‌పై చేపట్టిన రెండురోజులఅనుమ కూడా చర్చించాలని పట్టుబట్టాయి. పదిశాతం రిజర్వేషన్ల బిల్లు పై జరిగిన చర్చలకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీకూడా వచ్చారు. ఈ బిల్లుప్రవేశపెట్టేముందు ఎందుకు నోటీస్ ఇవ్వ లేదని ఎంపి శశిథరూర్ పేర్కొన్నారు. ఏబిల్లును ఏసమయంలో అయినా లోక్‌సభకు ప్రవేశపెట్టవచ్చా అని ప్రశ్నించారు. మజ్లిస్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ కోటా బిల్లు మోసమని, రాజ్యాంగంలో ఎక్కడా లేదని వాదించారు. ఈబిల్లును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. అంబేద్కర్ను అవమా నించడమేనని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మజ్లిస్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌పికి చెందిన ఎన్‌కె ప్రేమచంద్రన్ మాట్లాడుతూ ఇదొక చరిత్రాత్మక బిల్లు అని ప్రభుత్వ ఈసమయంలో తీసుకురావడంమంచిది కాదని, ఇది కేవలం ఎన్నికల రాజకీయంగా కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం నిరుద్యోగం వృద్ధిపై కృషిచేస్తోందని, చట్టరూపంలో వచ్చినపుడే వాస్తవ ఉపాధికల్పన తెలుస్తుందని అన్నారు. ఈ బిల్లును ప్రవేశపెట్టడం వల్ల ఉద్రిక్తలు పెరుగుతాయని అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలను ప్రభావితంచేసేందుకే ఈ బిల్లుప్రవేశపె ట్టారని ఐటి మహ్మద్ బషీర్ అనే సభ్యుడురోపించారు. బిజెపికి చెందిన నందకుమార్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఒక నిర్దిష్టమైన కులంలో పుట్టడమే వారుచేసిన తప్పా అని ఆయన ప్రశ్నించారు. అన్ని మతాలు,కులాల్లోని నిరుద్యోగులకు ప్రాధా న్యతనివ్వాలని ఇందుకే బిజెపి ఈ బిల్లును తెచ్చిందని వెల్ల డించారు. లోక్‌సభ సమావేశాలచివరిరోజునే ఎందుకు ఈ బిల్లును తెచ్చారని, అంతకుముందు ఎందుకు గుర్తుకురాలేదని కాంగ్రెస్ సభ్యుడు దీపేందర్‌సింగ్ హూడా ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణులైనవారికి ప్రాధాన్యతనివ్వాలని, అలాగే మిగిలినవారికిప్రైవేటుస్కూళ్లలో చదివినవారికి ఇవ్వాలని ఉపేంద్రకుష్వాహాసూచించారు. పదిశాతం రిజర్వేషన్ వెనుక లాజిక్ వివరించాలని, 15శాతం, 8శాతం, ఐదుశాతం, లేదా ఐదుశాతం ఎందుకు విధించలేదని అన్నారు. ఆప్‌పార్టీ భగవత్‌మాన్ మాట్లాడుతూ ఇదొక రాజకీయ స్టంట్ అని పేర్కొన్నారు. ఇదొక ఎన్నికల తాయిలం అని ఆయన అన్నారు. బిజెపికి చెందిన నిషికాంత్ దూబే మాట్లాడుతూ తాను ఆర్థికంగా వెనుకబడిన రంగంనుంచే వచ్చానని, ఈబిల్లు ఆమోదంపొంది తమకు రిజర్వేషన్లు వస్తే ఇదే తమకు నిజమైన దీవాలి, హోలి అని పేర్కొన్నారు. ఆర్‌జెడికి చెందిన జైప్రకాష్ నారాయణ్ యాదవ్‌మాట్లాడుతూ రాజకీయ ద్రోహమని పేర్కొన్నారు. ఎస్‌సి ఎస్టీ రిజర్వేషన్లను 85శాతానికి పెంచాలని, పదివాతం ఆర్థికంగా వెనుక్బడినతరగతులకు అప్పుడు ఇవ్వాలని డిమాండ్‌చేసారు. ఎన్‌సిపికి చెందిన సుప్రియా సూలే మాటాలడుతూ ఎలాంటి రాజకీయ నిర్ణయం లేదని, ఎలాంట ఇసర్వేలు కూడా లూపేకుం డానే ఈబిల్లును తెచ్చారని పేర్కొన్నారు. ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదించాలని సిపిఎం ఎంపి జితేంద్రచౌ దరి డిమాండ్‌చేసారు. కులాల్లో ఎలాంటి మార్పు ఉండదని, ఆర్థికహోదాయే కీలకమని బిజెడికి చెందిన మెహతాబ్ పేర్కొ న్నారు. సమాచారాన్ని పదేళ్లపాటు సేకరించాల్సి ఉండాల్సిం దని, ఈ బిల్లులో అదేమీ లేదని వెల్లడించారు. ప్రైవేటురంగంలో కూడా రిజర్వేషన్లు బిల్లును అమలుకు తేవాలని లోక్‌జనశక్తిపార్టీ అధినేత రామ్‌విలాస్ పాశ్వాన్‌పేర్కొన్నారు. ఈ బిల్లు యువతను తప్పుదారిపట్టిస్తుందని, అపోహలు కల్పిస్తున్నదని బెంగాల్‌కు చెందిన సుదీప్ బంధోపాధ్యాయ్ పేర్కొన్నారు.



మంగళవారం హైదరాబాద్‌లో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావును మర్యాదపూర్వకంగా కలిసిన 'వార్త' సిఎండి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ్ సంఘీ

రాష్ట్రంలో రిజర్వేషన్ల పెంపు అంశాన్ని బిల్లులో పెట్టాలి

పార్లమెంట్‌లో పట్టుపట్టాలని ఎంపీలకు కెసిఆర్ ఆదేశం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి8: ఈబీసీలకు పదిశాతం రిజర్వేషన్ కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టే బిల్లులో సవరణలు కోరాలని టిఆర్ఎస్ ఎంపీలను టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలో వెనుకబడిన వారికి 12శాతం రిజరే ్వషన్లు ఎస్టీలకు 10శాతం రిజరే ్వషన్లు కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఈ తీర్మానాన్ని పార్లమెంట్‌లో పెటా ్టల్సి ఉంది. ఇప్పుడు కేంద్రం రిజర్వేషన్ల పెంపు అంశాన్ని చేపట్టినందున, ఈ బిల్లులో తెలంగాణలో రిజర్వేషన్ల పెంపు అంశాన్ని కూడా చేర్చాలని కోరాలని సిఎం ఆదేశించారు. బిల్లులో సవరణ తెచ్చి,తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌ను నెరవేర్చాలని పట్టుబట్టాలని సిఎం వారికి చెప్పారు.

క్యూనెట్ ఆటకట్టు!

>> సైబరాబాద్ కొత్వాల్ విశ్వనాథ్ చెన్నప్ప సజ్జనార్ మంగళవారం మీడియాకు వెల్లడిం చారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న విహాన్ డైరక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ కొన్నేళ్లుగా దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు చెందిన యువతను మల్టీ లెవల్ మార్కెటింగ్ మోసాల వృత్తిలో దింపుతూ వారిని నిండా ముంచసాగింది. ఉన్నతవిద్యను చదివిన యువ తకు వ్యాపారం, బహుళజాతి సంస్థల ఉత్పత్తుల ద్వారా అధిక లాభాలు వస్తాయని నమ్మబ లుకుతూ వారి నుంచి లక్ష రూపాయల నుంచి పది లక్షల రూపాయల వరకు డిపాజిట్లుగా కట్టించుకోవడం ద్వారా ఈ సంస్థ మోసాలకు తెరలేపుతుంది. హాంగ్ కాంగ్ నుంచి అడ్డగోలు వ్యాపారం నిర్వహిస్తూ అంతర్జాతీయ గోల్‌మాల్ కంపెనీగా పేరుగాంచిన గోల్డ్ క్వెస్ట్, ఊరఫ్ క్వెస్ట్ నెట్ సంస్థ ఇండియాలో పేరు మార్చుకుని విహాన్ డైరక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను ఏర్పాటు చేసుకుని మోసాలు చేయసాగింది. ఈ కంపెనీలన్నింటికి మా తృ సంస థ హాంగ్‌కాంగ్‌కు చెందిన క్యూ 1 అలియాస్ క్యూ నెట్ అనే కంపెనీ కావడం గమనార్హం. 1988లో విజయ్ ఈశ్వరన్, జోసెఫ్ బిస్‌మార్క్ అనే వ్యక్తులు ఈ కంపెనీని స్థాపించారు. ప్రపంచ వ్యాప్తంగా అమాయకులను మోసం చేయడమేలక్ష్యంగా ఈ కంపెనీ ఏర్పాటయ్యింది. ట్రెవర్ కునా అనే బడా మోసగాడు 2008లో ఈ సంస్థలో చేరాక కంపెనీ గోల్‌మాల్ కలాపాలు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు విస్తరించాయి. 2008 నుంచి కునా ఈ కంపె నికి సిఇఒగా వ్యవహరించసాగాడు. ఈ కంపెనీలో భారత్ తరపున అంతర్జాతీయ బిలియర్డ్స్, స్నూకర్ ఆటగాడు మైఖేల్ ఫెరీరాతో పాటు మరో ప్రముఖ వ్యాపారవేత్త మాల్కం దేశాయిలు భాగస్వాములుగా వున్నారు. ఇందులో ఫెరీరా పలుమార్లు బిలియర్డ్స్ ప్రపంచ ఛాంపియ న్‌షిప్ గెలుపొందడం విశేషం. ఫెరీరా, దేశాయిలు ఈ గోల్‌మాల్ కంపెనీలో షేర్ హోల్డర్లుగా కూడా వ్యవహరించసాగారు. వీరి ద్దరి చేరికతో మరింత బలపడ్డ క్యూ నెల్ కంపెనీ లావాదేవీలు భారత్‌తో పాటు టర్కీ, ఫిలిఫైన్స్, కాంబోడియా, నేపాల్, ఇండో నేషియా, సౌదీ అరేబియా, రష్యాతోపాటు పలుఆఫ్రికన్ దేశాల్లో కూడా మోసకారి వ్యాపారాలు నిర్వ హించసాగింది. కాగా ఫెరీరా, దేశాయిలపై హైదరాబాద్ సిసిఎస్‌లో కూడా కేసులున్నాయి. కాగా భారత్‌లో తాజాగా క్యూ నెట్ కంపెనీ విహాన్ డైరక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట కొత్తగా మరో సంస్థను ప్రారంభించి ఇక్కడ లావా దేవీలను చూసేందుకు పొక్కెల దిలీప్‌రాజ్, మహమ్మద్ ఇంతియాజ్ అనే వ్యక్తులను డైరక్ట ర్లుగా నియమించింది. విహాన్ సంస్థ తర పున డైరక్టర్లుగా నియమితులైన వీరిద్దరు ఉన్నత విద్యను చదివి, మంచి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులను ఒక పథకం ప్రకారం బుట్టలో వేసుకోసాగారు. క్యూ నెట్ కంపెనీ అంతర్జాతీయస్థాయిలో వున్న బడా కం పెనీ అని, ఇందులో సభ్యులుగా చేరితో మంచి భవిష్యత్తు వుంటుందని, దండిగా వేతనాలు వుంటాయని నిరుద్యోగులను నమ్మబలికే వారు. సంస్థ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా గిరాకీ వుంటుందని, వీటిని అమ్మి దండిగా లాభాలు సంపాదించవచ్చని నమ్మిస్తారు. సభ్యుడుగా చేరే వారి నుంచి లక్ష రూపాయల నుంచి పది లక్షల రూపాయల వరకు డిఫాజిట్లుగా స్వీకరిస్తారు. అనంతరం వీరు తలా ముగ్గురి నుంచి ఐదుగురిని కొత్త సభ్యులు గా చేర్పించాల్సి వుంటుంది. వారు కూడా క్యూ నెట్ కంపెనికి లక్ష రూపాయల నుంచి పది లక్షల రూపాయల వరకు డిఫాజిట్ చెల్లించాల్సి వుంటుంది. ఇలా లక్షలాది రూపాయలను డిఫాజిట్లుగా చెల్లించిన వారు ఆ తరువాత ఆశించినంతగా లాభాలు రాకపోవడంతో తమ డబ్బులు వెనక్కు ఇవ్వాలని కోరితే కంపెనీ నిర్వాహకులు ససేమిరా అనే వారు. దీంతో బాధతులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించసాగారు. ఇలా క్యూ నెట్ కంపెనీలపై సైబరాబాద్‌లో14 కేసులు నమోదు అయ్యాయి. దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వందలాది కేసులు ఇలాంటివి వున్నాయి. సైబరాబాద్‌లోని కేసులను పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన 58 మందిని అరెస్టు చేశారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన వారు 51 మంది, బెంగళూరుకు చెందిన వారు ఐదుగురు, ఢిల్లీ, ఎపికి చెందిన ఒక్కొక్కరు వున్నారు. అరెస్టయిన వారిలో ఎపికి చెందిన వారు ఐదుగురు, తెలంగాణకు చెందిన వారు 42 మంది, కర్నాటకకు చెందిన వారు ఐదుగురు, గుజరాత్, ఒడిషా, ఢిల్లీకి చెందిన వారు ముగ్గురు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారు ఐదుగురు వున్నారు. ఇదిలావుండగా వైట్ కాలర్ నేరగాళ్లు, మల్టీ లెవల్ మార్కెటింగ్ మోసగాళ్ల భరతం పడతామని, వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సైబరాబాద్ కమిష నర్ సజ్జనార్ వెల్లడించారు.

ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

>> సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా జరుగుతుంది. ఈ ప్రాజెక్టు వల్ల మొత్తం 2,72, 921 హెక్టార్ల భూమికి సాగు నీరు అందుతుంది. పై మూడు జిల్లాల్లో దాదాపు 180 గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు నీరు అందించడంతో పాటు దారి పొడుగునా చిన్న నీటి చెరువులను నింపడం, పూర్తి అయిన ప్రాజెక్టులకు నీటి సరఫరా చేయడం జరు గుతుంది. ప్రాజెక్టుకు తుది పర్యావరణ అనుమతి పొందడానికి గత సంవత్సరం ఆగస్టులో 3జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ కూడా జరిగింది. ప్రాజెక్టులో భాగంగా దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ఒక హెడ్ రెగ్యులేటర్‌ని,372 కిలోమీటర్ల కాలువ తవ్వకం, 4 పంప్‌హౌస్‌ల నిర్మాణం,డెలివరీసిస్టర్న్ నిర్మాణం, 9కిలోమీటర్ల పైప్‌లైన్,వాగులపై క్రాస్‌డ్రైనేజ్ స్ట్రక్చ ర్,టన్నెల్లు,కాలువలపై క్రాస్ రెగ్యులేటర్‌లు నిర్మాణం జరుగుతుంది. ప్రాజెక్టు నిర్మాణానికి మొత్తం అంచనా వ్యయం రూ.13,384 కోట్ల 80లక్షలు, ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది.

వార్తాఫలం

మేషం: స్థానమార్పులు గృహమార్పులు తప్పవు. వ్యతిరేకతలు పెరుగును. బంధువుల రాక జరుగును.

వృషభం: నూతన వస్తుప్రాప్తి. సంఘంలో కలయిక. పరువు, మర్యాదతో సంచారం చేస్తారు.

మిథునం: గృహంలో శుభకార్యాలు సిద్ధిస్తాయి. శని పూజలు చేస్తే త్వరగా పూర్తియగును.

కర్కాటకం: ఇరు వర్గాల సమీక్షలు చేస్తారు. వ్యవహారాలు పరిష్కరిస్తారు. సామాన్య లాభం.

సింహం: కొద్ది చికాకులున్ననూ ధనాదాయం బాగుంటుంది. అనుకున్న పనులు పూర్తియగును.

కన్య: ఇరు వర్గాల సమీక్షలు చేస్తారు. వ్యవహారములు పరిష్కరిస్తారు. సామాన్య లాభం.

తుల: ఉద్యోగ వ్యాపారాదులలో సత్సంకల్పంతో ముందడుగు. పనులు చురుగ్గా సాగును.

వృశ్చికః ఇరు వర్గాల సమీక్షలు చేస్తారు. వ్యవహారములు పరిష్కరిస్తారు. సామాన్య లాభం.

ధనస్సు: ఉద్యోగ వ్యాపారాలలో సత్సంకల్పంతో ముందడుగు వేస్తారు. పనులు చురుగ్గా సాగును.

మకరం: ఇరు వర్గాల సమీక్షలు చేస్తారు. వ్యవహారములు పరిష్కరిస్తారు. సామాన్య లాభం.

కుంభం: ఉద్యోగ వ్యాపారాలలో సత్సంకల్పముతో ముందడుగు. పనులు చురుగ్గా సాగును.

మీనం: మీ ఆలోచనలు కార్యరూపం దాల్చి కార్యసిద్ధిని ప్రసాదిస్తాయి. సామాన్య ధనప్రాప్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

వారం - వర్జ్యం

9-1-2019 బుధవారం
శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం, మార్గశిరమాసం, శుక్లపక్షం, కార్తి-పూర్వాషాఢ
శు తదియ మ.2.38
ధనిష్ఠ రా. 2.50
వర్జ్యం లేదు
రా. మ. 12.00-1.30
యమ ఉ. 7.30-9.00



మణుగూరులో గాంధీ బొమ్మ సెంటర్‌లో ఉద్రిక్తత దృశ్యం

ముదిరిన మద్యం గొడవలు

>> దుకాణాలు హత్యా కూడళ్లుగా మారుతున్నాయి. సోమవారం రాత్రి మణుగూరు పట్టణంలోని మైత్రి మద్యం దుకాణంలో ఇద్దరు యువకులు అతిగా మద్యం సేవించి తీవ్ర ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో అదుపుతప్పిన ఆవేశంతో మద్యం మత్తులో ఓ యువకుడు తన సమీప బంధువుపైనే మద్యం సీసాతో జరిపిన దాడిలో మెడపై తీవ్ర గాయమై అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చేరాడు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు బంధువులు పేర్కొన్నారు. ఈ ఘటన రాత్రి వేళ 9 గంటల ప్రాంతంలో జరగ్గా అర్ధరాత్రి ఒ ంటిగంట ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో రెండు బెల్టుషాపుల మధ్య కొంత కాలంగా నివురుగప్పిన నిప్పులా కొనసాగిన ఘర్షణ ఓ యువకుడి ప్రాణాన్ని నిలువునా బలి చేసింది. తొలి ఘటనలో సుందరయ్యనగర్ ప్రాంతానికి చెందిన ఆవుల బ్రహ్మయ్య తన సమీప బంధువు జక్కుల రఘు చేతిలో దాడికి గురై అపస్మారక స్థితికి చేరుకుని హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. కాగా ఇదే రోజు జరిగిన మరో ఘటన ఏకంగా యువకుడి ప్రాణాన్ని బలిగొంది. మున్సిపాలిటి పరిధిలోని గాంధీబొమ్మ సెంటర్‌కు చెందిన చల్ల ప్రతాప్ అనే యువకుడు తన ఇంటి ఎదురుగా నివాసం ఉంటున్న గడ్డం వినయ్ చేతిలో దాడికి గురై వైద్యం కోసం ఖమ్మం తరలించిన తరువాత మృతి చెందాడు. ప్రతాప్ మృతి చెందినట్లు వార్తను తెలుసుకున్న అతడి బంధువులు వినయ్ కుటుంభీకులు నిర్వహిస్తున్న బెల్టుషాపును ధ్వంసం చేసి దుకాణంలోని వస్తువులకు నిప్పు పెట్టారు. వినయ్ నివాసం ఉంటున్న ఇంటిపై కూడా సుమారు 50 మంది దాడికి పాల్పడి ఇంట్లోని వస్తువులన్నింటిని ధ్వంసం చేసి రోడ్డుపైకి విసిరారు. పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారి పోలీసులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వినయ్ కుటుంబ సభ్యులపై దాడి చేసేందుకు ప్రతాప్ కుటుంబ సభ్యులు, బంధువులు ప్రయత్నిస్తున్నారని విషయం తెలుసుకున్న మణుగూరు డిఎస్పి సాయిబాబా, అశ్వాపురం, మణుగూరు, ఏడూళ్లబయ్యాం సిఐలతోపాటు ప్రత్యేక సిబ్బందితో గాంధిబొమ్మ సెంటర్‌కు చేరుకుని విధ్వంసకారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అక్కడకు చేరుకున్న పోలీసు వాహనాలపై కూడా ఆందోళనకారులు దాడికి పాల్పడటంతో ఏడూళ్లబయ్యారం పోలీసు స్టేషన్ వాహనం అద్దాలు బద్దలయ్యాయి. పరిస్థితి అదుపు తప్పే స్థితికి చేరుకోవడంతో స్వల్ప లాఠీచార్జి కూడా జరిగింది. బెల్టుషాపు నిప్పుపెట్టడంతో సంఘటన స్థలానికి చేరుకున్న అగ్ని మాపక శకటంతో మంటలు ఆర్పారు. ఆవేశంగా ఉన్న పలువురు యువకులను అదుపులోకి తీసుకుని విధ్వంసకర సంఘటనలు చోటుచేసుకుండా గాంధీబొమ్మ సెంటర్‌లో పికెటింగ్ నిర్వహించారు. పోలీసులు తమ కుటుంబ సభ్యుడి మృతికి కారణమైన వ్యక్తిని, అతడి కుటుంబ సభ్యులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని మృతుడి బంధువులు పూల మార్కెట్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. పరిస్థితి అదుపుతప్పుతుందని భావించిన మణుగూరు పోలీసులు విషయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓఎస్డీ ఉదయ్‌కుమార్‌రెడ్డికి విషయం తెలియజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఆయన స్వయంగా దాడి జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. ప్రతాప్ మృతికి కారకులైన వ్యక్తిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆయన విలేకరులకు తెలిపారు. తొలి ఘటనగా ప్రతాప్‌పై గడ్డం వినయ్ దాడికి పాల్పడ్డట్లు నమోదు చేసిన కేసును హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. జరిగిన సంఘటనకు ఖచ్చితంగా నేరస్తుడు శిక్షింపబడతాడని, బాధిత కుటుంబీకులు ఆగ్రహంతో దాడులకు పాల్పడటం, ఆస్తుల విధ్వంసానికి ప్రయత్నించడం సరైన పద్ధతి కాదన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY : Draw No:187 DrawDate on:08/01/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 448183
2nd Prize Rs.7,000/- 33442
3rd Prize Rs.3,500/-
05735 06347 20864 33023 36880
41105 48282 55683 71381 89147
4th Prize Rs.200/-
0237 0281 3788 5021 5056 6360 8180
8517 8832 9405
5th Prize Rs.100/-
0707 0965 2217 3010 5036 6143 6604
7766 8757 9260
6th Prize Rs.50/-
0097 1082 2597 4946 6357 7537 9046
0268 1287 2598 5009 6368 7550 9092
0278 1360 2682 5205 6405 7717 9153
0305 1405 2982 5250 6467 7764 9322
0374 1446 3393 5435 6587 7897 9352
0477 1457 3558 5689 6668 7951 9419
0572 1737 3624 5808 6790 8178 9567
0610 1773 3673 6038 6811 8186 9583
0654 1786 3850 6129 6873 8200 9636
0727 1793 3882 6150 7071 8268 9889
0826 2121 4070 6209 7077 8478
0911 2233 4454 6221 7319 8598
1020 2361 4681 6276 7323 8629
1032 2438 4787 6286 7411 8835
1065 2578 4911 6356 7496 8837

KUIL SERIES
1st Prize Rs.50,000/- 129173
2nd Prize Rs.7,000/- 99376
3rd Prize Rs.3,500/-
07165 09675 21297 22419 28421
38175 41079 42316 63310 85964
4th Prize Rs.200/-
1483 2356 3196 4941 5024 7948 8153
8731 9275 9402
5th Prize Rs.100/-
0932 0934 2737 3593 3984 4968 6507
7149 8289 8374
6th Prize Rs.50/-
0074 1924 3459 5244 6595 8155 9200
0083 1976 3485 5301 6813 8225 9208
0178 2011 3577 5391 7007 8247 9314
0194 2041 3603 5403 7160 8283 9324
0325 2119 3803 5434 7226 8476 9340
0968 2296 3914 5485 7391 8559 9517
0995 2563 3915 5515 7435 8651 9820
1018 2758 4024 5608 7524 8662 9824
1090 2867 4107 5920 7533 8689 9832
1125 2875 4420 6074 7626 8704 9917
1261 2929 4487 6226 7695 8718
1305 3209 4603 6315 7804 8766
1736 3211 4742 6327 7959 8918
1831 3279 4835 6493 8026 9039
1886 3390 4872 6592 8083 9197

ROSA DEER SUPER TUESDAY : Draw No:187 DrawDate on:08/01/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 115951
2nd Prize Rs.7,000/- 31204
3rd Prize Rs.3,500/-
10621 11883 26993 27602 35102
38554 69077 72607 77600 93474
4th Prize Rs.200/-
1392 2550 2636 2804 2858 3635 5585
6378 7557 9539
5th Prize Rs.100/-
0222 1370 3365 3827 4129 5655 5820
6685 7012 7224
6th Prize Rs.50/-
0071 1431 3007 4374 5983 7171 9043
0111 1484 3234 4641 6069 7273 9079
0326 1548 3250 4794 6116 7373 9345
0495 1802 3386 4954 6207 7529 9548
0504 1885 3444 5065 6301 7715 9623
0595 1986 3452 5341 6442 7822 9656
0675 2096 3562 5390 6739 7851 9706
0691 2120 3611 5510 6760 8016 9708
0728 2137 3769 5754 6763 8154 9778
0733 2266 3825 5775 6925 8637 9953
1063 2535 3942 5843 6986 8702
1262 2753 4035 5863 7085 8714
1278 2795 4152 5869 7088 8760
1317 2842 4207 5908 7119 8843
1428 2870 4284 5940 7154 8891

DEER SERIES
1st Prize Rs.50,000/- 954533
2nd Prize Rs.7,000/- 37309
3rd Prize Rs.3,500/-
01962 17596 18023 35915 41407
44292 44707 66848 71961 90132
4th Prize Rs.200/-
1019 1282 2379 3120 4952 5122 5753
6375 6964 8280
5th Prize Rs.100/-
0016 0272 1493 5381 5385 5943 6842
6936 7052 8018
6th Prize Rs.50/-
0108 1582 2874 4401 6255 7516 9058
0224 1718 2880 4432 6359 7534 9142
0293 1724 3095 4636 6857 7612 9144
0399 2023 3138 4728 6963 7643 9428
0540 2163 3272 4795 6979 7663 9543
0568 2295 3366 5444 7001 7799 9737
0663 2298 3396 5466 7018 7809 9750
0693 2385 3443 5557 7021 7919 9758
0834 2389 3483 5571 7103 7999 9920
0858 2522 3527 5600 7109 8010 9987
1231 2638 3688 5654 7150 8199
1258 2659 3932 5714 7161 8690
1328 2680 3956 6174 7229 8814
1335 2710 4044 6204 7406 8817
1399 2800 4216 6212 7472 9034

THANGAM NALLANERAM CHANCE TUESDAY
Draw No:187 DrawDate on:08/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 294000
2nd Prize Rs.7,000/- 48106
3rd Prize Rs.3,500/-
00174 03020 20260 20799 36692
54491 70479 75644 78249 89709
4th Prize Rs.200/-
2246 4410 4451 4549 5096 5875 6163
6298 7238 9724
5th Prize Rs.100/-
0488 3025 3672 3967 4149 5269 5355
9468 9671 9885
6th Prize Rs.50/-
0195 1366 2896 4544 5887 7670 8803
0320 1368 2897 4590 6031 7740 8894
0405 1455 2949 4865 6272 7782 8923
0508 1529 2956 5000 6616 7796 8962
0555 1589 3145 5230 6688 7825 9098
0596 1789 3161 5455 6742 8042 9425
0750 1884 3405 5501 6845 8065 9608
0751 2258 3423 5537 6851 8112 9649
0810 2268 3739 5578 7022 8271 9857
0844 2366 3744 5647 7048 8434 9908
0850 2386 3877 5681 7095 8467
0960 2746 3954 5744 7125 8506
1126 2780 4098 5771 7201 8508
1160 2794 4145 5829 7300 8523
1363 2815 4222 5848 7506 8781

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 511362
2nd Prize Rs.7,000/- 36776
3rd Prize Rs.3,500/-
07493 10779 40433 41815 42472
43391 52311 53961 59028 90657
4th Prize Rs.200/-
0466 1461 1778 2229 3334 3821 4026
6623 7256 8577
5th Prize Rs.100/-
4154 4337 5179 6354 7290 8028 8237
8295 8885 9006
6th Prize Rs.50/-
0069 1966 3482 4888 5867 7682 9241
0317 1975 3518 4919 6015 7738 9248
0368 2115 3664 4970 6017 7886 9252
0430 2172 3684 5081 6070 8255 9427
0489 2390 3717 5095 6141 8325 9444
0557 2524 3868 5150 6415 8392 9581
0611 2593 3902 5237 6426 8491 9776
0875 2705 4053 5321 6532 8575 9825
0989 2713 4172 5378 6551 8675 9933
1180 2859 4226 5448 6645 8708 9935
1292 2941 4279 5488 7002 8816
1354 2985 4290 5530 7036 8936
1359 3139 4310 5594 7144 8960
1580 3176 4426 5622 7148 8993
1607 3360 4509 5759 7481 9015

KUMARAN VISHNU MOON TUESDAY
Draw No:187 DrawDate on:08/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 488591
2nd Prize Rs.7,000/- 41820
3rd Prize Rs.3,500/-
29646 30217 32551 46704 47414
47727 61157 76856 87906 99852
4th Prize Rs.200/-
0484 0502 0578 1867 2668 3646 7105
7459 8223 8382
5th Prize Rs.100/-
0690 2248 3937 4156 4939 5697 7157
7950 8561 8667
6th Prize Rs.50/-
0072 1768 3203 4846 6206 7586 8996
0144 1964 3224 4862 6297 7627 9087
0164 2064 3460 4988 6402 7674 9170
0440 2110 3465 5083 6448 7704 9205
0558 2127 3506 5103 6563 7913 9325
0672 2306 3530 5533 6700 7952 9519
0718 2388 3872 5570 6829 7988 9611
0848 2529 3941 5643 6955 8039 9639
1069 2541 4061 5657 6969 8132 9713
1198 2670 4304 5726 7038 8133 9771
1253 2822 4363 5871 7042 8472
1371 3014 4546 6077 7114 8681
1409 3077 4616 6124 7152 8711
1482 3177 4738 6139 7383 8853
1637 3181 4755 6172 7500 8906

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 489114
2nd Prize Rs.7,000/- 73975
3rd Prize Rs.3,500/-
04425 08081 15525 21482 24378
47688 69709 76013 85433 91620
4th Prize Rs.200/-
0716 1774 1960 4312 5339 7421 7812
8979 9110 9784
5th Prize Rs.100/-
0550 1236 1312 2094 4640 6469 7561
7690 8443 8451
6th Prize Rs.50/-
0022 0964 3001 4031 5202 6508 8486
0079 1021 3042 4194 5221 7029 8800
0161 1173 3275 4198 5253 7040 8841
0176 1229 3431 4247 5255 7220 8848
0183 1245 3492 4341 5329 7282 8966
0204 1356 3528 4356 5614 7390 9052
0207 1367 3570 4531 5636 7437 9198
0259 1630 3574 4537 5846 7473 9422
0316 1643 3650 4583 5872 7511 9435
0347 1676 3687 4622 5949 7514 9532
0416 1990 3703 4623 6093 7608
0553 2565 3726 4702 6252 7668
0567 2612 3752 4711 6261 7712
0673 2706 3971 4806 6351 7719
0763 2861 4017 5123 6503 7860


SWARNALAXMI CORAL TUESDAY
Draw No:187 DrawDate on:08/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 635670
2nd Prize Rs.7,000/- 82833
3rd Prize Rs.3,500/-
09657 11902 15239 18719 20920
29583 33494 75252 77869 82183
4th Prize Rs.200/-
0671 0924 0933 1628 5144
6468 7402 8693 9239 9915
5th Prize Rs.100/-
0401 0768 2791 2844 3581
4719 4816 6067 8462 9175
6th Prize Rs.50/-
0025 1264 1705 2049 2733 3725 4040 4830 5705 6118 6870 7939 8444 9103 9699
0089 1387 1738 2227 2818 3732 4051 4990 5761 6292 7030 8004 8473 9130 9828
0119 1404 1741 2237 3088 3746 4147 5111 5794 6567 7209 8061 8658 9183
0275 1478 1828 2328 3158 3837 4163 5550 5816 6622 7508 8103 8668 9221
0421 1661 1859 2399 3377 3950 4289 5560 5877 6749 7515 8220 8672 9348
0883 1683 2006 2617 3424 4007 4346 5639 6021 6804 7593 8390 8888 9535
0963 1687 2013 2677 3631 4034 4575 5687 6033 6825 7610 8402 8916 9601

జెపి రిపోర్టు కేంద్రానికి చెంపపెట్టు

- ఎపికి కేంద్రం చేస్తున్న అన్యాయం బట్టబయలు
- ప్రధాని నరేంద్ర మోడీవన్నీ అబద్ధాలే
- వారెప్పుడైనా అసెంబ్లీకి వస్తేకదా నిజాలు తెలిసేది!
- ప్రతిపక్ష నేతలపై కుటుంబరావు ఫైర్

అమరావతి, జనవరి 8, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ఎపి పునర్వ్యవస్థీకరణ చట్టం సంబంధిత హామీలు అమలుపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలోని అంశాలు నిజమేనని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విడుదల చేసిన నివేదికతో రుజువైందని, ఇది కేంద్రానికి చెంప పెట్టువంటిదని రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సి.కుటుంబరావు అన్నారు. ఏపికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయం బట్టబయలైందన్నారు. ఏడు వెనుకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన రూ.750కోట్లు తక్షణమే చెల్లించాలని ప్రధానమంత్రి మోదీ అధ్యక్షునిగా ఉన్న నీతిఅయోగ్ స్పష్టంచేసిందన్నారు. ఏపికి అన్ని చెల్లించేశామంటూ చెబుతున్న ప్రధానమంత్రి మోదీ నీతి ఆయోగ్ సభ్యులను డిస్మిస్ చేస్తారా అని ప్రశ్నించారు. సచివాలయంలో మంగళవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ ప్రధాన కార్యదర్శిగా ఏర్పాటైన ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ సంస్థ విడుదల చేసిన నివేదిక పునర్విభజన చట్టం ప్రకారం ఏపికి రూ.85వేల కోట్ల వరకు చెల్లించాల్సి ఉందని తెలిపిందన్నారు. గతనెల 23వ తేదిన విడుదల చేసిన శ్వేతపత్రంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి ఏపికి రూ.90వేల కోట్లు రావాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందన్నారు. కేంద్రం నుంచి ఏపికి రావాల్సిన నిధులపై జయప్రకాశ్ నారాయణ నేతృత్వంలోని ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం చిన్న చిన్న అంశాలు మినహా ఒకేటా ఉన్నాయన్నారు. ఈ రెండింటిలో లెక్కలతో ఏపికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయం బట్టబయలైందన్నారు.



ప్లానింగ్‌బోర్డు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుటుంబరావు

జెపి రిపోర్టును కూడా తప్పుబడతారా?

2015-20ల మధ్య ఎపి రెవెన్యూ లోటు రూ.22,113 కోట్లని అదే సమయంలో తెలంగాణా రూ.117000 కోట్ల మిగులు రెవెన్యూ కలిగి ఉంటుందని 14వ ఆర్థిక సంఘం చెప్పిందని రాష్ట్ర విభజనకు ఇదేనా హేతుబద్ధత అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు ప్రశ్నించారు. ఏపికి ప్రత్యేకహోదా, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు బుందేల్‌ఖండ్ తరహాలో ప్యాకేజీ ఇవ్వాలని 14వ ఆర్థిక సంఘం చెప్పిందన్నారు. జేపి నేతృత్వంలోని ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ సంస్థలో జస్టిస్ పర్వతరావు, కె.పద్మనాభయ్య, కాకి మాధవరావు, ప్రొఫెసర్ ఆర్ రాధాకృష్ణ, అజయ్‌కల్లం, ప్రొ.ఎస్.గలాబ్‌తోపాటు 13,14వ ఆర్థిక సంఘ సభ్యులుగా ఉన్నారన్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని వివరాలు అందజేశామన్నారు. తామిచ్చిన వివరాలతో పాటు వారు సేకరించిన అంశాలను పరిశోధించి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.85వేలకోట్లు రావాలని నిర్ధారించారన్నారు.

అబద్ధాలు చెబుతున్న నరేంద్ర మోడీ

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు రూ.24వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేంద్ర ప్రభుత్వం నేటివరకు రూ.1050కోట్లు మాత్రమే మంజూరు చేసిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు తెలిపారు. తక్షణమే రూ.750కోట్లు చెల్లించాలని కేంద్రానికి ప్రధానమంత్రి అధ్యక్షునిగా ఉన్న నీతి ఆయోగ్ నివేదిక అందజేసిందన్నారు. నీతి ఆయోగ్ నివేదిక అసత్యమైతే ఆ సంస్థ సభ్యులను డిస్మిస్ చేస్తారా అని పీఎం నరేంద్రమోదీని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు ప్రశ్నించారు. ఏపి ప్రభుత్వం యూసీలు అందజేసినట్లు నీతి ఆయోగ్ చెప్పిందన్నారు. ఇదే విషయం, జయప్రకాశ్ నారాయణ నేతృత్వంలోని ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ సంస్థ కూడా ధృవీకరించిందన్నారు. ఏపిపై కక్షపెంచుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రం బిజెపి కార్యకర్తలతో పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు.

ఎపికి తెలంగాణ రూ.5 వేల కోట్ల బకాయి

2015-20 మధ్యాపిలో రెవెన్యూ లోటు రూ.22,113 కోట్లు ఉంటుందని 14వ ఆర్థిక సంఘం చెబితే, తెలంగాణ ముఖ్యమంత్రి హేళనగా మాట్లాడడం తగదని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు పలికారు. ఏ కేసులు, బాకీలు లేవన్నట్లు అప్పుచేసి పప్పుకూడు తింటున్నట్లు తమ రాష్ట్రంలో 24 గంటలూ విద్యుత్ ఇస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి డాబులకు పోతున్నారని ఆయన విమర్శించారు. ఎపికి కేంద్రం సాయం చేయాలని కోరుతుంటే.. తమ జేబుల్లో డబ్బులు ఇస్తున్నట్లు పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారన్నారు.

అసెంబ్లీకి వస్తేకదా నిజాలు తెలిసేది

శ్వేతపత్రాలతో ప్రభుత్వ విజయాలను ప్రజల దగ్గరకు తీసుకెళుతుంటే, ప్రతిపక్షనేత ఓర్వలేక పోతున్నారని రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు విమర్శించారు. శ్వేతపత్రాల్లోని నిజాలను దృష్టిమరల్చడానికి అబద్ధపు పుస్తకాలు ముద్రిస్తునా న్నరన్నారు. శ్వేతపత్రాల్లో అవాస్తవాలు ఉంటే పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయొచ్చన్నారు. నాలుగేళ్ళు నిద్రపోయి ఇప్పుడు విమర్శలు చేస్తున్నారని ప్రతిపక్ష నేతలను ఆయన ప్రశ్నించారు. కొన్ని డిపార్టుమెంటుల్లో కేటాయిస్తున్న బడ్జెట్ కంటే ఎక్కువ అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని, వాళ్ళెప్పుడైనా అసెంబ్లీకి వస్తే కదా వాస్తవాలు తెలియడానికి అని ఎద్దేవ చేశారు. తమకున్న ప్రింటింగ్ ప్రెస్ ద్వారా అబద్ధపు ముద్రణలు చేస్తున్నారని అవే డబ్బులు ప్రజాహితానికి వినియోగిస్తే ఎంతో మేలు జరుగుతుందని హితవు పలికారు. ప్రధానమంత్రి మోడీ, కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాటలు చూస్తుంటే భారతదేశంలో భూభాగంగా ఏపిని చూడడంలేదని అర్థమవుతుందన్నారు. రోజు రోజుకు ఏపిపై కేంద్రప్రభుత్వం శతృత్వం పెంచుకుంటుందన్నారు. జాతీయ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, ఇదే విషయంపై సీబిఐ డైరెక్టర్‌గా అలోక్‌వర్మను తిరిగి నియమిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రుజువు చేసిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు అన్నారు.

అలోక్‌వర్మను తిరిగి నియమించిన సుప్రీం

- కీలక నిర్ణయాలు తీసుకోరాదని ఆంక్షలు
- సెలక్షన్ కమిటీ వారంలోపు నిర్ణయించాలి

న్యూఢిల్లీ, జనవరి 8: కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐలో నెలకొన్న అంతరు యుద్ధానికి సుప్రీంకోర్టు తాత్కాలిక బ్రేకులువేసింది. సెలవులో వెళ్లాలన్న సిబిఐ డైరెక్టర్ అలోక్ వర్మను తిరిగి నియ మించాలని ఉత్తర్వులుజారీచేసింది. ప్రభుత్వం గత అక్టోబరులో జారీచేసిన ఉత్తర్వులను రద్దుచేసింది. అయితే అలోక్‌శర్మ సిబిఐ డైరెక్టర్‌గా ఎలాంటి కీలక పాలసి నిర్ణయాలు తీసుకోకూడదని ఆదేశించింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన ఉన్న ఎంపిక కమిటీ ఈ దర్యాప్తు నివేదికను పరిశీలిస్తుం దని, ఆయన్ను తిరిగి కొనసాగించాలా వద్దా అన్న అం శాన్ని నిర్ణం యిస్తుందని వెల్లడించింది. సర్వోన్నత న్యాయస్థానం ఎంపిక కమిటీ పరిశీలనకు ఆదేశించింది. ఈ కమిటీలో సుప్రీంకోర్టు ఛీఫ్‌జస్టిస్ రంజన్ గగోయ్‌తోపాటు లోక్‌సభ ప్రతిపక్ష నాయ కుడు, ప్రధాన మంత్రి తదితరులు ఉంటారు అంతేకాకుండా మొత్తం ప్యానెల్ సమావేశం అయి ఒకవారంలోపు చర్చించి వర్మను కొనసాగించాలా లేదా తొలగించాలా అన్నది నిర్ణయించాలని సూచించింది. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ వెలువరించిన ఈ తీర్పులో సుప్రీంకోర్టు సిబిఐ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడాలనిసూచించింది. ఛీఫ్ జస్టిస్ రంజన్‌గగోయ్ అధ్యక్షతన ఉన్న బెంచ్ గతనెల ఆరవతేదీ తీర్పును రిజర్వులో ఉంచింది. వర్మ, కేంద్ర ప్రభుత్వం, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వాదనలు విన్న తర్వాత మంగళవారం బెంచ్ తన తీర్పును వెల్లడిం చింది. రాజ్యాంగంపరంగా చూస్తే సిబిఐ డైరెక్టర్‌ను నియమించాల్సిన అవసరం ఉందని అభిప్రనాయపడింది. సెలక్షన్ కమిటీ అభిప్రాయం లేకుండా సిబిఐ డైరెక్టర్‌ను బదిలీచేయడం సిబిఐ స్వయంప్రతిపత్తిని హరించడ మేనని కోర్టు వెల్లడించింది. వారంరోజులలోపు సెలక్షన్ కమిటీ సమావేశం అయి వర్మను కొనసాగించాలా లేదా అన్న అంశం నిర్ణయించుకోవాలని సూచించింది. అదేసమయంలో అలోక్‌వర్మను డైరెక్టర్‌గా నియమిస్తూనే కొన్ని ఆంక్షలుసైతం విధించింది. నిర్దిష్టగడువులోపు సెలక్షన్ కమిటీ ఒక నిర్ణయానికి రాకపోయినా ప్రస్తుతం డైరెక్టర్‌గా అలోక్‌వర్మ ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోడానికి వీలులేదని సూచించింది. కేవలం పరిపాలనాపరమైన నిర్ణయాలను మాత్రమే తీసుకోవచ్చుని, రోజువారీ విధులకు సంబంధించిన నిర్ణయాలు మాత్రమే తీసుకోవాలని వెల్లడించింది. గత ఏడాది అక్టోబరు 23వ తేదీ విడుదలైన ఉత్తర్వుల్లో వర్మను సెలవుపై వెళ్లాలని ఆదేశాలు అంతాయి. దీనితో ఆయన సుప్రీంకోర్టులో తన బదిలీ ఉత్తర్వులను సవాల్‌చేసారు. వర్మకు ఉన్న రెండేళ్ల కాలపరమితి సిబిఐ డైరెక్టర్‌గా ఈనెల 31వ తేదీన ముగుస్తున్నది. అలాగేకేంద్రం సర్వోన్నత న్యాయస్థానానికి పిటిషన్ దాఖలుచేస్తూ ఇద్దరు ఉన్నతాధికారులమధ్య నెలకొన్న వివాదం కారణంగానే తాము జోక్యంచేసుకోవాల్సి వచ్చిందని, సిబిఐ ప్రతిష్ట దెబ్బతినకూడదన్న లక్ష్యంతో శెలవుపై వెళ్లాలనికోరామన్నారు. వర్మ, ఆస్తానాలు ఇరువురూ ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకున్నారు. సిబిఐ టీమ్ ఆస్తానాపై క్రిమినల్ దర్యాప్తును చేపట్టింది. ఇద్దరు సీనియర్ అధికారులమధ్య నెలకొన్న వివాదం చివరకు రోడ్డుకెక్కింది. తాత్కాలిక డైరెక్టర్‌గా సిబిఐ జాయింట్ డైరెక్టర్ ఎం నాగేశ్వరరావును పోస్టుచేసింది. 1986 ఒడిశాకేడర్ ఐపిఎస్ అధికారిని తాత్కాలిక ఛీఫ్‌గా నియమించింది. రావు ఆమోదంతో మొత్తం 13 మంది అధికారులను బదిలీచేసారు. ఆస్తానపై కేసు దర్యాప్తుచేస్తున్న అధికారులనుసైతం బదిలీచేసారు. అంతేకాకుండా గత ఏడాది అక్టోబరు 23వ తేదీ జారీ అయిన మూడు ఉత్తర్వులనుసైతం రద్దుచేయాలనికోరారు. సివిసి నివేదిక, డిఒపిటి ఉత్తర్వులు పరిధిలోనికి సిబిఐ రాదని హైపవర్ కమిటీ అభిప్రనాయంలేకుండా సిబిఐ డైరెక్టర్‌నున బదిలీచేయడం లేదా తొలగించడం వంటివి చేయకూడదని సవాల్‌చేసారు.

త్వరలో విఐపిగా తిరిగొస్తా

పాట్నా విమానాశ్రయంలో కేంద్ర మంత్రి రామ్‌విలాస్ పాశ్వాస్‌కు చుక్కెదురు

పాట్నా, జనవరి 8: పాట్నాలోని జయప్రకాశ్ నారాయణ్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద సోమవారం కేంద్ర మంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్‌కు తన విఐపి హోదాపై విమానాశ్రయ సిబ్బంది నుంచి ప్రశ్నలు ఎదురయ్యాయి. విమానంలోకి ఎకేక్కెంతవరకు విమానాశ్రయం వారి వాహనసౌకర్యాన్ని గతంలో పాశ్వాన్ వినియోగించుకున్నారు. తన విఐపిహోదా ఇంకా గడువుతీరి పోలేదని పాశ్వాన్ పేర్కొన్నారు. 'ఇక్కడి విమానాశ్రయంలో నాకు ఇస్తున్న ప్రత్యేక సౌకర్యాల గడువు గత నెల 30వ తేదీ ఆఖరు వరకు ఉన్నది. నేను దాని రెన్యూవల్‌కు దరఖాస్తు చేయలేదు. అయినా బాధపడాల్సిందేమీ లేదు. త్వరలో నేను మళ్లీ విఐపి అవుతాను' అని పాశ్వాన్ అన్నారు. కేంద్ర మాజీ మంత్రి జయ్‌నారాయణ్ నిషాద్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు సోమవారం ఉదయం పాశ్వాన్ పాట్నాకు వెళ్లారు. అదేరోజు సాయంత్రం విమానంలో ఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. పాట్నా విమానాశ్రయంలో బిజెపి నేత శత్రుగన్‌సిన్హాకు ఇక నుంచి విఐపి హోదా ఉండదని సమాచారంవచ్చిన తర్వాత కేంద్రమంత్రి శరద్‌పవార్ విఐపి హోదా అంశంకూడా చర్చకు వచ్చింది. జూన్ 30 వరకు సిన్హాకు ఎయిర్‌పోర్టులో విఐపి సౌకర్యాలను పొడగించారు. అయితే, ఏ వ్యక్తికి సంబంధించిన విఐపి సౌకర్యాలను పొడగించడం లేదా విరమించడం అనేది విమానాశ్రయంలో నిబంధన ఏదీ లేదని విమానాశ్రయ డైరెక్టర్ రాజేంద్రసింగ్ లాహౌరియా అన్నారు. 'ఎరికైనా విమానం ఎక్కేంతవరకు ఉపయోగించే వాహన సౌకర్యంగాని, వ్యక్తిగత తనిఖీల నుంచి మినహాయింపుపై సదరు వ్యక్తులకు ఏవైనా ప్రత్యేక అధికారాలు, సౌకర్యాలు ఉంటే బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెకూరిటీ (బిసిఎఎస్) నుంచి మాకు సలహాలు, సూచనలు అందుతాయి. కేంద్ర మంత్రి విఐపి హోదాపై రెన్యూవల్ ఆదేశమేదీ లేదని మాకు సమాచారం అందింది. దాంతో కేంద్ర మంత్రికి ఉన్న విఐపి సౌకర్యా లను ఉపసంహరించాం' అని డైరెక్టర్ లాహౌరియా అన్నారు. విఐపి సౌకర్యాల కోసం నిర్ధారిత కాలంవరకు, ఆ తర్వాత కొనసాగింపుకోసం రెన్యూవల్‌కు లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

జర్నలిస్టు ఉపేంద్రరాయ్‌కి ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు

న్యూఢిల్లీ, జనవరి 8: సందేహాస్పద ఆర్థిక వ్యవహారాల్లో సంబంధం ఉందన్న ఆరోపణలపై గత ఏడాది మే నెలలో సిబిఐ అరెస్టు చేసిన జర్నలిస్టు ఉపేంద్రరాయ్‌కి ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయినప్పటికీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాఖలు చేసిన కేసు సంబంధించి జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న ఆయన జైలులో ఉండాల్సి ఉంటుంది. గత ఎనిమిది నెలలుగా ఉపేంద్ర రాయ్ కస్టడీలోనే ఉంటున్నాడని, కేసు విచారణకు మరికొంతకాలంపట్టే అవకాశం ఉందని అంటూ జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ సదరు జర్నలిస్టు బెయిల్ పిటిషన్‌ను అనుమతించారు. సందేహాస్పదమైన ఆర్థిక లావాదేవీలకు పాల్పడినందుకు, తప్పుడు సమాచారం ఇచ్చి విమానాశ్రయంలోకి వెళ్లేందుకు బిసిఎఎస్ నుంచి పాస్ సంపాదించినందుకుగాను రాయ్‌ని సిబిఐ గత ఏడాది మే నెలలో అరెస్టు చేసింది. దర్యాప్తునకు ఎలాంటి అడ్డంకులు కలిగించరాదని ఢిల్లీ హైకోర్టు ఆదేశిస్తూ లక్ష రూపాయల బెయిల్ బాండ్‌తోపాటు అంతే విలువ గల రెండు ష్యూరిటీలను కోర్టుకు సమర్పించాలని పేర్కొన్నది. 'ఇంకే కేసు విషయంలోనూ అతడి అవసరం లేకుంటే పిటిషనర్‌ను బెయిల్‌పై విడుదల చేయవచ్చు. కేసు దర్యాప్తును గానీ, విచారణనుగానీ, సాక్ష్యులను పిటిషనర్ ఏవిధంగాను ప్రభావితం చేయరాదు. విచారణ కోర్టు అనుమతి లేకుండా పిటిషనర్ దేశం దాటి వెళ్లరాదు.' అని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది.

దేశవ్యాప్త బంద్ పాక్షికం

యథావిధిగా ప్రభుత్వ కార్యాలయాలు



న్యూఢిల్లీ, జనవరి 8: ట్రేడ్‌యూనియన్లు, రైతు సంఘాలు పాల్గొన్న భారత్‌బంద్ పాక్షికంగా విజయవంతమైంది. కొన్ని రాష్ట్రాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా బస్సు సర్వీసులను పాక్షికంగా మాత్రమే నడిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని, ఏకపక్షంగా కార్మిక సంస్కరణలు తీసుకురావడాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. సామాజిక భద్రత చట్టాన్ని అమలుచేయాలని, కనీస వేతనం రూ.24 వేలుగా అసంఘటితరంగ కార్మికులకు ప్రకటించాలని, రవాణా కార్మికులకు ప్రాధాన్యతనివ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా కూడా సాధారణ జనజీవనాన్ని స్తంభింపచేసాయి. నిరసనకారులు టైర్లను తగులబెట్టి నిరసన ప్రకటించారు. కొన్నిచోట్ల రైల్వేస్టేషన్లలో రైలు రోకోలు నిర్వహించారు. కోల్‌కత్తాలో ఆందోళనకారులు రోడ్లపైకి వచ్చి కార్యాలయాలకు ఉద్యోగులను వెళ్లనీయలేదు. దేశవ్యాప్తంగా బ్యాంకులు రెండు రోజులపాటు పనిచేయలేదు. మెట్రోపాలిటన్ నగరాల్లో సాధారణ జనజీవనం స్తంభించింది. కర్ణాటకలోకూడా హుబ్లీ, బెంగళూరు ఇతర మెట్రోనగరాల్లో పార్టీ జెండాలు చేతబూని పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. రెండు రోజుల దేశవ్యాప్త సమ్మె కేవలం రవాణా రంగానికే పరిమితం కాకుండా బ్యాంకింగ్‌రంగం, ప్రభుత్వరంగ కంపెనీలు, పోర్టు, డాక్ కార్మిక రంగానికి విస్తరించింది. ధరల పెరుగుదల, ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగం దేశంలో ప్రబలిపోయిందని నేతలు వాదించారు. ఎఐటియుసి, సిఐటియు, హెచ్‌ఎంఎస్, ఎఐయుటిఎసి, టియుసిసి, ఎఐసిసిటియు సంఘాలతోపాటు బ్యాంకింగ్, బీమారంగాల్లోని ఉద్యోగులు కార్మికులుసైతం పాల్గొన్నారు. రైతు సంఘాలు అఖిల భారత కిసాన్‌సభ, భూమి అధికార్ ఆందోళన్ సంఘాలుసైతం ఈ సమ్మెలో పాల్గొన్నాయి. రైలు సర్వీసులు కొన్నిచోట్ల నిలిపివేయడంతో ఆలశ్యంగా నడిచాయి. ఉదయం పూట సినిమా ప్రదర్శనలు నిలిపివేసారు. బస్సు సర్వీసులను పాక్షికంగా మాత్రమే నడిపారు. పలుచోట్ల సభల్లో వామపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. బ్యాంకింగ్ రంగంలో ప్రభుత్వరంగ బ్యాంకులన్నీకూడా కార్యకలాపాలు నిలిపివేసాయి. అసలే ఎటిఎంలలో నగదు లేక సతమతమవుతున్న ఖాతాదారులు ఎక్కడ నగదు లభిస్తుందో అక్కడికి పరుగులు తీసారు. బ్యాంకు శాఖల్లో తలుపులు వేసుకుని కొందరు సిబ్బంది కార్యకలాపాలు సాగించారు. బ్యాంకింగ్ కార్యకలాపాలకే తీవ్ర అంతరాయం కలిగింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, తమిళనాడు, కేరళవంటి రాష్ట్రాల్లో కూడా బంద్ ప్రభావం అంతంతమాత్రంగానే కనిపించింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు కొన్ని ప్రాంతాల్లో యథావిధిగా పనిచేసాయి. ఈశాన్య రాష్ట్రాల్లోమాత్రం పౌరసత్వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమం నడిపారు. అఖిల అస్సాం విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. పదేళ్ల తర్వాత ఆసు ఉద్యమానికి మళ్లీ శ్రీకారంచుట్టింది. గౌహతి, దిబ్రూఘర్‌లలో రైల్వేట్రాక్‌ల పైకి ఆందోళనకారులు చేరి రాకపోకలను స్తంభింపచేసారు. షాపులు, మార్కెట్లు, ఆర్థిక సంస్థలు మొత్తం మూసివేసారు. వీధులు కొన్నిచోట్ల నిర్మానుష్యంగా కనిపించాయి. ఇపుడు రాఫెల్ కుంభకోణం నుంచి ప్రధాని నరేంద్ర మోడీ ఎంతమాత్రం తప్పించుకోలేరని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మంగళవారం సుప్రీంకోర్టు సిబిఐ డైరెక్టర్ అలోక్‌వర్మను తిరిగి నియమిస్తూ జారీచేసిన ఉత్తర్వులపై రాహుల్ స్పందించారు. రాఫెల్ డీల్‌పై తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, పెద్దఎత్తున కుంభకోణం జరిగిందని రాహుల్ స్పష్టం చేసారు. సిబిఐ డైరెక్టర్‌ను అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటి గంటకు తొలగించారని, ఆయన రాఫెల్ డీల్‌పై దర్యాప్తు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారాన్ని తెలుసుకుని, ఆ వెంటనే తొలగించారని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. రాఫెల్ ఆరోపణలపై దర్యాప్తుకు వస్తున్నందువల్లనే అర్ధరాత్రి దాటిన తర్వాత ఆకస్మికంగా సెలవుపై వెళ్లాలని ఉత్తర్వులు జారీ చేసారన్నారు. రాఫెల్ డీల్ నుంచి ప్రధానిని ఎవరూ కాపాడలేరని ఆయన అన్నారు. సాక్ష్యాలు తెరుచుకుని, మళ్లీ మూసుకున్నాయని కాంగ్రెస్ అధినేత అన్నారు. రాఫెల్ డీల్‌లో అనిల్ అంబానీకి రూ. 30 వేల కోట్లకు పైబడి ప్రధాని మోడీ లబ్దిచేకూర్చారని అందరికీ తెలిసిందేనని, నూరు శాతం ఎలాంటి సందేహం లేదని, దేశం మొత్తానికి ఈ సమాచారం తెలుసని ఆయన అన్నారు. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కోర్టు ఉత్తర్వులపై స్పందిస్తూ ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపించలేదని, సివిసి నివేదిక మేరకు మాత్రమే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, మరో రెండు ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వతీరుపై మండిపడ్డాయి. 36 రాఫెల్ జెట్ యుద్ధ విమానాలను కొనుగోలుచేసేందుకు డీల్ చేసుకుని ఎంతమాత్రం అనుభవం లేని అనిల్ అంబానీ రక్షణ కంపెనీని ఎలా ఎంపిక చేస్తుందని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిందని అన్నారు.

రాఫెల్ నుంచి ప్రధాని మోడీని ఎవరూ కాపాడలేరు!: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, జనవరి 8: సిబిఐ డైరెక్టర్‌ను తిరిగి నియమించాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు చట్టబద్ధతను సూచిస్తున్నాయని, ఇక ఇపుడు రాఫెల్ కుంభకోణం నుంచి ప్రధాని నరేంద్ర మోడీ ఎంతమాత్రం తప్పించుకోలేరని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మంగళవారం సుప్రీంకోర్టు సిబిఐ డైరెక్టర్ అలోక్‌వర్మను తిరిగి నియమిస్తూ జారీచేసిన ఉత్తర్వులపై రాహుల్ స్పందించారు. రాఫెల్ డీల్‌పై తానుచేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, పెద్దఎత్తున కుంభకోణం జరిగిందని రాహుల్ స్పష్టం చేసారు. సిబిఐ డైరెక్టర్‌ను అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటిగంటకు తొలగించారని, ఆయన రాఫెల్ డీల్‌పై దర్యాప్తు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం తెలుసుకుని, ఆ వెంటనే తొలగించారని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. రాఫెల్ ఆరోపణలపై దర్యాప్తుకు వస్తున్నందువల్లనే అర్ధరాత్రి దాటిన తర్వాత ఆకస్మికంగా సెలవుపై వెళ్లాలని ఉత్తర్వులు జారీచేసారన్నారు. రాఫెల్ డీల్ నుంచి ప్రధానిని ఎవరూ కాపాడలేరని ఆయన అన్నారు. సాక్ష్యాలు తెరుచుకుని.. మళ్లీ మూసుకున్నాయని కాంగ్రెస్ అధినేత అన్నారు. రాఫెల్ డీల్‌లో అనిల్ అంబానీకి రూ.30 వేల కోట్లకు పైబడి ప్రధాని మోడీ లబ్దిచేకూర్చారని అందరికీ తెలిసిందేనని, నూరు శాతం ఎలాంటి సందేహం లేదని, దేశం మొత్తానికి ఈ సమాచారం తెలుసని ఆయన అన్నారు. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కోర్టు ఉత్తర్వులపై స్పందిస్తూ ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపించలేదని, సివిసి నివేదిక మేరకు మాత్రమే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, మరో రెండు ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వతీరుపై మండిపడ్డాయి. 36 రాఫెల్ జెట్ యుద్ధ విమానాలను కొనుగోలుచేసేందుకు డీల్ చేసుకుని ఎంతమాత్రం అనుభవం లేని అనిల్ అంబానీ రక్షణ కంపెనీని ఎలా ఎంపిక చేస్తుందని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిందని అన్నారు.

అనుకోని ప్రధాని' చిత్ర యూనిట్‌పై కేసులు నమోదుచేయండి: బీహార్‌కోర్టు ఆదేశం

ముజఫరాపూర్, జనవరి 8: బాలివుడ్‌నటుడు అనుపమ్‌ఖేర్ ప్రధానపాత్రలో నిర్మించిన యాక్సిడెంటల్ ప్రైమ్‌మినిస్టర్ చిత్రంతో సంబంధం ఉన్న అందరిపైనా కేసు నమోదుచేయాలని బీహార్‌కోర్టు ఆదేశించింది. అక్షయ్‌ఖన్నా, అనుపమ్‌ఖేర్ మరో 15 మందిపై కేసులు నమోదుచేయాలని ఆదేశించింది. ఈ చిత్రాన్ని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పదవీకాలం ఆధారంగా చిత్రించారు. బీహార్‌లోని ముజఫరాపూర్ సబ్‌డివిజనల్ జడ్జి గౌరబ్ కమల్ కాంతిపోలీస్ స్టేషన్‌కు మార్గదర్శకాలుజారీచేస్తూ ఎఫ్ఐఆర్‌ను నమోదుచేయాలని కోరారు. న్యాయవాది సుధీర్‌కుమార్ ఓఝా ఫిర్యాదుతో కేసునమోదుచేయాలన్నారు. ఓఝా ఈనెల 2వ తేదీ కోర్టులో ఫిర్యాదులుచేస్తూ కొందరుప్రముఖులను ప్రధాని మన్మోహన్‌సింగ్‌తోసహా అందరినీ తక్కువచేసి కించపరిచేవిధంగాచూపించారని అన్నారు. అనుపమ్‌ఖేర్ మన్మోహన్‌సింగ్ పాత్రను పోషించారని, అక్షయ్‌ఖన్నా సింగ్ మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్‌బారు పాత్రపోషించారని పేర్కొన్నారు. ఆయన రాసిన పుస్తకం ఆధారంగానే ఈ చిత్రాన్ని తీసారన్నారు. ఇక ఈ ఫిర్యాదులో ఇతరులు యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పటి కాంగ్రెస్‌పార్టీప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ, మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పేయి ఆయన డిప్యూటి లాల్‌కృష్ణ అధ్వాని, ఆర్‌జెడి సుప్రీమో లల్లూప్రసాద్‌యాదవ్‌ల పాత్రలను కూడా చిత్రంలో చూపించారు. చిత్ర నిర్మాత దర్శకుడు ఇతర కీలక వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని న్యాయవాది తన ఫిర్యాదులోపేర్కొన్నారు. ఈ చిత్రం ప్రోమోలు చూసి తాను ఎంతో కలత చెందానని, ఈనెల 11వ తేదీ విడుదలకానున్న ఈచిత్రంలో ప్రముఖులను కించపరిచేవిదంగా చిత్రించారని, దీనివల్ల దేశ ప్రతిష్టను సైతం దెబ్బతీసినట్లు ఉందని ఆయన వాదించారు. ఐపిసి సెక్షన్లు 295, 153, 153ఎ, 293, 504, 120బి కింద చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఈ చిత్రం పంపిణీని నిలిపివేయాలని లేదా అభ్యంతర కర సన్నివేశాలను తొలగించాలని దీనివల్ల శాంతికిసైతం భగ్నం వాటిల్లే ప్రమాదం ఉందని, కావాలనే కుట్రపూరితంగా ఈ చిత్రంలో పాత్రలను నటింపచేసారనిన్యాయవాది వాదించారు.

లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న టి. కాంగ్రెస్

టికెట్లకోసం ప్రయత్నాలు ముమ్మరం చేసిన నేతలు

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీ కాంగ్రెస్‌లో టికెట్లు ఆశిస్తున్న నేతల సంఖ్య పెరుగుతోంది. ఆయా లోక్‌సభ నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని భావిస్తున్న నేతలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. మరో మూడు నెలల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టీ పీసీసీని లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం కావాలని ఆదేశించింది. లోక్‌సభ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను కూడా ప్రారంభించాలని ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి కుంతియా, టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఈ మధ్యనే గాంధీభవన్‌లో తెలంగాణలోని పదిహేడు లోక్‌సభ నియోజకవర్గాల సమీక్ష సమావేశాలను కూడా పూర్తి చేశారు. ఈ సమావేశాల్లో ఆయా నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్న నేతల పేర్లను కూడా ఈ సమావేశాల్లో సేకరించారు. కాగా, లోక్‌సభ నియోజకవర్గాల వారీగా చూస్తే రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు అత్యంత సమీపంలో ఉన్న భువనగిరి టికెట్ కోసం పార్టీ నేతల మధ్య భారీ పోటీ నెలకొంది. ఈ స్థానం నుంచి ప్రస్తుతం టీ పీసీసీ కోశాధికారిగా కొనసాగుతున్న గూడూరు నారాయణరెడ్డి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఏఐసిసి కార్యదర్శి మధుయాష్కి టికెట్లు ఆశిస్తున్నారు. పొన్నాల లక్ష్మయ్య ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో జనగామ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోగా, నిజామాబాద్ లోక్‌సభ స్థానం గత లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసిన మధుయాష్కి ఓటమి చవిచూశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి ఓటమి పాలైన నేతలకు లోక్‌సభ ఎన్నికలలో టికెట్లు ఇచ్చేది లేదని రాహుల్ గాంధీ స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో పొన్నాలకు భువనగిరి టికెట్ ఇచ్చే అవకాశం లేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మధుయాష్కి గతంలో ప్రాతినిధ్యం వహించిన నిజామాబాద్ నుంచే తిరిగి పోటీకి దింపే ఆలోచనలో యోచనలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం. అయితే, వీరందరిలో గూడూరు నారాయణరెడ్డికి భువనగిరి లోక్‌సభ టికెట్ కేటాయించే అవకాశాలు అధికంగా ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. గూడూరు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ వ్యవహారాలను అన్నీ తానై ఒంటి చేత్తో నిర్వహించారు. పార్టీకి సంబంధించి ఆర్థిక వ్యవహారాలతో పాటు ఇక్కడ ప్రచారం నిర్వహించిన జాతీయ స్థాయి నేతలు, సీఎంలు, మాజీ సీఎంలు, పార్లమెంటు సభ్యుల షెడ్యూల్, సెక్యూరిటీ, ప్రోటోకాల్ వంటి ముఖ్యమైన అంశాలన్నీ తానే చూసుకున్నారు. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ నేతల భద్రత పట్ల కక్షపూరితంగా వ్యవహరించింది. ముఖ్యంగా టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, స్టార్ క్యాంపెయినర్ విజయశాంతితో పాటు స్వయంగా గూడూరు నారాయణరెడ్డికి సైతం తగినంత భద్రతను కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఈ దశలో గూడూరు కాంగ్రెస్ పార్టీలోని ముఖ్యమైన నేతలందరికీ భద్రత కల్పించాలని డీజీపీకి వినతి పత్రం సమర్పించారు. ఆయన వినతికి స్పందించిన డీజీపీ వెంటనే ఉత్తమ్‌కు భారీ భద్రతను సమకూర్చింది. ఈ విషయంలో ఆయన టీఆర్ఎస్‌పై విజయం సాధించినట్లయింది. దీనికి తోడు అసెంబ్లీ ఎన్నికలలో టీ పీసీసీకి అధిష్టానానికి మధ్య ఆయన వారధిగా వ్యవహరించారు. తెలంగాణ ఎన్నికల ప్రచారానికి సంబంధించి యుపిఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ పాల్గొన్న మేడ్చల్ సభకు, ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ తెలంగాణ వ్యాప్తంగా పాల్గొన్న ఎన్నికల ప్రచార సభల ఏర్పాట్లలోనూ గూడూరు కీలకపాత్ర పోషించారు. దీంతో గూడూరు అధిష్టానం దృష్టిని ఆకర్షించారు. 2004,09, 14తో పాటు గత నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలోనూ భువనగిరి టికెట్ ఆశించారు. 2019లో జరిగే లోక్‌సభ ఎన్నికలలో భువనగిరి లోక్‌సభ టికెట్ ఇస్తామన్న అధిష్టానం హామీ మేరకు ఆయన టికెట్‌ను ఇతర నేతలకు త్యాగం చేశారు. కాగా, భువనగిరి లోక్‌సభ టికెట్ ఆశిస్తున్న గూడూరుకు పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇస్తే తమకెలాంటి అభ్యంతరం లేదని కోమటిరెడ్డి బ్రదర్స్ సైతం స్పష్టం చేసినట్లు సమాచారం.

అయోధ్య కేసు విచారణకు ఐదుగురు సభ్యుల ధర్మాసనం

10న కేసు విచారణ

న్యూఢిల్లీ, జనవరి 8: సుప్రీంకోర్టు అయోధ్య స్థల వివాదం కేసు విచారణకోసం ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌ను ఏర్పాటుచేసింది. ఈబెంచ్‌కు చీఫ్‌జస్టిస్ రంజన్‌గగోయ్‌తోపాటు జస్టిస్ ఎస్ఎ బోబ్డే, ఎన్‌వి రమణ, యుయు లలిత్, డివై చంద్రచూడ్‌లు న్యాయమూర్తులుగా ఉంటారు. మంగళవారం ఈమేరకు నోటిఫికేషన్ విడుదలచేసింది. ఈనెల పదవ తేదీనుంచి రాజ్యాంగ ధర్మాసనం అయోధ్యబాబ్రిమసీదు స్థలవివాదంకేసును విచారణచేయనున్నది. అందిన పిటిషన్ల ఆధారంగా క్రోడీకరించి మొత్తంకేసును ఈనెల పదవ తేదీ ఉదయం పదిగంటలకు విచారణ ప్రారంభిస్తామని సుప్రీం ప్రకటించింది. మొత్తం న్యాయమూర్తుల నియామకంచేసినట్లు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లోసైతం పొందుపరిచారు. జనవరి నాల్గవ తేదీ టాప్‌కోర్టు ఈకేసు విచారణను పదవ తేదీ నిర్వహిస్తామని సరైన బెంచ్‌కు నివేదిస్తామని వెల్లడించిన సంగతి తెలిసిందే. మొత్తం 14 వరకూ అలహాబాద్ హైకోర్టు జారీచేసిన తీర్పుపై అప్పీళ్లు దాఖలయ్యాయి. నాలుగు సివిల్ వ్యాజ్యాలను విచారించిన తర్వాత అలహాబాద్ హైకోర్టు ఈమేరకు తీర్పు వెలువరించింది. 2.77 ఎకరాల స్థల వివాదంపై తీర్పుచెపుతూ ముగ్గురుపార్టీలకు సమానంగా చెందుతుందని తీర్పువెలువరించింది.

వార్త

శత్రువుని గెలవటం కన్నా,
శత్రుత్వాన్ని నిర్మూలించడం
క్షేమదాయకం.
-స్వామి వివేకానంద

ఉపేక్షిస్తే ఉపద్రవమే!

పర్యావరణాన్ని పరిరక్షించకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఏనాటి నుంచో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇంకొక పక్క పర్యావరణానికి భంగం కలిగించే ఎలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని కేంద్ర,రాష్ట్ర పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. న్యాయస్థానాలు కూడా ఎన్నో సందర్భాల్లో పర్యావరణ పరిరక్షణ విషయంలో అటు రాష్ట్ర ప్రభుత్వాలను, ఇటు కేంద్ర ప్రభుత్వాన్ని మందలించిన సంఘటనలు కూడా ఉన్నాయి. నిన్న సోమవారం హైదరాబాద్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు పర్యావరణం పరిరక్షణ విషయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ముఖ్యంగా అడవులను నరికివేసి కలపను స్మగ్లింగ్ చేస్తున్నవారిపై ఉక్కుపాదం మోపాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. కలప స్మగ్లింగ్ విషయంలో ఒక నిర్దిష్టమైన, పటిష్టమైన కార్యాచరణను రూపొందించుకొని రంగంలోకి దిగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉన్నతస్థాయిలో జరిగిన ఈ సమీక్షలో ఒకపక్క అడవులు నశించిపోతుంటే హరితహారం లాంటి కార్యక్రమాల ద్వారా ఎన్ని చెట్లు పెంచినా ఆశించిన ప్రయోజనం ఉండదని,కలప స్మగ్లింగ్ వల్ల అడవులకు పెద్ద ముప్పు వాటిల్లుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కలప స్మగ్లింగ్‌కు పాల్పడేవారి ఎంతటివారైనా వదిలిపెట్టవద్దని అవసరమైతే పిటియాక్ట్ కూడా ఆ స్మగ్లర్లపై ప్రయోగించాలని ఆదేశించారు. తెలంగాణాలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, దేశవ్యాప్తంగానూ అటవీ సంపద రానురాను తరిగిపోతుండటం ముఖ్యంగా అడవులను నరికి సాగు భూములుగా మార్చడం నానాటికీ పెరిగిపోతుండటంతో పర్యావరణంపై తీవ్రప్రభావం పడుతున్నది. అడవులను నరికి పంట భూములుగా మార్చడం, కాలుష్యం, ఎడారీకరణ వల్ల ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాలు అడవులు తరిగిపోయాయని అనేక నివేదికలు వెల్లడించాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరో రెండు మూడు దశాబ్దాల కల్లా బీడు, అటవీ భూములు పంట భూములుగా మారిపోతాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీనికి అధిక దిగుబడుల కోసం రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు, జలవనరుల వినియోగం, ప్రకృతి భరించగల స్థాయి కంటే ఎక్కువ పెరిగిపోతుంది. దీనివల్ల ప్రపంచమంతటా జీవవైవిధ్యం నశిస్తుందని ఆందోళన వ్యక్తమవుతున్నాయి. 2014లోనే 150 కోట్ల హెక్టార్ల అటవీ భూములు, ఇతర ప్రభుత్వ భూములను పంట భూములుగా మార్చారు. రసాయనిక ఎరువుల వాడకం శృతిమించి మొక్కలు, పశుపక్ష్యాదులు, కీటకాలకు ముప్పుతెస్తున్నాయి. పెద్దపెద్ద అడవులు ధ్వంసమై చెట్లు అదృశ్యం కావడంతో ఉప్పెనలు పెరిగిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆహారం, ఇంధనం కోసం దాదాపు 130 కోట్ల మందికిపైగా అడవుల మీదనే ఆధారపడుతున్నారు. ప్రధానంగా భారతదేశ ఆర్థికాభివృద్ధి, ఉపాధి రంగాల్లో అడవుల పాత్ర అత్యంత కీలకమైంది. ప్రపంచంలో అత్యంత అత్యధిక అటవీ వనరులుగల జాబితాల్లో భారత్ పదోస్థానం, రష్యా, బ్రెజిల్, కెనడా, చైనా, కాంగో, ఇండోనేషియా,సుడాన్‌లు భారత్ కన్నా ముందువరుసలో ఉన్నాయి. మొత్తం అటవీ విస్తీర్ణంలో మొదటి పది దేశాలే అరవైఐదు శాతాన్ని మించి ఆక్రమిస్తున్నాయి. వాస్తవానికి అటవీ ఉత్పత్తుల విషయంలో భారత్ ముందంజలో ఉందని చెప్పొచ్చు. ప్రధానంగా అనేక పరిశ్రమలు అడవులపై ఆధారపడి ఉన్నాయి. భారతీయ అటవీ ఉత్పత్తుల్లో కాగితం తయారీకి కలప పెద్దఎత్తున ఉపయోగిస్తున్నారు. దేశవ్యాప్తంగా నాలుగువందలకుపైగా ఉన్నా కాగితపు మిల్లుల్లో ఏటా మూడువేల మెట్రిక్ టన్నుల కాగితం తయారవుతున్నది. ఇక దేశంలో ఏటా దాదాపు ఇరవైతొమ్మిది కోట్ల టన్నుల వంటచెరుకు, 2800 టన్నుల గ్రాసం, 11కోట్ల టన్నుల ఇతర అటవీ ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. సరాసరి ఏడాదికి దాదాపు 28వేల కోట్ల విలువైన అటవీ ఉత్పత్తులను వివిధ అవసరాలకు భారత్‌లో ఉపయోగిస్తున్నారు. వంట చెరుకు వాడకంలో మొత్తం ప్రపంచంలోనే భారత్ ముందుంది. ఇలా రకరకాల వినియోగాలు, మరొకపక్క ప్రాజెక్టుల నిర్మాణం, ఇంకొక పక్క అడవుల ఆక్రమణలతో రానురాను అటవీ విస్తీర్ణం తరిగిపోతున్నది. దీనిని కట్టడి చేసేందుకు పాలకులు చేపడుతున్న చర్యలు అంతగా సఫలీకృతం కావడం లేదు. ఇంకొక పక్క అడవుల విస్తీర్ణాన్ని పెంచేందుకు పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినా తరిగిపోతున్న లోటును పూడ్చలేకపోతున్నాయి. స్టేట్ ఫారెస్ట్ రిపోర్ట్ 2017 ప్రకారం దేశంలో ఏడులక్షల ఎనిమిదివేల రెండువందల డెబ్బైమూడు చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉన్నాయి. భారత్ విస్తీర్ణంలో ఇది ఇరవైఒకటిన్నర శాతమే. దీనిని 33 శాతానికి పెంచాలని లక్ష్యంగా నిర్ణయించుకొని లక్షలాది కోట్ల రూపాయలు గుమ్మరిస్తున్నా ఆశించిన ప్రయోజనాలు ఇవ్వడం లేదు. పారిశ్రామికీకరణ, పట్టణీకరణతో అడవులు తరిగిపోకుండా చూడాల్సిన బాధ్యతను పాలకులు అంతగా పట్టించుకోకపోవడానికి ఒక కారణం. అన్నింటికంటే ముఖ్యంగా పెరుగుతున్న జనాభా అవసరాల కోసం అధిక ఆహారోత్పత్తుల పేరిట అటవీభూములు, వ్యవసాయ భూములుగా మార్చకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. దీనికితోడు దేశ ప్రజలు అధికశాతం వంటచెరుకుకు కట్టెలను ఉపయోగిస్తున్నారు. మొత్తంమీద ఈపర్యావరణాన్ని అన్నికోణాల్లో పరిరక్షించేందుకు అటు పాలకులు, స్వచ్ఛందసంస్థలు నడుం బిగించకపోతే రానున్న రోజుల్లో మానవ జీవనమే ప్రశ్నార్థకం కాకతప్పదు.

ద్రవ్య లభ్యత అనేది మార్కెట్‌కు సంబంధించినది. అందువల్ల ట్రేడింగ్ జరుగుతున్న సమయంలో చేసే వ్యాఖ్యలు ప్రభావం చూపుతాయి.



శక్తికాంత దాస్
ఆర్‌బిఐ గవర్నర్

హెచ్ఏఎల్‌ను నాశనం చేయడం ప్రభుత్వానికి చాలా అవసరం. అది శక్తివంతంగా ఉంటే ఇతరులకు కాంట్రాక్టులు ఇవ్వలేరు కదా!



రాహుల్‌గాంధీ
కాంగ్రెస్ అధ్యక్షుడు

ప్రజావాక్కు



విస్తరిస్తున్న వ్యాధులు

తెలంగాణ రాష్ట్రంలో శ్వాస సంబంధ సమస్యలు ఇటీవలి కాలంలోవిజృంభిస్తున్నాయి.వాతావరణంలో కాలుష్యంస్థాయి, అనూహ్యామార్పులు, చలిగాలుల తీవ్రత పెరగడంతో సైనసైటిస్, నిమోనియా, అస్థమా, స్వైన్‌ఫ్లూ తదితర శ్వాసకోశ వ్యాధుల బారినపడుతున్న బాధితులసంఖ్య విపరీతంగా పెరుగుతోంది.గత నెల రోజులలో రాష్ట్రవ్యాప్తంగా 50వేల మంది, ఈ ఏడాదిలో ఇప్పటివరకు రోగస్థుల సంఖ్య దాదాపుగా ఆరులక్షల దాకా ఉన్నట్టు వైద్య ఆరోగ్యశాఖ గణాంకాలు తెలియచేస్తున్నాయి. పట్టణాలలో తప్పిస్తే గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి వ్యాధులకు ప్రాథమికస్థాయిలో కూడా చికిత్స లభించక రోగులు తీవ్రఇబ్బదులు ఎదుర్కొంటున్నారు. ఇకమహిళలు, వృద్ధులు, చిన్న పిల్లల సంగతి చెప్పనవసరం లేదు. అవకాశం అదనుగా ప్రైవేట్ క్లీనిక్‌లు రోగుల నుండి వేలాది రూపాయలు ట్రీట్మెంట్ రూపంలో గుంజేస్తున్నాయి.

- సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

మాతృభాష పట్ల అనాదరణ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే తమ పరిపాలనను 80 శాతం ఆంగ్లభాషలోనే నిర్వహిస్తుండటం బాధాకరం. దీంతో దేశంలో అన్ని ప్రాంతీయ భాషలకు శాపంగా మారింది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు మాతృభాషాభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటున్నామని ఆర్భాటంగా ప్రకటిస్తున్నా నేటికీ కూడా మండల స్థాయిలో అధికారులు ఆంగ్లభాషలోనే దరఖాస్తులు తీసుకోవడం, సర్క్యులర్లు ఇవ్వడం,ఆర్డర్లుపాస్ చేయడం చేస్తున్నారు. పాలన భాషే ఆంగ్లం కావడం, ప్రభుత్వాలు సైతం మాతృభాష పట్ల అనాదరణ కనబరచడం ఇత్యాది కారణాల వలన ప్రజలకు సహజంగానే ఆంగ్లభాష పట్ల మోజు, మాతృభాషపట్ల చులకనభావం ఏర్పడుతోంది.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

రాజకీయ పక్షాలు స్పందించాలి!

రాష్ట్ర విభజనతో రాష్ట్రానికి కేంద్రం ఇవ్వవలసిన నిధుల విషయంలో ప్రజాస్వామ్య పీఠం న్యాయనిపుణుల సంఘం వాస్తవాలను తెలియచేసిన నేపథ్యంలో నిధులను రాబట్టడానికి రాష్ట్రంలో రాజకీయ పక్షాలన్నీ ఐక్యపోరాటం చేయాల్సి ఉంది. విభజనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏవిధంగా నష్టపోతున్నదీ నిపుణుల సంఘం విపులంగా చెప్పింది. ఇక రాజకీయ పక్షాలు ముఖ్యంగా రాష్ట్ర బిజెపి నేతలు తమ కర్తవ్యం ఏమిటో సమీక్షించుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, పశ్చిమగోదావరి జిల్లా

ప్రవాసభారతీయులను గౌరవిద్దాం

విదేశాలలో మన భారతీయులు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. శాస్త్రవేత్తలుగా,ఆర్థికవేత్తలుగా రాజకీయవేత్తలుగా కీర్తిగడిస్తున్నారు. పండుగలను సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలను, ఆచారవ్యవహారాలను పరిరక్షిస్తున్నారు. దేశ పేరుప్రఖ్యాతులు కాపాడుతున్నారు. ప్రతియేటా దేశం నుండి వివిధ దేశాలకు లక్షలాది మంది యువత చదువు, ఉద్యోగం, వ్యాపారం నిమిత్తం విదేశాలకు వెళ్తున్నారు. వారుసంపాదించిన మొత్తాన్ని సైతం మన దేశంలోని వారు పుట్టిపెరిగిన గ్రామాల అభివృద్ధికి తోట్పాటునందిస్తున్నారు. పేరుకు విదేశాలకు వెళ్లినా నిత్యం వారి ఆలోచనలు మనదేశం చుట్టే తిరుగుతున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

పంచాయతీ ఎన్నికలు

ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదలచేసింది.అయితే ఈ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే రెండో విడత పోలింగ్ తేదీని జనవరి 25న ఉంది. అదే రోజు కౌటింగ్, ఉపసర్పంచ్ ఎన్నిక అయ్యేవరకు ఏ అర్థరాత్రో అవుతుంది. ఎన్నికల విధులు అయిపోయాక ఉద్యోగులు ఇంటికి చేరేటప్పటికీ మరుసటి రోజు వస్తుంది. ఎన్నికల విధులకు వెళ్లిన ఉద్యోగులు గణతంత్ర దినోత్సవం వేడుకలకు హాజరుకావడం చాలాకష్టం. ఈ ఎన్నికల విధులకు ఎక్కు వగా ఉపాధ్యాయులును తీసుకుంటున్నారు. జనవరి 25న పోలింగ్‌పై రాష్ట్ర ఎన్నికల సంఘం మరోసారి పునరాలోచించాలి.

-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

వెనుకబడిన తరగతులకే రిజర్వేషన్లు

ఆధిపత్యకులాలు సామాజికంగాను, రాజకీయంగాను శక్తివంతంగా ఉన్నాయి. వారికి ఆర్థిక వెనుకబాటు కారణంతో రిజర్వేషన్స్ అమలు చేయడంతగదు.ఇలాంటి చర్యలవలన సామాజి కంగా, రాజకీయంగా, బలంగా ఉన్న ఆధిపత్య కులాలు తరతరాలుగా వివక్షకు, అణచివేతలకు గురవుతున్న వర్గాలను మరింత అణచివేతకు గురి చేస్తారు. ఈ రిజర్వేషన్లు ఒక ఉద్యోగాల కోసమే కాదు. అన్ని రకాలవిద్య, ఉద్యోగ, రాజకీయ, వనరులు పంచుకోవడం లాంటి అన్నిటిలోనూ ఉంటుంది. ఆర్థి కారణంతోనే సామాజిక వెనుకబాటుతనం లేకుండా రిజర్వేషన్లు పొందడం తగదు.పేదరికాన్ని రూపుమాపి ఆయా ఆధిపత్య కులాలకు చేయూతనివ్వాలనుకుంటే ప్రైవేటీకరణను తగ్గించాలి.

-వాసిలిసురేష్, నెల్లూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

పదవ తరగతి పరీక్షలపై ఎన్నికల ప్రభావం!


పదవ తరగతి తర్వాత జీవితానికి సంబంధించి ఇంజినీరా లేకా డాక్టరా లేక వేరొకటా అనే నిర్ణయాలు తీసుకోవలసి రావడం వలన పదవతరగతి అనేది విద్యార్థుల జీవితాల్లో అతి ముఖ్యమైన దశగా చెప్పుకోవచ్చు. కాబట్టి ఉపాధ్యాయులు కూడా వారిపట్ల అంటే బాధ్యతను తీసుకుంటారు. సకాలంలో సిలబస్ మొదలు పెట్టడం, వీలైనంత తొందరలో పూర్తి చేసి మళ్లీ కొంత భాగం రివిజన్ చేసి వెనుకబడ్డ వారిని బాగా చదివిస్తూ పరీక్షలకు తయారు చేస్తారు. ఈ క్రమంలో డిసెంబర్ చివరి నాటికి సిలబస్ ముగించాల్సి ఉంటుంది. కానీ మారిన పరిస్థితుల నేపథ్యంలో ఇప్పుడు పది ఫలితాల గురించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులే కాకుండా ఉపాధ్యాయులు కూడా వారికంటే ఎక్కువ బెంగపెట్టుకోవడం తప్పని సరైంది.

బి.వెంకట శైలజ

విద్యార్థులకు పదవతరగతి అనేది ఒక చక్కని అనుభూతి. ఎందుకంటే మారిన విద్యావిధానం వలన ఒకటి నుండి తొమ్మిదవ తరగతి వరకు ప్రశాంతంగా, పట్టింపు లేనట్లుగా ఉండే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పదిలోకి రాగానే ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం, వారిని పదేపదే అప్రమత్తం చేస్తూ ప్రాముఖ్యత ఇవ్వడం వలన, అందరి దృష్టి వారిపైన ఉండటం వలన వారు కూడా అదో తరహా అనుభూతికి లోనవుతారు. ఇంకొకటి పది తర్వాత జీవితానికి సంబంధించి ఇంజనీరా లేకా డాక్టరా లేక వేరొకటా అనే నిర్ణయాలు తీసుకోవలసి రావడం వలన పదవతరగతి అనేది వారి జీవితాల్లో అతి ముఖ్యమైన దశగా చెప్పుకోవచ్చు. కాబట్టి ఉపాధ్యాయులు కూడా వారిపట్ల అంటే బాధ్యతను తీసుకుంటారు. సకాలంలో సిలబస్ మొదలు పెట్టడం, వీలైనంత తొందరలో పూర్తి చేసి మళ్లీ కొంత భాగం రివిజన్ చేసి వెనుకబడ్డ వారిని బాగా చదివిస్తూ పరీక్షలకు తయారు చేస్తారు. ఈ క్రమంలో డిసెంబర్ చివరి నాటికి సిలబస్ ముగించాల్సి ఉంటుంది. కానీ మారిన పరిస్థితుల నేపథ్యంలో ఇప్పుడు పది ఫలితాల గురించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులే కాకుండా ఉపాధ్యాయులు కూడా వారికంటే ఎక్కువ బెంగపెట్టుకోవడం తప్పని సరైంది. నిజం చెప్పాలంటే ఉపాధ్యాయులకు ఎన్నికల బెంగ పట్టుకుంది.

అడుగడుగునా అడ్డంకులు : ఆరంభంలోనే ఉపాధ్యాయుల బదిలీలు, అసెంబ్లీ ఎన్నికలు, తిరిగి పంచాయతీ ఎన్నికల కోసం ప్రారంభమైన సన్నాహాలు, ఆపై ముంచుకొస్తున్న పదోతరగతి పరీక్షలు, అందరినీ గందరగోళానికి గురిచేస్తున్నాయి. మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయడం, గడువు కేవలం 80 రోజులే ఉన్నప్పటికీ ఇందులో ఆదివారాలు, రెండో శనివారాలు, సంక్రాంతి పండుగల సెలవులు మినహాయిస్తే దాదాపు 60కి మించి పని దినాలు దక్కే అవకాశాలు లేవు. కాబట్టి ఈ లెక్కన సిలబస్ ఎప్పుడు పూర్తవుతుంది? అనే అనుమానం ఇటు ఉపాధ్యాయుల్లో, విద్యార్థులలో కనిపిస్తుంది. సిలబస్ పూర్తి కాకపోతే మరి పరీక్షలకు ఎలా సిద్ధమవుతారనే ఆందోళన తల్లిదండ్రుల్లో కనిపిస్తోంది. రాష్ట్రంలో ఈ మధ్యనెలవారీగా రిటైర్ అవుతున్న ఉపాధ్యాయ స్థానాలు భర్తీకాకపోవడంతో వాలంటీర్లను ఇచ్చినప్పటికీ నగరాలకు, పట్నాలకు దగ్గరగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చాలావరకు పరిస్థితి బాగానే ఉన్నా శివారు గ్రామాల్లో, మారుమూల ప్రాంతాల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తూ ఉండటం వల్ల సకాలంలో సిలబస్ పూర్తి కావడానికి కొంత ఇబ్బందికర పరిస్థితులున్నాయి.

సిలబస్ పూర్తికాకపోవడానికి కారణాలు : కర్ణుడి చావుకి కారణాలనేకమన్నట్లు పదో తరగతి సిలబస్ పూర్తి కాకపోవడానికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయుల కొరత ఉన్నవారిలో కొందరు పదేపదే సెలవులు పెట్టడం, మరికొందరు సంఘాల నాయకత్వాల పేరుతో విధులను విస్మరిస్తుండటం, కీలకమైన స్కూల్ అసిస్టెంటు పోస్టులు భారీగా ఖాళీగా ఉండటం కూడా సమస్యగా మారింది. ఈ ఏడు మాసాల కాలంలో దాదాపు వెయ్యి మందికిపైగా టీచర్లు ఉద్యోగ విరమణ చేసినట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది. అయితే గతేడాది వరకు హైస్కూళ్లలో టీచర్ల పోస్టులు ఖాళీగా ఉంటే, సంబంధిత విద్యాకమిటీ ఆమోదం మేరకు అర్హులైన వారిని విద్యా వాలంటీర్లుగా నియమించుకునే వారు. అయితే వారు కూడా పెద్దనగరాల్లో అయితే దొరుకుతారు కానీ పల్లెటూళ్లల్లో సరిగా అందుబాటులో ఉండరు. దీంతో టీచర్ల కొరత బోధనపై తీవ్ర



ప్రభావం చూపుతుంది. వీటన్నింటి ప్రభావంతో పదో తరగతి సిలబస్ పూర్తికాని విషయం స్పష్టమవుతోంది.

లక్ష్యం బారెడు.. సమయం మూరెడు : పదో తరగతి విద్యార్థుల లక్ష్యం గొప్పదిగా ఉండగా పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు వారికి ఉన్న సమయం మాత్రం చాలా తక్కువ ఉండటం. ఉపాధ్యాయులకు పెద్ద పరీక్షగా మిగిలిపోయింది. ఈ విద్యాసంవత్సరం ఆరంభమైనప్పటి నుంచి విద్యాబోధనకు అవాంతరాలు తలెత్తుతున్నాయనటంలో అతిశయోక్తి లేదు. వేసవి సెలవులు పూర్తయి పాఠశాలలు పునఃప్రారంభం కాగానే ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. బడిబాట కొనసాగుతుండగానే ఉపాధ్యాయుల బదిలీల సందడి నెలకొంది. బదిలీ ప్రక్రియ జూలై 15వ తేదీ వరకు కొనసాగింది. దీనితో నెలన్నర పాటుసమయం వృధాగా పోయింది. కొద్ది రోజులు తరగతులు నడిచాయో లేదో అసెంబ్లీ ఎన్నికల హడావుడి మొదలయింది. ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల విధులతో దాదాపు నెల రోజుల సమయం ఇలానే గడిచిపోయింది. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల నమోదుకు పాఠశాలల్లో చివరి మూడు మాసాల్లో ప్రత్యేక కార్యాచరణ అమలయ్యేది. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడం, వెనుకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థులకు చక్కని తర్ఫీదు ఇచ్చి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపి పరీక్షలకు బాగా తయారయ్యేవారు. కానీ ఈసారి అంత సమయం లేదు. కొన్ని చోట్ల ఏదో మొక్కుబడిగా సిలబస్ కానిచ్చేస్తున్నారు. దీని ప్రభావం విద్యార్థుల ఫలితంపై ఉంటుందనేది నిర్వివాదాంశం.

ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులుయ : గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తోంది. గ్రామపంచాయతీ ఎన్నికలకు ఆర్ఓలు, ఏఆర్ఓలుగా గెజిటెడ్ అధికారులను నియమించాలి. కానీ గెజిటెడ్ అధికారులు ఎక్కువగా లేకపోవడంతో స్కూల్ అసిస్టెంట్లను నియమించారు. ఆర్ఓ, ఏఆర్ఓలతోపాటు, ఇతర పోలింగ్ సిబ్బందిగా ఏదో రకమైన విధులను ఉపాధ్యాయులు నిర్వహించాల్సి వస్తోంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు నిమగ్నమవడంతో ప్రభుత్వ పాఠశాలల విద్య అటకెక్కిందని చెప్పవచ్చు. మూడునాలుగు గ్రామపంచాయతీలకు కలిపి ఒక క్లస్టర్ చేసి ఆర్ఓ, ఏఆర్ఓలను నియమిస్తారు. వీళ్ల స్టేజ్-1లో గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ నుంచి మొదలు నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, విత్‌డ్రా, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు పనులు చేయాలి. స్టేజ్-2లో ఆర్‌వోలు ఎన్నికల పోలింగ్, ఓట్లు లెక్కింపు, విజేతల ప్రకటన, ఉపసర్పంచ్ నియామకం వంటి పనులు చేయాలి. ఇతర సిబ్బంది పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు శిక్షణా కార్యక్రమాలు ఉంటాయి. ఇన్ని రోజులు బోధనా పనిదినాలు విద్యార్థులు నష్టపోతే, అదివిద్యార్థుల సిలబస్ పూర్తి చేయడంపై, వారిని పరీక్షకు తయారు చేయడంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. పంచాయతీ ఎన్నికల సన్నాహాలు మొదలు కావడం, మరోవైపు మార్చి 16 నుండి పదో తరగతి పరీక్షలు. ఫిబ్రవరిలో ప్రీఫైనల్ పరీక్షల నిర్వహణ కోసం విద్యాశాఖ సన్నద్ధమవడం ఉపాధ్యాయులోకాన్ని తీవ్ర గందరగోళంలో నెట్టివేయబడుతున్నది. ఖచ్చితంగా పంచాయతీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు పనిచేయాల్సి ఉంటుంది. దీంతో విద్యార్థుల చదువులు ఎలా గాడిన పెట్టాలో అర్థంకావడం లేదని చాలా మంది ఉపాధ్యాయులు వాపోతున్నారు.

సవాళ్లను అధిగమిస్తేనే సత్ఫలితాలు : ఈ ఏడాది ఉపాధ్యాయ బదిలీలు, విద్యావాలంటీర్ల నియామక ప్రక్రియ, అసెంబ్లీ, పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల విధులు పలు పాఠశాలలో ఉద్యోగ విరమణ తర్వాత ఏర్పడిన ఖాళీలు పదోతరగతి ఫలితాలపై ప్రభావం చూపనున్నాయి. అన్నింటిని అధిగమిస్తేనే సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. కానీ ఎలా అన్నదే మెజారిటీ ఉపాధ్యాయుల ప్రశ్న. ●

చమురు మంటలను ఎగదోస్తున్న అమెరికా

సి.ప్రతాప్

పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ (ఒపెక్) జనవరి నుంచి వైదొలుగుతున్నట్లు అరబ్ దేశం ఖతార్ ప్రకటించ డంతో అరబ్ ప్రాంతంలోని భౌగోళిక రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అధికారపీఠం అధిష్టించిన నాటి నుండి అమెరికా ఫస్ట్ వంటి శుష్కనినాదంతో అవకాశవాద రాజకీయాలు నడు పుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వలాభంతో చమురు ఉత్పత్తి చేస్తున్న వివిధ దేశాల మధ్య విభజించు పాలించు అనే కుట్రపూరిత దుర్విధానాన్ని పాటిస్తూ ప్రపం చంలో చమురు మంటలకు కారణభూతడయ్యాడు. ఇప్పటికే సౌదీ అరేబియా తదితర అమెరికా అనుకూల దేశాలు తమ అడుగులకు మడుగులొత్తే విధానానికి వ్యతిరేకంగా వెళ్తున్న ఖతార్‌ను వెలివేశాయి. ఒపెక్ కూటమి నుండి బయటకు వచ్చి ప్రపంచ దేశాలతో ఒంటరిగా చమురు వ్యాపారం ప్రారంభించింది. కానీ ఖతార్ ఈ కఠిన నిర్ణయం వెనుక గత కొన్నాళ్లుగా ఒపెక్ దేశాలపై పెత్తనం చేస్తున్న దేశాల వైఖరే కారణం అని నిపుణులు విశ్లేషిస్తున్నారు. కొన్నాళ్లుగా అగ్రరాజ్యం అండ చూసుకొని సౌదీ అరేబియా ఖతార్ వంటి చిన్న చమురు ఉత్పత్తి దేశాలపై పెత్తనం సాధించేందుకు ప్రయత్నిస్తోంది. తమకు అనుకూలంగా ధరలు మార్పు చేయడం, ఉత్పత్తి క్రమం, ప్రణాళికలో భారీ మార్పులు చేయడం చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. కొన్నాళ్లుగా సౌదీ అరేబియా, ఖతార్ మధ్య తలెత్తిన విభేధాల కారణంగా తాను ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఖతార్ ప్రకటించడంతో ఒపెక్ దేశాలపై పెత్తనం చేస్తున్న దేశాల తీరుకు హెచ్చరికగా పరిగణించవచ్చు. 1960 ప్రాంతంలో చమురు ఎగుమతి దేశాల కూటమిగా ఏర్పడిన నాటి నుంచి ముడిచమురు ఉత్పత్తి, ఎగుమతులపై చిన్నపాటి విభేదాలు రేకెత్తినప్పుడల్లా, వాటి పరిష్కారం కోసమే ఒపెక్ ఉనికిలోకి వచ్చింది. ఆధునిక ప్రపంచాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న చమురు ఉత్పత్తి దేశాల కూటమి అనుక్షణం అప్రమత్తతో, సంయమనంతో వ్యవహరిస్తూ ప్రపంచవా ప్తంగా తలెత్తిన పలు విభేదాలకు సామరస్యపూర్వక పరిష్కారం సాధించిన ఒపెక్ కూటమి ఏనాడూ ఇంతటిసంక్షోభానికి గురికాలేదు. ప్రపంచ ఆర్థిక అభివృద్ధి గమనంలో ఒపెక్ చాలా శక్తివంతమైన కూటమి మాత్రమే కాదు. అంతకన్నా కీలకమైనది.మొత్తంగా ప్రపంచ చమురు ఉత్పత్తిలో 40 శాతం వాటా 15 ఒపెక్ దేశాల కూటమిదే. అందులో సౌదీ అరేబియా అమెరికా అండతో పెద్దపాత్ర పోషిస్తోంది. ఒపెక్ దేశాల కూటమి మొత్తం చమురు ఉత్పత్తిలో 35 శాతం చమురుసౌదీ ఒక్కటే ఉత్పత్తి చేస్తున్నది. ఎప్పుడైతే చమురు ఉత్పత్తులపై కన్నేసి అమెరికా ఆధిపత్యం కోసం ప్రయత్నాలు ప్రారంభించిందో అరబ్ దేశాలన్నీ అతలాకుతలం అయ్యాయి. పెట్రోలియం ఉత్పత్తులపై ఆధిపత్యం కోసం దేశదేశాలను చెరబట్టి, వారి దేశ అంతర్గత వ్యవహారాలలో తలదూర్చి, దేశాధ్యక్షులను కూల్చి అమెరికా ఆరని చిచ్చుపెట్టింది. ఆయా దేశాలలో తాను తాన అంటే తందానా అనే కీలుబొమ్మ ప్రభుత్వాలను స్థాపించి, వారి వ్యవస్థలను మొత్తం తన గుప్పిట్లోకి తీసుకొనే వికృత రాజకీయ క్రీడకు తెరలేపింది. ఫలితంగా ఆయా దేశాల ఆర్థిక, సార్వభౌమాధిపత్యం మొత్తంగా ప్రమాదంలో పడింది. దేశాలు తీవ్ర అంతర్గత సంక్షోభంలో పడిపోయాయి. చమురు ధరలను ఇష్టారాజ్యంగా తమకు అనుగుణంగా నియంత్రిస్తున్నందు వలన, చమురు దిగుమతులకు వివిధ దేశాలు అమెరికన్ డాలర్లలో చెల్లించాల్సి ఉన్నందున అమెరికన్ డాలర్‌తో పోలిస్తే అనేక దేశాల కరెన్సీలు దారుణంగా బలహీనపడ్డాయి. భారత ప్రభుత్వం ఈవిషయంలో చాలా చిత్రంగా ప్రవర్తించింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నా గత నాలుగేళ్లలో కేంద్ర ప్రభుత్వం 11సార్లు ఎక్సైజ్ సుంకాన్ని సవరించింది. ధరల తగ్గుదల ఫలాన్ని వినియోగదారులకు బదిలీ చేయలేదు. మరోవైపు దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం నానాటికీ పెరుగుతున్నది. చమురు మంటల కారణంగా నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుల జీవితాలు అతలాకుతలమవుతున్నాయి. వీటి ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వాలు ఎలాంటి నియంత్రణా చర్యలు చేపట్టడం లేదు. ●

కేంద్రంపై కార్మిక వర్గం సమర శంఖం

ఉజ్జిని రత్నాకర్ రావు

జాతీయ స్థాయిలో పది కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, వివిధ ఉద్యోగ, కార్మిక అసోసియేషన్లు కేంద్రంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరపాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చింది. ఇదివరకే దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల నాయకత్వాన కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై 2015-2016 సంవత్సరాలలో దేశవ్యాప్త సమ్మెలు, 2017 నవంబర్ 9,10,11 తేదీలలో లక్షలాది మంది కార్మికులతో పార్లమెంట్ స్ట్రీట్ ఢిల్లీలో మహాపడావ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం గత నాలుగున్నర ఏళ్లుగా ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను దూకుడుగా కొనసాగిస్తున్నది. కార్మికుల, రైతుల, వ్యవసాయ కూలీల సామాజిక తరగతుల బతుకులను దిగదార్చుతున్నది. కేంద్రప్రభుత్వ విధానాల వల్ల సంపన్నుల ఆస్తులు అనేక రెట్లు పెరిగాయి. 73 శాతం సంపద 1 శాతంగా ఉన్న ధనవంతుల వద్ద కేంద్రీకృతమైంది. అందువల్లనే దేశంలో నిరుద్యోగం, కనీస వేతనాలు, గిట్టుబాటు ధరలు, దారిద్ర్యం, వలసలు తదితర సమస్యలు పరిష్కారం కావటం లేదు. కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల నిత్యావసర ధరలు పెరిగిపోయి, కార్మికుల జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయి. రైతాంగానికి గిట్టుబాటు ధర ప్రభుత్వ రుణ వసతి, నాణ్యమైన ఎరువులు, విత్తనాల సరఫరా లేకపోవటంతో ఆత్మహత్యలు పెరిగాయి. రైతుల పరిస్థితే ఇట్లుంటే అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మికుల పరిస్థితి మరీ దారుణం.కార్పొరేట్ శక్తుల చేతుల్లో కార్మికుల్ని బానిసలుగా చేసే కుట్రలో భాగంగా కార్మిక చట్టాల నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా, కార్మికులకు నష్టం జరిగే రీతిలో సవరణకు పూనుకున్నది. 8 గంటల పని విధానానికి తూట్లు పొడిచి పొడిగించే ప్రయత్నాన్ని తీవ్రతరం చేసింది. మేక్ ఇన్ ఇండియా నినాదాలతో ఫైర్ అండ్ ఫైర్ (వాడుకుని వదిలేసే) పద్ధతిలో శ్రమజీవులను బానిసలుగా మార్చే నిర్ణయాలు చేస్తున్నది. ప్రస్తుతం అమలులో ఉన్న ఉద్యోగుల భవిష్యనిధి, ఇయస్ఐ మొదలైన వాటిని సంక్షేమ కోర్టు ద్వారా విచ్ఛిన్నం చేయటానికి ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నది. సాంఘీక సంక్షేమ నిధికి కార్మికులు కూడబెట్టిన 24 కోట్ల రూపాయలను షేర్ మార్కెట్ వ్యాపారానికి మళ్లించటానికి ప్రయత్నం ఉద్దేశపూర్వకంగా మోసపూరితంగా ఈ పథకాలను ఒకే తాటిపైకి తేవాలని ప్రయత్నిస్తుంది. కార్మికుల కనీస హక్కులను, రక్షణలను, సంక్షేమ పథకాలను అమలు పర్చలేని దుర్భర పరిస్థితులను సృష్టిస్తుంది. పర్మినెంట్ ఉద్యోగి వ్యవస్థకు తిలోదకాలు ఇస్తూ కార్మికులను వాడుకొని వదిలేసి పూర్తి దుర్మార్గ చర్యకు పూనుకుంటుంది. మరోవైపు నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ చట్టానికి తూట్లు పొడిచింది. రైతాంగం తీవ్ర సంక్షోభంలోనికి కూరుకుపోయేలా చేస్తున్నది. ఇలా కార్మిక, కర్షక బాగోగులను పట్టించుకోవటం మానేసి కార్పొరేట్ సేవలో కేంద్రం మునిగితేలుతున్నది. 1957 ఇండియన్ లేబర్ కాంగ్రెస్ (ఐఎల్‌సి) 15వ తీర్మానం, 1992 సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం కార్మికుల కనీస వేతనం నేటి మార్కెట్ ధరల ప్రకారం నెలకు రూ.26 వేలు ఇవ్వాలి. అయినప్పటికీ 7వ పే కమిషన్ సందర్భంగా నిర్ణయించిన రూ.18 వేలను కనీస వేతనంగా అమలు జరపమని దేశంలోని జాతీయ కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా కోరుతున్నప్పటికీ కేంద్రప్రభుత్వం పెడచెవిన పెడుతుంది. 2016 అక్టోబర్ 26న సమాన పనికి సమాన వేతన విధానాన్ని అమలు చేయాలని సుప్రీంకోర్టు డైరెక్షన్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చినప్పటికీ వేతన విధానాన్ని అమలు పర్చటం లేదు. కనీస పెన్షన్ 6 వేలు అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల మూలధన వాటాల విక్రయం, విశృంఖలంగా సాగిస్తున్న ప్రైవేటీకరణ ఆపాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని, సాంఘీక భద్రతా చర్యలు, సంక్షేమ పథకాలు చేపట్టాలని నూతన పెన్షన్ స్కీం రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఫెడరేషన్లు దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తున్నా కేంద్రం నిరాకరిస్తుంది. ప్రొ॥ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుకు అనుగుణంగా ఉత్పత్తి ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయించి రైతాంగాన్ని ఆత్మహత్యల గండం నుండి గట్టెక్కించాల్సిన కేంద్ర ప్రభుత్వం దాగుడుమూతలు ఆడుతున్నది. గత ఎన్నికల ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాల భర్తీ చేస్తామన్న కేంద్ర ప్రభుత్వ వాగ్దానం నెరవేరలేదు. వేలాది ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగులను దగా చేస్తుంది. అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశ తదితర స్కీంల్లో శ్రామిక మహిళల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చే ప్రైవేటీకరణ చర్యలను వేగవంతం చేసింది. మరోవైపు మతం, సాంప్రదాయాలు, మూఢత్వాల పేరుతో దేశ ప్రజల ఐక్యతకు చిచ్చు పెడుతుంది. కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించడం, కార్మికుల, ఉద్యోగుల ట్రేడ్ యూనియన్ హక్కులను ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాలను ఉల్లంఘించడం, ఉద్యోగుల వేతనాల కొరకు జరిగే సంప్రదింపుల క్రమంలో 7వ పే కమిషన్ సిఫార్సు మేరకు సవరించాల్సిన వేతనాల విషయం పెడచెవిన పెట్టడం, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు నూన పెన్షన్ పథకం రద్దు చేయాలని, కనీస వేతనం అమలుకు గ్యారెంటీ కోరినా ఎటువంటి హామీ లేదు. ఈ నేపథ్యంలో న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు ఐక్యంగా చేస్తున్నసమ్మెకు రాష్ట్రంలోని కార్మికులు ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు సంపూర్ణంగా మద్దతు ప్రకటించాయి. ●

(రచయిత: ప్రధాన కార్యదర్శి ఏఐటియుసి తెలంగాణ రాష్ట్రసమితి)

ఆర్థిక సమానత్వంతోనే సమాజాభివృద్ధి



మహిళలకు సరైన ప్రోత్సాహం కల్పించినట్లయితే దేశం ప్రగతి పథంలో పయనించగలదు. సమాజంలోని మహిళలు, బాలికలకు తగినంత గౌరవం లభించడం లేదు. ప్రపంచ ఆర్థిక నివేదిక తెలియ జేసినదాని ప్రకారం స్త్రీ పురుషులిద్దరు సమానహక్కులు అనుభవిస్తున్న దేశాలు ఆర్థికంగా ఎంతో పటిష్టంగా వున్నాయి. స్త్రీల సంపాదన ఒక ప్రమాణంకాగా ఉద్యోగ అవకాశాలను. ఉత్పత్తివనరులను, ప్రభుత్వసేవలను మహిళలకు అందుబాటులోకి తేవాలి. తద్వారా మహిళల ఆర్థికస్వాతంత్రం పెరుగుతుందని బీజింగ్‌ప్లాట్ ఫారకుఫార్‌ఆక్షన్' చెప్పింది. వ్యవసాయయేతర రంగాలకు సంబంధించిన ఉద్యోగాలలో మహిళలకు అవకాశాలు పెరగాలని అధికశాతం మహిళల సాధికారతకు దారి తీస్తుందని ఐక్యరాజ్యాసమితి ప్రకటించిన మిలీనియం అభివృద్ధి లక్ష్యాలు వ్యక్తిం చేసింది మహిళలకు సంపూర్ణ ఉత్పాదక, ఉద్యోగాల లభ్యతవల్ల పేదరిక తీవ్రతను సగానికిసగం తప్పించవచ్చని ఇంటర్‌నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ అభిప్రాయపడింది. సమానత అంటేనే విభిన్న సమూహాలకు చెందిన స్త్రీపురుషుల హక్కులు, బాధ్యతలు అవకాశాలలో వివక్షను నిర్మూలించి సమానత్వాన్ని సాధించటం. సమానత్వం పేరిట మధ్య తరగతి మహిళలు ఇంటిపని బయటపని, పిల్లల్ని చదివించే పని అన్నిటిని చేస్తూ తలకు మించిన భారాన్ని నిర్వహిస్తూ సతమతమౌతున్నారు. గృహహింస, అణచివేత, వరకట్న మరణాలు బాల్యవివాహాలు, స్త్రీల జీవితాలను, బాధమయం చేస్తూనే వున్నాయి. ఆకాశంలో సగం సమాజంలో సగం మనలోసగం స్త్రీలు అన్నది సత్యం. నేటి ఆధునిక సమాజంలో స్త్రీలు ప్రతి రంగంలోనూ పురుషులతో సమానంగా పోటీ పడగలుగుతున్నారు. అయినా పురుషాధిక్య సమాజంలో స్త్రీలు నేటికి అనేక అవమానాలు, అవహేళనలు, అకృత్యాలు, అబాసుపాలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కొన్ని అభ్యంతరకరమైన ఆచారాలు, పరువుహత్యలు, కాంట్రాక్టు వివాహాలు, బాల్య వివాహాలు మహిళల స్థాయిని తగ్గిస్తున్నాయి. మనదేశంలో ఉన్న సాంఘిక పరిస్థితుల కారణంగా స్త్రీల హక్కు గురించి ఆలోచించి 1919లో ఓటు హక్కు కల్పించారు. ఈ హక్కును ఉన్నత కుటుంబాలలో ఉన్న చదువుకున్న స్త్రీలకు మాత్రమే కల్పించారు. బ్రిటిష్‌కాలంలో 1921లో మద్రాస్, ముంబయిలలో జరిగిన ఎన్నికలలో మొదటిసారిగా మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 1935 భారత ప్రభుత్వచట్టం ప్రకారం మహిళలు మొదటిసారిగా ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హత సాధించారు. కానీ 1935 నుండి 2014 వరకు మహిళలకు సంపూర్ణమైన స్థాయిలో పార్లమెంటు, అసెంబ్లీలలో సరియైన ప్రాతినిధ్యం కల్పించిన దాఖాలులేవు. రాజీవ్‌గాంధీ ప్రభుత్వ సమయంలో 735 రాజ్యాంగ సవరణబిల్లును 1989 సంవత్సరంలో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. 74వ రాజ్యాంగ సవరణ మూలంగా పట్టణ ప్రాంతాలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ రెండు చట్టలు మహిళలకు ప్రగతిని సాధించటంలో చాలా కృషి చేశాయి. భారతప్రభుత్వం మహిళల సమస్యలను పరిష్కరించుటకు జాతీయమహిళ కమిషన్ ఏర్పాటు 1992లో ఏర్పడింది. 2013లో 108వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించటం జరిగింది. కాని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. జెండర్ సమానత లక్ష్యసాధనలో మహిళల ఆర్థిక స్వావలంబన కీలకమైనది. గౌరవప్రదంగా జీవించటానికి స్వంత సంపాదన, ఒక ఖచ్చితమైన షరతు మహిళల అభివృద్ధికి, విముక్తికి తప్పనిసరి అయినది పేదకుటుంబాల మనుగడకు ఆధారం ఆయా కుటుంబాలకు చెందిన స్త్రీల సంపాదనే, స్వంత సంపాదన మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఆత్మగౌరవంతో, కూడా జీవించటానికి ఇది ఏకైక మార్గం. దీనివల్ల వారికి సామాజిక గుర్తింపు వస్తుంది. రాజకీయాలలో మహిళ భాగస్వామ్యం కల్పిస్తున్న దేశాలు చాలావరకు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయి. ప్రపంచంలో మొదటిసారిగా మహిళలకు ఆస్తిపరమైన హక్కులను కల్పించిన దేశం చైనా. మనదేశంలో లోక్‌సభలో 1952 సంవత్సరంలో 22 మంది మొత్తం శాతంలో 44, 2014, సంవత్సరంలో 461 మంది మొత్తం శాతంలో 12.3 లోక్‌సభకు ఎన్నికైన మహిళల సంఖ్య ఎన్నడూ 10శాతానికి మించిదిలేదు. రాజ్యసభలో వారిసంఖ్య 12 శాతం దాటలేదు. ఇంటాబయటా తమపై అమలవుతున్న వ్యవస్థీకృతమైన శ్రమదోపిడి పీడన, అణచివేతలను శక్తివంతంగా ఎదుర్కోగలిగే బలాన్ని పొందగలుగుతారు. దీనితో మహిళలకు తమ జీవితాలకు సంబంధించిన వ్యూహాత్మక నియంత్రణ తీసుకోగల శక్తి సమకూరు తుంది. విద్య, ఉపాధి, అవకాశాల లభ్యతలో భూమి, మూలధనం మొదలైన వనరుల పంపిణీలో అసమానతలతో ప్రారంభమైన ప్రపంచీకరణ, మార్కెటీకరణ, వాణిజ్యాకరణలు సృష్టించే వృద్ధి, అసమానలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. జెండర్ అసమానతలు తీవ్రంగావున్నా మనదేశంలో ఉద్యోగ కల్పన ప్రత్యేకించి నియత ఉద్యోగ కల్పన సమృద్ధిగావున్న సందర్భంలో జెండర్ వివక్ష నిర్మూలన విషయంలో అశావహ దృక్పధంతో ఉండటానికి వీలుంటుంది. సంపాదన పనులలో మహిళల భాగస్వామ్యం మహిళల ఆర్థిక స్వావలంబన స్థాయిని సూచిస్తుంది. ఆర్థిక పరాధీనత నుండి మహిళల విముక్తికి సాధనం. ఆర్థిక వ్యవస్థ గమనం సమ్మిళిత వృద్ధి దిశగా ముందడుగు వేయటానికి సంపాదన పనులలో మహిళ భాగస్వామ్యం పెరగాలి. మహిళల శ్రమ శక్తి సంపూర్ణంగా వినియోగించబడుతుంది. ఆర్థికాభివృద్ధికకి అనుకూలమైన అంశం. మహిళల సంపాదన వల్ల కుటుంబాలకు ఆహారభద్రత లభిస్తుంది. పేదరికం తగ్గగలదు. తమసంపాధన మీదమహిళలకు నియంత్రణ కల్గివుండడం వల్ల కుటుంబ అభివృద్ధి ప్రత్యేకించి పిల్లల చదువు, పౌష్టకాహారం, ఆరోగ్యం మొదలైన అంశాల మీద అనుకూల ప్రభావం వుంటుంది. అనియతరంగులో స్త్రీలందరిదీ ఒకే పరిస్థితి ఉంటుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వ్యత్యాసాలుంటాయి. మహిళలు ఎక్కడ గౌరవింప బడతారో అక్కడే సిరి సంపదలు వృద్ధి చెందుతాయి. ఆ కుటుంబంలో స్త్రీ ఉంటే పురుషుడు లేకపోతే ఆ ఇంట్లో పిల్లలు చక్కని మార్గనిర్దేశంలో పెరుగుతారు. అదే స్త్రీ లేకుండా పురుషుడుంటే ఆ కుటుంబం చెల్లాచెదురవుతుంది.

- సత్యం



25వ పాశురం



ఒరుత్తి మగనాయ్ ప్పిఅన్దు ఓరిరవిల్
ఒరుత్తి మగనాయ్ ఒళిత్తు వళర
తరిక్కి లానాగి, త్తాన్ తీఙ్గనినైన్ద
కరుత్తై పిழైప్పిత్తు, కఞ్జన్ వయిణ్ఱిల్
నెరుప్పెన్న నిన్ఱ నెడుమాలే! ఉన్నై
అరుత్తిత్తువన్దోం, పఱై తరుదియాగిల్
తిరుత్తిక్క శెల్వముం శేవగముంయామ్పాడి
వరుత్తముం తీర్న్దు మగిఙ్ న్దేలో
రెమ్బావాయ్!

ఇరవై ఐదవ పాట

తిరుప్పావై

ఒకామె (దేవకీ) గర్భాన జన్మించి నీవు నాడే,
ఒకామె(యశోద)వడిచేరి
మురిపించినావు
గోపెమ్మ ఒడిలోన గోప్యముగ ఒదిగి
ముద్దుముద్దుగ దినదినము
పెరుగుచుండ
దుష్టకంసుడు పంప దూతలొచ్చి
నీచేత చచ్చె, కంసుని కడుపు కాలునట్లు,
శ్రీలక్ష్మి మెచ్చిన శౌర్య సంపద నీవు
ఆశ్రితుల రక్షించ అవతరించితివి
నీ దివ్యనామములు పాడిపాడి
సేదతీర నిన్ను సేవించ వచ్చితిమి
అలుపు తీరమమ్మ ఆదుకోనాథా!
నేడు నోచిన మానోము పంట పండ.

భావం: కృష్ణుడు దేవకి కుమారుడై పుట్టి అదేరాత్రి యశోదకు బిడ్డడై పెరిగినాడు. కంసుడు చెడు ఆలోచనతో నీకు కీడు తలపెట్టగా అతని ఆలోచనను వ్యర్థము చేసిన, నిన్ను ఆశ్రయించిన వానికి మేలు చేయువాడా నిన్ను కోరటానికి వచ్చినాము. 'పర'యను వాయిద్యమును మాకు ఇమ్ము, లక్ష్మీదేవికి పొందిన ఐశ్వర్యము. చరిత్ర పాటలుగా గానము చేసి శ్రమను తీర్చుకొని ఆనందిస్తున్నాము.

ఫలం: సత్ సంతాన ప్రాప్తి. ❐

కానుక

★ బేటరీలు ఉపయోగించి ట్రాన్సిస్టర్స్, టేప్‌రికార్డర్స్ వినే వారికి బేటరీలు అయిపోయినప్పుడు రెండూ కొత్తవి వేయకుండా ఒకటి తీసేసి ఒక్కటే కొత్తది వేస్తే రెండోది కొద్దికాలం పనిచేసే అవకాశం ఉంది. ఏది కొత్తదో, ఏది పాతదో తెలుసుకోవడానికి బేటరీల తేదీ రాసిన కాగితాల్ని సెల్‌ఫోన్ పేపరుతో అతికించుకోవాలి

★ వర్షాకాలమిది. పిల్లలకు జలుబుగా ఉంటే గ్లాసు పాలలో ఒక టేబుల్‌స్పూన్ పసుపు కలిపి తాగిస్తే జలుబు మాయమవుతుంది.

★ ముఖాన్ని ఎంత గట్టిగా రుద్దితే అంత మెరుస్తుందని కొందరి భ్రమ. ముఖాన్ని గట్టిగా చేతులతో అదిమి రుద్దుకోవడం వల్ల అందం పెరగకపోగా చక్కటి చర్మం పాడవుతుంది. ❐

సూప్ తాగితే...



బరువు తగ్గాలంటే ఆహారం తినడం, మానేయడం, డైటింగ్ చేయడం వంటివి చేయనవసరం లేదు. కడుపు మాడ్చుకోనవసరం అంతకంటే లేదు. మంచి పౌష్టికాహారం తీసుకుని హాయిగా బరువు తగ్గించుకోవచ్చు. ఈవిధంగా మీరు స్థూలకాయం నుండి దూరం కావచ్చు. లావు నుంచి నాజూగ్గా తయారవ్వాలంటే కొన్ని ఆరోగ్య సూత్రాలు పాటించాలి.ప్రస్తుతం మనలో చాలామంది సూప్ తాగే అలవాటును పెంచుకున్నారు. స్థూలకాయం ఉన్న ప్రతి ఒక్కరు సూప్ త్రాగడానికి అలవాటుపడితే మంచిది. ప్రతిరోజూ భోజనం చేసే ముందు సూప్ త్రాగితే సంవత్సరంలో మీరు పెరిగే బరువులో 7కేజీల బరువు తగ్గిపోతారు. ప్రతి ఒక్కరూ సూప్ తాగడం అలవాటు చేసుకుంటే స్థూలకాయం నుండి దూరం కావచ్చు. టమాట లాంటి వెజిటబుల్ సూప్ తాగితే చాలా మంచిది. ❐



ఆకట్టుకునే శరీరాకృతి



అందుకే ఆడపిల్లల చేత ఇంటిపనులు చేయించటం ముఖ్యం. హై.బి.పి, షుగర్, హార్ట్ ఎటాక్ రాకుండా వాకింగ్ కూడా చేస్తుండాలి. గుడికెళ్లటంతో భుక్తిముక్తి కూడా లభిస్తుంది. ఇంట్లో చీపురు పెట్టి ఊడ్చి ముగ్గువేసే ఆడపిల్ల నేడు కనపడటం లేదు.

పనిమనిషి ఉందనే నిర్లక్ష్యం ఎక్కువైంది. శారీరక శ్రమంటే బరువులు మోయక్కర్లేదు. మెట్లు ఎక్కి దిగండి. బట్టలు జాడించండి. ఆ...వాషింగ్ మిషన్ ఉంది అనుకుంటే మీ అపార్ట్‌మెంట్ పై నించి కిందకి కనీసం 3ఫ్లోర్స్ ఎక్కి దిగండి చాలు పదిసార్లు అలసేదాకా. వంటిల్లే వ్యాయామశాల. భుజాలనొప్పికి, మిక్సీ వాడకుండా చక్కగా బండరోలు వాడండి. మణికట్టు, చేతివ్రేళ్లకు మంచి వ్యాయామం.

పిండి తడిపి బాగా మెత్తగా పిసకటం, వత్తటం వేయించటం, కాల్చటం వల్ల చేతులకి వ్యాయామం అవుతుంది. అంట్లు తోమటం, బాత్రూం టైల్స్ శుభ్రం చేయటం, టబ్స్‌పాచిని వదలగొట్టడం, గార్డెనింగ్, మొక్కల్ని కొమ్మలు కత్తిరించటం, నీరుపోయటం వల్ల చేతికండరాలు గట్టిపడతాయి. స్వయంగా షాపుకెళ్లి షాపింగ్ చేయటంతో మానసికంగా రిలాక్స్ అవుతారు.

నా పని నేను చేయాలి అనే గాంధీజీ మాటల్లో ఎంతో సత్యం, ఆరోగ్యం ఇమిడి ఉన్నాయి. పనిమనిషిని మానిపించి, ఆడ,మగ, పిల్ల పెద్ద ఎవరైనా సరే వారి కప్పు, గ్లాసు, కంచం తోమి కడగడం, ఎవరి బట్టలు వారు ఉతికి ఆరేయడం మొదలుపెడితే రోగాలు మటుమాయం సుమా!

అలాగే చిన్నా చితకా ఆరోగ్యంగా ఉండాలంటే కుర్చీకి రెస్టు ఇవ్వాలి. ఆ...మమ్మల్ని నేలమీద కూలబడమంటారా అని కాదు.

అలా కుర్చీకి అతుక్కుపోతే, లాంగ్‌సిట్టర్ అయితే హార్టు, షుగర్ పేషెంట్స్ అవటం. ఖాయం. డెస్క్ జాబ్ చేసే వారి సిట్టింగ్ అవర్స్‌ని చూడండి. నిద్రకి ఎనిమిది గంటలు వదిలేస్తే మిగతా 90శాతం అలా కూచుని టి.వి.తో, ఆఫీసుపనితో గడిపేస్తారు. ఇలా కూచోటంతో మెటబాలిక్, కార్డియో వాస్క్యులర్ సిస్టంకి నష్టం కలుగుతుంది. దీనితో హైపర్ టెన్షన్, కార్డియో వాస్కులర్ డిసీజ్, ఒబెసిటీ, టైప్-2 షుగర్, కేన్సర్ వచ్చే ఛాన్సు ఎక్కువ.

అమెరికన్ పరిశోధన ప్రకారం, అలా కుర్చీకి అతుక్కుపోవటం త్వరగా చావుని కొనితెచ్చుకోవటమే. పైగా హిప్, స్పైన్, షోల్డర్, నెక్‌పెయిన్‌కి బాధ్యులం మనమే అవుతాం. కండరాలు ఒకే పొజిషన్‌కి అలవాటు పడి పూర్ బాడీ బాలెన్స్, కదలకపోవటం జరిగే ప్రమాదం ఉంది. కీ-బోర్డుపై వంగి టైపింగ్ చేస్తే అలా వంగి నడవటమే అలవాటు అవుతుంది. కాళ్లను క్రాస్ చేసి కూచుంటే హిప్, లోయర్ బాడీ ప్రభావితం అవుతుంది.


మరి లాంగ్ సిట్టింగ్‌కి ఎలా బ్రేక్ ఇవ్వాలి? మొబైల్‌లో ప్రతి గంటకీ ఐదునిమిషాలు బ్రేక్ ఇవ్వాలి అనేలా అలారం సెట్ చేయాలి. టి.వి ముందు అలా కూలబడకుండా కాసేపు అటు,ఇటు నడుస్తూ కళ్లకు కూడా విశ్రాంతి ఇవ్వాలి.

ఆహారంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.

నేడు స్త్రీలకి పనులు తక్కువై శరీరం విపరీతంగా లావెక్కుతోంది. ముఖ్యంగా 20ఏళ్ల యువతులు, వధువుల కోసం వెతికే పెళ్లికాని ప్రసాదులకు పాపం లావుగా ఉన్న అమ్మాయిలే ఎక్కువగా తగలటంతో పెళ్లి కాకుండా ఉండిపోతున్నారని ఒక సర్వేలో తేలింది.

బ్రేక్‌ఫాస్ట్‌లో పండ్లు పచ్చికూరగాయాలు ఆహారంగా తీసుకోండి. ఇవి ఆకలిమితంగా ఉండటానికి జ్ఞాపకశక్తికి చక్కని శరీరాకృతికి మంచి ఛాయ రావడానికి తోడ్పడుతుంది.

మధ్యాహ్న భోజనంలో అన్నం ఆకుకూరలు,పప్పు, మజ్జిగ తీసుకోవాలి. భోజనానికి ముందుగా ఒక గ్లాసు నీరు త్రాగాలి. ఒక టమాట లేదా ఓ దోసకాయ మిరియాలపొడి చల్లుకు తినాలి. కాఫీ, టీలు చాలా వరకు తగ్గించాలి. ఒకటి లేదా రెండు సార్లు తాగితే పరవాలేదు. నిమ్మరసం వారానికి ఒకసారి తాగితే ఎంతో మంచిది. అంతే కాకుండా వర్క్ చేసేటపుడు అలాగే కుర్చీలో కాకుండా కొంచెం సేపు ఎక్సర్‌సైజ్ బాల్‌పై కూచుంటే మజిల్స్ యాక్టివ్‌గా ఉంటాయి. ఫోన్‌ని ఎప్పుడూ నించునే రిసీవ్ చేసుకుని మాట్లాడండి. రెండు నిముషాలైనా నించునే ప్రయత్నం చేయాలి. ఇక కాస్త దూరం అయినా నడవటం ఫ్రెండ్స్‌తో, మెసేజ్ పంపకుండా వారి దగ్గరకు నడచుకుని వెళ్లి మాట్లాడటం చేయాలి. లిఫ్ట్ బదులు మెట్లను ఎక్కి దిగాలి. మీరు స్కిప్పింగ్ లేదా వాకింగ్ క్రమం తప్పకుండా చేస్తే మీ శరీరాకృతి మీ చేతుల్లోనే ఉంటుంది. ❐



ముత్యాల ముగ్గులు



సునేత్రి బూర్గుల
విరాట్‌నగర్
హైదరాబాద్

15 చుక్కలు
5 వరుసలు
అటు ఇటు వదిలి
5 వరకు
సరిచుక్కలు



విజయలక్ష్మి

22 చుక్కలు
2 వరుసలు
2 వచ్చేవరకు
సరిచుక్కలు



సి.రాజ్యలక్ష్మి,
ఎ.ఎస్.రావ్ నగర్,
హైదరాబాద్

17 చుక్కలు, 7 వరుసలు
7 వరకు సరిచుక్కలు

ఇది మీకు తెలుసా?



పిల్లల్లో క్రమశిక్షణ, క్లాసులో అల్లరివాడ్ని కంట్రోల్ చేయాలంటే కొట్టడం, తిట్టడం బదులుగా అల్లరి చేసిన పిల్లవాడ్ని గోడవైపు తలపెట్టి అటే చూస్తుండమనాలి. క్లాసు పిల్లలు వాడి వీపు వెనుక ఉంటారు. అలా ఓ పావుగంట నించో పెట్టాక "సారీ టీచర్! నేనింక అల్లరిచేయను" అని బుద్ధిగా మసలుతాడు. ఈ విషయాన్ని అమెరికన్ చైల్డ్ సైకాలజిస్టులు తెలిపారు. పిల్లల్ని ఈ పనిలో మీరు నాకు సాయం చేయండి అంటే చేయరు. 16ఏళ్ల ఆడపిల్ల కూడా తల్లికి వంటింట్లో సాయపడదు. "పాపా! నేను బాగా అలసిపోయాను. ప్లీజ్, చాయ్ తయారుచేయవూ? కాస్త ఆ గ్లాసులు కడగవూ?" అని బుజ్జగించి అడగాలి. కాలిఫోర్నియా యూనివర్శిటీ ఈ మధ్య రీసెర్చి చేసి ఓ విషయాన్ని కనుగొంది. అదేమిటంటే, ప్రేమలేక, అది తక్కువ అయి అవిశ్వాసం వల్ల పెళ్లిళ్ల బెడిసి కొడుతున్నా యట. మనం ఒకర్ని ఒకరు మోసగించుకోరాదు అని వధూవరులు మనఃపూర్వకంగా అనుకుని ఆచరించాలి. అడ్జస్టు అవ్వాలి.

20వేల మంది పై సర్వే చేస్తే ఓ కొత్త విషయం బైటపడింది. 80శాతం మంది సండే నైట్ ఇన్సోమ్నియాతో బాధపడుతున్నారుట. ఆదివారం రాత్రి నుంచే మర్నాటి మీటింగుకి కావల్సిన హంగామా, పూర్తి కావల్సిన ఫైల్స్‌ని గూర్చి ఆలోచిస్తారుట.

శుక్రవారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం దాకా భలే ఉషారుగా ఉండే వ్యక్తులు ఆదివారం రాత్రి చిరచిరలాడతారుట. ఆటపాటలతో, డ్రాయింగ్, మ్యూజిక్‌తో గడపాలి. అప్పుడు ఈ చికాకులు పోతాయి అంటున్నారు నిపుణులు. ❐

ప్రత్యేక విమానంలో వెంకన్న దర్శనానికి




ఎన్టీఆర్ బయోపిక్‌లోని మొదటి భాగం కథానాయకుడు నేడు (బుధవారం) విడుదల కాబోతోంది.. సంక్రాంతి సీజన్‌లో రిలీజ్ అవుతున్న తొలిసినిమా ఇది.. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు అన్ని థియేటర్లను ఈసినిమా తాకనుంది.. కాగా ఈచిత్రం టీం విడుదలకు ముందుగా తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారి దర్శనానికి బయలు దేరింది.. సినిమా విజయం కోసం ఏడుకొండల స్వామివారి ఆశీస్సులు కోసం బాలయ్య , విద్యాబాలన్, సాయి కొర్రపాటి, విష్ణు ఇందూరి, నందమూరి కళ్యాణ్‌రామ్, సుమంత్ కలిసి తిరుమలకు పయనమయ్యారు.. స్పెషల్‌గా ఒక చార్టర్డ్ ఫ్లైట్‌ను బుక్ చేసుకున్నారని తెలిసింది.. స్వామి దర్శనం అనంతరం తిరుపతిలో సినిమా ప్రమోషన్‌లో పాల్గొన్న తర్వాత హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు..



మాస్ కోసమే ఇలా

వరుస సక్సెస్‌లను తన ఖాతాలో వేసుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి.. ఇపుడు ఆయన ఎఫ్2 రూపంలో పెద్దసవాల్ ఫేస్ చేస్తున్నారు.. చాలా ఆలస్యంగా విడుదలకు అయిదు రోజులుముందుగా ట్రైలర్‌ను విడుదల చేశారు. అభిమానుల స్పందన బాగానే ఉంది.. ఒక సీన్‌లో తమన్నా, మెహ్రీన్ ఇద్దరూ బికినీలో రావటం విశేషం..ఇదిలా ఉంటే ఈ సినిమా కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అని చెప్పిన విషయం విదితమే.. ఇలా ఇద్దరు హీరోయిన్లు ఒకేసారి అలా నడిపించటం మాత్రం ముమ్మాటికీ మాస్ కోసమేనట.. అందండీ సంగతి.

ప్రభాస్ చిత్రానికి సంగీతం



జిల్ ఫేం రాధాకృష్ణ కమార్ దర్శకత్వంలో ప్రభాస్ తన 20వ చిత్రంలో నటిస్తున్నారని తెలిసిందే.. తాజాగా మొదటి షెడ్యూల్ ఇటలీలో పూర్తిచేసుకుంది కూడ.. లవ్‌స్టోరీ నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈచిత్రంలో ప్రభాస్ సరసన పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రానికి బాలీవుడ్ సంగీత దర్శకుడు అమిత్ త్రివేది సంగీతం అంది స్తున్నారు.. ఆయన టాలీవుడ్ లోకి మెగాస్టార్ చిరంజీవి సైరా సినిమాతో ఎంట్రీ ఇస్తున్న సంగతి విదితమే..



పారితోషికం రిటన్

శర్వానంద్, సాయి పల్లవి నటించిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ పడి పడిలేచే మనసు ఇటీవల విడుదలైంది.. ఈచిత్రం అనుకున్నంత విజయం సాధించకలే పోయింది.. దీంతో నిర్మాతలకు సాయి పల్లవి తను తీసుకున్న రెమ్యూనరేషన్‌ను వెనక్కి ఇచ్చేసిందట.. గతంలో అపు డప్పుడు హీరోలు ఇలా చేసిన సంఘటనలు ఉన్నాయి. అయితే ఒక హీరోయిన్ కూడ నిర్మాత గురించి ఆలోచించి తన పారితోషికాన్ని తిరిగి ఇచ్చేయటం ఇదే మొదటిదని అనుకుం టున్నారు..

'రంగస్థలం'తో కెరీర్ బిగ్గెస్ట్ హిట్ కొట్టిన మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ నటించిన తాజా చిత్రం 'వినయ విధేయ రామ'.. ఈచిత్రం ఈనెల 11న విడుదలవుతున్న సందర్భంగా రామ్‌చరణ్ మంగళవారం మీడియాతో మాట్లాడారు.. ఆ విశేషాలు..



నేను, తారక్ షాకయ్యాం

ఈసినిమాలో రామ్ పాత్రలో నటించాను.. ప్రతి ఇంట్లో ఇలాంటి వాడు ఒకడు ఉండాలి అనుకునే పాత్ర నాది.. రాముడు టైప్లో వినయంగా ఉంటూ అవసరమైతే విధ్వంసం కూడ సృష్టించే టైప్‌లో ఉంటుంది ఈ పాత్ర. ఒకనటుడు గా ఒక దానికే పరిమితం కాకుండా అన్ని జోనర్లలో సినిమాను చేయాలనేదే నా ఉద్దేశ్యం.. 1980లో నాన్నగారుకూడ అన ఇన జోనర్లలో సినిమాలు చేశారు.. జోనర్ కంటే కూడ ఒక సెన్సిబుల్ సినిమా చేయాలనుకున్నాను.. అందుకే ఈసినిమాకు అంగీకరించాను.. నాకు ఇంకా సమయం ఉంటే బాగుండేది అన్పించింది.. రంగస్థలం షూటింగ్ అయిపోయాక 25న రోజుల గ్యాప్‌లో ఈచిత్ర షూటింగ్‌ను మొదలుపెట్టాం.. బోయపాటికి ఉన్న కమిట్‌మెంట్స్ అలాగే నా కమిట్‌మెంట్స్ వల్ల సినిమా షూటింగ్‌ను తొందరగా మొదలుపెట్టాం.. అయితే డైరెక్టర్‌కు ఉన్న క్లారిటీ వల్ల నాకు ఈపాత్ర చేయటం పెద్ద కష్టమేమి అన్పించలేదు. రాజమౌళి మళ్లీ డి గ్లామరైజ్డ్ పాత్రను సృష్టించారు.. ఈ పాత్ర ప్రేక్షకులకు చాలా బాగా కనెక్ట్ అవుతుంది.. ఈసినిమా కోసం చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.. ఈ ఏడాది మొత్తం ఈసినిమాకే కేటాయించాను.. ఎన్టీఆర్ నాకు చాలా క్లోజ్ ఫ్రెండ్ ఎప్పటి నుంచో ఒక చిత్రంలో మా ఇద్దరి కాంబినేషన్ సీన్లు చాలా బాగా వస్తున్నాయి.. ఎన్టీఆర్‌తో కలిసి పనిచేస్తుండటం మంచి అనుభూతి .. కేవలం నాన్నగారి సినిమాల కోసం మాత్రమే పెట్టాను.. అందులో నేను హీరోగా కూడ సినిమాలు చేయను..నాకు చాలా మంది నిర్మాతలు ఉన్నారు.. ప్రస్తుతానికైతే వేరే హీరోలతో సినిమాలను ప్రొడ్యూస్ చేసే ఆలోచన లేదు. సినిమాలో కేవలం యాక్షన్ కాదు..అన్నిఅంశాలుంటాయి.. బోయపాటిగారు టైటిల్స్‌లో నాకు జయజానకి నాయక అంటే చాలా ఇష్టం.. ఈ సినిమా టైటిల్‌ను వినయ విధేయ రామ అని చెప్పగానే ఆ టైటిల్‌కు దగ్గరగా ఉందనిపించింది.అంతేకాకుండా కథకు దగ్గరగా ఉండే టైటిల్ ఇది.

ఒక ఆర్టిస్టుగా చేయాలనేదే నా ఆర్టిస్ట్‌గా నా భావన..80 దశకంలో నాన్నగారు అన్ని జోనర్ మూవీస్ చేస్తూ వచ్చారు. అలా ఒక జోనర్‌కే పరిమితం కాకుండా సినిమాలు చేయాలనుకుంటున్నాను. ముఖ్యంగా జోనర్ కంటే సెన్సిబుల్ సినిమాలను కన్విక్షన్ ఉన్న డైరెక్టర్లతో చేయాలనుకుంటున్నాను.. బోయపాటిగారిలో ఉన్న కన్విక్షన్, క్లారిటీ ఎంతో నచ్చుతుంది.

మార్చిలో రంగస్థలం విడుదలైన తర్వాత 15 రోజుల్లోనే ఈసినిమాను స్టార్ట్ చేశాం.. ఎందుకంటే ఇద్దరికీ వేర్వేరు కమిట్‌మెంట్స్ ఉన్నాయి. ఎక్కువ సమయం లేదు.




మిర్చి తర్వాత శివగారితో సినిమా చేయాలనుకుంటున్నాను.. నాతో పనిచేస్తామని వచ్చిన ఆయనకు నాన్నగారు దొరికారు.. నాన్నగారి సినిమా తర్వాత కొరటాల శివగారితో నా సినిమా డెఫనెట్‌గా ఉంటుంది.. నేను డైట్ చేస్తేపనిచేయలేను.. ఏదో డైరెక్టర్లు అడిగితే ఆ సీన్ కోసం కాస్త ఆగుతాను.. కానీ ఆ సీన్ పూర్తికాగానే శుభ్రంగా తింటాను.

ప్రతి సినిమా రంగస్థలం లాగానే రావాలనుకుంటే కష్టమే.. కథ విన్నపుడు మంచి ఫీల్ కలిగిగే.. దర్శకుడు క్లారిటీతో ఉన్నారనిపిస్తే , కచ్చితంగా సినిమా చేయటానికి రెడీ అయిపోతాను.

భద్ర నుంచి ఇప్పటి వరకు బోయపాటిగారి సినిమాను చూస్తే.. ఆయన సినిమాల్లో ప్రేమ, యాక్షన్ ఎలిమెంట్స్ అన్నీ ఉంటాయి. యాక్షన్ ఎలిమెంట్స్ ఆయన బలం.. అవి లేకుండా ఆయన సినిమాలు చూడటం చాలా కష్టం.. యాక్షన్ పార్ట్ ఎక్కువగా కనిపస్తుంది.. కానీ అంత ఎక్కువ కనపడదు.. సినిమాలోని యాక్షన్ పార్ట్ కూడ కన్వీసింగ్‌గా ఉంటుంది.. సినిమాలో అన్ని అంశాలున్నాయి కాబట్టే సినిమాకు యుబైఎ సర్టిఫికెట్ ఇచ్చారు. ఈసినిమాలో రాంబో లుక్ గురించి రెండేళ్ల క్రితమే బోయపాటిగారు నాకు చెప్పారు.. వేరే వాళ్ల ఫేస్‌తో ఆ టాటూస్ ఉన్న ఆ లుక్‌ను డిజైన్ చేసి నాకు చూపించారు. ఆ లుక్ విషయంలో ఆయన పట్టుబట్టి కూర్చున్నారు. అజర్ బైజాన్‌లో యాక్షన్ పార్ట్‌ను వేసవిలోనేచేద్దామని అనుకున్నాం. కానీ ఆ షెడ్యూల్ వెనక్కి జరిగి జనవరిలో చేయాల్సి వచ్చింది. అంత తక్కువ టెంపరేచర్‌లో షూట్ చేయటం చాలా కష్టమైనా ఆ జోష్ చేసేశాం.. ప్రతిసినిమా చేసేటపుడు ప్రెజర్ ఉంటుంది.. కానీ అదే ఆలోచిస్తూ కూర్చుంటే అందరి డైరెక్టర్లతో సినిమాలు చేయలేం.. ప్రస్తుతం బోయపాటిగారు సక్సెస్‌ఫుల్ కమర్షియల్ డైరెక్టర్.. ఆయన కష్టపడి రాసుకున్న సబ్జెక్టు ఫ్యామిలీ సహా చూడదగ్గ చిత్రంగా భావిస్తున్నాను.

గ్యాంగ్ లీడర్ లాంటి సినిమాచేయాలనుకున్నా..కానీ ఇది ఆ సినిమా అని నేను అనుకోవటం లేదు.. సాధారణంగా నేను హీరోగా నటించే సినిమాలకు సంబంధించి విదేశాలకు వెళ్లినపుడు నా పర్సనల్ టీంకు ప్యాకెట్ మనీ ఇస్తుంటాను.. ఇక నిర్మాతగా కాబట్టి యూనిట్ అందరికీ ఇవ్వాలి.. ఖైదీనెం 150 సినిమాకు కూడ యూనిట్‌కు ప్యాకెట్ మనీ ఇచ్చాను.. అలాగే సైరా షూటింగ్‌ను విదేశాల్లో చేస్తున్నపుడు ప్యాకెట్ మనీ ఇచ్చాను.. ఎందుకంటే అది నా ప్రొడక్షన్ .. నేను యూనిట్‌ను బాగాచూసుకుంటూ అవుట్‌పుట్ బాగా వస్తుందనే నమ్మకం.

అందరం హ్యాపీగా సినిమాలు చేశాం.. అన్నీ మంచి సినిమాలు..నిర్మాతలకు బాగా డబ్బులు వచ్చాయి.. అలాంటి సమయంలో కలెక్షన్లుపెడితే బాగుండదనిపించింది.. నిర్మాతలకు , డిస్ట్రిబ్యూటర్లకు డబ్బులు వచ్చి ఫ్యాన్స్ ఎందుకు కొట్టుకోవటం అన్పించింది.. కలెక్షన్లు చెప్పటం అనేది చిన్నవిషయం దాంట్లో కాంపిటీషన్ ఎందుకు? కాంపిటీషన్ ఉంటే చేసే క్యారెక్టర్లలో, చేసే విధానంలో ఉండాలి.. నాసినిమాలకు నిర్మాతలకైతే కలెక్షన్లు గురించి ఎక్కడా చెప్పకండా అని చెప్పాను.. ఒకవేళ వాళ్లు పెడితే వాళ్ల ఇష్టం.. వాళ్ల సినిమా..



బయట ఏం జరుగుతుందో తెలుసుకోవాలని నాకూ ఉంటుంది.. అయితే అది పబ్లిక్‌గా ఉండకూడదని అనుకుంటాను.. అందుకనే ఇన్‌స్టాగ్రామ్‌లో సీక్రెట్ అకౌంట్‌ను ఓపెన్ చేశాను.

సందర్భాన్ని బట్టి మేం రియాక్ట్ అవుతుంటాం.. అలాంటి సందర్భాలేవీ రాకపోతే రియాక్ట్ కాము.. నేను, తారక్ ఎప్పటి నుంచో కలిసే ఉన్నాం.. సోషల్ మీడియా ఇపుడు ఎక్కువైంది.. కాబట్టి తెలుస్తుందంతే.. మహేష్‌తో ఇప్పుడిపుడే ఎక్కువగా ఇంటరాక్ట్ అవుతున్నాను.. ఇలా అందరినీ కలుపుకుని పోయే విధాన్ని నాన్నగారు చెన్నైలో స్టార్ట్‌చేశారు. ఇపుడు నేను కూడ అదే ఫాలో అవుతున్నాను.


ఆర్‌ఆర్‌ఆర్ తొలి షెడ్యూల్ అయిపోయింది.. అంతా బావుంది. నాకు తారక్‌కు బయట మంచి స్నేహ ం ఉండటంవల్ల సెట్‌లో ఈజీగా అన్పించింది.. సంక్రాంతి తర్వాత రెండో షెడ్యూల్ ఉంటుంది.. ఇలాంటి ఓ మంచి ఆఫర్ వచ్చినందుకు నేను, తారక్ షాకయ్యాం.. రాజమౌళిగారు తప్పకుండా జస్టిఫికేషన్ ఇస్తారనుకుంటున్నాను.. ప్రస్తుతం తెలుగులో హ్యాపీగా ఉన్నాను.. బాలీవుడ్ గురించి ఆలోచించటం లేదు. నా నిర్మాణంలో సైరా చిత్రాన్ని కూడ దక్షిణాదినే విడుదల చేయాలనుకుంటున్నాను. బాలీవుడ్ గురించి ఇపుడే ఆలోచించటం లేదు. ఎక్కువ ఆశ పడటం లేదు.

బాలీవుడ్‌కు పరిమితం అయ్యేనా?



ముకుంద, ఒక లైలా కోసం చిత్రాల్లో నటించి హీరోయిన్‌గా పరిచయం అయిన బ్యూటీ పూజా హెగ్డే.. ఆ తర్వాత బాలీవుడ్‌కు హృతిక్ మూవీ మొహెంజదారో చిత్రం కోసం వెళ్లింద. తెలుగులో డిజె చిత్రంతో గ్రాండ్‌గా రీ ఎంట్రీ ఇచ్చింది.. అందాల ప్రదర్శనలతోపాటు ఫుల్ ఎనర్జిటిక్ నటనతోముద్దుగుమ్మ పూజా అందరి దృష్టిని ఆకర్షించింది.. ఆ చిత్రం తర్వాత తెలుగులో పూజా లక్కీబ్యూటీగా పేరు గఢించింది.. ఎన్టీఆర్‌తో అరవింద సమేత , బెల్లంకొండ సాయితో కూడ ఓ సినిమా చేసింంది. ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తోంది ఇటీవలే తాను ఒక పెద్ద సినిమాలో ఎంపిక అయ్యానని తెలిపింది.. ఇదిలా ఉంటే తెలుగులో బాగా పాపులర్ అయిన ఈ భామ త్వలరో బాలీవుడ్‌కు పరిమితం అయ్యేనా అంటూ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. తాజాగా వచ్చిన ఆఫర్‌తో బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా మారిపోయి అక్కడ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా లక్కీ బ్యూటీ మారిపోవటం ఖాయం అంటున్నారు.. బాలీవుడ్ క్రేజీ డైరెక్టర్ రోహిత్‌శెట్టి నుంచి ఆమె ఆఫర్ లభించింది.. రోహిత్ శెట్టి ఇటీవలే సింబా సినిమాతో భారీ విజయాన్ని అందకున్న సంగతి తెలిసిందే. ఆయ తన తదుపరి చిత్రాన్ని అక్షయ్‌కుమార్‌తో చేయబోతున్నారు. అందులో హీరోయిన్‌గా పూజాహెగ్డేను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.

దసరాకు సిద్ధం



చిరంజీవి తాజా చిత్రం సైరా.. షూటింగ్ అంతకంతకూ ఆలస్యమవుతున్న సంగతి తెలిసిందే. పైగా భారీ విజువల్ గ్రాఫిక్స్ తో ఈసినిమాను తొందరగా రిలీజ్ చేయలేనిపరిస్థితి ఏర్పడిందని తెలిసింది. ఈఏడాది సంక్రాంతి బరిలో సైరా చిత్రాన్ని రిలీజ్ చేయాలని భావించాని.. చిత్రీకరణ వేగంగా పూర్తి కాలేకపోయింది.. ఇదే విషయాన్ని నిర్మాత , నటుడు రామ్‌చరణ్ తాజా ఇంటర్వ్యూలో ధృవీకరించారు.. 'సైరా చిత్రీకరణ ఆలస్యమైందని, అయితే అన్ని పనులు పూర్తిచేసి ఈఏడాది దసరాకు విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.. అంతేకాదు సైరా బడ్జెట్ గురించి టాప్ సీక్రెట్‌ను చరణ్ రివీల్ చేశారు.. ఈసినిమాకు రూ.250 కోట్ల మేర బడ్జెట్ వెచ్చించామని తెలిపారు. దీన్ని బట్టి సైరా చిత్రాన్ని ఇండియన్ స్క్రీన్‌పై ఏ స్థాయిలో తెరకెక్కించనున్నారో అర్థం చేసుకోవచ్చు.. సైరా చిత్రాన్ని నాన్నకు కానుకగా ఇవ్వాలని అమ్మ కోరారు.. అందుకే ఈచిత్రాన్ని రాజీలేకుండా నిర్మిస్తున్నానని, చరణ్ గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయం విదితమే..

న్యూ ఫొటో లుక్ తమన్నా



యూట్యూబ్ సరిగా వాడుకునేలా..

చాలా మంది ఫోన్‌లో కానీ, కంప్యూటర్‌గానీ యూట్యూబ్ ఓపెన్ చేయగానే అర్థం పర్థం లేని సెన్సేషనల్ టైటిల్స్‌తో కూడిన వీడియోలు కనిపిస్తూ ఉంటాయి. అలాగని యూట్యూబ్ నిండా అలాంటి కంటెంటే ఉంటుందా, అనే సందేహం చాలా మందికి వస్తుంది. అసలు విషయం అదికాదు. సబ్జెక్టుకు సంబంధించిన మరింత నాలెడ్జ్ కోసం, డ్యాన్స్, పాటలు పాడటం వంటి వాటిని ప్రాక్టీస్ చేయాలంటే ప్రతి దాని గురించి యూట్యూబ్‌లో వీడియోలు ఉంటాయి. ఫేక్ వీడియోలను చూడడం ఆపేసి, ఉపయోగపడే కంటెంట్ యూట్యూబ్‌లో బ్రౌజ్ చేసి వాచ్ చేయడం




మొదలుపెడితే ఇకపై అలాంటి మంచి కంటెంట్ ఆటో సజెషన్లుగా వస్తుంటుంది.

ఇటీవలి కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ అనే పదాలను మళ్లీ మళ్లీ వింటూ ఉన్నారు కదా! మన జీవితం మొత్తాన్ని మార్చేసే ఈ కొత్త టెక్నాలజీలు ఎక్కువగా ఇష్టపడే విషయాలను మళ్లీ మళ్లీ చూపిస్తుంటుంటాయి. వివాదాస్పదమైన అంశాలు చూస్తూ పొల్యూట్ అయితే ఆ ఊబి నుండి బయటకు రావడం చాలా కష్టం.

యూట్యూబ్ మెషీన్ లెర్నింగ్‌లో ఇరుక్కోకుండా ఉండాలంటే ఫోన్‌లో గానీ, కంప్యూటర్లో గాని యూట్యూబ్ ఓపెన్ చేసి కొన్ని సెట్టింగులు చేయాలి. యూట్యూబ్ అప్లికేషన్‌లో మెనూలోకి వెళ్లి సెట్టింగ్స్‌లోకి వెళ్లవద్దు అందులో హిస్టరీ అండ్ ప్రైవసీ అని ఒక విభాగం ఉంటుంది. అందులోకి వెళ్లి అన్నింటికంటే మొదట క్లియర్ వాచ్ హిస్టరీ అని కనిపించే మొదటి ఆప్షన్ సెలెక్ట్ చేసుకోవాలి. స్క్రీన్ మీద వార్నింగ్ మెసేజ్ కనిపిస్తుంది. దాని కింద ఉండే క్లియర్ వాచ్ హిస్టరీ అనే పదం క్లిక్ చేయాలి. మళ్లీ చెత్త వీడియోలు ఉంటుంటే సెట్టింగ్స్ స్క్రీన్‌లో కనిపించే పాజ్ వాచ్ హిస్టరీ అనే ఆప్షన్ ఎంచుకోవాలి. దాంతో పరోక్షంగా చెత్త వీడియోల గొడవ ఉండదు.

నచ్చని వీడియో యూట్యూబ్ అప్లికేషన్‌లో సజెషన్స్‌లో చూపిస్తే దాని పక్కన ఉండే మూడు చుక్కల మెనూలోకి వెళ్లి నాట్ ఇంట్రెస్టెడ్ అనే బటన్ క్లిక్ చేయాలి. దాంతో యూట్యూబ్ చెత్త వీడియోలు చూపించటం తగ్గిస్తుంది.

యూట్యూబ్ మెషీన్ లెర్నింగ్‌కి చెత్త వద్దు, మంచి కంటెంట్ కావాలి అన్న విషయం ఎప్పటికప్పుడు ఓపిక చేసుకుని ట్రైనింగ్ ఇవ్వలిగితే ఖచ్చితంగా యూట్యూబ్ ద్వారా మనం మంచి కంటెంట్ పొందటానికి అవకాశం ఉంటుంది. టైం వేస్ట్ వీడియోలకు దూరంగా ఉండాలనుకోవాలి కాని టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది కదా అని గాసిప్స్ చూస్తూ పనికిరానివాళ్లుగా మిగిలిపోకూడదు.






లెన్స్ ఎటైనా తిప్పవచ్చు!



ఇప్పటి వరకూ చూసిన ప్రొజెక్టర్లలో కెమెరా లెన్స్ ఒక కోణంలోనే స్థిరంగా ఉండడం చూశాం. దాన్నే కావాల్సినట్లుగా సెట్ చేసుకుని వీడియోలు చూసాము. ఇప్పుడు ప్రొజెక్టర్లు కొత్త శక్తిని పుంజుకున్నాయి.ఎటు కావాలంటే అటు తిప్పుకునే రొటేటింగ్ లెన్స్‌తో రూపొందించిన దీన్ని ఏదో ఒక దిక్కుకే లెన్స్ స్థిరంగా అమర్చి ఉండవు. రొటీన్‌గా గోడపై ప్రదర్శించవచ్చు. లేదంటే లెన్స్‌ని పైకి తిప్పి గదిలోని సీలింగ్‌పైన ప్లే చేయవచ్చు. ఇంకా చెప్పాలంటే లెన్స్‌ని కిందికి తిప్పి నేలపై ప్రదర్శించవచ్చు. లేదంటే లెన్స్‌ని పైకి తిప్పి గదిలోని సీలింగ్‌పైన ప్లే చేయవచ్చు. సౌకర్యం మేరకు యూజర్ ఫ్రెండ్లీగా ప్రదర్శిం చేందుకు అనువైన ప్రొజెక్టర్లు అన్నమాట. ఈ తరహాలో అందుబాటులోకి రానున్న మొదటి ప్రొజెక్టర్ ఇదే. 100 అంగుళాల పరిమాణంలో వీడియోలను ప్రదర్శిస్తుంది.

పిల్లల ఫోన్ లాక్ చేసే యాప్‌లు


కొన్ని పరిస్థితులలో పిల్లలకు స్మార్ట్ ఫోన్‌లు ఇవ్వక తప్పడం లేదు. అయినప్పటికీ పిల్లలు ఫోన్‌ని ఎంత సమయం వాడాలి? ఏయే అవసరాలకు వాడాలి, వేటికి అనుమతివ్వాలి వంటి నిర్ణయాలు తల్లిదండ్రులే మేనేజ్ చేసేలా గూగుల్ ఫ్యామిలీ లింక్ యాప్‌ని అందిస్తోంది. ఇన్‌స్టాల్ చేసుకుని పిల్లలకు ప్రత్యేక అకౌంట్‌లను క్రియేట్ చేయవచ్చు. యాక్టివిటీ రిపోర్టుల రూపంలో ఆండ్రాయిడ్ డివైజ్‌లలో ఏమేం చేస్తున్నారో మానిటర్ చేయవచ్చు. ఏయే యాప్‌లు ఇన్‌స్టాల్ అవ్వాలనేది కూడా నిర్ణయించవచ్చు. కొన్ని యాప్‌లను ఇన్‌స్టాల్ చేసేందుకు పిల్లలు ప్రయత్నిస్తే బ్లాక్ చేయవచ్చు. టీనేజర్లకు సరిపడే యాప్‌లను గూగుల్ రికమండ్ చేస్తే వాటిని పిల్లల ఫోన్లలో ఇన్‌స్టాల్ చేయవచ్చు. నిర్ణీత సమయంలో మాత్రమే ఫోన్‌ని వాడేలా టైమ్‌లిమిట్ పేట్టే వీలుంది. అవసరమైతే ఫోన్‌ను లాక్ చేయవచ్చు.



వాట్సప్‌లో సరికొత్త ఫీచర్లు

వాట్సప్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ కొత్త ఫీచర్లతో వినియోగదారులను ఆకర్షిసో_ంది. కొన్ని నెలల క్రితం, మెసేజ్‌కు వేరుగా రిప్లై ఇచ్చుకునే విధంగా డిజైన్ చేసింది. ఎవరైనా మెసేజ్ చేసినప్పుడు, దాన్ని గట్టిగా నొక్కి, రిప్లై ఇవ్వచ్చు. మళ్లీ రిప్లై విధానంలో మార్పు తీసుకొస్తామని వాట్సప్ ప్రకటించింది. స్వైప్ టు రిప్లై ఆప్షన్‌ను త్వరలో వాట్సప్‌కు అనదంగా జత చేస్తుంది. ఈ ఫీచర్ అందుబాటులోకి వస్తే మెసేజ్‌కు రిప్లై ఇవ్వడానికి నొక్కాల్సిన పని ఉండదు. స్వైప్ చేస్తే చాలు. రిప్లై బాక్స్ ప్రత్యక్షమవుతుంది.

ఐఓఎస్ వెర్షన్‌లో పిక్చర్ ఇన్ పిక్చర్ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. యూట్యూబ్ వీడియోలు పంపించినప్పుడు ఆ లింక్ క్లిక్ చేస్తే నేరుగా ఆ వెబ్‌సైట్‌లోకి రీడైరెక్ట్ అయ్యేది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల తరహాలో వాట్సాప్‌లోనే వీడియోను చూసే విధంగా రూపొందిస్తున్నారు.



భూతాపాన్ని నిరోధించేలా..

భూతాపం మానవ స్వయంకృత అపరాధమే. జీవన విలాసం కోసం మానవులు చేపడుతున్న కార్యకలాపాల వల్లే భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మనం శ్వాస తీసుకునే ప్రక్రియలో విడుదలయ్యే బొగ్గుపులుసు వాయువు, వాహనాలు, పరిశ్రమలు విడుదల చేసే మిథేన్, కార్బన్‌మోనాక్సైడ్, అమ్మోనియా వంటి విషవాయువులే వాతావరణ మార్పుకు కారణభూతమవుతున్నాయి. వీటిని హరిత గృహవాయువులంటారు. సూర్యకిరణాలు భూమిపై ప్రసరించి చాలా వరకు తిరిగి ఆకాశంలోకి పరావర్తనం చెందుతాయి. ఈ విష వాయువులు ఆకాశంలో ఒక దట్టమైన వలయంలాగా ఏర్పడి, సూర్యకిరణాలు తిరిగి ఆకాశంలోకి వెళ్లకుండా అడ్డుకుంటాయి. ఫలితంగా వేడిమి భూమి మీదనే ఉండిపోతుంది. అందువల్ల భూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీనినే హరితగృహ వాయు ప్రభావం అంటారు. భూమిపై నుండి పరావర్తనం చెందే పరారురణ కిరణాలు ఎక్కువ తరంగ ధైర్ఘ్యం కలిగి ఉండటం వల్ల, వాటిని విషవాయువులు గ్రహించి, భూ ఉష్ణోగ్రతలను పెంచుతాయి.



సహజ వనరులను విచక్షణారహితంగా కొల్లగొట్టడం వల్ల కూడ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అడవులు కొట్టేయడం వల్ల, మొక్కలు పెంచకపోవడం వల్ల వాతావరణంలో బొగ్గు పులుసు వాయువు సాంద్రత పెరిగిపోతున్నది. మొక్కలు బొగ్గు పులుసు వాయువును తీసుకుని ప్రాణ వాయువును మనకందిస్తాయి. భూవాతావరణంలో 360 పి.పి.యం.(పార్ట్స్ పర్ మిలియన్) ఉండాల్సిన బొగ్గు పులుసు వాయువు సాంద్రత ప్రస్తుతం 400 పి.పి.యం.కు పెరిగింది. ఇది 600కు చేరితే మానవాళి మనుగడకు ముప్పు ఏర్పడుతుంది.

జాతీయ వాతావరణ అధ్యయనం ప్రకారం భూగోళం అనూహ్యంగా వేడెక్కుతోంది. గత 1300 సంవత్సరాలలో ఎన్నడూ లేని అత్యధిక ఉష్ణోగ్రతలు నేడు నమోదవుతున్నాయి. పారిశ్రామిక విప్లవం వల్ల ప్రపంచం ఎంతో అభివృద్ధి సాధించింది. కానీ క్రమేపీ అదే పర్యావరణ వ్యవస్థకు గొడ్డలిపెట్టుగ పరిణమించింది. పరిశ్రమల అవసరాల కోసం శిలాజ ఇంధనాలను మండించడం వల్ల, బొగ్గుపులుసు వాయువు వంటి విషవాయువులు వాతావరణంలో పేరుకుని పోతున్నాయి. ఈ కర్బన ఉద్గారాలు దుప్పటి పొరలా పరుచుకుని, సౌరశక్తిని గ్రహించి భూతాపానికి కారణమవుతున్నాయి.



అమెరికా ప్రిన్స్‌స్టన్ విశ్వవిద్యాలయ పరిశోధకుల అధ్యయనం ప్రకారం గత 8 లక్షల సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా భూవాతావరణంలో ఆక్సిజన్ వాయువు పరిమాణం గణనీయంగా తగ్గిపోయింది. శిలాజ ఇంధనాలను మండించడం వల్ల ఆక్సిజన్ పరిమాణం అతి వేగంగా తగ్గిపోయి, బొగ్గు పులుసు వాయువు పరిమాణం విపరీతంగా పెరిగిపోతున్నది. వాతావరణం మార్పులు సహజంగానే సంభవించేవే అయినా మానవ చర్యల వలన అవి వేగవంతం అవుతున్నాయి. దీని వల్ల కూడ భూతాపం పెరిగిపోతుంది. కుళ్లిన ఆహారం హరిత గృహ వాయువైన మిథేన్‌ను విడుదల చేస్తుంది. అంతకంతకు పెరిగిపోతున్న భూతాపానికి రిజర్వాయర్లు కూడా కారణభూతమవుతున్న హరిత గృహ వాయువుల్లో దీనికి 1.3 శాతమని పరిశోధకులు తెలిపారు. హరితగృహ వాయువులలోని దీని 1.3 శాతంని పరిశోధకులు చెందిన విద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలలో తేలింది. సహజసిద్ధమైన జలవనరులకు భిన్నంగా రిజర్వాయర్లు బొగ్గ పుసులు వాయువు, మిథన్ నైట్రేజ్‌ఆక్సైడ్ వంటి హరితగృహ వాయువులను విడుదల చేసే సేంద్రీయ పదార్థాలను పోగు చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయం రంగం కూడా 20 నుండి 25 శాతం వరకు హరిత గృహ వాయువుల విడుదలకు కారణమవుతున్నది. కర్బన ఉద్గారాల విడుదలతో ఇంధన రంగం 47 శాతం ఉంటే, వ్యవసాయం 25 శాతం ఎడారీకరణ 11 శాతం కారణమవుతున్నాయి.

విలయం రాక ముందే దీనికి కారణమయ్యే వాతావరణ మార్పులను అడ్డుకోవాలి. నిప్పుల కుంపటిలా మారుతున్న భూగోళాన్ని చల్లబరిచేందుకు కృషి చేయాలి.



మోడీ సంక్రాంతి గిఫ్ట్

ముంబై, జనవరి 8: పెద్ద నోట్ల రద్దుకన్నా ముందే రూ.11, రూ.21నోట్లు కూడా ముద్రించాలని కేంద్ర ప్రభుత్వం భావించింది. దీనిపైన చర్చలు కూడా జరిగాయి. హిందువుల వేడుకలు, పండగల్లో షగుణ్ అంటే బహుమతి రూపంలో రూ.11,రూ.21, రూ.51 ఇస్తుంటారు. అందుకే అంతే విలువగల నోట్లు ముద్రించాలని కేంద్రం భావించిం దట. అయితే రెండేళ్ల కిందట పెద్దనోట్ల రద్దును సామాన్యులు ఇప్పటికీ మర్చిపోలేరు. రూ.వెయ్యి, రూ.రెండు వేలు, రూ.500 కొత్తది, రూ.200 నోట్లను ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. పెద్దనోట్ల రద్దుకన్నా ముందే రూ.11, రూ.21 నోట్లు కూడా ముద్రించాలని కేంద్రం భావించింది. దీనిపైన చర్చలు కూడా జరిగాయి. హిందువుల వేడుకలు, పండగల్లో బహుమతి రూపంలో రూ.11, రూ.21, రూ.51 ఇస్తుంటారు. అందుకే అంతే విలువ గల నోట్లు ముద్రించాలని కేంద్రం భావించిందట. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రాజీవ్ మెహ్రిషి ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆర్‌బిఐతో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనపై చర్చలు జరిపింది. అసాధారణ విలువ గల నోట్లు ప్రవేశపెడితే చలామణిలో సమస్యలు వస్తాయని ఆర్‌బిఐ అభ్యంతరాలు చెప్పడంతో ఈ ప్రతిపాదన అలా నిలిచిపోయింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం నోట్ల రద్దు ప్రతిపాదనపై కసరత్తు చేసింది. ఒకవేళ ఆర్‌బిఐ కేంద్రం ప్రతిపాదనలకు ఒప్పుకొని ఉంటే ఇప్పుడు రూ.11, రూ.21నోట్లు ఎప్పుడో చలామణిలో ఉండేవి. ఎటిఎమ్ వాడకం అంటే ఒకప్పుడు కేవలం పట్టణవాసులకు మాత్రమే తెలిసుండేది. ఈ పేరు బ్యాంకు ఖాతా ఉన్న ప్రతివారికి తెలిసేఉంటుంది. చాలా మంది ఎటిఎర్ అనగానే ఆ సమయంలోనైనా డబ్బులు తీసుకోవచ్చు అనుకుంటారు. కానీ దీని అసలు రూపం అసింక్రోనస్ ట్రాన్స్ ఫర్ మోడ్. ఒకప్పుడంటే బ్యాంకులో ఉన్న డబ్బులు తీసుకోవాలంటే బ్యాంకుకు వెళ్లి, ఫాం నింపి క్యాషియర్‌కి ఇస్తే కొంత సేపు నిలబడిన తర్వాత లైన్‌లో నిలబడి డబ్బులు తీసుకోవాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు అలా కాదు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఎటిఎంలు వచ్చేశాయి. అవి ఎక్కవ పడితే అక్కడ మనకు అందుబాటులో ఉంటున్నాయి. ఈ అధునాతన టెక్నాలజీని వినియో



గించడం చాలా తేలిక. తక్కువ సమయం పడుతుం ది. కేవలం పిన్ నంబరు ఎంటర్ చేయడంతోనే సెకన్లలో కరెన్సీ వచ్చేస్తుంది. మళ్లీ మీ మొబైల్ నంబరుకు సంక్షిప్త సందేశాలు కూడా వస్తాయి. మరి ఎటిఎంలోనే దొంగ నోట్లు వస్తే ఎవరైనా మనకు దొంగ నోట్లు ఇస్తే ఏం చేస్తాం వాటిని తిరిగి వారికే ఇచ్చేసి మంచి నోట్లని తీసుకుంటాం. కానీ ఎటిఎం మెషియన్ నుండేదొంగ నోట్లు వస్తే ఏం చేయాలో తెలియక తలపట్టుకుని గగ్గోటు పెడుతాం. కానీ వాటిని కూడా అసలైన నోట్లుగా మార్చుకొనే పద్ధతి ఉందని చాలా మందికి తెలియదు. ఎటిఎంలలో దొంగనోట్లు వస్తే మామూలుగా బ్యాంకుకి వెళ్లి అడుగుతుంటాం. ఎటిఎం నుంచి డబ్బు విత్‌డ్రా చేసినప్పుడు మీకు నోట్లలోగానీ, లెక్కల్లో తేడా అనిపిస్తే అక్కడే ఎటిఎం లోపలే ఉండి వాటిని లెక్కపెట్టాలి. దొంగనోట్లు అని అనుమానం వచ్చినా, చిరిగిన నోట్లు వచ్చినా అప్పటికప్పుడే ఎటిఎంలోని సిసి కెమెరావైపు ఆ నోట్లను చూపించాలి. ఎటిఎంలో మనకు నకిలీ నోట్లు వస్తే వెంటనే అక్కడ ఉండేసెక్యూరిటీ గార్డుకు సమచారం ఇవ్వాలి. సెక్యూరిటీ గార్డు వద్ద ఉండే రిజిస్టర్‌లో మీరు విత్‌డ్రా చేసిన మొత్తం, అసలైన నోట్లు ఎన్ని, నకిలి నోట్లు ఎన్ని వచ్చాయి. ఎటిఎం స్లిప్ నంబర్, నోటు నంబర్లు, తేదీ, సమయం వివరాలు రాసి సంతకం చేయాలి. ఆ తర్వాత బ్యాంకుకి వెళ్లి మేనేజర్‌కి ఒక లెటర్ ద్వారా కంప్లైట్ చేయాలి. లెటర్‌తో పాటు ఎటిఎం స్లిప్ జీరాక్స్, బ్యాంఉ పాస్‌బుక్ జీరాక్స్‌లని జతచేసి, ఎటిఎం వద్ద రిజిస్టర్‌లో రాసిన వివరాలని అందించాలి. బ్యాంకు వారు మీ దగ్గర ఉండే నకిలీ నోట్లని తీసుకొని వాటిని స్కాన్ చేసి నకిలీ నోట్లా కాదా! అని పరిశీస్తారు. అవి నకిలీ నోట్లే అయితే మీరు ఇచ్చిన వివరాలని సరిచేసుకొని సరైన నోట్లని తిరిగి ఇస్తారు. ఇకా కంప్లైంట్ చేసే సమయంలో ఎటిఎం స్లిప్‌ని, నకిలీ నోట్లని, కంప్లైంట్ లెటర్‌ని ఫోటోలు తీసి పెట్టుకోవడం ఇంకా ఉత్తమమైనది. ముగింపు రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం ప్రతి బ్యాంకు పైన చెప్పిన విధంగా చేయాలి. అలా కాకుండా తమకు ఏం సంబంధం లేదని మాట్లాడితే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
వక్రాంగీ	37.20	3.05
టాటామోటార్స్	179.95	2.62
ఎస్‌బ్యాంకు	192.35	2.78
లూపిన్	841.70	2.59
పిసి జ్యుయెల్లరీ	82.75	2.48
ఐటిసి	284.25	0.92
డిఎల్‌ఎఫ్	181.50	0.95
ఆయిల్‌ఇండియా	176.45	1.06
టాటాస్టీల్	491.35	1.20
బయోకాన్	629.15	1.37
బాటాఇండియా	1131.45	0.56

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు	21.03.00	-0.83
డాబర్‌ఇండియా	416.40	-0.96
హిండాల్కో	206.50	-0.98
బిపిసిఎల్	351.95	-1.01
ఎన్‌టిపిసి	146.95	-1.11
భెల్	71.35	-1.25
అపోలోటైర్స్	228.80	-0.59
గెయిల్‌ఇండియా	354.60	-0.70
టిసిఎస్	1893.55	-0.23
ఇన్ఫోసిస్	670.05	-0.25
ఒఎన్‌జిసి	147.45	-0.27

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	97
డ్రెస్స్‌డ్	(Dressed)	109
విత్ స్కిన్	(with skin)	158
స్కిన్‌లెస్	(Skinless)	180

జనవరి 31 తర్వాత టివి ఛానెళ్ల మాటేమిటి?

ముంబై, జనవరి 8: టివి ఛానెళ్ల విషయంలో ట్రాయ్ తీసుకున్న నిర్ణయం సామాన్యుల్ని గందరగోళానికి గురిచేసినా, గడువును జనవరి 31 వరకు పెంచడంతో అందరూ కొంత ఊరట పడ్డారు. అయితే ట్రాయ్ గడువును పెంచి 10 రోజులైంది. మరోవైపు జనవరి 31 దగ్గర పడుతోంది. జనవరి 31లోగా ఛానెళ్లు ఎంచుకోకపోతే ఏం జరుగుతుంది? ఇవీ ఇప్పుడు కొత్త అనుమానాలు. కొత్త ధరలు, ఛానెళ్ల ఎంపిక వ్యవస్థ గురించి సామాన్యులకు తెలియచేయాలని టివి ఆపరేటర్లను ఆదేశించింది ట్రాయ్. రూ.130 ప్లస్ జిఎస్‌టి మొత్తం సుమారు రూ.154 చెల్లించి బేసిక్ ప్యాక్ తీసుకుంటే 100ఫ్రీ టు ఎయిర్ ఛానెళ్లు వస్తాయి. అందులో 26 దూరదర్శన్ ఛానెళ్లు తీసేస్తే 500ఫ్రీ టూ ఎయిర్ ఛానెళ్ల నుంచి 74 ఛానెళ్లను కస్టమర్లే ఎంచుకోవచ్చు. ఇవికాకుండా వేరే ఛానెళ్లు చూడాలనుకుంటే మాత్రం రూ.1నుంచి రూ.19మధ్య చెల్లించాల్సి ఉంటుంది. ఒకే గ్రూప్‌లోని ఛానెళ్లు తీసుకోవడానికి బొకేలు అందిస్తున్నాయి సంస్థలు. ఈ కొత్త విధానం వల్ల ప్రేక్షకులు తాము చూడాలనుకునే ఛానెళ్లను మాత్రమే ఎంపిక చేసుకునే వెసులుబాటు దొరికిందన్న వాదన ఓవైపు ఉన్నా, ఇలా ఒక్కో ఛానెల్‌కు ఒక్కో రేటు చెల్లించడం ద్వారా చివరకు మొత్తం బిల్లు గతంలో కంటే ఎక్కువవుతోందన్న మరో వాదన కూడా వినిపిస్తోంది. ఆపరేటర్లు వేర్వేరు ఛానెళ్లతో బొకే, ప్యాకేజ్ అందిస్తున్నా, వాటా ధరలూ సామాన్యులకు భారంగా మారుతున్నాయన్న చర్చ జరుగుతోంది. ఛానెల్ ఎంపిక చేసుకోకపోతే జనవరి 31న తర్వాత ఆగిపోతాయా అన్న సందేహాలు తలెత్తున్నాయి. పాత పద్ధతి నుంచి కొత్త పద్ధతిలోనే సులభంగా మారొచ్చని చెబుతున్న ట్రాయ్, జనవరి 31 తర్వాత ఏం జరుగుతుందన్న విషయం మాత్రం చెప్పలేదు.

మోడీ సర్కార్ చివరి బడ్జెట్‌కు ముహూర్తం!

న్యూఢిల్లీ, జనవరి 8: కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం చివరి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. మరో మూడు, నాలుగు నెలల్లో ఎన్నికలు ఉండటంతో వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్ ఉండబోతోందని అంచనా. లోక్ సభ ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టబోయే ఈ బడ్జెట్‌నే ఓట్ ఆన్ అకౌంట్, మధ్యంతర బడ్జెట్ అంటారు. ఆ తర్వాత కొత్తప్రభుత్వం ఏర్పడ్డాక పూర్తిస్థాయి బడ్జెట్ ఉంటుంది. త్వరలో లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ పార్లమెంట్ సంయుక్త సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 2018లో ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టారు. అప్పుడు జనవరి 29నుంచి ఏప్రిల్ 6 వరకు రెండు సెషన్లలో అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. ఈ సారి మాత్రం జనవరి 29 నుంచి ఫిబ్రరి 9వరకు బడ్జెట్ సెషన్ జరగనుంది. ఆ తర్వాత పార్లమెంట్ మార్చి 5న సమావేశమవుతుంది. ఏప్రిల్ 6న సమావేశాలు ముగుస్తాయి. కేంద్ర బడ్జెట్ 2019 జనవరి 31, ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టు అవకాశముంది. గత ఐదు సార్లు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు ఆరోసారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వార్షిక నివేదికను ఎకనమిక్ సర్వే అంటారు. బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ఒకటి, రెండు రోజుల ముందు ఎకనమిక్ సర్వేను సమర్పిస్తారు. గతంలో రైల్వే బడ్జెట్ వేరుగా ఉండేది. కానీ ఎన్‌డిఎ ప్రభుత్వం రైల్వే బడ్జెట్‌ని కేంద్ర బడ్జెట్‌లో భాగంగా ప్రవేశపెడుతోంది. కాబట్టి ప్రత్యేకంగా రైల్వే బడ్జెట్ ఏదీ ఉండదు. కేంద్ర బడ్జెట్‌లోనే రైల్వే ప్రాజెక్టులకు కేటాయింపులు ఉంటాయి.

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	426	Hyderabad
నెక్ రేట్లు (9 - 1 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ.5.00		(Retail Price Rs.5.00)
విజయవాడ	453	Vijayawada
గోదావరి	453	Godavari
విశాఖపట్నం	458	Visakha
వరంగల్	441	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	494	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	492	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	430	Namakkal

ఎయిరిండియాకు నిధుల కష్టాలు!

ముంబై, జనవరి 8: ప్రభుత్వ రంగ విమాన యాన సంస్థ అయిన ఎయిర్‌ఇండియా ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతోంది. గత కొన్ని నెలలుగా ఆర్థిక పరిస్థితి మరింత పెరిగింది. దీంతో ఎయిరిండియాలో పనిచేస్తున్న సిబ్బందికి డిసెంబరు నెల వేతనం కూడా ఇవ్వలేదు. గత ఏడాది కొన్ని నెలలు కూడా 20వేల మంది సిబ్బందికి వేతనాలు ఎయిరిండియా ఇవ్వలేకపోయినట్లు తెలుస్తోంది. మిలిగిన ప్రభుత్వ రంగ సంస్థల్లాగానే, ఎయిరిండియా కూడా ఉద్యోగులకు కూడా నెలాఖరి పనిరోజునే ఆ నెల జీతాలు చెల్లించాల్సి ఉంది. అయితే డిసెంబరు నెల జీతాలను జనవరి ఏడో తేదీ వరకు ఉద్యోగులు ఎవరకీ ఇవ్వలేదని, జీతాలు ఎప్పటికల్లా ఇస్తారన్న విషయం లోను ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదని అధికార వర్గాలు తెలిపాయి. ఇది ఎయిర్‌ఇండియాలో ఆర్థిక కష్టాలోల మరింత

ఉద్యోగులకు అందని జీతాలు

ముదురుతోందనడానికి నిదర్శనంగా మారింది. ఈ పరిణామాలతో ఉద్యోగులు తమ భవితవ్యం



పై ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఎయిరిండియా అధికార ప్రతినిది వద్ద పిటిఐ స్పందన కోరగా, జీతాల చెల్లింపు ప్రాసెస్‌లో ఉన్నట్లు చెప్పారు. అయితే ఎప్పటికల్లా వేతనాలు చెల్లిస్తారన్న విషయంలో మాత్రం ఎలాంటి స్పష్టమైన హామీని ఇవ్వలేకపోయారు. వేతనాలు లేటుకావడంతో తమ బ్యాంకు రుణాలపై ఇఎంయూలను సరిగ్గా చెల్లించలేకపోతున్నట్లు ఎయిరిండియా ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎయిరిండియా సంస్థపై దాదాపు రూ.55,000కోట్ల రుణాల భారం ఉంది. ప్రతి యేటా ఎయిరిండియా నష్టాలు పెరుగుతున్నాయి. అయితే 2017-18 సంవత్సరంలో ఎయిర్‌ఇండియా రూ.5,337 కోట్ల నష్టాలను నమోదు చేసుకుంది. అంతకుముందు సంవత్సరంలో ఇది రూ.6,281కోట్లుగా ఉంది.

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, జనవరి 8: దేశీయ స్టాక్ మార్కెట్లు చివరికి లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 131 పాయింట్లు పెరిగి 35,981పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 30 పాయింట్లు పెరిగి 10,802 వద్ద నిలిచింది. మధ్యాహ్న ట్రేడింగ్ నుంచి ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ ఇంట్రాడేలో సాంకేతికంగా కీలకమైన 36,000పాయింట్ల మైలురాయిని మరోసారి దాటింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధాల పరిష్కారం దిశగా చర్చలు ప్రారంభమైన నేపథ్యంలో యూరోపియన్ స్టాక్ మార్కెట్లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. దీంతో దేశీయంగా సెంటిమెంటు మెరుగుపడినట్లు నిపుణులు పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌ఇలో పిఎస్‌యు బ్యాంకులు దాదాపు 3 శాతం పెరగ్గా, ఫార్మా 1.5శాతం పెరిగింది. మీడియా 1.25శాతం క్షీణించింది. నిఫ్టీ అతిపెద్ద సంస్థలలో సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా మోటార్స్, ఎస్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐబి హౌసింగ్, గ్రాసిమ్ ఇండియా, బజాజ్ ఆటో, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ 4.2శాతం నుంచి 1.25శాతం మధ్య పెరిగాయి. అయితే జీ 3 శాతం క్షీణించగా, యుపిఎల్,



కోటక్ బ్యాంకు, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్, ఎన్‌టిపిసి, గెయిల్ ఇండియా, హిండాల్కో, ఎంఅండ్ ఎం, బజాజ్ ఫైనాన్స్ 1.7శాతం నుంచి ఒక శాతం మధ్య డీలాపడ్డాయి. అదేవిధంగా చిన్న షేర్లు కూడా మార్కెట్లు పతనాన్ని వీడినప్పటికీ, చిన్న షేర్లలో మిశ్రమ ధోరణి నమోదైంది. బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్ 0.2శాతం క్షీణించగా, స్మాల్‌క్యాప్ అదేస్థాయిలో పుంజుకుంది.

బులియన్ ధరలు


	8 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజి)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజి)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజి)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39570	41528

రుణాల కోసం ఎన్‌బిఎఫ్‌సిల ఫీట్లు...!!

ముంబై, జనవరి 8: 2018లో అత్యంత ఎక్కువగా నష్టపోయిన దేశీయ పారా బ్యాంకులు ఇప్పుడు పునర్ నిర్మాణ చర్యలు చేపడుతున్నాయి. నగదు లభ్యత కొరత, ఐఎల్‌ఎఫ్‌ఎస్ సంక్షోభం వంటివి ఎన్‌బిఎఫ్‌సి కంపెనీలను డీలాపడేశాయి. ప్రస్తుతం దేశంలోని నాన్ బ్యాంకింగ్ సంస్థలు తమ నిధుల సమీకరణకై డిబెంచర్ బాండ్లను విక్రయానికి పెట్టాయి. మ్యూచువల్ ఫండ్స్ మీద ఆధారపడటం కుదించి సొంతంగా నిధుల సమీకరణ కోసం నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ల అమ్మకాల ద్వారా నిధులను సమీకరించుకోనున్నాయి. ఐఐఎఫ్‌ఎల్, పిరమాల్ కేపిటల్, ఎల్‌అండ్‌టి ఫైనాన్స్, మణప్పురం ఫిన్, ఆదిత్య బిర్లా, టాటా కేపిటల్ ఫైనాన్స్, ఇండియా బుల్స్ వంటి కంపెనీలు తమ కమర్షియల్ పేపర్స్ విక్రయం ద్వారా ఇన్వెస్టర్లను ఆకర్షించే ప్రయత్నంచేస్తోంది. నగదు లిక్విడిటీ సమస్యలను ఈ నిధుల సమీకరణ, రుణ యత్నాలు తీరుస్తాయని అవి భావిస్తున్నాయి. రానున్న రెండు, మూడు నెలల్లో ఈ సంస్థలు దాదాపు రూ.15,000 నుంచి రూ.20 వేల కోట్ల నిధులను సమీకరించుకునే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లకు నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ బాండ్లను అమ్మడం ద్వారా ఈ నిధులు సమకూరుతాయని అవి పేర్కొంటున్నాయి. ఎన్‌బిఎఫ్‌సిలు ఎదుర్కొంటున్న ఈ పరిస్థితుల్లో 2010 సంవత్సరం తర్వాత ఇంత పెద్ద మొత్తంలో ఎన్‌సిడిల అమ్మకాలు జరగడం ఇదే మొదటి సారని ఇండోస్టార్ కేపిటల్ సంస్థ పేర్కొంది. ఈ బాండ్ల మీద విస్తృతమైన, ఆకర్షణీయమైన లాభాలను ఇన్వెస్టర్లు, లేదా బాండ్ కొనుగోలుదారులు సంపాదించవచ్చు. అదీ మార్కెట్లలో వడ్డీరేట్లు సమతౌల్యంగా ఉంటేనే అని ఎనలిస్టులు భావిస్తున్నారు. ప్రస్తుతం వీటిమీద వడ్డీరేట్లు 8.50శాతం నుంచి 9.50శాతంగా ఉన్నాయి. ఈ బాండ్ల కాల పరిమితి 3,5,7,10 సంవత్సరాలుగా ఉన్నాయి. ప్రస్తుతం ఎన్‌బిఎఫ్‌సిలు జారీచేస్తున్న కమర్షియల్ పేపర్స్, ఎన్‌సిడి బాండ్లు పన్ను పరిధిలోకే వస్తాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. నాన్ బ్యాంకింగ్ కంపెనీలకు ఈ నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు నిధుల పెంపుకు సహాయపడతాయి. రుణ విస్తరణకు, ద్రవ్య లభ్యత పెంచడానికి ఈ ఎన్‌సిడిలు దోహదపడతాయని ఎనలిస్టులు పేర్కొంటూన్నరు. నిధుల లభ్యతతో తిరిగి తమ కంపెనీ కార్యకలాపాలు పునరుద్ధరించనున్నట్లు ఇండియా బుల్స్ వంటి కంపెనీలు ప్రకటించాయి. దేశ వ్యాప్తంగా గత సంవత్సరం నుంచి కొన్ని పారా బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు తమ కార్యకలాపాలను నిలిపివేశాయి. నగదు లభ్యత కొరవడటం, ఆర్‌బిఐ, కేంద్ర ప్రభుత్వం వీటి పట్ల సానుకూలంగా స్పందించే వరకూ ఇది తమ వ్యాపార కార్యక్రమాలను నలిపివేయాల్సి వచ్చింది. ఐఎల్‌ఎఫ్‌ఎస్ సంక్షోభం తర్వాత నాన్ బ్యాంకింగ్ సంస్థలు స్వల్పకాలిక రుణాలను తీసుకోవడానికి భయపడుతున్నాయి. కమర్షియల్ పేపర్స్ విక్రయాల మీద స్వల్పకాలిక రుణాలు తీసుకుని రుణాలు చెల్లించలేని స్థితికి గతంలో ఐఎల్‌ఎఫ్‌ఎస్ చేరింది. దీంతో నాన్ బ్యాంకింగ్ సంస్థల పనితీరుపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కాగాప్రస్తుం ఈ సంస్థలు పబ్లిక్ ఇష్యూ ద్వారా, కమర్షియల్ బాండ్ల అమ్మకాల ద్వారా తిరిగి నిధుల సమీకరణకు ముందుకొస్తున్నాయి. ఐఐఎఫ్‌ఎల్, డిహెచ్‌ఎఫ్ ఎల్, ఇండియా బుల్స్, పిఎన్‌బి హౌసింగ్ వంటి సంస్థలు తమ కమర్షియల్ పేపర్స్‌ల మీద వాటాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ సిపిలు స్వల్పకాలిక రుణాలకు సెక్యూరిటీస్‌గా పనికొస్తాయి. గతంలో ఇవే నాన్ బ్యాంకింగ్ సంస్థలను భయపెట్టాయి. ఇప్పటికే ఎడల్వీజ్ గ్రూప్ డిబెంచర్ల అమ్మకాల ద్వారా రూ.1,000 కోట్లను సమీకరించకుంది. రిటైల్ పోర్షన్ రూ.మూడు వందల కోట్లుగా, 178కోట్లు క్వాంటమ్ బాండ్లను ఆఫర్ చేసింది. ఇక మహీంద్రా ఫైనాన్స్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ వంటి కంపెనీలు తమ ఎన్‌సిడిల విక్రయాలకు చందాదారులను ఓపెన్ చేశాయి.



జైట్లీ కొత్త బడ్జెట్‌లో పన్నుశ్లాబులు మార్పేనా?



న్యూఢిల్లీ, జనవరి 8: సార్వత్రిక ఎన్నికలకు వస్తున్న సంవత్సరంలో ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెడుతున్న చివరి బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఆదాయపు పన్ను పరంగా కొత్త వరాలేమైనా ఉంటాయా అన్నదే ఇపుడు దేశవ్యాప్తంగా ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఆదాయపు పన్నుశ్లాబ్‌లలో ఆర్థిక మంత్రి ఈ ఏడాది ఎలాంటి పన్ను మినహాయింపులు, రాయితీలు కొత్తగా ప్రకటించలేదు. ఎన్నికలు ముంచుకువస్తున్నందున ఈ సారైనా బడ్జెట్‌లో ప్రతిపాదిస్తారని అంచనా. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంలో ఆరో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. ఈ బడ్జెట్ ప్రభావం లోక్‌సభ ఎన్నికలపై ఉంటుందని సర్వత్రా అంచనా. ఈ ఏడాది కేవల తాత్కాలిక బడ్జెట్‌ను మాత్రమే ప్రవేశపెడతారు. పదవీకాలం పూర్తవుతున్న ప్రభుత్వం తాత్కాలిక బడ్జెట్‌ను లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రవేశపెడుతుంది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టాయి. ఆమ్ ఆద్మీ చూపులు ఎక్కువగా ఆదాయపు పన్నుశ్లాబ్‌పైనే ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో ఖచ్చితంగా కొన్ని మిన హాయింపులు చేపడుతుందని చెపుతున్నారు. 2018 బడ్జెట్‌లో జైట్లీ ఎలాంటి మార్పులు, మినహాయింపులు పరిమితులు ప్రకటించలేదు. కొన్ని స్వల్ప మార్పులు మాత్రమే చేసారు. వ్యక్తిగత ఆదాయపు పన్నుపై సెస్ విధింపు జరిగింది. 60ఏళ్లకులోపు ఉన్నవారు ఆదాయపుపన్ను కేటగిరీలో 2.5 లక్షలు మాత్రమే పరిమితం ఉంది. సీనియర్ సిటిజన్లకు 60 ఏళ్ల పైబడిన వారికి 2.50 లక్షల వరకూ అదే రాయితీ కల్పించారు. ఇపుడు 80ఏళ్లకుఉపైబడిన వారికి 2.50 లక్షల వరకూ కూడా ఎలాంటి పన్నులు చెల్లించనవసరంలేదు. 60ఏళ్లలోపు ఉన్నవారు మూడు లక్షల వరకూ ఆదాయం ఉన్నవారు ఐదుశాతం, సీనియర్ సిటిజన్లకు మాత్రం మినహాయింపునిచ్చారు. సూపర్ సీనియర్ సిటిజన్లు 80ఏళ్లకుపైబడినవారు మాత్రం మూడు లక్షల వరకూ ఎలాంటి పన్నులు చెల్లించనవసరంలేదు. మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకూ సాలీనా ఐదుశాతం పన్ను చెల్లించాలి. 60ఏళ్లకుపైబడిన వారు సీనియర్లు సైతం ఐదుశాతం చెల్లించాలి. సూపర్ సీనియర్లకు మాత్రం ఎలాంటి పన్నులేదు. ఇక ఐదు నుంచి పదిలక్షల కేటగిరీలో 20శాతం పన్నులు చెల్లించాలి. సీనియర్ సిటిజన్లుఊడా 20శాతం చెల్లించాలి. సూపర్ సీనియర్లుకు కూడా 20శాతం పన్నువిధించారు. ఇక అంతకుపైబడిన వయసు గ్రూపులవారు పదిలక్షలకు ఆదాయం పైబడినవారు ఖచ్చితంగా వయోపరిమితితో నిమిత్తంలేకుండా 30శాతం చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం తాత్కాలిక బడ్జెట్‌లో ఈ మార్పులను మరింత సవరిస్తారా లేక అవే శ్లాబ్‌లు కొనసాగిస్తారా అన్నదే ప్రస్తుతం ఉత్కంఠభరితంగా తయారయింది.

విలీనంతో బంధన్, గృహ్‌ఫైనాన్స్‌కు మేలు!

ముంబయి, జనవరి 8: ప్రైవేటురంగంలోని బంధన్‌బ్యాంకు గృహ్‌ఫైనాన్స్‌ను కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చినతర్వాత కొంతమేర మార్కెట్ సానుకూల వాతావరణం కనిపించింది. రెండు సంస్థలబోర్డులు విలీనానికి ఆమోదం తెలిపాయి. దీనితో బంధన్‌బ్యాంకులో ప్రమోటర్ వాటా 61శాతానికి తగ్గుతుంది. ప్రస్తుతం 82.28శాతం వాటాతో ఉంది. హెచ్‌డిఎఫ్‌సి 14.96శాతం వాటాతో ఉంటుందని వెల్లడించింది. రిజర్వుబ్యాంకు నుంచి ఇటీవలే ప్రమోటర్ వాటాను తగ్గించుకోవాలన్న ఒత్తిడి ఎదుర్కొంటున్న బంధన్ బ్యాంకు గృహ్‌ఫైనాన్స్‌ను కొనుగోలు చేయాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చింది. బంధన్‌బ్యాంకు 568 షేర్లు గృహఫైనాన్స్ లోని 1000 షేర్ల మార్పిడికి వీలుగా ఒప్పందాలు జరిగాయి. జనవరి ఒకటవ తేదీనుంచి ఈ విలీనం అమలులోకి వచ్చింది. దీనితో ప్రమోటర్ వాటా బంధన్‌బ్యాంకులో 82.28 నుంచి 61శాతానికి తగ్గుతుంది. హెచ్‌డిఎఫ్‌సి మరో 14.96శాతం వాటాతో ఉంటుంది. ఒకబ్యాంకుకు మించి ఎక్కువసంస్థల్లో ప్రమోటర్ వాటా ఉండటానికి వీలులేదన్న వాదనతో హెచ్‌డిఎఫ్‌సి కూడా తన వాటాను బంధన్ బ్యాంకులో తగ్గించుకోవాల్సి వచ్చింది.



హెచ్‌డిఎఫ్‌సి ఛైర్మన్ దీపక్ పరేఖ్ మాట్లాడుతూ ఈ డీల్‌వల్ల హెచ్‌డిఎఫ్‌సికి రుణపరపతి మరింత పెంచేందుకు వీలవుతుందని అంచనా. హెచ్‌డిఎఫ్‌సి సాంప్రదాయంగా చెప్పాలంటే పెద్దపెద్ద మొత్తాలకు రుణాలిస్తుంది. గృహ్‌ఫైనాన్స్ అందుబాటుధరల్లో ఇళ్లనిర్మాణ విభాగానికి ప్రాతినిధ్యం వహిస్తోంది. పరేఖ్ మాట్లాడుతూ ఆర్‌బిఐ నిబంధనలను వర్తింపచేసి తమ వాటాను 9.9 శాతానికి తగ్గిస్తామని చెపుతున్నారు. 9.9 శాతం వాటాతో ఆర్‌బిఐ అనుమతి అవసరం అవుతుంది. ఐదుశాతంవరకూ ఆటోమేటిక్‌గా జరుగుతుంది. ఇక హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకులో వాటా వ్యూహాత్మకంగా ఉంటుంది. బంధన్ బ్యాంకు వాటా పెట్టు బడిగా ఉంటుందని వెల్లడించారు. హెచ్‌డి ఎఫ్‌సి విసిఎంకి కేకీ మిస్త్రీ మాట్లాడుతూ ప్రస్తుతం కంపెనీ 37 శాతం రుణాలున్నాయి. 18శాతం విలువల పరంగా ఉంది. బలహీన వర్గాలకు రుణపరపతి ద్వారా బ్యాంకు మంచి ప్రగతిలో ఉందన్నారు. గృహఫైనాన్స్‌కు వృద్ధిచెందేందుకు ఇదే మంచి అవకాశమని చెపుతున్నారు. బంధన్ బ్యాంకు మైక్రోఫైనాన్స్ నుంచి బ్యాంకుగా వచ్చిన సంస్థ కావడంతో క్రమేపీ వృద్ధిని సాధిస్తుందని ఎండిసిఇఒ సిఎస్‌ఘోష్ వెల్లడించారు.

ప్రపంచబ్యాంకు అధ్యక్షునిగా వైదొలగుతున్న కిమ్

వాషింగ్టన్, జనవరి 8: ప్రపంచ బ్యాంకు అధ్యక్షునిగా కొనసాగుతున జిమ్ యాంగ్‌కిమ్ ఫిబ్రవరి ఒకటవ తేదీన తన పదవి నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించారు. 58 ఏళ్ల కిమ్ గడచిన ఆరేళ్లుగా ప్రపంచ బ్యాంకు ఛైర్మన్‌గా పనిచేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు అధ్యక్షపదవికి నిరంతరం ఒక అమెరికా పౌరసత్వం ఉన్నవారిని మాత్రమే నియమిస్తూ వస్తున్నారు. అదికూడా అమెరికా నామినేట్ చేస్తోంది. బ్యాంకులో అమెరికాకే ఎక్కువ వాటా ఉండటంతో ఇదంతా జరుగుతున్నది. అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రపంచ ఆర్థికసంస్థకు అధ్యక్షునిగా కొనసాగడం తన అదృష్టంగా భావించానని కిమ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనకు తన శక్తివంచనలేకుండా కృషిచేసానని చెప్పారు. బ్యాంకు సిఇఒ క్రిస్టాలినా జార్జివా తాత్కాలికఅ ధ్యక్షునిగా ఫిబ్రవరి ఒకటి నుంచి బాధ్యతలు చేపడతారు. ప్రపంచ బ్యాంకుగ్రూప్ పనితీరు ప్రపంచ దేశాలకు సైతం ప్రతిష్టాత్మకంగా మారుతుంది. పేదరిక నిర్మూల, వాతావరణ మార్పులు, కరువు, శరణార్థి వలసలు వంటి వాటిని పరిష్కరించడంలో సంక్లిష్ట పరిస్థితులుసైతం ఎదుర్కొంటుంది. అధ్యక్షునిగా పనిచేయడంవల్ల అన్నిసవాళ్లను ఎదుర్కొని పనిచేసేందుకు అవకాశం లభించిందని కిమ్ తన ముగింపు సందేశంలో వెల్లడించారు.



ఐఎంఎఫ్ ముఖ్య ఆర్థికవేత్తగా గీతాగోపీనాథ్

న్యూఢిల్లీ, జనవరి 8: భారతీయ సంతతికిచెందిన గీతాగోపీనాథ్ అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ (ఐఎంఎఫ్)కు ముఖ్య ఆర్థికవేత్తగా నియమితులయ్యారు. ఐఎంఎఫ్‌లాంటి అంతర్జాతీయ సంస్థలో మొట్టమొదటి మహిళా ఆర్థికవేత్త నియమితులు కావడం ఇదే మొదటిసారి. మైసూరులో జన్మించిన గోపీనాథ్ ఆర్థికరంగంలో మంచి అనుభవం ఉన్న మహిళగా పేరుంది. గీతాగోపీనాథ్ ప్రస్తుతం పనిచేసిన మారిస్ ఆబ్‌స్ట్‌ఫెల్డ్ స్థానంలో బాధ్యతలు స్వీకరిస్తారు. మౌరీ గతనెల 31వ తేదీనే రిటైర్ అయ్యారు. ఐఎంఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టినా లాగార్డే మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమ ఆర్థికవేత్తల్లో గీతా ఒకరని పేర్కొన్నారు. అత్యంత బోధనా పటిమ కూడా ఉన్న వ్యక్తి అని అంతేకాకుండా మేదోసంపత్తి కలిగిన నాయకత్వ లక్షణాలు ఎక్కువ ఉన్న మహిళ అని అంతర్జాతీయ స్థాయి అనుభవం కూడా మెండుగా ఉందని వెల్లడించారు. ఐఎంఎఫ్‌కు 11వ ముఖ్య ఆర్థికవేత్తగా గోపీనాద్ బాధ్యతలు స్వీకరిస్తున్నారు. తనకు ఐఎంఎఫ్ నుంచి అత్యున్నత స్థాయి గౌరవం లభించిందని అన్నారు. కీలక పాలసీ నిర్ణయాల్లో ఐఎంఎఫ్‌లోని మేధో సంపత్తి ఉన్న నాయకత్వంతో కలిసి పనిచేసేం దుకు అవకాశం చిక్కిందని అన్నారు. ఐఎంఎఫ్‌కు ఇటీవల ప్రపంచీకరణనుంచి ఎక్కువ సవాళ్లు ఎదురయ్యాయి. గడచిన కొన్ని నెలలుగా అమెరికా విధించిన సుంకాలు, చైనా ఇతర దేశాలనుంచి అందుకు ప్రతిగా విధిస్తున్న సుంకాలతో వాణిజ్య వాతావరణం అనిశ్చితితో కూడుకుని నడుస్తున్నది. వీటికితోడు యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ నిష్క్రమించడం వంటివి కూడా కొన్ని పరిణామాలుగా ఉన్నాయి. ఈ తరుణంలో గీతా గోపీనాథ్ మాట్లాడుతూ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఎక్కువగా విదేశాలు ఆసక్తి చూపిస్తున్నాయని ఎఫ్‌డిఐ ఎక్కువగా సాంకేతికత ఎక్కువ ఉన్న సంస్థలకే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.



కొత్త ఏడాదిలో ఇన్వెస్టర్లకు జోష్

స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్!!

ముంబై, జనవరి 8: గత ఏడాది 2018లో పూర్తిగా నిరాశపరచిన రంగాలేంటంటే, అవి స్మాల్ క్యాప్, మిడ్‌క్యాప్ రంగాలే. ఇన్వెస్టర్ల సంపద మొత్తం కరిగిపోయేలా చేశాయి. దాదాపు 80 శాతం పతనం కాగా, ఈ షేర్ల మీద పెట్టుబడులు పూర్తిగా నిరాశపరిచాయి. అయినప్పటికీ, ఇవి ఇంకా ఆకర్షణీయమనే చెబుతున్నారు బ్రోకరేజ్ సంస్థలు. ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ అయిన టివిఎఫ్ కేపిటల్ ఎడ్వైజర్స్ పేర్కొన్న రెండో అర్థభాగం కల్లా తిరిగి ఫారిన్ ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లవైపు చూడొచ్చని నిపుణులు భావిస్తున్నారు. అలాగే ఈ సంవత్సరం వేసవి తర్వాత రానున్న సార్వత్రిక ఎన్నికలు మార్కెట్లను ప్రభావితం చేయవచ్చు. గత చరిత్ర పరిశీలిస్తే, 2004, 2009, 2014 ఎన్నికల తర్వాతనే మార్కెట్లు లాభాలను కనబరిచాయి. ఈ సారి కూడా ఎన్నికల తర్వాత సుస్థిర ప్రభుత్వం ఏర్పడితే కనుక మార్కెట్లు లాభాల్లో కనబడతాయి. ప్రస్తుతం ఉన్న మార్కెట్ల స్థితిగతులు, సాంకేతిక అంతరాయాలు, స్మాల్,మిడ్‌క్యాప్ రంగాలను ప్రభావితం చేయబోవని మార్కెట్ విశ్లేషకులు



దాని ప్రకారం, 2019లో మంచి ఫలితాలను కనబరిచే రంగాల్లో ఈ స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ షేర్లు కూడా ఉండొచ్చు. ఈ సంవత్సరంలో మార్కెట్లు ప్రభుత్వ నిర్ణయాలు, గ్లోబల్ మార్కెట్ల పనితీరును బట్టి ప్రభావితం కావొచ్చు. జిఎస్‌టి, రెరా, ఐబిసి, మార్కెట్లకు నగదు లభ్యత వంటి అంశాలు మార్కెట్లను సానుకూలంగా నడిపించవచ్చని ఎనలిస్టులు భావిస్తున్నారు. అలాగే 2019లో వడ్డీరేట్లు కూడా తగ్గించబడొచ్చని వారి అంచనా. ద్రవ్యోల్బణం 3.3శాతం నుంచి 3.5శాతం వరకూ పరిమితమైతే కనుక మార్కెట్లు ఆశావహ దృక్పథంతో ఉండవచ్చు. 2019 భావిస్తున్నారు. ఫండమెంటల్ ఇష్యూస్ వల్ల గత రెండు, మూడేళ్లుగా స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ రంగాలు కొద్దిగా క్షీణించినప్పటికీ, భవిష్యత్తులో ఇవి వేగంగా పెరగవచ్చని ఎనలిస్టులు భావిస్తున్నారు. 2018లో మిడ్‌క్యాప్ సూచీలు 15నుంచి 16శాతం క్షీణించాయి. అయితే ఇదే సమయంలో ఇందులోని మంచి షేర్లను ఎంపికచేసుకోవడానికి అనువైన సమయంగా చెప్పవచ్చు. 2019 డిసెంబరు చివరికల్లా, స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ షేర్లురెండంకెల వృద్ధిని నమోదు చేయొచ్చని ఎనలిస్టులు భావిస్తున్నారు.

రియాల్టీ పెట్టుబడులకు హబ్ దుబాయి

ముంబయి, జనవరి 8: ప్రపంచ స్థాయి ఫైవ్ స్టార్ రియాల్టీ వ్యాపారాలకు దుబాయి ఇపుడు పెట్టుబడుల కేంద్రంగా మారుతోంది. ప్రపంచ స్థాయి స్థిరాస్థి మార్కెట్లలో దుబాయి పెట్టుబడులపై ఇన్వెస్టర్లు ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. పెట్టుబడులపై ఎనిమిదినుంచి పదిశాతం రిటర్నులు వస్తున్నట్లు చెపుతున్నారు. ప్రపంచ స్థాయి మౌలిక వనరులు, ఇతర సదుపాయాలు దుబాయిలో

DANUBE GROUP

పెట్టుబడులకు కీలకం అవుతున్నది. రానురాను విభిన్నరంగాలకు విస్తరిస్తున్న దుబాయి పెట్టుబడులకు హబ్‌గా మారినా ఆశ్చర్యంలేదని డాన్యూబ్ గ్రూప్‌ఛైర్మన్ రిజ్వాన్ సాజన్ వెల్లడించారు. మధ్యతూర్పుదేశాల్లో న్యూయార్క్‌గా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. సంపన్న వర్గాలకు, వ్యాపార వర్గాలకు అత్యంత కీలకమైన కేంద్రంగా మారుతుండటంతో పెట్టుబడులకు దుబాయి హబ్‌గా మారుతున్నదని డాన్యూబ్ అంచనావేసింది. గడచిన పదేళ్లుగా ప్రాపర్టీ డెవలప్‌మెంట్‌కోసం అనేక చర్యలు చేపట్టిన దుబాయి యంత్రాంగం ఇపుడు ఇన్వెస్టర్లను ఎక్కువ ఆకర్షిస్తున్నదని వెల్లడించారు. ఇక భారత్‌లోని ముంబయి, ఢిల్లీ, గుర్‌గావ్,హైదరాబాద్ నగరాలకు సైతం ఎక్కువ డిమాండ్ ఉందని అంచనా. ఫైవ్‌స్టార్ రియల్‌ఎస్టేట్ పెట్టుబడులకు ఇపుడు దుబాయ్ హబ్‌గా మారిందని అంచనా. డాన్యూబ్ అంచరాలనప్రకారంచూస్తే ముంబయి, న్యూఢిల్లీ రియాల్టీ వ్యాపారాలకు ధీటుగా దుబాయిలో జరుగుతున్నట్లు అంచనావేసింది.

ఉడాన్ 3వ విడతకు 111 రూట్లు!

15 ఎయిర్‌లైన్స్ పోటీ

న్యూఢిల్లీ, జనవరి 8: కేంద్ర పౌర విమానయాన శాఖ పరిధిలో కొత్తగా ప్రకటించిన ఉడేదేశ్‌కాఆమ్ నాగరిక్(ఉడాన్)స్కీం కింద మూడో విడతగా 111 రూట్లను ప్రకటించారు. మొత్తం 15 ఎయిర్‌లైన్స్ సంస్థలు వీటికోసం పోటీపడుతున్నట్లు సీనియర్ ఏవియేషన్ అధికారి ఒకరు వెల్లడించారు. సబ్సిడీతో కూడిన తక్కువధరలతోనే సామాన్య మధ్య తరగతికి విమానప్రయాణాన్ని చేరువచేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. వీటితో దేశంలోని చిన్ననగరాలకు విమాన కనెక్టివిటీ పెరుగుతుంది. మొత్తం 15 ఎయిర్‌లైన్స్ 111 ప్రాథమిక రూట్లకు ప్రతిపాదనలు అందచేసాయి. వీటిలో ఆరు ఎయిర్‌లైన్స్ కౌంటర్ బిడ్డింగ్‌లో పాల్గొన్నాయి. ఆరు ఎయిర్‌లైన్స్ మొత్తం 17 కౌంటర్‌ప్రతిపాదనలు ఇచ్చినట్లు కేంద్ర పౌర విమానయానశాఖ వెల్లడించింది. స్పైస్‌జెట్ ఇండిగో 37 రూట్లకు 20 రూట్లకు మూడోవిడత వేలం పాటల్లో దాఖలుచేసింది. ఘోడావట్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ 15 రూట్లకు ఈ రౌండ్‌లో బిడ్లు దాఖలుచేసింది. మూడోవిడతలో విమాన రూట్లను స్పష్టంచేయలేదు. ఇప్పటికే పెండింగ్ రూట్లు ఉడాన్-2లో ఇప్పటికీ పూర్తికాలేదు. హెలికాప్టర్ల సాయంతో వీటిని అమలుచేయాలని చూసారు. రెండోవిడత ఉడాన్‌స్కీంలో కేంద్రం గత ఏడాది వివిధ రూట్లను ఈశాన్య దేశంలోను, కొండప్రాంత జిల్లాల్లోను హెలికాప్టర్ రూట్లను వేలం వేసింది. మొత్తం 31 హెలిపోర్టులు ఇప్పటికీ సిద్ధంచేయాల్సి ఉంది. హెలిపాడ్‌లను ప్రయాణీకుల చేరవేతకు, లేదా వాణిజ్య కార్యకలాపాలకు అనుమతించడంలేదని సీనియర్ అధికార వివరించారు. హెలికాప్టర్ ఆపరేషన్‌కు వాతావరణ పరిస్థితులు సైతం అనుకూలించాలి. అత్యంతభద్రత, రక్షణ కూడా అవసరం అవుతుంది. అందువల్ల ఎవ్వరూ అంతగా రిస్క్ తీసుకునేందుకు ముందుకు రావాడంలేదని చెపుతున్నారు. 2016లోనే కేంద్రం ఉడాన్ స్కీంను ప్రారంభించింది. గంటపాటు విమానయానానికి రూ.2500 టికెట్‌ధరగా నిర్ణయించింది. అయితే దేశీయంగా చిన్నపట్టణాలకు మాత్రమే పంపించాల్సి ఉంటుంది. వీటితో ఐదు ఎయిర్‌లైన్స్ సంస్థలు 128 రూట్లను నడిపేందుకు లైసెన్సులు సాధించాయి. 2017 మార్చిలో మొదటివిడత జరిగింది. 15 ఎయిర్‌లైన్స్ 325 రూట్లలో హెలికాప్టర్ కార్యకలాపాలకు రెండోరౌండ్ వేలంలో లైసెన్సులు పొందాయి. ఇపుడు తాజాగా మూడోవిడత వేలం జరిగింది.



రూ.72 లక్షలు గెలుచుకోవడానికి నేడే చివరి ఛాన్స్

ముంబై, జనవరి 8: మీరు స్మార్ట్‌ఫోన్ లేకుండా ఎంత సేపు ఉండగలరు? ఓ రోజు, ఓపూట, ఓ గంట? అయితే ఇలా ఉండడం కష్టమంటారా? అయితే, మీరు ఈ ఛాలెంజ్ స్వీకరించడం కూడా కష్టమే. ఎందుకంటే, ఓ సంత్సరం పాటూ స్మార్ట్‌ఫోన్ వాడకుండా ఉంటే, సవాల్ గెలిచినట్లే. కోకకోలా కంపెనీకి చెందిన విటమిన్ వాటర్ అనే కంపెనీ నో ఫోన్ ఫర్ ఎ ఇయర్ పేరుతో ఓ కొత్త ఛాలెంజ్ చేసింది. ఏడాది పాటు స్మార్ట్‌ఫోన్ వాడకుండా ఉంటే రూ.72లక్షలు ఇస్తామంటోంది. ఈ బంపర్ ఆఫర్ విషయాన్ని విటమిన్ వాటర్ కంపెనీ ట్విటర్ ద్వారా తెలిపింది. స్మార్ట్‌ఫోన్‌పై విరక్తి చెందిన వాళ్లు ఈ ఆఫర్ చక్కగా ఉపయోగించుకోవచ్చు. పట్టుదలగా ప్రయత్నిస్తే, ఎవరైనా దీన్ని సాధించవచ్చు. ఈ విషయంలో ఏ చిన్న తప్పు చేసినా, డబ్బురాదు.

5పైసా కేపిటల్ మెగా ర్యాలీ

న్యూఢిల్లీ, జనవరి 8: ఇండియా ఇన్ఫోలైన్ (ఐఐఎఫ్ఎల్) గ్రూప్ సంస్థ 5పైసా కేపిటల్ ఈ మధ్య కాలంలో ర్యాలీబాటలో నడుస్తోంది. ముఖ్యంగా కంపెనీ ప్రమోటర్ నిర మ్ల్ భన్వర్‌లాల్ జైన్ వాటాను పెంచుకున్నాక భారీ లాభాలను చవి చూస్తోంది. వరుసగా 8రోజులపాటు ర్యాలీ చేయడం ద్వారా 5పైసా కేపిటల్ 70శాతం పెరిగింది.



ఈ దారిలోనే మంగళవారం ట్రేడింగ్‌లోనూ మొదట ఎన్‌ఎస్‌ఇలో 5శాతం పెరిగి రూ.329వద్ద అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. తిరిగి ట్రేడర్లు లాభాల స్వీకరణకు అమ్మకాలు చేపట్టడంతో ప్రస్తుతం 5 శాతం తగ్గి రూ.298వద్ద ఫ్రీజయ్యింది. అయితే ఓపెన్ మార్కెట్ ద్వారా కంపెనీ ప్రమోటర్ నిర్మల్ జైన్ 50,000షేర్లను కొనుగోలు చేసినట్లు డిసెంబరు 26న తెలియడంతో 5పైసా కేపిటల్ షేరు 72శాతం పెరిగి రూ.191నుంచి దూసుకెళ్లింది. దీంతో ప్రమోటర్ల వాటా 30.01శాతం నుంచి 30.4శాతానికి పెరిగింది.

అసంపూర్తి రియాల్టీ ప్రాజెక్టులకు జిఎస్‌టి తగ్గింపు!

న్యూఢిల్లీ, జనవరి 8: అసంపూర్తి రియాల్టీ ప్రాజెక్టులపై జిఎస్‌టిని మినహాయించే యోచన అమలుకు రానున్నది. ప్రభుత్వం ఇందుకోసం రుణపరపతితో కూడిన సబ్సిడీ స్కీంను అమలులోకి తీసుకురావాలని, మధ్యస్థాయి గృహాల కొనుగోలుదారులకు ఈ విధానం వర్తింపచేయాలని చూస్తోంది. 2020 వరకూ ఈ సబ్సిడీతో కూడిన రుణపరపతి విధానం అమలుచేస్తే ప్రాజెక్టులు సత్వరమే పూర్తి అవుతాయని అంచనా. ఈ నెల 10వ తేదీ రిగే జిఎస్‌టి మండలి సమావేశంలో ఈ మేరకు ఒక నిర్ణయం తీసుకుంటారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రియల్‌ఎస్టేట్ ప్రాజెక్టులపై 12శాతం జిఎస్‌టి విధిస్తున్నారు. ఇక నివాసిత రియల్‌ఎస్టేట్ ప్రాజెక్టులు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్‌తో ఉన్నవాటిని కొనుగోళ్ల సమయంలో జిఎస్‌టి పరిధిలోనికి తీసుకురావద్దని డెవలపర్లు కోరుతున్నారు. రియాల్టర్లు అదనంగా 12వాతం జిఎస్‌టిని భరించాల్సి వస్తున్నందున బయర్లు నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులపై అంతగా దృష్టిపెట్టలేదు. ఆర్థికమంత్రి, ప్రధాన మంత్రిల చర్చల తర్వాత జిఎస్‌టి రియాల్టీరంగంలో తగ్గించాలని నిర్ణయించారు. ఈనెల 10వ తేదీ జరిగే జిఎస్‌టి మండలి సమావేశంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించవచ్చని అంచనా. ఇప్పటికే ఫిట్‌మెంట్ కమిటీ అనేక ప్రతిపాదనలను అందుకుంది. విభిన్న రంగాలకు సంబంధించి పన్నుతగ్గింపులు ఉండాలని కోరుతూ లెక్కలేనన్ని ప్రతిపాదనలు వచ్చాయి. ఒకే శ్లాబ్‌కింద ఐదుశాతం నిర్మాణంలో ఉన్న రియాల్టీప్రాజెక్టులపై విధించాలని, బిల్డర్ కొనుగోళ్లు 80శాతం ముడిసరుకులు ఈ ప్రాజెక్టుకు సంబంధించి జిఎస్‌టి రిజిస్టరు అయిన సంస్థల నుంచి కొనుగోలు చేసిన పక్షంలోనే అమలుచేయాలని నిర్ణయించారు. జిఎస్‌టిరేటును తగ్గించడం వల్ల నిర్మాణ రంగంలోని డెవలపర్లు, ఇతర అనుబంధ రంగాలకు మేలుజరుగుతుంది. హౌసింగ్ డిమాండ్‌కూడా పెరుగుతుందని అంచనా. అలాగే తగ్గింపువల్ల రాబడులు కూడా పెరుగుతాయి. పరిశ్రమలో ఉత్పత్తి అంతే ప్రాజెక్టులు మరిన్ని పూర్తయ్యేందుకు వీలవుతుందని జాక్సయ్‌షా వెల్లడించారు. ఈ తగ్గింపు వల్ల ఎక్కువగా లబ్ధిపొందేది గృహకొనుగోలుదారులే. తక్కువ ధరలకు ప్రాజెక్టులు కొనుగోలు చేసుకోగలుగుతారు. జిఎస్‌టి ఐదుశాతం విధించినపక్షంలో కొనుగోలుదారు ఒక స్థిరాస్తిపై కనీసం మూడులక్షలు ఆదాచేయగలుగుతారు. వెయ్యిచదరపు అడుగుల స్థలంలో ఈ మొత్తం ఆదా అవుతుంది. చదరపు అడుగు ఆరువేల లెక్కన చూస్తే మూడులక్షలు ఆదా అవుతుందని అనరాక్‌ప్రాపర్టీ కన్సల్టెంట్స్ ఛైర్మన్ అనుజ్‌పూరి వెల్లడించారు. మోడీ ప్రభుత్వం ప్రస్తుతం నిర్మాణలో ఉన్న ప్రాజెక్టులు, పూర్తిచేసిన ప్రాజెక్టులపై ఐదుశాతం జిఎస్‌టికి తీసుకురావాలని నిర్ణయించినట్లు ప్రభుత్వ వర్గాలు చెపుతున్నాయి. ప్రస్తుతం ఫిట్‌మెంట్ కమిటీకి ఈ ప్రతిపాదన వెళ్లింది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాపర్టీలపై స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్, జిఎస్‌టి విధిస్తున్నారు. స్టాంపు డ్యూటీ రాష్ట్రాలవారీగా ఉంటున్నది. 5 నుంచి ఏడు శాతంగా ఉంది. అనేకరాష్ట్రాలు 1-2శాతం మహిళలకు రాయితీ ఇస్తున్నాయి. వీటితోపాటు రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఒకటి శాతం విధిస్తారు. జిఎస్‌టి 12 శాతం బేస్‌ధరపై విదిస్తారు. 50లక్షలకులోపున్న ఆస్తులైతే ఒక శాతం, టిడిఎస్‌గానే వసూలు చేస్తారు.



తక్కువ అంచనా వేయొద్దు: రాహుల్

న్యూఢిల్లీ: కాంగ్రెస్ ఒంటరి పోరుకు సిద్ధంగా ఉందని ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సంకేతాలు ఇచ్చారు. ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ కలిసి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పొత్తు కుదుర్చుకున్న నేపథ్యంలో రాహుల్‌గాంధీ గల్ఫ్ న్యూస్‌తో మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ చేయగలిగిన ఆసక్తికర కార్య



క్రమాలు చాలా ఉన్నాయన్నారు. ఆయన ఈ నెల 11న యుఎఇలో పర్యటించబోతున్న నేపథ్యంలో ఈ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ విషయంలో కాంగ్రెస్ ఆలోచన చాలా శక్తివంతమైనదని చెప్పారు. ఆ రాష్ట్రంలో తమ సామర్థ్యం పట్ల చాలా ఆత్మ విశ్వాసంతో ఉన్నామని, అప్పుడపుడే ఫలితాలను సాధి స్తామని చెప్పారు. తమ లక్ష్యం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఓడించడమని చెప్పారు. ప్రతిపక్షాలను ఏకం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను తక్కువ అంచనా వేయడం చాలా పెద్ద పొరపాటు అని తెలిపారు. ఇటీవల సమాజ్‌వాదీ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు కిరణ్మయ్ నందా మాట్లాడుతూ తాము రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిఎస్‌పితో కలిసి పోటీ చేస్తామని చెప్పారు. ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీలాంటి పెద్దగా ప్రాధాన్యం లేని శక్తుల అవసరం తమకు లేదని వ్యాఖ్యానించారు.

రష్యా అధ్యక్షుడు పుతిన్ మోడీకి ఫోన్ చేశారు!



మాస్కో, జనవరి 8: ప్రధాని నరేంద్ర మోడీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ఫోన్ చేసి మాట్లాడారు. వీరిద్దరూ పలు ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై చర్చించినట్లు భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రధానంగా రక్షణరంగం, ఉగ్రవాద నిర్మూలన తదితర అంశాలపై వీరిమధ్య చర్చ సాగిందని తెలిపింది. మాస్కో, ఐక్యరాజ్యసమితి, బ్రిక్స్ వంటి ప్రపంచ వేదికలపై పరస్పర సహకారాన్ని కొనసాగించాలని ఇరుదేశాధినేతలు నిర్ణయించారని వెల్లడించింది. రష్యాలో సెప్టెంబర్‌లో జరగనున్న ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సుకు హాజరు కావాలని కోరేందుకు పుతిన్ ఫోన్ చేసినట్లు తెలుస్తోంది. సదస్సుకు హాజరు కావాలన్న పుతిన్ విజ్ఞప్తిపై నరేంద్ర మోడీ సానుకూలంగా స్పందించారని విదేశాంగ శాఖ అధికారి ఒకరు పేర్కొన్నారు.

కోట్లాదిమంది బిహారీలకు ఇది అవమానం

ముంబై, జనవరి 8: బిహార్ వలస కూలీల గురించి అసభ్యకర వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎమ్మెల్యే సురేష్ దాస్‌పై సొంత పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. సురేష్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బిహారీ సోదరులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ దాస్ మాట్లాడుతూ..'బిహార్ నుంచి ఎంతో మంది వ్యక్తులు మహారాష్ట్రకు వలస వచ్చి ఇక్కడ బతుకుతుంటారు. వారి భార్యలేమో బిహార్‌లో బిడ్డలకు జన్మనిస్తారు. అయితే, ఇందుకు ప్రతిగా ఈ వలసవాదులు మహారాష్ట్రలో మిఠాయిలు పంచుకుంటుంటారు' అని అసభ్యకర వ్యాక్యలు చేశారు. దీంతో అన్ని వర్గాల నుంచి ఆయనకు విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఎన్డీయే మిత్రపక్షం, బిహార్ అధికార పార్టీ జేడీయూ(జనతాదళ్ యునైటెడ్) కూడా సురేష్ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ పార్టీ అధికార ప్రతినిధి రాజీవ్ రంజన్ మాట్లాడుతూ.. 'ఆయన(సురేష్ దాస్) వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం. ఇది కోట్లాదిమంది బిహారీలకు అవమానకరం మా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆయన మాట్లాడారు. ఆయన మెదడు సరిగ్గా పని చేయడం లేదేమో' అని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీ, మిత్రపక్షం సిద్ధాంతాలకు ఇటు వంటి నాయకుల నీచమైన వ్యాఖ్యలే నిదర్శనమంటూ ప్రతిపక్ష ఆర్జేడీ (రాష్ట్రీయ జనతాదళ్) విరుచుకుపడింది.

భారత్-పాక్ యుద్ధం అంటే ఆత్మహత్య వంటిదే: ఇమ్రాన్ ఖాన్



ఇస్లామాబాద్, జనవరి 8: పాకిస్తాన్ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ భార త దేశంపై విరుచుకుపడ్డారు. తాను చేస్తున్న శాంతి యత్నాలకు భారతదేశం స్పందించడం లేదని ఆరోపించారు. అణ్వాయుధ సామర్థ్యంగల ఈ రెండు దేశాలు యుద్ధం చేయడమంటే ఆత్మహత్య చేసుకున్నట్లేనని హెచ్చరించారు. టర్కిష్ న్యూస్ ఏజెన్సీ టీఆర్‌టీ వరల్డ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రెండు అణ్వాయుధ దేశాలు యుద్ధం గురించి కనీసం ఆలోచించడం కూడా సరికాదని ఇమ్రాన్ చెప్పారు. ప్రచ్ఛన్న యుద్ధాన్ని సైతం ఆలోచించకూడదన్నారు. దానివల్ల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందన్నారు. ద్వైపాక్షిక చర్చలు మాత్రమే ఏకైక మార్గమని చెప్పారు. కశ్మీరీల హక్కులను భారత ప్రభుత్వం కాలరాస్తోందని మరోసారి ఆరోపించారు. ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలో పాకిస్తాన్ తెహ్రీక్ - ఈ - ఇన్సాఫ్(పీటీఐ) పార్టీ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం భారతదేశంతో చర్చలు జరపాలన్న తన అభిలాషను ఇమ్రాన్ మరోసారి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం

ఢిల్లీ, జనవరి 8: విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి సహా దేశంలోని 16 విమానాశ్రయాల్లో ఒకసారి వాడిపారేసే ప్లాస్టిక్ వస్తువులను భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (ఏఏఐ) నిషేధించింది. అందులో ప్లాస్టిక్ ప్లేట్లు, స్ట్రా వంటివి అక్కడ లభ్యం కావు. త్వరలో మరికొన్ని విమానాశ్రయాలకు ఈ నిబంధన విస్తరించింది. ఏటా 10లక్షల మంది కన్నా ఎక్కువ మంది ప్రయాణికులు వచ్చే 34 విమానాశ్రయాల్లో ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని ఏఏఐ నిర్ణయించింది. ఈ నిర్ణయం అమలును పర్యవేక్షించడానికి భారత నాణ్యతా మండలి సేవ



లను ఉపయోగించుకోనుంది. ఇందులో భాగంగా మొదటి విడతగా 16 విమానాశ్రయాలను ఎంపిక చేసింది. విమానాశ్రయాల్లో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను పెంచడం, నేలలో కలిసిపోయే సామర్థ్యమున్న చెత్త కవర్లను చెత్త కుండీల్లో ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ సీసాలను ధ్వంసంచేసే యంత్రాలను పెట్టడం వంటి చర్యలను చేపట్టినట్లు ఏఏఐ పేర్కొంది.

ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ హఠాత్తుగా చైనా పర్యటన

బీజింగ్, జనవరి 8: ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జంగ్ ఇన్ చైనాతో తన స్నేహసంబంధాన్ని పెంపొందించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జంగ్ ఇన్ సోమవారం చైనా దేశాన్ని సందర్శించారు. తన భార్య, ఇతర సీనియర్ అధికారులతో ఆయన పర్యటించారు. ఈ విషయాన్ని చైనా మీడియా కూడా ధృవీకరించింది. ఆయన చైనా దేశాన్ని చేరుకునేంతవరకు ఎలాంటి ముందస్తు ప్రకటన వెలువడకపోవడం గమనార్హం. గురువారం వరకు కిమ్ చైనాలో పర్యటిస్తారు. చైనా, అమెరికాలకు మధ్య వాణిజ్యపరమైన విభేదాలు పెరుగుతుండడంతో చైనా కూడా ఉత్తరకొరియాతో తన సంబంధాలను పెంచుకోవాలని చూస్తోంది. ఇందులో భాగంగా కిమ్‌జంగ్ చైనా దేశాన్ని సందర్శించారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కిమ్‌తో భేటీ అయ్యారు. త్వరలో ట్రంప్‌తో కిమ్ సమావేశం కానున్న నేపథ్యంలో కిమ్ హఠాత్తుగా చైనా దేశాన్ని సందర్శించడం వల్ల కొంత ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా చైనా సుంకాలకు తారిఫ్‌లను పెంచడంతో రెండుదేశాల మధ్య వాణిజ్యపరమైన ఒప్పందాలలో విభేదాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చైనా కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకునే ప్రయత్నంలో ఉంది. గత సంవత్సరం జిన్‌పింగ్, కిమ్‌లు దాదాపు నాలుగుసార్లు సమావేశమయ్యారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమైనప్పుడు రెండుదేశాల మధ్య కుదిరిన ఒప్పందాలకు అమెరికా ఏమాత్రం ఖాతరు చేయడం లేదని, కిమ్‌తో ట్రంప్ సమావేశమైనప్పుడు రెండుదేశాల మధ్య అణ్వాయుధాల తయారీలో జరిగిన ఒప్పందంలో కూడా ట్రంప్ సరిగా స్పందించడం లేదనే నిరసన ఉత్తరకొరియా, చైనాలకు ఉంది. దీంతో ఈరెండు దేశాలు అమెరికాను ఢీకొనేందుకు ఏకాం కానున్నాయా అనే సందేహం రాజకీయనేతల్లో నెలకొంది. గత సంవత్సరం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ మూడుసార్లు ద్వైపాక్షిత సమావేశాల్లో పాల్గొని చర్చించారు. సియోల్‌లో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో అమెరికా, ఉత్తరకొరియాల మధ్య జరిగిన సమావేశంలో ద్వైపాక్షిక, ఆర్థిక సంబంధిత విషయాలను కిమ్ ట్రంప్ పాలనాధికారులకు గుర్తు చేస్తున్న పెద్దగా ఖాతరు చేస్తున్నట్లు లేదనే భావన కిమ్‌ను వెంటాడుతున్నది. దీంతో కిమ్ ప్రస్తుతం కొత్త దారులను వెతుక్కునే ప్రయత్నంలో ఉన్నారు. ఇందులో భాగంగా చైనాతో తన సంబంధాలను పెంచుకోవాలని చూస్తున్నారు. ఈ విషయంపై దక్షిణ కొరియా అధికారులు మాట్లాడుతూ కిమ్ తన 35వ పుట్టినరోజు జనరి 8వ తేదీన ఉందని, అందువల్ల చైనాను దర్శించారని పేర్కొన్నారు. కొత్తసంవత్సరం సందర్భంగా కిమ్ మాట్లాడుతూ తాను ట్రంప్‌తో అణ్వాయుధాలపై మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. అయితే ట్రంప్ కూడా ప్రత్యామ్యాయాలను అన్వేషిస్తున్నట్లు ఉన్నారని చెప్పారు. ఉత్తరకొరియాకు చైనా బాసటగా నిలబడడం అమెరికా సెక్రటరీ మికిపొంపియో ప్రశంసించారు. చైనా, అమెరికాల మధ్య వాణిజ్యపరమైన విభేదాలపై పొంపియో ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అంతే కాక ఉత్తరకొరియా అణ్వాయుధశక్తిని తగ్గించే విషయంలో చైనా ప్రముఖపాత్ర వహిస్తుందని అమెరికా భావిస్తున్నది. దక్షిణకొరియా విదేశీవ్యవహారల మంత్రి మాట్లాడుతూ కిమ్‌చైనా పర్యటన వల్ల రెండుదేశాల మధ్య అణ్వాయుధాల పరిరక్షణ, శాంతి, స్నేహసంబంధాలు మెరుగుపడతాయన్నారు. కిమ్ చైనా పర్యటనలో అంతర్జాతీయంగా ఎలాంటి ప్రాధాన్యత లేదని, చైనా తన ఏజెండాను పేర్కొనలేదని, 1950-53 కొరియా యుద్ధం తర్వాత మళ్లీ అలాంటి పరిస్థితులు ఎదురు



కాకుండా ఉండేందుకు అవసరమైన ఆర్థిక వనరుల సమకూర్చు, పెట్టుబడులపై తన దృష్టిని సారించినట్లు రెండుదేశాల అధినేతలు పేర్కొన్నారు.

చైనా కిమ్‌తో జరుగుతున్న సమావేశం అమెరికా, చైనాల మధ్య వాణిజ్యవిభేదాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని అమెరికా పేర్కొంది. అయితే చైనా మాత్రం పొంపియో చేసిన ప్రకటనకు కిమ్ పర్యటనకు ఎలాంటి సంబంధం లేదని కొట్టిపారేసింది. ఉత్తర కొరియా అణుక్షిపణుల సంపదను తగ్గించుకునేందుకు తన సామర్థ్యాన్ని నిర్వీర్యం చేసుకు నేందుకు చైనాతో జరుగుతున్న ఈ సమావేశం దోహదం చేస్తుందని చైనా కూడా భావిస్తున్నది. చైనా, ఉత్తర కొరియా దేశాల మధ్య శాంతియుతమైన స్నేహసం బంధాలను మరింతగా పెంచుకునేందుకు తప్ప మరో ప్రాముఖ్యత ఈ సమావేశానికి లేదని ఉత్తరకొరియా విదేశీవ్యవహార మంత్రి పేర్కొన్నారు.

అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు బిజెపి రాజకీయ కుట్ర: మాయావతి

లక్నో, జనవరి 8: అగ్రవర్ణాలకు పది శాతం రిజర్వేషన్లంటూ కేంద్రంలోని బీజెపి ప్రభుత్వం చేసిన ప్రకటనకు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీఎస్పీ అధినేత్రి మాయావతి మద్దతు



ప్రకటించారు. రిజర్వేషన్ల ప్రకటనను అమె సమర్థిస్తూనే ఎన్నికల వేళ బీజెపి రాజకీయ ఎత్తుగడగా విమర్శించారు. నిజంగా అగ్రవర్ణాలపై ప్రకటనను అమె సమర్థిస్తూనే ఎన్నికల వేళ బీజెపి రాజకీయ ఎత్తుగడగా విమర్శించారు. నిజంగా అగ్రవర్ణాలపై అభిమానం ఉండి ఉంటే ఇంతకు ముందే ఈ ప్రతిపాదన చేయాల్సి ఉండేదని చెప్పారు. ఎన్నికల ముందు దీన్ని జిమ్మిక్కుగా తీసేయకుండా అమల్లోకి తెస్తే తాము మద్దతు ఇస్తామని ప్రకటించారు. మోడీ ప్రయోగించిన రిజర్వేషన్ల బ్రహ్మాస్త్రం ప్రస్తుతం రాజకీయ ప్రకంపనలు సృష్టస్తోంది. ఈ నేపథ్యంలో మాయావతి స్పందిస్తూ అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు ఇస్తూనే ఇప్పటికే రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్నా ఎస్సీ, ఎస్టీ , బీసీ ప్రయోజనాలకు పెద్దపీట వేయాలని సూచించారు. రిజర్వేషన్లు కేవలం విద్య, ఉద్యోగాలోనే కాకుండా అన్ని రంగాల్లోనూ అమలు చేయాలని కోరారు. జనాభా ప్రాతిపదికన దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తే మంచిదన్నారు. కేంద్రం ప్రకటించిన రిజర్వేషన్లను అమలు చేయాలంటే రాజ్యాంగంలోని 15,16 అధికరణలను సవరించాల్సి ఉంటుంది. సుప్రీం కోర్టు రిజర్వేషన్లకు 50 శాతం గరిష్ట పరిమితి విధించింది. ఇప్పటికే అన్ని వర్గాల రిజర్వేషన్లు 49.5 శాతం వరకూ ఉన్నాయి. అందువల్ల తాజా రిజర్వేషన్ల కోసం బీజెపి అవసరమైన రాజ్యాంగ బిల్లును నేడు పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. బిల్లు మూడింట రెండు వంతుల సభ్యుల మోజార్టీతో అమోదం పొందాల్సి ఉన్నందున ఎన్‌డీఏ ప్రభుత్వానికి ఇతర విపక్షాల మద్దతు తప్పని సరి.

నితిన్ గడ్కరీని ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులు

నాగపూర్, జనవరి 8: రాఫెల్ యుద్ధవిమానాల కొనుగోలు విషయంలో ఒకవేళ రాహుల్ గాంధీకి మద్దతు ఇస్తే నెహ్రూ- గాంధీ కుటుంబ సభ్యులలో ప్రముఖుల గురించి పొగుడుతారా అని కాంగ్రెస్ నాయకుడు ఆశిష్ దేశ్‌ముఖ్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ప్రశ్నించారు. గత కొద్ది వారాల నుంచి నితిన్ గడ్కరీ కాంగ్రెస్‌పార్టీలోని సమర్థులైన నాయకుల గురించి, మాజీ ప్రధాన మంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ, ఇందిరాగాంధీల సిద్ధాంతాలు, నాయకత్వ లక్షణాల గురించి స్టేట్‌మెంట్ ఇస్తున్నారని బిజెపి మాజీ ఎమ్మెల్యే దేశ్‌ముఖ్ పత్రికావిలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. నితిన్ గడ్కరీతో సహా బిజెపి మాజీ అధ్యక్షుడు కూడా రాహుల్‌గాంధీ ఆలోచనలు, రాఫెల్ ఒప్పందంపై మద్దతు ఇస్తున్నారని ఆయన వెల్లడించారు. రాహుల్ గాంధీ ఆలోచనలను నితిన్ గడ్కరీ భవిష్యత్తులో అంగీకరించవచ్చు అని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో బిజెపి రథయాత్ర

కోర్టు అనుమతికోరిన రాష్ట్ర బిజెపి నేతలు

న్యూఢిల్లీ, జనవరి 8: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బిజెపి రథయాత్ర నిర్వహించేందుకు దేశఅత్యున్నత న్యాయస్థానం అనుమతి కోసం అప్పీలు వేసింది. కానీ సుప్రీంకోర్టు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిస్పందన కోసం చూస్తున్నది. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని బిజెపి నాయకులు రథయాత్ర నిర్వహించేందుకు సింగిల్ -జడ్జీ బెంచ్ అనుమతించింది. కానీ కల్‌కత్తా హైకోర్టు డివిజన్ బెంచ్ డిసెంబరు 21న సింగిల్ జడ్జీ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను పక్కన పెట్టి,రథయాత్ర నిర్వహణను నిరాకరించింది. కోల్‌కత్తా హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ బిజెపి నాయకులు దేశ అత్యున్నత న్యాయస్థానంలో అప్పీల్ వేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో నిర్వహించే 'ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం ర్యాలీ' గురించి మళ్లీ ప్రణాళిక రచించారా అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎస్‌కె కౌల్ బిజెపి నాయకులను అడిగారు. ఈ అంశంపై బెంచ్ జనవరి 15 విచారణ చేపట్టనున్నది. రాబోయే సాధారణ ఎన్నికల సందర్భంగా 42 పార్లమెంటు నియోజకవర్గాల్లో ర్యాలీని నిర్వహించేందుకు పశ్చిమబెంగాల్‌లోని బిజెపి నాయకులు సుప్రీంకోర్టు అనుమతిని కోరుతూ అప్పీలు వేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో రథయాత్ర



ను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రాథమిక హక్కు ఉందని అప్పీలులో పేర్కొంది. రాష్ట్రంలోని మూడు జిల్లాల నుంచి రథయాత్రను ప్రారంభించాలని బిజెపి ప్రణాళికలు రచించింది. ఈ కేసును హైకోర్టు డివిజన్ బెంచ్ మళ్లీ సింగిల్ జడ్జీ బెంచ్‌కు తరలించి, ఈ అంశంపై కొత్తగా విచారణ చేపట్టాలని, అందుకు రాష్ట్రంలోని ఇంటెలిజెన్స్ ఏజెన్సీ సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది.


మేఘాలయలో మరో గని ప్రమాదం.. ఇద్దరు మృతి

షిల్లాంగ్,జనవరి 8: మేఘాలయలోని ఈస్ట్ జయంతియా జిల్లాలో మరో అక్రమ బొగ్గు గనిలో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందారు. ఇదే జిల్లాలో అక్రమ బొగ్గు గని సమీపంలోని నది ముంచెత్తడంతో పదిహేను మంది కూలీలు అందులోనే చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. గత నెల 11న ఈ ఘటన జరగ్గా ఇప్పటివరకూ వారి ఆచూకీ తెలియరాలేదు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కాగా అదే జిల్లాలో అలాంటిదే మరో ఘటన జరగడం గమనార్హం. జిల్లాలోని జలయా గ్రామంలోని గని నుంచి రెండు మృతదేహాలను వెలికి తీశారు. ఎలద్ బరే అనే వ్యక్తి కనిపించడం లేదని ఇచ్చిన ఫిరా ్యదుపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అతని మృతదేహం ఓ అక్రమ బొగ్గు గని వద్ద పోలీసులకు లభ్యమైంది. ఇంకోంత లోపలికి వెళ్లి చూడగా మరో మృతదేహం కనిపించింది. ఇద్దరూ బొగ్గు సేకరిస్తూండగా గని కూలి చనిపోయారని పోలీసులు తెలిపారు. గని యజమాని



కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. నిషేధం కొనసాగుతున్నా.. మైనింగ్ చేస్తున్న 8మంది అరెస్ట్ చేసనట్లు ఎస్పీ తెలిపారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ 2014లోనే అక్రమ మైనింగ్‌ను నిషే దించింది. అయినప్పటికీ అక్రమంగా గనులు తవ్వి ఎంతో మంది ప్రమాదాల బారిన పడు తున్నారు.

స్టెరిలైట్ పరిశ్రమపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం!




న్యూఢిల్లీ, జనవరి 8: తూత్తుకుడి స్టెరిలైట్ పరిశ్రమను తిరిగి ప్రారంభించడాన్ని అడ్డుకోవాలని దాఖలైన పిటీషన్‌ను సుప్రీం కోర్టు మంగళవారం తిరస్కరించింది. తమిళనాడులోని తూత్తుకుడిలో ఉన్న 'స్టెరిలైట్' రాగి ప్లాంట్‌ను శాశ్వతంగా మూసివేయాలని ఆ రాష్ట్ర సీఎం పళనిస్వామి ఆదేశాలు జారీ చేయగా.. వేదాంత గ్రూప్ జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటీషన్ దాఖలు చేసింది. విచారణ చేపట్టిన ఎన్జీటీ తమిళనాడు ప్రభుత్వం ఆదేశాలను తప్పుబట్టింది. మళ్లీ స్టెరిలైట్ కర్మాగారాన్ని తెరవా లంటూ గత డిసెంబర్ 15న ఆదేశాలు ఇచ్చింది. కంపెని లైసెన్స్‌ను పునరుద్ధరించాలని, మూడు వారాల్లో కర్మా గారాన్ని పునఃప్రారంభించేందుకు వీలుగా అనుమతులన్నీ జరీ చేయాలని తమిళనాడు కాలుష్య నియంత్రణ సంస్థకు గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీచేసింది. తాజాగా ఎన్జీటీ ఉత్తర్వులను నిలుపుదల చేయాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించడంతో పర్యావరణ కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర కాలుష్యనికి కారణమవుతున్న ఈ కంపెనీని మూసివేయాలంటూ నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళన చేయగా.. పోలీసులు కాల్పులు జరపడంతో 13 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

ఐఎమ్ఎఫ్ కొత్త ప్రధాన ఆర్థికవేత్త గీతాగోపీనాథ్

మొదటి మహిళా ఆర్థికవేత్త

వాషింగ్టన్, జనవరి 8: మైసూర్‌కు చెందిన గీతాగోపినాథ్ ఇంటర్నెషనల్ మోనిటరీ ఫండ్ (ఐఎమ్ఎఫ్) ప్రధాన ఆర్థికవేత్తగా బాధ్యతలు స్వీకరించారు. ఐఎఫ్‌కు ఒక మహిళా ప్రధానాధికారి కావడం ఇదే మొదటిసారి. ప్రపంచీకరణ, ఎన్నో సవాళ్లతో ప్రపంచం తిరోగమనాన్ని ఎదుర్కొంటున్నదని నమ్ముతున్న సమయంలోనే ఆమె ఈ బాధ్యతలను స్వీకరించింది. ఐఎమ్ఎఫ్ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ ఎకనామిక్ కౌన్సిలర్ అండ్ డైరెక్టర్ ఒబ్‌స్టోఫెల్డ్ డిసెంబరు 31న రిటైర్డ్ అయ్యారు. కానీ అక్టోబరు 1 నాడే గీతా గోపీనాథ్‌ను ఐఎమ్ఎఫ్ ప్రధానాధికారిగా నియమించినట్లు ఐఎమ్ఎఫ్ మేనేజింగ్ డైరెక్ట క్రిస్టియన్ లగార్డే ప్రకటించారు. అంతర్జాతీయంగా ఎంతో అనుభవం ఉండి, నాయకత్వలక్షణాలు కలిగిన ఆర్థికవేత్తల్లో గీతాగోపీనాథ్ ఒకరని ఆయన వెల్లడించారు. ఐఎమ్ఎఫ్‌కు 11వ ప్రధానా ఆర్థికవేత్తగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఐఎమ్ఎఫ్ ప్రధానాధికారి గా ఒక మహిళ బాధ్యత స్వీకరించడం గొప్ప విషయమని ఐఎమ్ఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ లగార్డే అన్నారని, అంతే కాకుండా ప్రపంచంలోని మహిళలకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారని



గీతాగోపినాథ్ తన ఇంటర్వ్యూలో పేర్కొ న్నారు. అంతర్జాతీయ వర్తక, వాణిజ్యరంగంలో డాలర్ అన్ని దేశాల కరెన్సీని శాసిస్తుందని, ఈవిషయంపై సమగ్ర పరిశీన జరపాలని ఆమె అన్నారు.

ప్రపంచంలో అతిపెద్ద తాత్కాలిక నగరం... కుంభమేళా కోసం రూ. 2 వేల కోట్లతో నిర్మించిన యుపి సర్కారు!

ఉత్తరప్రదేశ్, జనవరి 8: మరికొన్ని రోజుల్లో కుంభమేళ ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్మించిన ప్రపంచంలోని అతిపెద్ద తాత్కాలిక నగరం.. యాత్రికులు, భక్తులకు స్వాగతం పలికేందుకు ప్రయాగ్ రాజ్ (అలహాబాద్)లో సిద్ధమైంది. ఈ ఉత్సవాలకు కోట్లాదిమంది హాజరుకానుం డటంతో, యోగి ఆదిత్యానాథ్ సర్కారు రూ. 2,800 కోట్లను కేటాయించింది. ఇతర నిధులు, ఖర్చులు కూడా కలిపితే, కుంభమేళా నిర్వహణకు పెట్టబోయే ఖర్చు రూ. 4,3000 కోట్లు దాటుతుందని అంచనా.కాగా, దాదాపు 250 కిలోమీటర్ల పొడవైన రోడ్లు, 22 పంటూన్ వంతెనలు తాత్కాలిక నగరం కోసం ప్రభుత్వం నిర్మించింది. మొత్తం 40 వేల ఎల్ఈడీ బల్బులు ఈ నగరానికి కాంతులను అందించనున్నాయి. ఈ ఉత్సవాలకు భద్రతను కల్పించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఇప్పటికే ప్రారంభ మైంది. తాత్కాలిక నగరం మొత్తాన్ని సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంచారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా,



భక్తులు నది వద్దకు చేరడం, ట్రాఫిక్ మళ్లింపులు తదితరాలను ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచే పర్యావేక్షిస్తారు. మొత్తం 20 వేల మంది భద్ర తా సిబ్బంది విధులను నిర్వహిస్తున్నారని ప్రభుత్వం వెల్లడించింది. కుంభ మేళాలో భద్ర తా విధులు నిర్వహించే పోలీసులు శాకాహారం మాత్రమే తీసుకుంటారని, మద్యం ముట్ట బోరని యూపీ డిజిపి కెపి సింగ్ వ్యాఖ్యానించారు. జనవరి 15 నుంచి కుంభ మేళా ప్రారంభం కానుండగా, 192 దేశాల నుంచి సుమారు 12 కోట్ల మంది వరకు వస్తారని అంచనా.





Career
విద్య-ఉపాధి-వికాసం

గ్రూప్-1 కొత్త సిలబస్ తీరుతెన్నులు!



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రూప్స్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దానిలో భాగంగా వాటి సెలబస్ లో కూడా భారీగానే మార్పులు చేసింది ఎపిపిఎస్సి. గ్రూప్-1, లో పరీక్ష విధానంతో పాటు కొత్త సిలబస్‌ను విడుదల చేసింది. దీనిలో గ్రూప్ -1 సిలబస్ ను సివిల్స్ మాదిరిగా రూపొందించిందనే చెప్పొచ్చు. ఇందులో మూడు విభాగాలుగా ఉంటుంది. మొదటిది ప్రిలిమరీస్, తరువాత మెయిన్స్, ఆతరువాత ఇంటర్వ్యూ. గ్రూప్-1, లో ఉండే పేపర్లు, పరీక్షా విధానం గూర్చి తెలుసుకుందాం. మొదటగా గ్రూప్ -1 గూర్చి చూద్దాం.

గ్రూప్-1 ప్రిలిమినరీస్ : ఇందులో మారిన సెలబస్ ప్రకారం రెండు పేపర్లుంటాయి. జనరల్ స్టడీస్ ఒక పేపరు, ఆప్టిట్యూడ్ పేరుతో మరో పేపరు ఉంటాయి. ఒక్కో పేపరుకు 120 మార్కుల చొప్పున మొత్తం 240 మార్కులకు ప్రిలిమినరీస్ పరీక్ష ఉంటుంది. జనరల్ ఆప్టిట్యూడ్ పేపర్ విద్యార్థులకు అదనంగా చేరింది. ఇందులో సైకలాజికల్ ఎబిలిటీస్ కొత్త అంశం. దీనిపై విద్యార్థులు శ్రద్ధ పెట్టాల్సి ఉంటుంది.

గ్రూప్-1మెయిన్స్: ఇందులో కొత్త సిలబస్ ప్రకారం మొత్తం ఏడు పేపర్లుంటాయి. అందులో రెండు లాంగ్వేజి పేపర్లతో పాటు ఐదు కంపల్సరీ పేపర్లు రాయాల్సి ఉంటుంది. ఇంతకు ముందు కేవలం ఇంగ్లీష్ లాంగ్వేజ్ పేపరు మాత్రమే ఉండేది. ప్రస్తుతం తెలుగు లాంగ్వేజ్ ను కూడా అర్హతా పరీక్షలో చేర్చారు.

జనరల్ ఇంగ్లీష్: ఇది అర్హతా పరీక్షగా ముందునుంచే ఉన్న విషయం అందరికీ తెలిసిందే. ఇందులో ఎస్సే, లెటర్‌రైటింగ్, ప్రెస్‌రిలీజ్ రైటింగ్, రిపోర్ట్ రైటింగ్, రైటింగ్ ఆన్ విజువల్ ఇన్ఫరే క్షన్, ఫార్మల్ స్పీచ్, ప్రెసిస్ రైటింగ్, రీడింగ్ కా ంప్రహెన్షన్, ఇంగ్లీష్ గ్రామర్, ట్రాన్స్‌లేషన్ తదితర పదివిభాగాలకను పేర్కొని ఒక్కో విభాగానికి నిర్దిష్టంగా మార్కులు కేటాయించారు. దీన్ని పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులు బేసిక్ గ్రామర్ నైపుణ్యాలతోపాటు, ఆంగ్ల దినప త్రికలు వాటిలో వచ్చే వ్యాసాలు పత్రికా ప్రకటనలను చదవడం మేలు చేస్తుంది. అర్హత పరీక్ష అని అభ్యర్థులు దీన్ని తేలిగా తీసుకోవడానికి వీల్లేదు. ఇందులో అర్హత మార్కులు సాధించకుంటే మిగిలిన పేపర్లను పరిగణనలోకి తీసుకోరనే విషయం అభ్యర్థులు గుర్తుంచుకోవాలి.

తెలుగు: కొత్తగా సిలబస్‌లో చేర్చిన తెలుగు పేపర్ కూడా అర్హతాపరీక్షే. దీని సెలబస్‌లో 13 అంశాలున్నాయి. అవి ఎసే ్స, పోయెటిక్ థాట్ ప్రెసిస్ రైటింగ్, కాంప్రహెన్షన్ ఫార్మల్‌స్పీచ్, మీడియా స్టేట్‌మెంట్ రూపొందించడం, లెటర్ రైటింగ్, డిబేట్ రైటింగ్, అప్లికేషన్ రైటింగ్, రిపోర్ట్ రైటింగ్, డైలాగ్ రైటింగ్/ డైలాగ్ స్కిల్స్,ట్రాన్స్‌లేషన్, తెలుగు వ్యాకరణం అంశాలున్నాయి. అభ్యర్థుల్లో తెలుగుభాషపై ఉన్న పట్టును పరిశీలిచడంతోపాటు విధి నిర్వహణ పరంగా పలు అంశాలకు సంబంధించి నివేదికలు, ప్రకటనలు, రూపొందించడంలో ఉన్న పరిజ్ఞానాన్ని తెలుసుకునే ఉద్దేశ ంతోనే ఈ పేపర్‌ను చేర్చారు. విద్యార్థులు దీనిలో విజయం సాధించడానికి దినపత్రికలను చదవడం, తెలుగు వ్యాకరణంపై పట్టు సాధించేందుకు కృషి చేయాలని నిపుణులు సూచిస్తారు.

పేపర్-1 : ఇందులో జనరల్ ఎస్సే ఉంటుంది. ఇది ఇంతకు ముందులాగే ఉంటుంది. దీనికి మొత్తం 150మర్కులుంటాయి. ఇందులో మూడు సెక్షన్‌లు ంటాయి. ఒక్కోసెక్షన్ లో తప్పనిసరిగా ఒక ఎస్సే చొప్పున మొత్తం మూడు ఎస్సేలు రాయాల్సి ఉంటుంది. ఒక్కో ఎస్సే 800 పదాలకు మించరాదు.
దీనికిగాను కరెంట్ అఫైర్స్, సామాజిక-రాజకీయ అంశాలు, సామాజిక-ఆర్థిక అంశాలు, సామాజిక-పర్యావరణ అంశాలు, సంస్కృతి -చరిత్ర సంబంధిత అంశాలు, సామాజిక అవగాహనకు సంబంధించిన అంశాలు, ప్రస్తుతం ప్రభావితం చేస్తున్న అంశాలు అని వెల్లడించారు.

పేపర్-2 : ఇందులోహిస్టరీ , జాగ్రఫీ రెండు విభాగాలున్నాయి. మొదటిసెక్షన్‌లో భారతచరిత్ర-సంస్కృతి, రెండో సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్ చరిత్ర సంస్కృతి, మూడో సెక్షన్‌లో భారత, ఆంధ్రప్రదేశ్ భౌగోళిక శాస్త్రం. సాంస్కృతిక అంశాలు, స్వాతంత్ర్యపోరాటంలోని కీలక వ్యక్తులు, ఉద్యమకారుల పై దృష్టి సారించాల్సి ఉంటుంది. స్వాత ంత్ర్యం తరువాత విదేశీవిధానం, ఆర్థికవిధానం, ఆంధ్రప్రదేశ్ చరిత్ర, ప్రాచీన, మధ్యయుగ, ఆధునికాంధ్రచరిత్ర , ఆంధ్రాప్రాంతంలో జాతీయోద్యమం, వంటి అంశాలుంటాయని పేర్కొన్నారు. విభజన తరువాత చోటుచేసుకున్న పరిణామాలనూ పరిగణనలో ఉంచుకొని విద్యార్థులు ప్రిపేర్ అవ్వాలి.

పేపర్-3 :సిలబస్‌లో ప్రధానమార్పు వచ్చిన పేపరు. ఇందులో పాలిటి, రాజ్యాంగం, పరిపాలన, చట్టం, విలువలు రూపొ ందించారు. ఇంతకుమునుపు ఉన్న రెండవపేపర్ లోని భారతరాజ్యాంగం కాకుండా సిసెక్షన్‌లో ఎథిక్స్ ఇన్ పబ్లిక్ సర్వీస్, నాలెడ్జ్ ఆఫ్ లాను కొత్తగా చేర్చారు. ఇందులోని అంశాలన్నీ కొత్తవే. కాబట్టి అభ్యర్థులు పరిపాలన పరమైన అంశాలపై అవగాహన, తాజా చట్టాలపై అవగాహనను లోతుగా తెలుసుకోవల్సి ఉంటుంది.

పేపర్-4: భారత, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధిపై అంశాలుంటాయి. ఇందులో ఎక్కువగా సమకాలీన అంశాలను చేర్చారు. మొత్తం 12 యూనిట్లు ఉన్నాయి. ఇందులో మంచి మార్కులకుగాను అభ్యర్థులు సమకాలీన ఆర్థిక అంశాలపై పట్టు సాధిస్తూ, రెగ్యులర్‌గా దినపత్రికలు చదువుతూ అప్‌డేట్ అవుతూ సన్నద్ధమవ్వాలన్నది నిపుణుల సూచన.

పేపర్-5: సైన్స్ అండ్ టెక్నాలజీ పేపరుగా పేర్కొన్నప్పటికీ ఎక్కువ శాతం పర్యావరణ అంశాలకు ప్రాధాన్యం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులు ఇటీవలకాలంలో ఈరంగంలో చోటు చేసుకున్న తాజా పరిణామాలు , ఇస్రో, డిఆర్‌డిఒ ప్రయోగాలు, శక్తి వనరులు, పర్యావరణ సుస్థిరత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

పరీక్షవిధానం: గ్రూప్-1 కొత్త విధానంలోనూ మూడెంచెల్లో ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నారు. అవి ఇందులో మూడు విభాగాలుగా ఉంటుంది. మొదటిది ప్రిలిమినరీ, తరువాత మెయిన్స్, ఆతరువాత ఇంటర్వ్యూ. పేపర్ల వివరాలు చూద్దాం.

ప్రిలిమినరీ ఎగ్జామినేషన్...

పేపర్	అంశం	మార్కులు
పేపర్-1	జనరల్‌స్టడీస్ సెక్షన్-ఎ: హిస్టరీ అండ్ కల్చర్, సెక్షన్-బి: రాజ్యాంగం,పాలిటీ, సామాజిక న్యాయం, అంతర్జాతీయ సంబంధాలు, సెక్షన్-సి: ఇండియా అండ్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ,ప్రణాళికలు సెక్షన్-డి: జాగ్రఫీ	150
పేపర్-2	జనరల్ ఆప్టిట్యూడ్	120
మొత్తం మార్కులు		240

మెయిన్ ఎగ్జామినేషన్

ఇంగ్లీష్: 150మార్కులు, తెలుగు: 150 మార్కులు.

పేపరు	అంశం	మార్కులు
పేపరు-1	జనరల్ ఎస్సే	150
పేపరు-2	హిస్టరీ, కల్చర్‌అండ్ జాగ్రఫీ ఆఫ్ ఇండియా అండ్ ఆంధ్రప్రదేశ్	150
పేపరు-3	పాలిటీ, కాన్‌స్టిట్యూషన్, గవర్నెన్స్,లా, ఎథిక్స్	150
పేపరు-4	భారత, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి	150
పేపరు-5	సైన్స్ అండ్ టెక్నాలజీ	150

జెఇఇమెయిన్స్ అభ్యర్థులకు సూచనలు

ఎన్ఐటీ ,ట్రిపుల్ ఐటీ ఇతర ప్రభుత్వ నిధులతో నడిచే సాంకేతిక విద్యాసంస్థ (జిఎఫ్టి ఐ)ల్లో ప్రవేశాల కోసం జనవరి 8నుంచి 12 వరకు జెఇఇ మెయిన్ ప్రవేశ పరీక్ష నిర్వహించేం దుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఏర్పాట్లు చేసింది.నాలుగు రోజులపాటు జరిగే ఈ పరీక్షకు అన్‌లైన్‌లో ప్రతి రోజు రెండు షిఫ్ట్‌లుగా నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉదయం9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటలకు మొదటి షిఫ్ట్ పరీక్ష నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2:30గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో షిఫ్ట్ పరీక్షను నిర్వహిస్తారు. విద్యార్థులను రెండు గంటల ముందునుంచే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లాల్సి ఉందేనని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఉదయం పరీక్షకు 8:30 గంటలలోపు ,మధ్యాహ్నం పరీక్షకు 1:30 గంటలలోపు విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి వెళ్లాలని, ఆ తరువాత వచ్చే విద్యార్థులను అను మతించేది లేదని వివరించింది. విద్యా ర్థులను ఉదయం 8:45 గంటల నుంచి 9 గంటల వరకే పరీక్ష హాల్లోకి గదిలోకి అనుమతిస్తామని పేర్కొంది. మధ్యాహ్నం పరీక్షకు 1:45 గంటల నుంచి 2 గంటల వరకు పరీక్షహాలులోకి అనుమతిస్తారని వివరించింది. దేశవ్యాప్తంగా 263 పట్టణాల్లో నిర్వహించే ఈ పరీక్షకు 9.65 లక్షల మంది హాజరుకానున్నారు. తెలంగాణలోని హైదరాబాద్ .కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్ ,నల్లగొ ండ,వరంగల్, . ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ గుంటూరు విశాఖపట్నం,తిరుపతి ,అనంతపురం ,బాపట్ల భీమవరం ,చీరాల చిత్తూరు ఏలూరు, కడపకాకినాడ, కర్నూలు,నెల్లూరు ,ఒంగోలు,రాజమండ్రి శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం విజయనగరం పట్టణాల్లో పరీక్షకేంద్రాలను.తెలంగాణలోనిహైదరాబాద్.కరీంనగర్,ఖమ్మం,మహబూబ్‌నగర్ ,నల్లగొ ండ,వరంగల్, పట్టణాల్లో పరీక్ష కేంద్రాలను ఎన్‌టిఎ ఏర్పాటు చేసింది. తెలంగాణ నుంచి దాదాపు 70 వేల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇప్పటి వరకు ఏటా ఒకసారి చొప్పున జేఈఈ మెయిన్ పరీక్షను సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ)నిర్వహిస్తుండగా 2019-20 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం ఎన్‌టిఎ ఏటా రెండుసార్లు పరీక్ష నిర్వహించేలా షెడ్యూల్ జారీచేసింది. ఇందులో భాగంగా జనవరి నెలలో మొదటి విడత పరీక్షను నిర్వహిస్తోంది. రెండో విడత పరీక్షను ఏప్రిల్‌లో నిర్వహించేలా చర్యలు చేపట్టింది.



పరీక్షా కేంద్రాలు:
విద్యార్థులు తమకు కేటియించిన కేంద్రలోనే పరీక్ష రాయాలని ,ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్ష కేంద్రం మార్పు ఉండబో దని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. విద్యార్థులు తప్పు డు సమాచారం ఇచ్చినా,ఒక షిఫ్ట్‌కు బదులు రెండో షిఫ్ట్‌లో లేదా వేర్వేరు రోజుల్లో రెండుసార్లు పరీక్ష రాసినా వారి దరఖాస్తులను తిరస్కరిస్తామని వారి ఫలితాలను పరిగణనలోకి తీసుకోబోమని తేల్చిచెప్పింది. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లాల్సి ఉందేనని,ఆ తర్వాత వచ్చే విద్యార్థులను అనుమతించబోమని ఎన్‌టిఎ పేర్కొంది. పరీక్ష ఫలితాలను జనవరి 31 న వెల్లడించనున్నట్లు తెలిపింది.

పాటించాల్సిన జాగ్రత్తలు:
జెఇఇ మెయిన్ విద్యార్థులు పరీక్ష ముందు రోజు అత్యంత ముఖ్యమైన అంశాలు ర్యాపిడ్ రివిజన్‌కు ఉపక్రమించాలి. దీనికోసం ఇప్పటికి తాము రివిజన్ కోణంలో రూపొందించుకున్న షార్ట్ నోట్స్,షార్ట్‌కట్ ఫార్ములాలు, కాన్సెప్టులను క్విక్ రివిజన్ చేయాలి. పరీక్షకు ముందు పాత ప్రశ్న పత్రాలను ప్రాక్టీస్ చేయాలిని సబ్జెక్టు నిపుణులు,గత విజేతలు సూచిస్తుంటారు. ప్రీవియస్ పేపర్లను సాధించే క్రమంలో విద్యార్థులు వాస్తవ పరీక్షగానే భావించి మూడు గంటల సమయంలో ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి. పరీక్ష ముందు రోజు నాటికి తమ ప్రిపరేషన్ ,రివిజన్ ,ర్యాపిడ్ రివిజన్ వంటి వాటిని పూర్తిచేయాలి. పరీక్ష జరుగుతున్నప్పుడు అనుసరించాల్సిన వ్యూహాల పై దృష్టి సారించాలి.తమకు కేటాయించిన పరీక్ష కేంద్రం చిరునామాను పరీక్ష ముందు రోజే తెలుసుకోవడం మేలు,విద్యార్థులను పరీక్షకు రెండు గంటల ముందు నుంచే ఎగ్జాయ్ హాల్‌లోకి అనుమతిస్తామని ఎన్‌టీఏ చెబుతున్న క్రమంలో పరీక్షకు రెండు గంటల ముందుగానే చేరుకోవాలి.అలానే గంట ముందుగానే పరీక్ష హాల్‌లోకి ప్రవేశించాలని ఎన్‌టీఏ స్పష్టం చేస్తోంది. కాబట్టి విద్యార్థులు ముందుగా చేరుకోవాలి.పరీక్ష ప్రారంభమైన తర్వాత తొలి పది నిమిషాల సమయాన్ని ప్రశ్నపత్రాని ్న పరిశీలించేందుకు ఉపయోగించుకోవాలి. పరీక్ష సమయంలో ఒత్తిడిని పక్కన పెట్టి అభ్యర్థులు ప్రశాతంగా ఉండాలి అలాగే టైం మేనేజ్‌మెంట్ కూడా మరో ప్రధాన అంశం తొలుత సులువైన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి. మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు అభ్యర్థుల విశ్లేషణ నైపుణ్యాలను ప్రశ్ని ంచేలా ఉంటాయి. వీటిని ఒకటికి రెండుసార్లు పరిశీలించాకే సమాధానం గుర్తించాలి.లేకుంటే నెగెటివ్ మార్కులు తప్పవు.పరీక్ష ఆన్‌లైన్‌లో ఉంటుంది కాబట్టి విద్యార్థులు దానికి అలవాలు పడాలని ఎన్‌టీఏ చెబుతుంది. అందుకోసం అధికారిక వెబ్‌సైట్‌లో (https://www.nta.ac.in/ ఉన్న మాక్‌టెస్టులు రాసుకోవచ్చని సూచిస్తుంది. అలానే పరీక్షకు వెళ్లే సమయంలో హాల్‌టిక్కెటుతో పాటు ఏదైనా చెల్లుబాటు అయ్యే ఐడీ కార్డును వెంట తీసుకెళ్లాలి. పెన్,పెన్సిల్,వైట్ పేపర్లు పరీక్ష కేంద్రలోనే అందజేస్తారు. పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ఒకటి వెంట తీ సుకెళ్లాలి. డయాబెటిక్ విద్యా ర్థులు షుగర్ టాబ్లెట్లు, అర టి పండ్లు యాపిల్ అరెంజ్, ట్రాన్స్ ఫరెంట్ వాటర్ బాటిల్ వెంట తెచ్చుకో వచ్చు.

వృత్తి విద్యలో కొత్త కోర్సులు

విద్య,వైద్యం, గ్రామీణాభివృద్ధి లోనే ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అందుకే దీనిని దృష్టిలో పెట్టుకొని వృత్తి విద్యలో నాలుగు కొత్త కోర్సులను ప్రవేశపెట్టారు. దీనికి సాధారణ డిగ్రీ విద్యార్థు లందరూ అ ర్హులు. హాస్పి టల్ మేనేజ్‌మెంట్‌లో నైపుణ్యా లను పెంచుకో వడానికి, విద్యారంగంలో సరికొత్త టెక్నాలజీ వినియో గాన్ని అందిపుచ్చుకోవడానికి గ్రా మీణాభివృద్ధిలో సమ ర్థంగా భాగస్వాములు కావడానికి ఈ కోర్సులు ఉపయోగ పడుతాయి. ఇవి ఉపాధిని కూడా తొందరగానే అందిస్తాయనే చెప్పాలి. వైద్యం, బోధన, పాలన గ్రామీణాభివృద్ధి రంగాల్లో హెచ్‌సియు దూరవిద్య విభాగం కొత్త కోర్సులను ప్రవేశ పెట్టిం ది. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా ఇతర సంస్థలతో ఒప్పందాలు చేసుకుని, వీటిని అందు బాటులోకి తీసుకొచ్చిం ది. బోధనలో కళాశాలలు, పాఠశాలల్లో పనిచేసే అధ్యా పకులు, ఉపాధ్యా యులు ఇప్పటికీ చాలామంది సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపు చ్చుకోలేక పోతున్నారు.ఈ లోటును భర్తీ చేసేవిధంగా ఎడ్యుకేషనల టెక్నాలజీ మేనేజ్‌మెంట్ కోర్సును రూపొందించారు. బ్లాక్ బోర్డ్ విధానం తెర మరుగైన నేపథ్యంలో కొత్త విధానాలకు అనుగుణంగా బోధకుల్లో ఎటువంటి మార్పులు అవసరమో గుర్తించి వాటిని ఈ కోర్సు ద్వారా అందిస్తారు. దీని కాలపరి మితి సంవత్సరం. హైదరాబాద్ , రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్) లో విద్యార్థులు, ఉపా ధ్యాయులు, ఎవరైనా అడ్మిషన్లు పొందవ చ్చు. ఇందులో కళాశాలల్లో పనిచేసేవా రికి, పాఠశాలల్లో పనిచేసేవారికి టెక్నాలజీని ఉపయోగిచుకుంటూ పాఠ్యాంశాలు ఏవిధంగా బోధించవచ్చో చెప్తారు. ఈ లెర్నింగ్ ల్యాబ్ ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ఈ కోర్సును బోధిస్తారు. ఇంతటి నైపుణ్యా లతో కూడిన కోర్సును దూరవిద్య ద్వారా మరే విశ్వవిద్యాలయం అందించ టం లేదని కోర్సు నిర్వహకులు తెలిపారు.

సాధారణ డిగ్రీ విద్యార్థులందరూ అర్హులు.

పాలన,గ్రామీణాభివృద్ధి:
డిప్లొమా ఇన్ పంచాయతీరాజ్ గవర్నర్స్ అండ్ రూరల్‌డెవలప్‌మెంట్ కోర్సును అందుబాటులోకి తెచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, పంచాయతీ సెక్రటరీలు, సర్పం చులు, గ్రామాల అభివృ ద్ధిని చేసేవిధానాన్ని, అందుకు తగిన వనరులను ఎలా సమకూర్చుకోవాలి అనే అంశాలపై శిక్షణ ఇస్తారు. గ్రామాల్లో పనిచేసే అనేక సంస్థలు, ఉద్యోగులు, ఈ కోర్సు ద్వారా మరింత నైపుణ్యాలను అందిపుచ్చుకోవచ్చు. ఎన్‌జిఒల ఉద్యోగ వృత్తి అవకాశాలు మెరుగు పడతాయి. దీనికి సంబంధించి భారత ప్రభుత్వ గ్రామీణాభి వృద్ధి మంత్రిత్వశాఖ లతో ఒప్పందాలు చేసుకొని కోర్సును రూపొంచారు. దీనికి కనిష్ట వయోప రిమితి18 సంవత్సరాలు, గరిష్టం లేదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కుంటూ వృత్తిలో నైపుణ్యాలు మెరుగుపరిచే విధంగా ఈ పాఠ్యాంశాలను తయారు చేశారు.ఈ కోర్సు మెటీరియల్‌ను మూడు విభాగాలుగా చేసి విద్యార్థులకు అందజేస్తున్నారు.



దరఖాస్తు ఆఖరుతేదీ: జనవరి31.

పాఠకులకుసూచన

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

గ్రూప్ డిస్కషన్‌లో విజయంసాధించండిలా..



ప్రస్తుతం ఉద్యోగసాధనలో, కొన్ని పేరుపొందిన బిస్కూల్స్ ప్రవేశానికి గ్రూప్ డిస్కషన్ తప్పనిసరి. మనం కోరుకున్న ఉద్యోగ ం సాధించాలన్నా లేక మంచి స్కూల్‌లో ప్రవేశం పొ ందాలన్నా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే చాలా మంది విద్యార్థులు రాతపరీక్షలో మంచి మార్కులు సాధించినా ఈ గ్రూప్ డిస్కషన్ లో వెనకబడతారు. క్యాం పస్ సెలక్షన్‌లలో ఈ గ్రూప్‌డిస్కషన్‌ల పాత్ర అంతాఇంతా కాదు. దీనిని ఎలా సాధించాలో చూద్దాం. ఇందులో ఎక్కు వగా అడిగే అవకాశం ఉన్న అంశాలు మేనేజ్‌మెంట్ కాన్సె ప్ట్స్, బిజినెస్ కాన్సెప్ట్స్, ఆర్థిక అంశాలు, రాజకీయ అంశా లు, జనరల అంశాలు, విద్యారంగం, సినిమా క్రీడాంశాలు, టెక్నాలజీ అంశాలపై అడిగే అవకాశాలుంటాయి. ఇందుకు గాను అభ్యర్థులు దృష్టిపెట్టాలి ్సన విషయాలు: భావవ్యక్తీకరణ, విషయపరిజ్ఞా నం, నాయ కత్వ లక్షణా లు, ఆలోచన లు పంచుకో వడం, భాషా పరిజ్ఞానం, బాడీ లాంగ్వేజ్. గ్రూప్ డిస్క షన్‌లో పాల్గొ నేవారు ఒత్తిడి లేకుండా చిరున వ్వుతో ఉండాలి. సమాధానం స్పష్టంగా, సూటిగా తడబడకుండా చెప్పాలి. సానుకూల దృక్పథంతో మెలగాలి. హుందాగా వ్యవహరించాలి. ఇచ్చిన అంశంలోనుంచి బయటికి రాకుండా దానివరకే పరిమితం కావాలి. ఇతరుల అభి ప్రాయాలను వినడం అలవరచుకోవాలి. ఉత్సాహంగా అందరితో కలివిడిగా మెలగాలి. అలాగని అత్యుత్సాహం ప్రదర్శించకూడదు. గట్టిగా మాట్లాడకూడదు. ఎవరైనా మాట్లాడేటప్పుడు మధ్యలో అభ్యంతరం చెప్పొద్దు. మనకు ఇచ్చిన అంశం ముగింపు సరిగా ఉండేలా చూసుకోవాలి.

వెంకన్న ఆశీస్సుల కోసం వచ్చాం

◆ తిరుమలలో ఎన్‌టీఆర్ చిత్ర బృందం



తిరుమలలో ఎన్టీఆర్ కథానాయకుడు చిత్రం యూనిట్

తిరుమల, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం, మా ఇలవేల్పు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులకోసం వచ్చామని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎన్‌టీఆర్ చిత్రం నటుడు నందమూరి బాలకృష్ణ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఈ చిత్రాన్ని ఆదరిస్తారని ఆకాంక్షించారు. (నేడు)బుధవారం "ఎన్‌టీఆర్" కథానాయకుడు చిత్రం విడుదల కానున్న సందర్భంగా మంగళవారం ఉదయం చిత్రం యూనిట్ సభ్యులు తిరుమలకు చేరుకున్నారు, ఉదయం ఆలయం వద్దకు వచ్చిన నటుడు నందమూరి బాలకృష్ణ, నటి విద్యాబాలన్,నటుడు సుమంత్‌కు టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ పుట్టాసుధాకర్‌యాదవ్ స్వాగతం పలికారు. దగ్గరుండి దర్శనం ఏర్పాట్లుచేశారు. ఆలయంలోనికి చేరుకున్న చిత్రం యూనిట్ తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని కలియుగవైకుంఠవాసుడు శ్రీనివాసుడిని దర్శించుకుని కానుకలు సమర్పించారు.

నేడు రామాయపట్నం పేపర్‌మిల్లుకు సిఎం శంకుస్థాపన



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శిద్ధా

ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు: నవ్యాంధ్ర సిగలో మరొక పారిశ్రామిక దిగ్గజం తన ప్రస్థానానికి శ్రీకారం చుట్టనుంది. ప్రపంచ పేపర్ తయారీ రంగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ఇండోనేషియా దేశానికి చెందిన ఆసియా పేపర్ అండ్ పల్ప్ కంపెనీ నవ్యాంధ్రలోని అత్యంత వెనుకబడిన ప్రకాశం జిల్లాలోని తీరప్రాంతమైన రామాయపట్నం ప్రాంతంలో ఏర్పాటుకు ముందుకు వచ్చింది. పేపర్‌మిల్లు ఏర్పాటుకు సంబంధించిన అవగాహన ఒప్పందం, మిల్లు శంకుస్థాపన కార్యక్రమాలను బుధవారం నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రామాయపట్నంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అమర్‌నాథ్‌రెడ్డి, శిద్ధా రాఘవరావులతో పాటు ఆసియా పేపర్ అండ్ పల్ప్ కంపెనీకి చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ కిల్లమ్, డైరెక్టర్ టిడివిడ్ జా, వైస్ డైరెక్టర్ జోసఫ్ మైయిర్స్‌లు పాల్గొననున్నారు. ఆసియా పేపర్ మిల్లు రాకతో వెనుకబడిన ప్రకాశం జిల్లా రూపురేఖలు మార నున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

రామాయపట్నంలో ఏర్పాటు చేయనున్న కర్మాగారం విశేషాలు: సమాజానికి తిరిగి ఇద్దాం అన్న నినాదంతో 1962లో ఇండోనేషియా దేశంలో ఏర్పాటైన సినార్ మాస్ గ్రూప్ గతేడాది 30 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. పలు వ్యాపారాలను నిర్వహించే ఈ సినార్ మాస్ గ్రూప్ అనుబంధ సంస్థ ఈ ఆసియా పేపర్ అండ్ పల్ప్(ఏపిపి) పేపర్‌మిల్లు. ప్రపంచవ్యాప్తంగా నానాటికి పెరుగుతున్న టిష్యూ, ప్యాకింగ్ పేపర్ ఉత్పత్తుల కొరత తీర్చే లక్ష్యంతో ఏపిపి ఇండోనేషియాలోని జకార్తా కేంద్రంగా 1972లో తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. ఏపిపి ఇండోనేషియాలోని 7 ప్లాంట్‌లు, చైనాలో 4 ప్లాంట్లు ద్వారా ఏడాదికి 18 మిలియన్ టన్నుల పేపర్‌ను ఉత్పత్తి చేస్తోంది. తనకంటూ నిర్దేశించుకున్న ఉన్నతస్థాయి ప్రమాణాలతో రూపొందించిన యంత్రాలతో పేపర్ తయారు చేయడం ఏపిపి ప్రత్యేకత. తన ప్రస్థానాన్ని ప్రారంభించిన 46 సంవత్సరాల్లోనే ఈ రంగంలో ప్రపంచంలో నంబర్ వన్ స్థానాన్ని సాధించడం విశేషం. ఇంతటి ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం వెనుకబడిన ప్రకాశం జిల్లాలో తన యూనిట్ ఏర్పాటుకు ముందుకు రావడం నిజంగా మనపాలిట వరంగానే బావించాలి.

పోర్టు కల నేటితో సాకారం: శిద్ధా

ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు: :జిల్లా ప్రజల చిరకాల కోరిక అయిన రామాయపట్నం ఓడరేవు సాకారం కానున్నదని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్ధా రాఘవరావు వెల్లడించారు. మంగళవారం తన నివాసంలో మంత్రి శిద్ధా మీడియాతో మాట్లాడుతూ వెనుకబడ్డ జిల్లాను అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రామాయపట్నం ఓడరేవు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారన్నారు. జిల్లాకు ఓడరేవు వస్తే రెవిన్యూ పెరుగుతుందని అన్నారు. రామాయపట్నం ఓడరేవు నిర్మాణం వల్ల ఈ ప్రాంతము వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. రామాయపట్నం ఓడరేవులో 2 లక్షల టన్నుల షిప్పింగ్ సామర్థ్యం ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడము జరిగిందన్నారు.

చంద్రబాబుది ఆత్మాభిమానం కాదు అధికార అభిమానం

◆ అవి శ్వేతపత్రాలు కావు అసత్య పత్రాలు

◆ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ సోమువీర్రాజు

రాజమహేంద్రవరం, ప్రభాతవార్త ప్రతినిధి: ఆత్మాభిమానం ఉందంటూ చంద్రబాబు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు పేర్కొంటూ నిజానికి అధికారం అభిమానం తప్ప ఆత్మాభిమానం ఎక్కడుందని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో మంత్రిగా ఉన్నప్పుడు ఎన్టీఆర్ పై పోటీ చేస్తానని చెప్పి, ఆతర్వాత టీడీపిలో చేరిపోయి ఎన్టీఆర్‌కి లక్ష్మీపార్వతి దగ్గర చేర్చి, కుటుంబాన్ని దూరం చేసి, అధికారం లాక్కున్న చంద్రబాబు ఆత్మాభిమానం గురించి మాట్లాడడం వింతగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోనియాను ఇటలీ అని, బతికి ఉన్నామా లేదా అని చూడ్డానికి రాహుల్ రాష్ట్రానికి వస్తాడా అని ఇలా రకరకాలుగా విమర్శించి ఇప్పుడు వాళ్ళ చంక ఎక్కితే ఏమనాలని ఆయన ప్రశ్నించారు. తాత ఆశయాలను నెరవేర్చడానికి లోకేష్ ప్రయత్నిస్తున్నాడంటూ చంద్రబాబు చెప్పడం శోచనీయమని వీర్రాజు అన్నారు. కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా ఎన్టీఆర్ పోరాటం చేస్తే, అదే కాంగ్రెస్ పక్కన చేరడం ఎన్టీఆర్ ఆశయమా అని ఆయన నిలదీశారు. మట్టి అమ్మేశారని, ఇసుక అమ్మేశారని వీటన్నింటి వెనుక లోకేష ఉన్నాడని ఆయన ఆరోపిస్తూ లోకేష్ ధమాకా అవినీతికి నాయకుడని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రతిపక్షాన్ని విమర్శించడం మానేసి, జీరోగా చెబుతున్న మోడీ జపం చేస్తూ విమర్శలు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. పవన్,జగన్ కూడా మోడీ ఏజంట్లని విమర్శిస్తూనే పవన్‌తో కలిసి వెళ్తే తప్పేమిటని అనడం చంద్రబాబుకే చెల్లిందని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం పర్యటనలు నేపథ్యంలో బిజెపి కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేస్తూ పోలీసులు కేవలం ప్రతిపక్షం మీద ఎందుకలా చేస్తున్నారని వీర్రాజు నిలదీశారు. తక్కువమంది కార్యకర్తలే బిజెపికి ఉండొచ్చని అయితే కేసులకు భయపడే తత్త్వం మాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. అగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేంద్ర కేబినెట్ ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశమై నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని వీర్రాజు పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఈ అంశం పై చర్చ నడుస్తోందని అయితే మోడీ నిజం చేస్తూ నిర్ణయం తీసుకున్నారని ఆయన చెప్పారే. ఆయా ప్రాంతాల్లో బిసిల్లో చేర్చమని జరిగే ఉద్యమాలకు ఈ నిర్ణయం సరైన పరిష్కారంగా ఆయన అభివర్ణించారు.

అమరావతిలో బాలాజీ ఆలయ నిర్మాణం షురూ!

● మొదటి దశకు రూ. 27.29 కోట్లు మంజూరు

● తిరుమలలో భక్తుల భద్రతకు రూ. 15 కోట్లతో 1,050 సిసి కెమెరాలు

● శ్రీవారి ఆలయ ఆగమసలహామండలి సభ్యుడిగా అనంతశయ్య దీక్షితులు

● టిటిడి ధర్మకర్తల మండలి నిర్ణయాలు

తిరుమల, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ వైకుంఠం తిరుమల తరహా లో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర రాజధాని అమరావతిలో శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని నిర్మించే ప్రక్రియలో తొలివిడతగా టిటిడి 27.29కోట్ల రూపాయలు నిధులు విడుదలచేసింది. ఈ నిధులతో అమరావతి ఆలయంలో మహా రాజగోపురం, ఆర్జిత సేవామండపం, అద్దాలమండపం, వాహన మండపం, రథమండపం, శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయం, పుష్కరిణి నిర్మించేందుకు 27.29 కోట్ల రూపాయలతో టెండర్లు ఖరారు చేసింది. ఈ విషయాలను మంగళవారం తిరుమలలో జరిగిన టిటిడి ధర్మకర్తల మండలి ఆమోదించింది. టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ పుట్టాసుధాకర్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టిటిడి హిందూసాం ప్రదాయ దేవాలయం తిరుమలలోని శ్రీవారిఆలయంలో ఆగమసలహామండలి సభ్యుడు స్వర్గీయ వేదాంతం దేశికాచార్యులు స్థానంలో అర్చకులు ఎ.అనంతశయన దీక్షితులను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రెండేళ్ళ కాలపరిమితికి ఆగమ



తిరుమలలో టిటిడి ధర్మకర్తల మండలి సమావేశం

సలహాదారుగా వ్యవహరిస్తారు. ఏడుకొండల వాడి దర్శనార్థం తిరుమలకు దేశ విదేశాల నుంచి నిత్యం వస్తున్న లక్షల మంది భక్తుల భద్రతకు టిటిడి దృష్టి సారించింది. ఇందులో భాగంగా భక్తులకు మరింత పటిష్టంగా నిఘా, భద్రతను కల్పించేందుకు 2వ దశలో 1,050 సిసికెమెరాలు ఏర్పాటుకు అవసరమైన 15.79 కోట్లు రూపాయలు నిధులు మంజూరుచేస్తూ ఆమోదించింది. తిరుమలలో స్మార్టుడేటా సెంటర్ ఏర్పాటుకు 2.63 కోట్లు రూపాయలు మంజూరుచేస్తూ ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా తిరుపతిలో నూతనంగా ఏర్పాటుచేస్తున్న డేటా సెంటర్‌కు సంబంధించిన హార్డువేర్ ఏర్పాటుకు 1.97 కోట్లు రూపాయలు మంజూరు చేసింది. ఏజెన్సీప్రాంతాల్లో శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయాల దివ్యక్షేత్రాల నిర్మాణానికి టెండర్లు ఆమోదించారు. విజయనగరం జిల్లా పార్వతీపురంలో 2.90 కోట్లు రూపాయలు, శ్రీకాకుళం జిల్లా సీతంపేటలో 2.86కోట్లు, తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురంలో 2.99 కోట్ల రూపాయలతో దివ్యక్షేత్రాలు నిర్మించాలని ధర్మకర్తల మండలి సభ్యులు నిర్ణయించారు.

31న అమరావతిలో భూకర్షణ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరాజధాని అమరావతిలో శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయ నిర్మాణానికి ఈనెల 31వతేదీ గురువారం టిటిడి ఆగమోక్తంగా భూకర్షణ కార్యక్రమం చేపడుతుందని టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్ వెల్లడించారు. జనవరి 31వ తేదీ ఉదయం 9.10 గంటల నుంచి 9.40 గంటల మధ్య అమరావతిలో ఆలయ నిర్మాణానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విచ్చేస్తారని ఇవో వెల్లడించారు. తిరుమలలో ఆస్థాన మండపంకు సమీపంలో అఖండ హరినామ సంకీర్తనకు వచ్చే భజన బృందాలకు ఆర్డినరీ బస్సుఛార్జీలు చెల్లించనున్నట్లు తెలిపారు. ఇందుకు ధర్మకర్తల మండలి ఆమోదం కూడా తీసుకున్నారు. తిరుమలలో హాకరు లైసెన్స్‌లపై ఏర్పాటుచేసిన కమిటీ సిఫార్సులను అమలుచేస్తామని ఇవో సింఘాల్ మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్‌సింగ్, రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ డాక్టర్ ఎం.పద్మ, తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాస రాజు, తిరుపతి జెఇవో పోలా భాస్కర్, ధర్మకర్తల మండలి సభ్యులు సుధా నారాయణమూర్తి, చల్లా రామచంద్రారెడ్డి, సప్న, బోండా ఉమా మహేశ్వర రావు, రుద్రరాజు పద్మరాజు, మేడా రామకృష్ణారెడ్డి,బికె పార్థసారధి, జిఎస్ఎస్ శివాజీ, డొక్కా జగన్నాథం, రమేశ్‌బాబు, ప్రత్యేక ఆహ్వానితులు ఎన్.కృష్ణ, అశోక్‌రెడ్డి, టిటిడి సివిఎస్‌వో గోపీనాథ్‌జెట్టీ పాల్గొన్నారు.

నెత్తురోడుతున్న జాతీయ రహదారులు

◆ ఏటా లక్షన్నర మంది మృత్యువాత

◆ ప్రమాదాల నివారణకు కేంద్రంచర్యలు

కామిరెడ్డి నాగిరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త


దేశంలో నెత్తురోడుతున్న జాతీయ రహదారులలో ప్ర మాదాల నివారణపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ప్రతి ఏటా దేశంలో జాతీయ రహదా రులపై జరుగుతున్న వాహన ప్రమాదాలలో లక్షన్నర మందికి పైగానే మృత్యువాత పడుతున్నారని అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ దుస్థితిని మార్చేం దుకు, విలువైన మానవ ప్రాణాలను కాపాడేందుకు ఇప్పటివరకు అందుబాటులో ఉన్న వ్యవస్థల పనితీరును సమీక్షించి, మరిన్ని జాగ్రతలు తీసుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గడిచిన మూడేళ్లలో దేశంలో జాతీయ రహదారులపై జరిగిన ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. సాంకేతికత పెరిగినప్పటికీ, ప్రమాదాలు కూడా పెరిగిపోతుండటం, ఆ ప్రమాదాలలో గాలిలో కలుస్తున్న ప్రాణాలు, గాయాలపాలై నిస్తేజంగా మారి పోతున్న లక్షలమంది జీవితాలు ఆధునిక ప్రయాణ సౌకర్యాలను, సాంకేతికతను వెక్కిరిస్తున్నాయి. దేశంలో జాతీయ రహదారులపై జరిగిన ప్రమాదాలలో 2015లో 1,46,133 మంది మరణించగా, 2016లో ఈ సంఖ్య 1,50,785గా నమోదైంది. 2017లో 1,47,913 మంది మరణించారు. ఈ ప్రమాదాల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా ఆందోళన నెలకొంటోంది. కేవలం జాతీయ రహదారులపై జరిగిన ప్రమాదాలలో 2015లో ఆంధ్రప్రదేశ్‌లో 8,297 మంది, తెలంగాణలో 7,110 మంది మృత్యువాత పడ్డారు. 2016లో ఆంధ్రప్రదేశ్‌లో 8,541 మంది, తెలంగాణలో 7,219 మంది మరణిం చారు. 2017లో కూడా ఈ సంఖ్యలు దాదాసే ఇదే స్థాయిలో ఉనా న్నయి. ఆంధ్రప్రదేశ్‌లో 8,060 మంది, తెలంగాణలో 6,596 మంది మరణించారు. వీరితో పాటు ప్రతి ఏటా ఈ ప్రమాదాలలో గాయాలతో బయట పడినవారెందరో ఉన్నారు. ప్రతి ఏటా ఇంత భారీసంఖ్యలో ప్రాణాలను హరించివేస్తున్న ఈ ప్రమాదాలను నివారించేందుకు 'నేషనల్ రోడ్‌సేఫ్టీ' పాలసీలో మరిన్ని మార్పులు చేస్తోంది. బి.ఒ.టి, ఒ.ఎం.టి విధానాల్లో నిర్వహణ సంస్థలు తమ ఒప్పందాలలో ప్రతీ టోల్‌ప్లాజా' దగ్గర ఒక అంబులెన్స్, ఒక క్రేన్



లేదా పెట్రోలింగ్ వాహనం తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలనే నిబంధనలున్నాయి. ఈ సదుపాయాలతోపాటు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు ప్రథమచికిత్స అందించేందుకు కూడా చర్యలు చేపట్టి, విలువైన ప్రాణాలు కాపాడాల్సి ఉంటుంది. వీటితోపాటు కేంద్రప్రభుత్వం నేషనల్ రోడ్ సేఫ్టీ పాలసీలో మరికొన్ని చర్యలు చేపడుతోంది. ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడం, అవసరమైన సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే నేషనల్ రోడ్ సేఫ్టీ కౌన్సెల్ ఏర్పాటు చేసి, రాష్ట్రాల రవాణాశాఖ మంత్రులతో చర్చలు జరపడం ద్వారా వారి సూచనలతో మోటార్ వెహికిల్స్ యాక్ట్-2017 (సవరణ బిల్లు) తీసుకొచ్చింది. ఈ సూచనలలో మోటారు వెహికిల్స్ యాక్సిడెంట్ ఫండ్ ఏర్పాటు చేసి, ప్రమాదాలు జరిగినపుడు' మొదటి గంట సమయం(గోల్డెన్ అవర్)'లో బాధితులకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ అందించడం, నేషనల్ రోడ్ సేఫ్టీ అండ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ బోర్డు (ఎన్.ఆర్. ఎస్.టి. ఎం.బి) ద్వారా ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారి నుంచి వసూలు చేసే జరిమానాల మొత్తాలను పెంచడం వంటి చర్యలు తీసుకుంటున్నారు. వాహనాలు, రోడ్ల డిజైన్లలో అవసరమైన మార్పులు చేయడం, రోడ్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించడం, గతంలో ప్రతి 15,000 ప్యాసింజర్ కార్ యూనిట్లుగా ఉన్న నాలుగు లేన్ల రహదా రుల అభివృద్ధిని 10,000 పీసీయూలుగా అభివృద్ధి చేయడం, డ్రైవర్లకు రిఫ్రెషర్ ట్రైనింగ్ ఇచ్చేందుకు మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ నిర్వహించడం, తదితర చర్యలు తీసుకుంటున్నారు. వాహనాల డ్రైవర్లు సీట్ బెల్ట్, ఎ.బి.ఎస్‌లను తప్పని సరిగా వినియోగించడం వంటి వాటిపై మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడం వంటివి చేస్తున్నారు. ఇవే కాకుండా ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్స్ ను గుర్తించి, వాటిని ప్రమాదరహిత ప్రాంతాలుగా మార్చడం, వంటివి చేస్తున్నారు. 2011 నుంచి 2014 వరకు జరిగిన ప్రమాదాల ఆధారంగా దేశంలో 789 బ్లాక్‌స్పాట్స్‌ను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో ఇప్పటి వరకు 189 స్పాట్స్‌లో లోపాలను సరిచేసినట్లు ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో పేర్కొంది. మరో 256 బ్లాక్‌స్పాట్స్‌లో లోపాలను సరిచేసేందుకు కూడా నిధులు మంజూరయ్యాయని, పనులు వివిధ దశలలో ఉన్నాయని ప్రభుత్వం చెప్తోంది. ఇవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న మరో 138 బ్లాక్‌స్పాట్స్ అభివృద్ధికి ఆయా సంస్థలు చర్యలు చేపట్టాయని, మిగిలిన 206 బ్లాక్‌స్పాట్స్‌లో లోపాలను సరిచేసేం దుకు నూతనంగా మంజూరు చేసే పనులలో భాగంగా నిధులు కేటాయిస్తున్నట్లు చెప్తున్నారు. మంజూరు చేస్తున్న కొత్త ప్రాజెక్టులలో 10శాతం నిధులను ఇలాంటి బ్లాక్‌స్పాట్స్ అభివృద్ధి కోసమే ప్రత్యేకంగా వినియో గిస్తున్నారు. మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్, హైవేస్ పరిధిలోని ప్రాంతీయ అధికారులకు ఇలాంటి చోట లోపాలను సరిచేసేందుకు అవసరమైన పనులకు ప్రత్యేకంగా అంచనాలు వేసి, మంజూరు కోసం పంపిం చేందుకు అధికారాలు కల్పించారు. ఇ.పి.సి/బి.ఒ.టి ప్రాజెక్టులలో కూడా నేషనల్ రోడ్ సేఫ్టీ ఆడిట్ నిబంధనలను కచ్చితంగా అమలు చేసేందుకు చర్యలు తీసు కుంటున్నారు. జాతీయ రహదారులలో అవస రమైన ప్రతి ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్ బ్రిడ్జిలు నిర్మించడం, రహదారులను వెడల్పు చేయడం, బలహీనంగా ఉన్న వంతెనలను పటిష్టపర్చడం, వంటి పనుల కోసం 'సేతుభారతం' పేరుతో ప్రత్యేకంగా పథకం ప్రారంభించి, రూ.20,800 కోట్ల వ్యయంతో 208 లెవెల్ క్రాసింగ్‌లను అభివృద్ధి చేస్తున్నారు. ప్రతి జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి, ఈ కమిటీల ద్వారా ప్రమాదాల నివారణపై విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎంపిక చేసిన 50టోల్ ప్లాజాల వద్ద ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహించి, ఉచితంగా కళ్లజోళ్లు కూడా పంపిణీ చేశారు. ఇలాంటి చర్యలతో దేశంలో జాతీయ రహ దారులపై ప్రమాదాలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు వాహనాల డ్రైవర్లు, యజమానులు, అధికారులు సహకరిస్తే ప్రమాదాలను గణనీయం తగ్గించవచ్చనే ఆశలు వ్యక్తమవుతున్నాయి.

రైల్లో కాల్పులు: బిజెపి ఎమ్మెల్యే మృతి

గుజరాత్, జనవరి 8: బిజెపి మాజీ ఎమ్మెల్యే జయంత్ భానుశాలి కచ్ జిల్లాలోని రైలులో చనిపోయాడు. ఆయన మృతదేహంపై తలకు, ఛాతీపై తుపాకీతో కాల్చిన గుర్తులున్నాయని, రెండు బుల్లెట్లు కూడా అక్కడ పడి ఉన్నాయని అధికారులు తెలిపారు. భానుశాలి వద్ద తుపాకీ ఉంది. అయితే ఆయనది హత్యా, ఆత్మహత్యా విచారణలో తేలాల్సి ఉంది. ఈ సంఘటన భాచౌ, సమాఃయాలి రైల్వే స్టేషన్‌ల మధ్య నడిచే సామాజినగరి ఎక్స్‌ప్రెస్‌లో జరిగిందని గుజరాత్‌లోని అహ్మదాబాద్ డివిజన్ అదనపు పోలీస్ సూపరింటెండెంట్ జగదీశ్‌సిన్హ్ రావుల్ తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం భానుశాలికి రెండు బుల్లెట్లు తగిలాయని ఆయన అన్నారు. తోటి ప్రయాణికుడు లేచేసరికి భానుశాలి రక్తం మడుగులో ఉన్నాడని, అప్పటికి రైలు మాలియా రైల్వే స్టేషన్‌కు సమీపంలో ఉందని ఆ ప్రయాణికుడు మిగతా వారిని లేపడంతో వారంతా పోలీసులకు సమాచారమందించారని రావుల్ చెప్పారు. భానుశాలి ఛాతీలో, తలలో కాల్చడం వల్లనే చనిపోయాడని, కోచ్‌లో మరో రెండు వాడని బుల్లెట్లు దొరికాయని పశ్చిమ రైల్వే పోలీస్ సూప రింటెండెంట్ భావనా పటేల్ చెప్పారు. ఫస్ట్‌క్లాస్ ఎసి కోచ్‌లో ఉన్న మరో ప్రయాణికుడు తుపాకీ గాయాలతో రక్తమోడుతున్న భానుశాలిని గుర్తించి పోలీసులకు చెప్పాడన్నారు. మాలియా స్టేషన్‌లో ఆగిన రైలులో అక్కడి పోలీసులతో పాటు గాంధీధామ్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఈ సంఘటనను పరిశోధిస్తున్నారని పాటెల్ పేర్కొన్నారు. కచ్ జిల్లా అబ్‌దాసా తాలూకాకు చెందిన భానుశాలి అహ్మదాబాద్ వెళ్లేందుకు భుజ్‌లో రైలు ఎక్కాడని పోలీసు అధికారి చెప్పారు. భానుశాలి ప్రయాణిస్తున్న కోచ్‌లో ఉన్న ఇతర ప్రయాణికులకు కూడా ఈ విషయమై ప్రశ్నిస్తున్నారు. కోచ్‌లో ఉన్న ప్రయాణికుందరిని ప్రశ్నించగా ఒక్క ప్రయాణికుడు గాంధిధామ్ రైల్వే స్టేషన్‌లో రైలు



ఎక్కినట్లు తెలిసిందని ఎస్‌పి అన్నారు. 53 ఏళ్ల ఈ రాజకీయ నాయకుడు గతేడాది రెండు వివాదాస్పద విషయాల్లో చిక్కుకున్నాడు. కచ్‌కు చెందిన 34 ఏళ్ల మహిళలపై భానుశాలి అత్యాచారం చేసినట్లు ఆయన మేనల్లుడు సునీల్ భానుశాలి గత ఏప్రిల్‌లో భానుశాలిపై ఫిర్యాదు చేశాడు. ఆమెపై జయంతి భానుశాలి అత్యాచారం చేయగా సునీల్ తన మామ చేశాడని ఆయనపై ఫిర్యాదు చేశాడని ఆ మహిళ బెయిల్ అప్లికేషన్‌లో చెప్పింది. ఈ లైంగిక కుంభకోణంలో భానుశాలిని ఇరికించారని పేర్కొన్నారు. బిజెపి నాయకుడు భానుశాలి తనను చాలాసార్లు లైంగికంగా వేధించాడని 21 ఏళ్ల మహిళ గతేడాది జులైలో సూరత్‌లో ఫిర్యాదు చేసింది. తనకు ఫ్యాషన్ డిజైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో అడ్మిషన్ ఇప్పిస్తానని మభ్యపెట్టి భానుశాలి తనపై అత్యాచారం చేశాడని సూరత్ పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. దాంతో సూరత్ పోలీసులు భానుశాలిపై కేసు నమోదు చేశారు. గుజరాత్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా ఉన్న భానుశాలి ఈ ఆరోపణలతో పదవికి రాజీనామా చేశాడు. గుజరాత్ హైకోర్టు ఆయనపై విధించిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది. వృత్తిరీత్యా వస్త్రవ్యాపారి అయిన భానుశాలి కచ్ జిల్లా అబదాసా అసెంబ్లీ నియోజకవర్గం నుండి 2017లో ఎమ్మెల్యే ఎన్నికయ్యాడు. 2012లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు చాబిల్ పటేల్‌ను భానుశాలి ఓడించాడు.

ఆ కుటుంబాన్ని దురదృష్టం వెంటాడింది

◆ తల్లి సహా ఇద్దరు పిల్లల ఆత్మహత్యాయత్నం

◆ తల్లి మృతి, అపస్మారక స్థితిలో పిల్లలు


◆ ఆర్థిక ఇబ్బందులే కారణమా..!

ప్రభాతవార్త, విశాఖపట్నం : దురదృష్టం ఆ కుటుంబాన్ని వెంటాడుతోంది. అన్ని రూపాల్లోనూ ఆ కుటుంబం విధి చేతులో ఓడిపోతూనే ఉంది. కొద్ది మాసాల క్రితమే ఆ కుటుంబంలో ఉన్న ముగ్గురు కుమారుల్లో ఓ కుమారుడ్ని కోల్పోయింది. ఆ బాధలోనే ప్రతీ నిత్యం బాధపడుతూ ఉండగానే మన స్థాపంతో కుటుంబ పెద్ద దిక్కు మృతి చెందాడు. దీంతో ఆమె ఇద్దరి పిల్లలతో బతుకు బండి లాగలేక నానా అవస్థలు పడుతూ దొరికిన చోటల్లా అప్పులు చేసి జీవనం సాగించింది. ఆ కుటుంబానికి పరిస్థితులు ఎల్లవేళలా అనుకూలించలేదు. చేసిన అప్పులు తీర్చలేక బయటకు వెళ్లి పని చేయలేక సతమతమైన ఆమె మరణమే శరణ్యంగా భావించింది. తాను మృతి చెందితే పిల్లలు ఎక్కడ అనాథలవుతారేమోనన్న భయం ఆమెను నిరంతరం వెంటాడింది. ఇక చేసేది లేక తాను విషం తాగి పిల్లలకు కూడా తాగిం చేసింది. దీంతో అపస్మారక స్థితిలోకి చేరుకున్న ఆ కుటుంబాన్ని స్థానికులు గుర్తించారు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న వారిని అత్యవసర వైద్యం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆమె మృతి చెందగా ఇద్దరు పిల్లలు విషమ పరిస్థితిల్లో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న కుమారుల వయస్సు సుమారు 20 నుంచి 24ఏళ్ల లోపు ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విశాఖ జిల్లా పెందుర్తి మండలం చినముషిడి వాడ ప్రాంతానికి చెందిన 70 వార్డు అంబేద్కర్ నగర్ చెందిన కిదరశెట్టి రమ పిల్లలతో కలసి జీవిస్తోంది. ఆర్థిక ఇబ్బందులు కారణంగా అప్పులు చేసింది. వాటిని తీర్చలేక పిల్లలతో సహా ఆమె మంగళవారం ఉదయం ఆత్మహత్యానికి పాల్పడింది.

ఏజెన్సీని చంపేస్తున్న చలి


◆ మన్యాన్ని వణికిస్తున్న చలి గాలులు

జంగారెడ్డిగూడెం రూరల్, జనవరి 8 ప్రభాతవార్త : పశ్చిమ ఏజెన్సీలో ఎవరి నోట విన్నా సాయంత్రం ఐదు దాటితే చాలు అమ్మో' చల్లి అనే మాట వినబడుతుంది. చలి పుల్లిని తట్టుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. పశ్చిమగోదావరిజిల్లాలో పశ్చిమ ఏజెన్సీ, మెట్ట ప్రాంతంగా పేరొందిన పోలవరం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, గోపాలపురం, కొయ్యలగూడెం, నల్లజర్ల తదిర మండలాల్లో చలి ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. గత వారం రోజులుగా వాతావరణలో కనిష్ట ఉష్ణ్ణగ్రతలు చోటు చేసుకుంటున్నాయి. మన్యాన్ని చలిగాలులు జల్లెడ పడుతున్నాయి. చలి ప్రభావంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. చిన్నపిల్లలనైతే సాయంత్రం ఐదు నుంచి ఉదయం 9 గంటల వరకు బయటకు తీసుకురావడమే మానేశారు. వృద్దులు సైతం అదే పరిస్థితిలో ఉన్నారు. రాత్రి వేళ్లలలో ఒక్కొక్కరూ రెండేసి,మూడేసి దుప్పట్లను కప్పుకుని నిద్రపోతున్నారు. ఎక్కడ చూసిన చలిమంటలు వేసుకుని కాస్త సేద తీరుతున్నారు. మంచుతో పాటు చలిగాలులు సైతం వీస్తుండటంతో చలి తీవ్రతను తట్టుకోలేకపోతున్నారు. మార్నింగ్ వాకింగ్ వెళ్లే వారు సైతం ఇంటికే పరిమితమౌవుతున్నారు. అవసరమైతే గానీ బయటకు రాని పరిస్థితిగా వాతావరణం మారింది. కనిష్ట స్థాయి ఉష్ణ్ణగ్రతలు పడిపోవడంతో అడవి ప్రాంతంలో



మరింత చలిగా ఉందని గిరిజనులు తెలియజేస్తున్నారు. తమకు సూర్యోదయం అవ్వాలంటే ఉదయం 10 అవుతుందని తెలియజేస్తున్నారు. అసలే అడవి ప్రాంతం కావడంతో సాయంత్రం 5 గంటలకే చీకటి పడుతుందని, మంచు కురవడంతో పరిస్థితి మరింత దారుణంగా ఉందని పేర్కొంటున్నారు. కాస్త టీ, కాఫీ వంటి ద్రవాకాలతో ఉపశమనం పెందుతున్నప్పటికీ షారామామూలే. రగ్గులు, స్వెట్టర్స్‌ను కప్పుకుని సేద తీరుతున్నారు. సందట్లో సడేమియాలో వీటి ధరలను సైతం ప్రజల అవసరాలకు తగ్గట్టుగా అదిక ధరలకు వ్యాపారస్తులు అమ్ముతున్నారు. విదేశాల నుంచి వచ్చి రహదారుల పక్కనే గూడారాలను ఏర్పాటు చేసుకుని రగ్గులు, స్వెటర్స్‌ను అమ్మకాలు చేపడుతున్నారు. దీనికి తోడు దోమలు బెడద మరింత తలనొప్పిగా మారిందని పేర్కొంటున్నారు. ఒక్కపక్క సీజనల్ జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలు కిక్కిరిసి పోతున్నాయని చెబుతున్నారు. మొక్కలను పెంచకపోవడం, వృక్షాలను నరికివేయడం కారణంగా వాతావారణంలో శీతోష్ణస్థితిలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయని జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన పకృతి ప్రేమికుడు గ్రీన్‌ల్యాండ్ సభ్యులు జుజ్జూరి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. పకృతి వైపరీత్యా లకు సైతం అదే కారణమని పేర్కొంటున్నారు. అవసరానికి మించి వృక్షాలను నరికివేయడంతో పాటు వాతావారణ కాలుష్యం సైతం విపరీతంగా పెరిగిపోవడం మరొక కారణంగా చెబుతున్నారు. పకృత్తిని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత అందరిపైనే ఉందని ఆయన సూచిస్తున్నారు. ఇటీవల లంబసింగిలో కనిష్ట ఉష్ణోగ్రతలు చేసుకోవడం ప్రజా మనుగడకు ప్రశ్నార్ధకంగా అర్థం చేసు కోవచ్చని పకృతి ప్రేమికులు హెచ్చరిస్తున్నారు. వృక్ష జాతిని వృద్ధి చేసు కోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు సింగపూర్ భక్తురాలు విరాళం



తిరుమల, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: సింగపూర్‌లో స్థిరపడిన దేవకి కర్ల భక్తురాలు టిటిడి ప్రాణదాన ట్రస్టుకు పెద్దమొత్తంలో విరాళా లందించారు. మంగళవారం ఉదయం తిరుమలలో టిటిడి ఛైర్మన్ పుట్టాసుధాకర్ యాదవ్‌ను కలసి 10.11 లక్షలు రూపాయలు విరాళంగా అందజేశారు. దాత దేవకి తరపున తిరుపతికి చెందిన సురేశ్, హుస్సేన్‌లు ఈ విరాళాలను అందజేయడంతో ఈ సందర్భంగా దాతను అభినందించారు. పేద రోగులకు అవసరమైన వైద్యసేవలు అందించేం దుకు ఈ సహాయం అందించినట్లు దాత తెలిపారు.

సాంకేతికతతో సామాన్యులకు అండగా పోలీసుశాఖ

- చట్టాన్ని న్యాయాన్ని అన్నివిధాలా పరిరక్షిస్తాం

- రాప్తాడు మోడల్ పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో హోంమంత్రి చినరాజప్ప

- ఎపిఎస్పీ, ఆర్మ్ రిజర్వ్‌డ్ పోలీసులకు కనీసం 20 ఏళ్లలో పదోన్నతులు: డిజిపి ఠాగూర్

రాప్తాడు, జనవరి 8, ప్రభాతవార్త: అధునిక సాంకేతికతను అన్నివిధాలుగా ఉపయోగించుకుంటూ సామాన్యులకు అండగా ఉండేందుకు చట్టాన్ని, న్యాయాన్ని పరిరక్షిస్తామని రాష్ట్ర హోంశాఖ మంత్రి చినరాజప్ప పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో రూ.1.40 కోట్లు వెచ్చించి అధునిక హంగులతో నిర్మించిన మోడల్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బరాయుడు, డీజీపీ అర్‌పీ ఠాగూర్, అనంతపురం రేంజి డీఐజీ కాంతిరాణా టాటా, జిల్లా ఎస్పీ, కలెక్టర్లు అశోక్‌కుమార్, వీరపాండ్యన్‌లతో కలిసి మంగళవారం సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. హోంమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర పోలీసు సిబ్బంది తమ విధులకు ఎలాంటి అటంకం కలగకుండా రాప్తాడు, కనగానపల్లి మోడల్ పోలీస్‌స్టేషన్లు, కళ్యాణదుర్గం, కదిరి డివిజన్ కార్యాలయాలు, నివాస గృహాలు, ఓడీ చెరువులో పోలీస్ పెట్రోలు బంకుల పైలాన్లను అవిష్కరించామన్నారు. అయా భవన సముదాయాలోప్ల కిందిస్థాయి సిబ్బంది, ఎస్ఐ స్థాయి అధికారులు సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించేలా ప్రత్యేక గదులు నిర్మించామన్నారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, ప్రజలు సుహృద్భావ వాతావరణంలో తమ బాధలు చెప్పుకునేలా భవనంలో ఫర్నీచర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ భవన సముదాయంతోపాటు ఓడీసీ పెట్రోలు బంకును, ఒక్కో కార్యాలయానికి దాదాపు రూ.75లక్షల ప్రభుత్వ నిధులతో కదిరి, కళ్యాణదుర్గం సబ్‌డివిజన్ కార్యాలయాలను నిర్మిస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తూ రాజధానితోపాటు రాష్ట్రంలో 75 పోలీస్‌స్టేషన్లు నిర్మిస్తుండగా 46 పూర్తయ్యాయన్నారు. చట్టాన్ని, న్యాయాన్ని పరిరక్షించేందుకు గతంలో 6 వేలు ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు భర్తీచేయగా.. ప్రస్తుతం 3 వేల పోస్టులను త్వరలోనే పూర్తిచేసి శిక్షణకు పంపిస్తామన్నారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉండేలా సీఎం చర్యలు తీసుకుంటున్నారని తాము సాంకేతికతను ఉపయోగించుకుంటూ శాంతిభద్రతలను, నేరాలను అదుపులో ఉండేలా కేసులను రికవరీ చేస్తున్నామన్నారు. వెనుకబడిన అనంతపురం జిల్లాలో తాగు, సాగునీరు ఇవ్వడంతోపాటు ప్రపంచంలో పేరుగాంచిన కియా పరిశ్రమను అనంతపురంలో స్థాపించడం వల్ల ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నామన్నారు. వ్యవసాయానికి పెద్దపీట వేస్తూనే ఉద్యాన తోటల ద్వారా పంటలు పండించి ఎగుమతి చేసే స్థాయికి సీఎం చంద్రబాబు అబివృద్ధి చేశారన్నారు. రాప్తాడు నియోజవర్గాన్ని మంత్రి పరిటాల సునీత అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. డీజీపీ అర్‌పీ ఠాగూర్ మాట్లాడుతూ పోలీసులు ప్రజలతో మంచిగా ఉంటూ లా అండ్ అర్డర్‌కు ఇబ్బందుల్లేకుండా మసలుకోవాలన్నారు. 1400 కొత్త వాహనాలు మంజూరు చేశామన్నారు. హెడ్‌కానిస్టేబుల్, ఏఎస్ఐ కొత్త పోస్టులను మంజూరు చేశామన్నారు. ఏపీఎస్‌పీ, ఏఆర్ పోలీసులకు కనీసం 20 ఏళ్లలో పదోన్నతులు కల్పించేలా కృషిచేస్తున్నామన్నారు. మంచి వాతావరణం ప్రజలకు కల్పించి ప్రజలకు సేవా చేస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ పూల నాగరాజు, ఏఎస్పీలు కె.చౌడేశ్వరి, ఎంవీఎస్ స్వామి, డీఎస్పీలు జె.వెంకట్రావు, శ్రీలక్ష్మి, చిన్నికృష్ణ, సీఐ పుల్లయ్య, రాప్తాడు ఎస్ఐ కె.ధరణీబాబు, తదితరులు పాల్గొన్నారు.



రాప్తాడు పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు చినరాజప్ప, సునీత

ఇబిసి రిజర్వేషన్ల పెంపు నిర్ణయాన్ని సమర్థిస్తున్నాం

ఎస్సీ, ఎస్టీలకూ జనాభా ప్రాతిపదికన కల్పించాలి: పిసిసి చీఫ్ రఘువీరా

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తున్నట్లు ఎపిసిసి చీఫ్ ఎన్.రఘువీరారెడ్డి అన్నారు. గతంలోనే ఇబిసికి రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ చిదంబరానికి లేఖ రాశామని పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇందిరాభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అగ్రవర్ణ కులాలకు రిజర్వేషన్లు ఇస్తామని అక్టోబరు 2 నుంచే ఇంటింటి ప్రచారం ప్రారంభించినట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా లేని ఇబిసి రిజర్వేషన్ల అంశాన్ని కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు వస్తున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకునే తీసుకొచ్చిందని విమర్శించారు. ఇందులో ఏమాత్రం నిజాయితీ కల్పిం చడం లేదని పేర్కొన్నారు. ఓట్లు దండుకోవడానికే ఇబిసి రిజర్వే షన్లనీ, ఎస్సీలు, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఎందు కు ఇవ్వడం లేదనీ, ఇది రాజ్యాంగ విరుద్ధం కాదా? అని ప్రశ్నించారు. ఈ బిల్లుకు ఎవరూ వ్యతిరేకం కాదనీ, అయితే, సమగ్ర చర్చ జరిగే సమయం లేకుండా సభలో బిల్లును ప్రవేశపెట్టారని మండిపడ్డారు. రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవడం లేదని విమర్శించారు. బిసీల జనాభా లెక్కలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకూ ఎందుకు బహిర్గతం చేయడం లేదనీ, దీంతో మోడీకి బిసిలపై ప్రేమ లేదనే విషయం స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. సిబిఐ జాయింట్ డైరెక్టర్‌గా అలోక్‌వర్మను తప్పించడం చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందనీ, ఇది మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టని అభిప్రాయపడ్డారు. ఎన్నికల ముందు అగ్రకులాల పేదలకు తాయిలాలు ఇచ్చేలా కేంద్రం దీన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. సిబిఐ కేసులో సుప్రీంతీర్పు మోడీ, సివిసి చౌదరికి చెంపపెట్టు అన్ని మోడీకి తోలు మందగించిందనీ, నియంతృత్వ విధానాలను అనుసరిస్తున్నందుకు జాతికి మోడీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని రఘువీరారెడ్డి పేర్కొన్నారు.



హైదరాబాద్‌లోని ఇందిరాభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న రఘువీరా

ఆంధ్ర అభివృద్ధికి శకునిలా జగన్

రాష్ట్రానికి అన్యాయం చేసేవారికి ప్రజలే బుద్ధిచెబుతారు: పల్లె



పుట్టపర్తిటౌన్, జనవరి 8, ప్రభాతవార్త: నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి శకునిలా, ప్రధాన మంత్రికి తొత్తులా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మారాడని ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పుట్టపర్తిలో విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాలకోసం కాకుండా తన అక్రమాస్తులను కాపాడుకోవడానికి కేసుల నుంచి తప్పించుకోవడానికి జగన్ ప్రధానమంత్రికి తొత్తుగామారి ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తున్నారని, రాష్ట్ర ప్రయోజనాలు మీకు అవసరం లేదా అని ప్రశ్నించారు. 43వేల కోట్లు దోచుకున్నాడని సీబీఐ నివేదిక ఇచ్చిందని, లక్షల కోట్లు దోచి 11 కేసుల్లో ప్రథమముద్దాయిగా వున్న నీవు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అవినీతి ఆరోపణలతో ఓ పుస్తకం విడుదల చేయడం చూస్తే దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుందన్నారు. బెంగుళూరు, హైదరాబాదు ప్రాంతాలలో వందల కోట్లతో విలాస వంతమైన భవనాలు కట్టి జగన్ ప్రపంచంలో అవినీతి నాయకుడిగా పేరు సంపాదించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్దే ధ్యేయంగా ప్రతి యేటా తన ఆస్తులతోపాటు తన కుటుంబ సభ్యులు చివరకు తన మనవడి ఆస్తులు కూడా అసెంబ్లీలో ప్రకటిస్తున్నారని ఇది చంద్రబాబునాయుడి చిత్తశుద్ధి అన్నారు. అధికారం కోసం ఆస్తులు కాపాడటం కోసం కేసుల మాఫీ కోసం జగన్ పోరాడుతున్నాడని,రాఫెల్ కుంభకోణం, రాష్ట్రానికి రావాల్సిన నిధులపై ఏనాడైనా మాట్లాడావా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో నీటి ప్రాజెక్టుల కోసం 62వేల కోట్లు ఖర్చుచేస్తే లక్షల కోట్ల అవినీతి చేశారని ఆరోపణలు చేయడం పట్ల మీకు ఎంత పరిజ్ఞానం వుందో అర్థం అవుతోందన్నారు. ప్రధాని మోదీ వెన్నుపోటు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దిగజారిందని, రాజ్యాంగ వ్యవస్థలనునాశనంచేశారని,ఏపీ ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి 29 సార్లు డిల్లీకి వస్తే స్పందించని ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఆంధ్రకు అన్యాయంచేసిన వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

రూ.430 కోట్లతో చంద్రన్న సంక్రాంతి కానుకలు

రేషన్ బియ్యం అమ్మితే కార్డురద్దుతోపాటు కేసు నమోదు: శ్రీనివాసరావు

ఏలూరు, జనవరి 8, ప్రభాతవార్త: రాష్ట్రంలోని పేదలకు 430 కోట్ల రూపాయలతో చంద్రన్న సంక్రాంతి కానుకలను అందిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు శ్రీనివాసరావు చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు మండలం గుడివాకలంక, ప్రత్తికోళ్లలంక గ్రామాలలోని చౌక ధరల దుకాణాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీని మంగళవారం ఆకస్మిక తనిఖీ ద్వారా ఆయన పరిశీలించారు. ముందుగా గుడివాకలంక గ్రామంలో రేషన్ 110వ నంబరు దుకాణానికి చేరుకుని చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రా ష్ట్రంలోని పేద ప్రజలు సంక్రాంతి పండుగను సంతోషంగా చేసుకునేందుకు తెల్లరంగు కార్డు కలిగిన ప్రతీ పేద కుటుంబానికి 250 రూపాయలు విలువ చేసే ఆరు రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా అందిస్తున్నామన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా చంద్రన్న సంక్రాంతి కానుక కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. సంక్రాంతి కానుకలో కందిపప్పు, శనగపప్పు, పంచదార, నెయ్యి, నూనె, బెల్లం వంటి నిత్యావసర వస్తువులను అందిస్తున్నామన్నారు. సరుకుల నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడడంలేదని, పేదలు తాము తీసుకునే సంక్రాంతి కానుకలను పరిశీలించుకోవాలని, ఎక్కడైనా నాణ్యత తక్కువ కలిగిన వస్తువులు వచ్చినట్లయితే వెంటనే సబంధిత డీలరుకు వాపసు ఇచ్చి మంచి సరుకును తీసుకోవాలన్నారు. రెండు రోజుల్లోగా చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీని అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేస్తే సంబంధిత కార్డుదారుడు, డీలర్, కొన్నవారిపై కేసులు నమోదు చేస్తామని శ్రీనివాసరావు హెచ్చరించారు. తెల్లరంగు కార్డుదారులకు అందజేస్తున్న రూపాయికే కిలో బియ్యంను కొంతమంది కార్డుదారులు, రేషన్ డీలర్ల సాయంతో అమ్ముతున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఆ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి సన్న బియ్య ంపేరుతో మార్కెట్లో దళారీలు అమ్ముతున్నారన్నారు. రేషన్ బియ్యాన్ని అమ్మే కార్డుదారులు, కొనేవారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా అమ్మే కార్డుదారుని రేషన్ కార్డు రద్దు చేస్తామని హెచ్చరించారు. కానుకల నాణ్యతపై లబ్దిదారులు ఘంటసాల రామలక్ష్మి, మోరు సుశీల, ఘంటసాల నిర్మల తదితరులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందించిన చంద్రన్న సంక్రాంతి కానుకలతో తమ కుటుంబాలు సంక్రాంతి పండుగను సంతోషంగా చేసుకుంటామన్నారు. అనంతరం ప్రత్తికోళ్లలంక గ్రామంలోని 114వ నంబరు రేషన్ షాపును ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో సహాయ పౌర సరఫరాల అధికారి మోహనబాబు, డిప్యూటీ తాహాశీల్దారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గుడివాకలంకలో సంక్రాంతి కానుకల పంపిణీ పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

రైతు సంక్షేమమే పరమాధిగా సిఎం పథకాలు : మంత్రి సోమిరెడ్డి

రంపచోడవరంరాజమహేంద్రవరం, జనవరి 8, ప్రభాతవార్త: రైతు సంక్షేమమే పరమాధివగా రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాల ద్వారా సాంకేతికతను జోడించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి అత్యధికంగా 11శాతము వృద్ధిరేటును సాధించడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయం,ఉద్యాన శాఖల మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర కృషి వికాస యోజన పథకం ద్వారా సుమారు రూ.67.70 లక్షల అంచనా వ్యయంతో వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన పరిశోధనాస్థానం వారిచే నిర్మించిన తాటి ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.అనంతరం కేంద్రంలో వివిధ విభాగాలను ఆయన పరిశీలించారు. తదుపరి నాబార్డు నిధులైన సుమారు రూ.కోటి30లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఉద్యాన కార్యాలయం మరియు ప్రయోగశాలల భవనాన్ని ఆయనప్రారంభించారు.అనంతరం నాబార్డు నిధులైన సుమారు రూ.కోటి 15లక్షలతో నిర్మించిన కృషివిజ్ఞాన కేంద్రం కార్యాలయం, మరియు ప్రయోగశాలల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిగా తాటి ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని స్థానికంగా ప్రారంభించడం జరిగిందన్నారు. నీరా నుంచి తాటి బెల్లం, చక్కెర, సిరప్‌లను తయారు చేయడం జరుగుతోందన్నారు. నీరా కల్లుగా మారడం గిరిజన రైతులు నేరుగా కేంద్రంలో అమ్ముకుంటే మంచి ఆదాయాన్ని పొందవచ్చునన్నారు.



తాటి ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సోమిరెడ్డి

బహిరంగ చర్చపై జగన్‌కు సవాల్ విసిరిన మంత్రి పత్తిపాటి



వెలగపూడి సచివాలయం, జనవరి 8, ప్రభాతవార్త: వైఎస్సార్సీ అధ్యక్షుడు జగన్ తెలుగుదేశం పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తూ పుస్తకం విడుదల చేయడంపై మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మండిపడ్డారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాటాడుతూ ఆరోపణలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, బహిరంగ చర్చకు రావాలని ఆయన జగన్‌కు సవాల్ విసిరారు. ప్రధాని మోదీ డైరెక్షన్‌లో ఆ పుస్తకం రాసినట్లు ఆరోపించారు. ఆయన మెప్పుకోసమే ఈ తిట్ల దండకమన్నారు. ఆ పుస్తకంలోని వన్నీ నిరాధారమైన ఆరోపణలన్నారు. రూ. 6 లక్షల కోట్ల అవినీతి అనిరాశారని, అసలు రాష్ట్ర బడ్జెట్ ఎంతని ప్రశ్నించారు. మంత్రి నారా యణ 3,129 ఎకరాలు కొన్నారని ఆరోపణలే చేశారని, రాజధాని పరిధిలో రెండు వేల ఎకరాలు మాత్రమే అమ్మకాలు, కొనుగోళ్ళు జరిగినట్లు ఆయన తెలిపారు. ఏదిపడితే అదిరాస్తే ప్రజలు నమ్మరని చెప్పారు. సిఎం చంద్రబాబు తన కుటుంబ ఆస్తులను ప్రకటించారని, జగన్ కుటుంబ ఆస్తులు ప్రకటించే దమ్ము, ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. బెంగళూరు ప్యాలెస్, హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్, సాక్షి పత్రిక, టీవి ఆస్తులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అతని అక్రమాస్తులు రూ.43 వేల కోట్లని సీబిఐ నిర్ధారించిందని, వాటిని ముందు ప్రజలకు పంచాలన్నారు. అతను అవినీతి గురించి మాట్లాడడం ఏమిటన్నారు. ఎన్నేళ్ళు పాదయాత్ర చేసినా జనం అతన్ని నమ్మరని చెప్పారు. రాజధానిలో ఎస్ఆర్ఎం, విట్‌వంటి విద్యాసంస్థలు వచ్చాయని, సీఆర్డీఏ ప్రాంతంలో పలు సంస్థలు ఉత్పత్తిని కూడా ప్రారంభించాయన్నారు. రూ. 4 లక్షల కోట్లు పెట్టుబడులతో 5 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు వివరించారు. వైఎస్ హయాంలో ఎన్ని వేల ఎకరాలు భూములిచ్చారు. ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు.ఆయన ఇచ్చిన భూములను బ్యాంకులకు తాకట్టుపెట్టి డబ్బు దండుకున్నారని ఆరోపించారు. నీటి పారుదల శాఖలో రూ.లక్ష కోట్లు అవినీతి అని రాశారని, ఆ పుస్తకంలోనే మరోచోట ఆ శాఖలో ఖర్చుచేసింది రూ.62వేల కోట్లని రాశారని,ఈ రెండింటికి పొంతన ఉందా అని మంత్రి ప్రశ్నించారు. ప్రధాని మోదీని ప్రశ్నించే దమ్ము జగన్‌కు లేదన్నారు. మోడీతో లాలూచిపడి కుట్ర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాఫెల్ కుంభకోణం, వెనుకబడిన జిల్లాల నిధులు వెనక్కు తీసుకోవడవం, రాజధానికి నిధులు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకపోవడం, తన సొంత జిల్లా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకపోవడం, విశాఖ రైల్వే జోన్‌వంటి వాటిలో ఏ ఒక్కదానిపై ప్రశ్నించలేదన్నారు. ప్రత్యేకహోదాపై ప్రశ్నించే దమ్ము లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థకి, రక్షణ వ్యవస్థకి, రాజ్యాంగ వ్యవస్థలకు, ఎపికి, సెక్యులరిజానికి వెన్నుపోటు పొడిచిందన్నారు. 16 నెలలు జైలు జీవితం అనుభవించిన దోపిడి దొంగకు పుస్తకం రాసే అర్హత ఉందా అని ప్రశ్నించారు. ప్రతి శుక్రవారం కోర్టుకు హాజరయ్యే ఒక ప్రాంతీయ పార్టీ అధ్యక్షుడు దేశంలో ఎక్కడైనా ఉన్నారా? అన్నారు.

రాష్ట్రంలో రూ. 500 కోట్లతో

వ్యవసాయ యాంత్రీకరణ పథకం: మంత్రి సోమిరెడ్డి



ఎగ్జిబిషన్‌ను జ్యోతి ప్రజ్వలనచేసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు సోమిరెడ్డి, జవహర్

కొవ్వూరు, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో రూ. 500 కోట్లతో వ్యవసాయ యాంత్రీకరణ పథకంకింద రైతులకు వ్యవసాయ యంత్రాలు అందిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. కొవ్వూరులో మంగళవారం రూ. 7.94కోట్లతో నిర్మించిన ఉద్యానపరిశోధన కేంద్రం ల్యాబ్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన రైతు సదస్సులో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయరంగంలో సిద్దమైన వృద్ధి రేటు సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఇందుకోసం వ్యవసాయంలో యాంత్రీకరణ నిమిత్తం రూ. 500 కోట్లతో రైతులకు రైతు రథాలు, వరికోత యంత్రాలు వంటి యాంత్రీకరణ పరికరాలు సబ్సడీపై అందిస్తున్నామని రూ. 420కోట్లు పంటల భీమా పథకం కింద నష్టపరిహారం అందించామన్నారు. రూ. 1400 కోట్లతో మైక్రో ఇరిగేషన్‌కు ఖర్చు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైన రైతు కష్టాలు పడుతుంటే వారి కష్టాన్ని తీర్చేందుకు రైతాంగం సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. రైతుల పంటరుణాలను, మాఫీ చేశామన్నారు. రైతులకు మట్టిపరీక్షలు అందిండతో పాటు విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందిస్తున్నామని మట్టి పరీక్షల ననుసరించి సూక్ష్మ పోషకాలు కూడా అందిస్తున్నామన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలకు నష్టం జరిగితే వెంటనే సర్వే నిర్వహించి ఇన్‌పుట్ సబ్సిడీని సకాలంలో రైతులకు అందించి ఆదుకుంటున్నామన్నారు. ఉద్యానవ శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి మాట్లాడుతూ రైతులకు అదనపు ఆదాయంనకు ఉద్యావన పంటలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో ఉద్యావన పంటల విస్తీర్ణం ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధనకు అవసరమైన ఉత్తమ సాగు వ్యవసాయ నిర్వహణ పద్దతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పరిశోధన పలాలు నేరుగా రైతులకు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జవహార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షపాతం తక్కువగా నమోదైన్పటికి ఉత్తమ యాజమాన్య పద్దతులతో అధిక దిగుబడి సాధనకు అధికారులు చేస్తున్న కృషి చేస్తున్నారన్నారు. రా ష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ అమలు చేస్తున్నారన్నారు. అనంతరం ఉద్యానవన పంటలపై ప్రచురించిన బుక్‌లెట్స్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం రైతులకు రైతు రథాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యావన పంటలపై ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను మంత్రి ప్రారభించి తిలకించారు.

అగ్రవర్ణాల 10 శాతం రిజర్వేషన్‌కు మేం వ్యతిరేకం కాదు

ప్రకాష్ అంబేద్కర్, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం, మాజీ మంత్రి శైలజానాథ్

అనంతపురం టౌన్, జనవరి 8, ప్రభాతవార్త: అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఆ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని ఎన్నికల ముందు ఓట్లు దండుకోవడానికి నరేంద్రమోదీ కొత్తపన్నాగం పన్నారని డా.బీఆర్.అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ విమర్శించారు. మంగళవారం అనంతపురం నగరంలోని లలిత కళాపరిషత్‌లో బహుజన బలిజ ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాష్ అంబేద్కర్‌తోపాటు కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం, ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం బహుజనబలిజ ఫ్రంట్‌కన్వీనర్ జి.నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రకాష్ అంబేద్కర్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ 10శాతం రిజర్వేషన్‌ను స్వాగతిస్తున్నామని, కాని ఇప్పుడు ఆ నిర్ణయం తీసుకోవడం పద్ధతికాదన్నారు. అందరికీ సమానత్వం ఏర్పడినపుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ.. గత 72 సంవత్సరాల నుంచి అగ్రవర్ణాల మోచేతుల్లో బడుగు బలహీన వర్గాలు, కాపులు బ్రతుకుతున్నారన్నారు. 2019లో రాజ్యాధికారమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, బలిజలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలన్నారు. 85శాతం బడుగులు వున్నా.. ఇప్పటికీ రాజ్యాధికారం చేపట్టలేదన్నారు. మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో కేవలం 4 శాతం జనాభా వున్న కులస్తులే ఎమ్మెల్యేలు అవుతున్నారన్నారు. 30-35 శాతం వున్న బలిజలు, మైనార్టీ కులస్తులు ఎమ్మెల్యేలు కావడం లేదన్నారు. అందరూ ఐక్యమత్యంగా వుంటేనే రాజ్యాధికారం సాధించవచ్చున్నారు. రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వాసంతి సాహిత్య మాట్లాడుతూ.. ఏదైనా ఒక్క రోజుతో సాధించలేమని ఎన్నో ఏళ్లు శ్రమిస్తేగాని ఫలితాలు దక్కవన్నారు. ఎప్పుడూ పోరాటం చేయాలన్నారు. అప్పుడే విజయానికి చేరువవుతామన్నారు. ఎస్‌కేయూ మాజీ వైస్ చాన్సలర్ రాజగోపాల్ మాట్లాడుతూ.. విద్య, వైద్య రంగాల్లో పిల్లలకు ఉచితంగా వెసులుబాటు కల్పిస్తే ఎదగడానికి వీలుంటుందన్నారు. ఇతర దేశాల్లో విద్య, వైద్యం అంతా ఉచితంగా లభిస్తుందన్నారు. బహుజన బలిజ ఫ్రంట్ కో కన్వీనర్ జంగటి అమర్‌నాథ్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ప్రభుత్వాలు అధిక సీట్లుకేటాయించాలన్నారు. 85శాతం బడుగు బలహీన వర్గాలు, బలిజలు వున్నా.. నేటికీ రాజ్యాధికారం చేపట్టలేదన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మహ్మద్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రాజకీయాల్లో దూసుకెళ్తే అప్పుడు ఆ కులంకాని సమాజం కాని అభివృద్ధి చెందుతుందన్నారు. మైనార్టీ నేత షకీల్‌షఫి మాట్లాడుతూ.. గ్రామ స్థాయి నుంచి బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలు అధికారం చేపడితే భవిష్యత్తులో ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదగడానికి వీలుంటుందన్నారు. 80శాతం బడుగులు వున్నా.. నేటికీ అడుక్కునే పరిస్థితి దాపురించిందని, దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ పాలకులే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు సైఫుద్దీన్, ముస్లింలీగ్‌పార్టీ జిల్లా అద్యక్షులు అలీ అహ్మద్, కాయగూరల విజయభాస్కర్, నగరఅద్యక్షులు దాదాగాంధీ, బహుజన బలిజ ఫ్రంట్ నేతలు రామచంద్ర, బీకెఎస్ ఆనంద్, జయరామ్, ప్రసాద్, సామాజిక కార్యకర్త జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ముద్రగడ పద్మనాభం

రాష్ట్రంలోనే ఆదర్శం కాశీపూర్ జైలు

- ఖైదీలకు ఉపాధి లక్ష్యంగా అడుగులు
- పెట్రోల్ బంక్, ఫుడ్ కోర్టుల ఏర్పాటు
- నూతన ఒరవడికి శ్రీకారం
- ఖైదీల్లో మానసిక పరివర్తన

సంగారెడ్డి, ప్రభాతవార్త ప్రతినిధి: ఎంతో కష్టపడి చదువు పూర్తి చేసుకొని డీగ్రీలు, పీజీలు చేత బట్టుకొని నిరుద్యోగులు, ఉద్యోగాలు, ఉపాధి మార్గాల కోసం వెతుకులాడుతన్న రోజులివీ. నిరుద్యోగులు పెరగడం , ఉద్యోగాల భర్తీ అంతంత మాత్రంగానే ఉండి తప్పనిసరి పరిస్థితుల్లో ఏదో ఓ కంపెనీలో కార్మికులుగా పని చేసి జీవనం కొనసాగిస్తున్న ప్రస్తుత తరుణంలో మాన వత్వంతో జైలు అధికారుల ప్రోత్సహాంతో కంది జైలు లోని ఖైదీలు ఉపాది అవకాశాలను సునాయాసంగా పొందుతున్నారు. ఎప్పుడో ఒకప్పుడు క్షణికావేశంలో చేసిన తప్పిదానికి జైలు జీవితం గడపాల్సిన ఖైదీలు మానసికంగా కృంగిపోకుండా వారిని మళ్లీ నేర ప్రవృత్తి వైపు దృష్టి పోకుండా వారికి ఉపాది అవకాశాలను కలి ్పస్తున్నారు. ఇక్కడి జైలు అధికారులు, రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ వికె సింగ్ నూతన ఆలోచన విధానంతో రాష్ట్రంలోని ఖైదీలకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఇందులో బాగంగానే మొదటగా కంది మండలం కాశీపూర్ శివారులో ప్రభుత్వ స్థలంలో నూతనంగా ఖైదీల పెట్రోల్ బంక్ ,రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో ఫుడ్ కోర్టు (క్యాంటిన్) లను ఏర్పాటు చేశారు.'మై నేషన్ పెట్రోల్ బంక్, మై నేషన్ ఫుడ్ కోర్టు' పేరుతో నిర్వహించే వీటిని శిక్ష కాలం పూర్తి చేసుకున్న ఖైదులతో పాటు విడుదల కాబోతున్న ఖైదీలు వీటి నిర్వహణ భాద్యతలు చేపట్టారు.

ఖైదీల్లో మానసిక పరవర్తన

కంది మండలం కాశీపూర్ జైలు అధికారులు తీసుకుంటున్న చర్యల వల్ల ఇక్కడి ఖైదీల్లో మానసిక పరివర్తన కలుగుతుంది. ఉపాది అవకాశాలు లేక అవస్థలు పడకుండా జైలు అధికారులే పెట్రోల్ , బంక్‌లు పుడ్‌కోర్టు వంటివి ఏర్పాటు చేయడంతో ఖైదీలు ఉపాది అవకాశాలను పొందుతున్నారు. ఉపాది అవకాశాలు మెరుగు పడంతో వారిలో రాను రాను నేర ప్రవృత్తి తగ్గిపోయి భవిష్యత్ పురోగతిపై దృష్టి సారిస్తున్నారు.జైలు జీవితం గడిపి బయటకు వచ్చిన వారికి ఎవరైనా ఉద్యోగాలు ఇవ్వాలంటే కొంత వరకు వెనకడుగు వేస్తారనేది సర్వసాధారణం . ఇలాంటి పరిస్థితుల్లో తాము బయటకు వెళ్లి ఉద్యోగాలు ,ఉపాది కోసం వెతుకులాడకుండా జైలు అధికారుల సహకారంతో ఉపాది అవకాశాలు మెరుగు పర్చుకుంటున్నారు. వివిధ వృత్తులలో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాది అవకాశాలను కల్పిస్తుండడంతో ఖైదీలు భవిష్యత్తులో నేరాలకు పాల్పడే ఆలోచనలకు దూరమవుతారని జైలు అదికారులు భావిస్తున్నారు.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

ఇతర రాష్ట్రాలకు భిన్నంగా ఇక్కడి జైళ్లు ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ వికే సింగ్ సూచనల మేరకు కంది మండలం కాశీపూర్‌లోని జైలులో అధికారలు ఖైదీలకు అన్ని రకరాలుగా ఉపాది పోందేందుకు శిక్షణ ఇస్తున్నారు. ఒక వైపు ఖైదీలకు విద్యాభోదన కావించి వారిని విద్యావంతులుగా చేయడంతో పాటు సాంకేతిక పరమైన విద్యను సైతం వారికి అందుబాటులోకి తీసుకువచ్చారు.కాశీపూర్ ఖైదీలు వ డ్రంగి పనులతో పాఠశాలకు అవసరమయ్యే బెంచీలు, కుర్చీలు తయారు చేస్తుండగా, చేతి వృత్తులలో నైపుణ్యం ఉన్న వారితో మిగితా పనులలో శిక్షణ ఇచ్చి అవసరమైన సామాగ్రిని తయారు చేస్తున్నారు. జైళ్లోనే కాకుండా ప్రశాంత వాతావరణంలో బయట కూడా వారికి ఉపాది అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో పెట్రోల్ బంక్‌ల నిర్వహణ ,క్యాంటిన్ నిర్వహణ బాద్యతలను కూడా ఖైదీలకు అప్పగించడంతో ఇతర రాష్ట్రాలకు కంది మండలం కాశీపూర్‌లోని జైలు ఆదర్శంగా నిలుస్తుంది.

14న పెట్రోల్ బంక్

రాష్ట్రవ్యాప్తంగా జైళ్లలో శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలకు ఉపాది అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ వికే సింగ్ తీసుకున ్న వంద పెట్రోల్ బంకుల ఏర్పాటు చేసి మూడు వేల మంది ఖైదీలకు ఉపాది అవకాశాలు కల్పించడంలో భాగంగా కాశీపూర్‌లో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేశారు.
ఇప్పటి వరకు 13 పెట్రోల్ బంక్‌లు ఏర్పాటు చేయగా, కాశీపూర్ 14వ పెట్రోల్ బంక్‌గా రాష్ట్ర జైళ్ల శాఖ జీడీ వికే సింగ్ ప్రారంభించారు. అదే విధంగా రానున్న కాలంలో సంగారెడ్డి పాత బస్టాండ్ సమీపంలోకూడా ఒక పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేస్తునున్నట్లు జైలు శాఖ అధికారులు తెలిపారు.

క్యాంటిన్ రంగంలో..

పెట్రోల్ బంక్‌లను ఏర్పాటు చేసి ఖైదీలకు ఉపాది అవకాశాలను కల్పించడమే కాకుండా నూతనంగా క్యాంటిన్‌లను ఏర్పాటు చేసి తక్కువ ధరకే ప్రజలకు భోజన వసతి కల్పిస్తున్నారు. కందిలో జిల్లా రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో జైళ్ల శాఖ అధికారులు ప్రత్యేక పుడ్‌కోర్ట్ (క్యాంటిన్) ను ఏర్పాటు చేశారు. అందరికి అందుబాటులో ఉండే ధరలతో పాటు నాణ్యమైన రుచికరమైన అల్పాహారం, భోజనం ,బిర్యాని పంటకాలను ప్రత్యేకంగా తయారు చేయించి రవాణా శాఖ కార్యాలయానికి వచ్చే వారికి అందుబాటులో ఉంచుతున్నారు.

డిజి వికె సింగ్ చొరవతోనే..

రాష్ట్ర జైళ్ల శాఖ డిజి సింగ్ చొరవతోనే జైళ్ల నిర్వహణలో వినూతన ఆధ్యాయం ప్రారంభమైందని జైలు అధికారులు స్పష్టం చేస్తున్నారు. డిజి సింగ్ మొదటి జైళ్లు అంటే ప్రజలలో భయం పోగట్టడానికి ఫీల్ ఇన్ ది జైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఇందులో భాగంగా దేశంలో ఎక్కడ లేని విధంగా 500 రూపాయలతో ఒక రోజు జైలు జీవితం గడిపే విధంగా జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ఉన్న జైలును హెరిటెజ్ జైలుగా మార్చారు. ఈ విషయం ప్రసార మాధ్యాలు,సోషల్ మీడియాలో హల్ చల్ చేయడంతో దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారుస్తులు, డాక్టర్లు,ఇంజనీర్లు, ఇంజనీరింగ్, విద్యార్థులు ఒక రోజు జైలు జీవితం గడిపే వారి అనుభవాలను ఇతరులతో పంచుకున్నారు. ఇదిలా ఉండగా ఖైదీలతో పెట్రోల్ బంక్‌లు, క్యాంటిన్‌ల నిర్వహన కూడా అందరి మెప్పును పొందుతుండడనడంలో ఏ మాత్రం సందేహం లేదు.



జైలు ముఖ ద్వారం



నేషనల్ ఫుడ్ కోర్టు

బిజెపి ఆఫీసును ముట్టడించిన బిసి సంఘాల నేతలు


బిజెపి కార్యాలయాన్ని మంగళవారం బిసి సంఘాల నేతలు ముట్టడించిన దృశ్యం.

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: రాబోయే పార్లమెంటు ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని కేవలం రాజకీయ ప్రయోజనాలు, దురుద్దేశంతో లబ్దికోసమే ఇబిసిలకు రిజర్వేషన్ ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి కార్యాలయాన్ని మంగళవారం బిసి సంఘాల నేతలు ముట్టడించారు. ఇందులో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్, నీరడి భూపేష్, ప్రధాన కార్యదర్శి నందగోపాల్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ రావులకోర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. రిజర్వేషన్లు 60% పెంచుతామంటే చేతులు కట్టుకొని కూర్చోమని కేంద్ర ప్రభుతా ్వన్ని హెచ్చరించారు. బిసి వర్గాల నుండి ప్రధానిగా ఉన్న నరేంద్రమోడీ బిసిలకు రిజర్వేషన్లు పెంచామని అనేకమార్లు ఢిల్లీలో ఉద్యమాలు చేసిన ఇప్పటికి బిసి వర్గాలను మోసం చేస్తున్నారని వారు మండిపడ్డారు.

పత్తి కొనుగోలు కోసం రోడ్డుపై బైఠాయించిన రైతులు

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: రాష్ట్రంలో పత్తి కొనుగోళు ఒక ప్రహసనంగా తయారైంది. గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయాల్సిన సీసీఐ చేతులెత్తేస్తోంది. దీంతో కొనుగోళ్లు చేపట్టాలని రైతులు రోడ్లపై బైఠాయిస్తున్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోగా, పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినా వాటిని పట్టించుకోవడం లేదు. ఆశించినంత దిగుబడులు రాక పెట్టుబడులు రాని పరిస్థితుల్లో పండిన కాస్త పత్తిని కొనుగోలు చేయకుండా సీసీఐ అధికారులు రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈవిధంగానే రాష్ట్రంలోని వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట్ మండలంలోని సీసీఐ కొనుగోలు కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుండి రైతులు వాహనాల్లో పత్తిని తీసుకుని రాగా, అధికారులు కొనుగోళ్లు ప్రారంభించకుండా నిలిపివేశారు. దీంతో పొద్దున కేంద్రానికి వచ్చిన పత్తి రైతులు అధికారులను ఎంత బతిమిలాడినా పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆందోళనకు దిగారు. తేమ మిషన్ అందుబాటులో లేదని, దానికి తీసుకొచ్చిన తర్వాత కొనుగోళ్లు చేపడతామని చెప్పిన అధికారులు కొంత వరకూ పత్తిని కొనుగోలు చేసి మిగిలిన వాటిని తీసుకోకుండా నిలిపివేశారు. సీసీఐ కేంద్రానికి విక్రయించేందుకు పత్తిని తీసుకువచ్చిన రైతులకు అధికారులు తేమ శాతం పేరుతో కొర్రీలు పెడుతున్నారు. ఈనేపథ్యంలో కొద్ది రోజులుగా పత్తిని విక్రయించేందుకు రైతులు రాలేదు. రెండు మూడు రోజులుగా పత్తిని దళారులు తక్కువ ధరలకు కొనుగోలు చేయడంతో రైతులు గత్యంతరం లేక మళ్లీ సీసీఐ కేంద్రానికి తీసుకొచ్చారు. అక్కడ కూడా తేమ శాతం పేరుతో కొర్రీలు వేయడం, లేకుంటే కొనుగోలు చేయకపోవడంతో రైతుల్లో ఆగ్రహాలు వ్యక్తమయ్యాయి. కేంద్రానికి తీసుకువచ్చిన పత్తిని కొనుగోలు చేసే వరకూ ఇక్కడ నుండి వెళ్లేది లేదని వేములవాడ-కొనరావుపేట్ రహదారిపై బైఠాయించిన రైతులు అధికారుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే వారి సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

తెలుగు రాష్ట్రాల శకటాల ప్రదర్శన తిరస్కృతి మోడీ కుట్రే: టిడిపి

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త : రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగే పరేడ్‌లో తెలుగు రాష్ట్రాల నుంచి శకటాల ప్రదర్శనను తిరస్కరించడం మోడీ కుట్రలో భాగమేనని టిడిపి మండిపడింది. తెలుగు రాష్ట్రాల పట్ల గత నాలుగేళ్లుగా అనేక విషయాల్లో కేంద్రం వివక్ష కొనసాగుతుందని ఆపార్టీ సాంస్కృతిక విభాగం అద్యక్షులు పి. సాయిబాబా ఆరోపించారు. ఎన్టీఆర్‌భవన్‌లో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఏపి రాష్ట్రం సాధించిన ప్రగతిని చూసి ఓర్వలేకనే మోడీ ఏపిపై కక్షకట్టారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ సమైక్యతకు విరుద్దంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్రాల మధ్య సమైక్యస్ఫూర్తికి విఘాతంగా వ్యవహరిస్తూ దక్షిణాది అందులోనూ తెలుగు రాష్ట్రాల పట్ల తీవ్ర వివక్షత చూపిస్తున్నారని ఆయన విమర్శించారు.

తగ్గించిన బిసి రిజర్వేషన్లు తిరిగి పెంచాలి

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు

డా.కె.లక్ష్మణ్

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే తగ్గించిన బిసి రిజర్వేషన్లను తిరిగి పెంచాలని, కేంద్రం ఆమోదించే 10% రిజర్వేషన్లు పంచాయతీ ఎన్నికల నుండే అమలు చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా.కె. లక్ష ్మన్ డిమాండ్ చేశారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఓసి రిజర్వేషన్ ్లను ఎన్నికల స్టంట్ అని ఆరోపించే పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయాలని లక్ష్మన్ ప్రశ్నించారు. బిసిల్లో వర్గీకరణకు అంకురార్పణ చేసింది మోడీ ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు. 8 లక్షలలోపు వార్షిక ఆదాయం ఉన్న అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పి చేందుకు సాహసోపేత నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. యుపిఏ ప్రభుత్వం కమిషన్ నివేదికను బుట్టదాఖలు చేసిందని లక్ష్మన్ దుయ్యబట్టారు. కోర్టు తీర్పుతో ఇబ్బందులు రాకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ఆధారంగా బిల్లును ఆమోదిస్తుందని..పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు.

రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన

- దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వం
- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి

చిక్కడపల్లి, జనవరి 8, ప్రభాతవార్త: రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభ ్త్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ విమర్శించారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత బహుజన ప్రజాస్వామిక పాలన కొనసాగిస్తూ అగ్రకుల, కార్పొరేట్ వ్యాపారవర్గాలకు వత్తాసుపలుకుతూ, అణగారిన కులాల భవిష్యత్తును దెబ్బతీసే విధంగా చర్యలు ఉన్నాయన్నారు. రానున్న లోకసభ ఎన్నికల్లో ఈ పార్టీలకు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో పాటు దక్షిణాధి రాష్ట్రాలలో దళిత బహుజన పార్టీ తరపున లోకసభ ఎన్నికల్ల పోటీ చేస్తామని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్రంలో ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్ పార్టీ సాటిలైట్‌ద్వారా ఈవీఎం పరికరాలను టాంపరింగ్ చేసి గెలిచారని ఎద్దేవాచేశారు. టిఆర్ఎస్‌తో ఎన్నికల అధికారులు కుమ్మక్కై ప్రజలను మోసం చేశారన్నారు. ఈవీఎంల టాంపరింగ్ విషయంపై సుప్రీంకోర్టులో విచారణ జరిపితే టిఆర్ఎస్ బండారం బయటపడుతుందని అన్నారు. అగ్రవర్ణ పేద పేరుతో 10శాతం రిజర్వేషన్ల బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎస్సీ,ఎస్టీ చట్టాలను పటిష్టంగా అమలు చేయా లని, బాధిత దళితులకు రక్షణ కల్పించాలని, ఎస్సీ,ఎస్టీ ప్రణాళిక నిధుల దుర్వినియోగం కాకుండా చర్యలు చేపట్టాలని, బీసీలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే లోకసభ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ దేశంలోని మహారాష్ట్ర, ఒడిసా, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

దళిత బహుజన పార్టీ రాష్ట్ర కమిటీ ఏర్పాటు

దళిత బహుజన పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు వేదవ్రత్ ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎల్.బి.నగర్‌కు చెందిన చేపూరి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బోయిని విశ్వనాథ్(సికింద్రాబాద్), ఎం.రాజుతో పాటు మరో31 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్

నర్సాపూర్ చేరిన రోడ్డు ప్రమాద మృతదేహాలు

- అశ్రునయనాల మధ్య స్వగ్రామాల్లో అంత్యక్రియలు
- నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, మెదక్ ఎంపి, ఎమ్మెల్యేలు

నర్సాపూర్, జనవరి 8, ప్రభాతవార్త: తమిళనాడు రాష్ట్రంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దుర్ఘటనలో దుర్మరణం చెందిన రాష్ట్రంలోని మెదక్ జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన అయ్యప్పభక్తుల మృతదేహాలు మంగళవారం సాయంత్రం ఐదుగంటలకు ఇక్కడికి చేరుకున్నాయి. మృతదేహాల కోసం గత రెండు రోజులుగా ఎదురుచూస్తున్న మృతుల కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులు.శ్రేయోభిలాషులతోపాటు స్థానిక ప్రజలు మంగళవారం వారి కోసం ఎంతో ఆతృత కనిపించింది. సామాజిక మాధ్యమాల్లో మృతదేహాలను తరలిస్తున్న అంబులెన్స్‌ల రాక గురించి ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఈ సందర్భంగా మృతదేహాలను తీసుకురావడానికి వెళ్ళిన నర్సాపూర్ సిఐ సైదులు, మండల తహశీల్దారు భిక్షపతిలు కొన్ని గ్రూపుల్లో సమాచారం చేరవేశారు. ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన కుటుంబాలను ఆదుకోవడానికిగానూ ప్రభుత్వ సహాయం కోసం సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేస్తామని మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డిలు వెల్లడించారు. కాగా మృతదేహాలను జిల్లా కలెక్టర్ ధర్మారెడ్డి, సంయుక్త కలెక్టర్ నగేష్‌లు సైతం సందర్శించారు. వీరంతా అంబులెన్స్‌లు రాగానే భౌతికకాయాలపై పూలమాలలు వేసేందుకు తగిన సమయంలో లేకపోవడంతో వాహనాలపైనే వాటిని ఉంచి నివాళులర్పించారు. పది మంది దుర్మరణం చెందిన ఈ సంఘటనలో ఒక భౌతికకాయం పేట బషీరాబాద్ అంగడిపేటలో దింపగా మిగిలిన 9 భౌతికకాయాల్లో ఒకటి మెదక్ మండలం ముగ్ధుంపూర్‌నకు తరలించగా మిగిలిన 8 భౌతికకాయాలను ఖాజీపేట,మంతూర్,రెడ్డిపల్లి, చిన్నచింతకుంట గ్రామాలకు తరలించామని మండల తహశీల్దారు భిక్షపతి ప్రభాతవార్తకు వెల్లడించారు. క్షతగాత్రులను సైతం ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా వచ్చిన మృతదేహాలను సందర్శించే వీలులేకపోవడంతో అంబులెన్స్‌లపైనే పూలమాలలు ఉంచి జిల్లా కలెక్టర్ ధర్మారెడ్డి, సంయుక్త కలెక్టర్ నగేష్, మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, జడ్‌పిచైర్‌పర్సన్ రాజమణిమురళీయాదవ్ తదితరులు నివాళులర్పించారు. అనంతరం ప్రవీణ్‌గౌడ్ మృతదేహాన్ని మెదక్ మండలం మగ్ధుంపూర్ గ్రామానికి తరలించగా మిగిలిన మృతదేహాలను ఖాజీపేట, మంతూర్,రెడ్డిపల్లి, చిన్నచింతకుంట గ్రామాలకు తరలించారు. ఈ మేరకు వారి స్వగ్రామాల్లో కన్నీలువీడ్కోలు మధ్య అంత్యక్రియలు పూర్తయ్యాయి. మృతదేహాల తరలింపు చర ్యల్లో ఆర్డీఓ బి.వెంకటేశ్వర్లు, తహశీల్దారు భిక్షపతి, సిఐ సైదులు, ఎస్ఐ వెంకట్‌రాజాగౌడ్‌ల ఆధ్వర్యంలో పోలీసులు పాల్గొన్నారు.


నర్సాపూర్ చేరిన అయ్యప్పభక్తుల మృతదేహాల అంబులెన్స్


మృతదేహాల రాకకోసం ఎదురుచూస్తున్న జిల్లా కలెక్టర్ ధర్మారెడ్డి,ఎంపి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు.

జూన్ 26 నుంచి జూలై 3 వరకు అంతర్జాతీయ సీడ్ టెస్టింగ్ సమావేశాలు

- ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: అంతర్జాతీయ సీడ్ టెస్టింగ్ అసోసియేషన్ సమావేశాలను పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో జూన్ 26 నుంచి జైలై 3వ తేది వరకు హైదరాబాద్‌లోని హెచ్ఐసిసిలో జరిగే 32వ ఐఎస్‌టిఏ కాంగ్రెస్ సమావేశాల ముందస్తు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐఎస్‌టియు సెక్రటరీ జనరల్ డా.ఆడ్రెస్ వాస్, ఇక్రిసాట్ డైరక్టర్ జనరల్ పీటర్ కార్ బెర్రి, వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారధి, టూరిజం శాఖ కార్యదర్శి బి.వెంకటేశం, హైదరాబాద్ పోలీసు కమిషనర్ అంజనీకుమార్, అదనపు డి.జి.జితేందర్, వ్యవసాయ శాఖ కమిషనర్ రాహుల్‌బొజ్జ, రీజినల్ పాస్‌పోర్టు ఆఫీసర్ విష్ణువర్ధన్‌రెడ్డి, కేశవులు, సాంస్కృతిక శాఖ డైరక్టర్ మామిడి హరికృష్ణ, సమాచార శాఖ చీఫ్ ఇన్‌ఫర్ మేషన్ ఇంజనీర్ కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇంటర్ నేషనల్ సీడ్ ఎగ్జిబిషన్‌పై రూపొందించిన బ్రోచర్‌ను సిఎస్ విడుదల చేశారు.
జూన్ 26న ప్రారంభోత్సవ కార్యక్రమం 26వ తేది నుంచి 28 వరక సీడ్ సింపోజియం ఇంటర్‌నేషనల్ సీడ్ ఎగ్జిబిషన్, 28న విత్తన వ్యవసాయ దారుల సమావేశం, జూన్ 29 నుంచి జూలై వరకు ఎస్ఐటిఎ వార్షిక సమావేశాలు జరుగుతాయని, దాదాప 400 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని, వీరికి వసతి, భద్రత, రవాణా సదుపాయాలు కల్పించాన్నారు. విత్తన ప్రదర్శనలో ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి 200 మంది విత్తన కంపెనీలు పాల్గొంటాయని, కొత్త ఉత్పత్తులు, సీడ్ ప్రాసెసింగ్, ప్యాకింగ్ ఎక్విప్‌మెంట్స్, సీడ్ ట్రీట్‌మెంట్, నూతన టెక్నాలజీపై ఉంటుందన్నారు.

అడవులు, పర్యావరణ రక్షణే ధ్యేయంగా పనిచేయాలి

కలెక్టర్ నేతృత్వంలో అటవీ కమిటీ సమావేశం నిర్వహించాలి

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: అటవీ సంరక్షణ, హరితహారం విషయంలో ముఖ్యమంత్రి సూచనలను వంద శాతం అమలు చేయాలని, చెట్ల నరికివేత, కలప రవాణాపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని పోలీసుల సహకారంతో అవసమైతే పిడి యాక్ట్ కింద కేసులు పెటా ్టలని పిసిసిఎఫ్ పి.కె.ఝా అధికారులను ఆదేశించారు. మంగళవారం నుంచి అటవీ శాఖ వీడియో కాన్ఫరెన్సు సమావేశం నిర్వహించారు. అడవుల సంరక్షణ చర్యలపై సిఎం కెసిఆర్ సమీక్షలో ఇచ్చిన ఆదేశాలకు కొనసాగింపుగా ఈ సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్సులో పిసిసిఎఫ్ స్థాయి నుంచి అన్ని జిల్లాలకు చెందిన అటవీ సెక్షన్ అధికారి స్థాయి అధికారి వరకు పాల్గొన్నారు. అటవీ సంరక్షణ, హరితహారం విషయంలో ముఖ్యమంత్రి సూచనలను పాటించాలన్నారు. అన్ని ప్రాంతాల్లో అటవీ నేరగాళ్లు, స్మగ్లర్లను గుర్తించి, వారిపై నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు. అడవులు వాటిని కాపాడటం వల్ల జరిగే లాభాల గురించి ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేలా చెప్పే బాధ్యత కూడా అటవీ సిబ్బందిదే అన్నార. అడవులకు నష్టం చేస్తున్న నేరగాళ్ల సమాచారం చెప్పే బాధ్యత చట్ట ప్రకారం ప్రతి పౌరుడు, ప్రభుత్వ ఉద్యోగులపై

పొత్తులపై 'కూటమి'లో భిన్న స్వరాలు

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీ కాంగ్రెస్‌లో పొత్తుల వ్యవహారం మరోమారు తెరపైకి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన వ్యతిరేక ఫలితాల దృష్ట్యా ఏ పార్టీతోనూ పొత్తు లేకుండా ఒంటరిగానే ఎన్నికలకు వెళ్లాలని కొందరు సీనియర్లు అభిప్రాయపడుతుండగా మిత్రపక్షాలతో లాభమే జరుగుతుందని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో ప్రస్తుతం టీ కాంగ్రెస్‌లో పొత్తుకు అనుకూలం, వ్యతిరేక వర్గాలుగా విడిపోయే పరిస్థితి ఏర్పడింది. దాసోజు శ్రవణ్, జగ్గారెడ్డి వంటి పార్టీ సీనియర్ నేతలు లోక్‌సభ ఎన్నికలలోనూ మిత్రపక్షాలతో పొత్తులు కొనసాగించాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి పొత్తులతో ఎలాంటి సంబంధం లేదనీ, టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను సరైన విధంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో విఫలమైన కారణంగానే వ్యతిరేక ఫలితాలను చవిచూడాల్సి వచ్చిందని పేర్కొన్నారు. పార్టీకి చెందిన మరో సీనియర్ నేత, మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాత్రం లోక్‌సభ ఎన్నికలలో ప్రజల్లో పొత్తు పెట్టుకోకుండా కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేయాలని పేర్కొన్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో తన రాజకీ ఒకటి ఎగురని నేతలు కూడా చాలా మంది ఓటమి పాలయ్యారని, దీనికి పార్టీ ఒంటరిగా కాకుండా పొత్తుల పేరుతో ప్రజల్లోకి వెళ్లడమే కారణమని అభిప్రాయపడ్డారు. మరో మాజీ మంత్రి డీకే అరుణ సైతం తన నివాసంలో లంచ్ మీటింగ్ పేరుతో కాంగ్రెస్ సీనియర్లను ఆహ్వానించి రానున్న లోక్‌సభ ఎన్నికలలో పొత్తులతో లాభమా ? నష్టమా అనే అంశాలపై సీనియర్ నేతలతో చర్చలు జరిపారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సమయంలో భాగంగా టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజా కూటమిని లక్ష్యంగా చేసుకుని ప్రచారం నిర్వహించారు. ప్రజా కూటమికి అధికారం ఇస్తే తెలంగాణ టీడీపీ అధినేత చంద్రబాబు చేతుల్లోకి వెళ్లిపోతుందని, జరుగుతున్న అభివృద్ధి అంతా ఆగిపోతుందని ప్రజల్లో కూటమి పట్ల వ్యతిరేక భావం ఏర్పరచడంలో సఫలమయ్యారు. ఇదే తరహా ప్రచారాన్ని కేసీఆర్ మళ్లీ కొనసాగించవచ్చని, దీంతో కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుందన్న అభిప్రాయాన్ని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లడం తనకు మొదటి నుంచీ ఇష్టం లేదని, ఎన్నో సమావేశాల్లో పొత్తుల అంశాన్ని తాను వ్యతిరేకించానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేస్తున్నారు. వివరాల తన అభిప్రాయమే నిజమైందని, గత ఎన్నికల్లో ఎదురైన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని లోక్‌సభ ఎన్నికల్లో ఎలాంటి పొత్తులు లేకుండా సొంతంగానే వెళ్లాలని ఆమె స్పష్టం చేస్తున్నారు.కాగా, పొత్తులపై అసెంబ్లీ ఎన్నికలలో ప్రజా కూటమిలో ప్రధాన భాగస్వామిగా ఉన్న టీ టీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ విభిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలలో పొత్తులు కొనసాగింపు అంశానికి సంబంధించి కాంగ్రెస్ నేతలు ఎలాంటి అభిప్రాయాన్నయినా వ్యక్తం చేయవచ్చని, వారికి ఆ స్వేచ్ఛ ఉందని పేర్కొన్నారు. దీనిపై ప్రస్తుతం తాను ఏమీ మాట్లాడబోననీ, ఎన్నికల సమయంలోనే ఒక అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తే బాగుంటుందని వ్యాఖ్యానించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి సైతం వచ్చే ఎన్నికలలో పొత్తులు కొనసాగింపే అంశంపై భాగస్వామ్య పార్టీల మధ్య ఇంకా ఎలాంటి చర్చలు జరగలేదని చెబుతున్నారు. పొత్తులపై తమ పార్టీ పరంగా ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, ఒకవేళ పొత్తులు ఉన్నప్పటికీ సిపిఐ నల్లగొండ, ఖమ్మం లోక్‌సభ స్థానాల నుంచి తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని చెప్పడం కొసమెరుపు

ఓటర్ల జాబితా సవరణపై అఖిలపక్ష సమావేశం



మంగళవారం సచివాలయంలో అఖిల పక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎన్నికల ప్రధానాధికారి రజత్‌కుమార్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్,జనవరి8: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో ఎన్నికల ప్రధానాధికారి డాక్టర్ రజత్‌కుమార్ అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. దీనికి బిఎస్‌పి, బిజెపి, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఎన్‌సిపి, ఎంఐఎం,టిఆర్ఎస్,టిడిపి ప్రతినిధులు హాజరయ్యారు. జనవరి 1న ప్రకటించిన ఓటర్ల జాబితా సమ్మరిపై అభ్యంతరాలను స్వీకరించేందుకు ఈనెల 20న రాష్ట్ర వ్యాప్తంగా బూత్ లెవల్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటారని చెప్పారు. 18,19 ఏళ్ల నిండిన యువకులు ఓటు హక్కును పొందే విధంగా చైతన్య పరచాలని ఆయన రాజకీయ ప్రతినిధులను కోరారు. గ్రామ పంచాయతీ మొదటి విడుత ఎన్నికల తర్వాత ఓటర్ల చైతన్యం గురించి 23న అన్ని జిల్లాల్లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసు_న్నట్లు తెలిపారు.

పదవుల వేలంపాటపై ఇసి సీరియస్

ఏడాది జైలు శిక్ష.. పదవికి అనర్హత

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: గ్రామపంచాయితీలలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక విషయంలో వేలం పాటలు జరుగుతున్నాయని వచ్చిన సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకుంది. తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టంలోని సెక్షన్ 211(1) ప్రకారం ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ఐపిసి కింద కఠిన చర్యలు ఉంటాయని ఎన్నికల సంఘం ప్రస్తావించింది. ఈ మేరకు నిందితులకు యేడాది జైలు శిక్ష విధించడంతో పాటు వారు తిరిగి ఆరు సంవత్సరాల పాటు అర్హత కోల్పోతారు. ఎన్నికల ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఎన్నికైన ప్రతినిధులకు అనర్హులుగా ప్రకటిస్తారు. ఇలాంటి వేలం పాట ద్వారా, అక్రమాల ద్వారా వారి పట్ల జాగ్రత్తలు వహించాలని సమాచారం అందితే వెంటనే ఆయా సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేయాలని ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్‌లను, పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. వేలం పాటలు, ఇతర అక్రమ మార్గాల ద్వారా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రాథమిక సాక్షాదారులు ఉంటే అక్రమార్గాల ద్వారా ఏకగ్రీవం ఎన్నికైన పోస్టులను రద్దు చేసి వాటిని తిరిగి ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డుల గురించి మీడియాలో వస్తున సమాచారం మేరకు వాటిని పరిశీలించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని కూడా జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎలక్షన్ అథారిటీకి ఉత్తర్వులు జారీచేసింది. వేలం పాటలు నిర్వహించిన ప్రాంతాలలో అందుకు బాధ్యులైన వారిపై వారిని ప్రాసిక్యూట్ చేయాలని కూడా ఆదేశించారు. ఏకగ్రీవ ఎన్నికల విషయంలో పూర్తినిర్ధారణ తరువాతనే రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ప్రకటించాలని, పరిశీలకులు నుంచి క్లియరెన్స్ తీసుకోవాలని సూచించారు.

'ముద్ర అగ్రికల్చరల్ సొసైటీ సేవలు విస్తరించాలి'

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: చిన్న సన్నకారు రైతులకు, చిరు వ్యాపారులకు రుణాలు ఇస్తూ అతి తక్కువ కాలంలో అద్భుతమైన ప్రగతి సాధించి ముందుకుపోతున్న ముద్ర అగ్రికల్చర్ సహకర సొసైటీ సేవలు విస్తరించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మంగళవారం బర్కత్‌పురలోని ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీసేట్ కోఆపరేటివ్ సొసైటీ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ తిప్పినేని రామదాసప్పనాయుడు ఎమ్మెల్యేను ఘణంగా సత్కరించారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ ముద్రా సొసైటీకి గౌరవ సలహాదారుడుగా కొనసాగనున్నట్లు అధికారికంగా సంతకం చేసి ధృవీకరించారు. అనంతరం జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీసేట్ కోఆపరేటివ్ సొసైటీకి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సహాయసహకారాలు అందేలా సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సొసైటీ చైర్మన్ తిప్పినేని రామదాసప్పనాయుడు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో 200 బ్రాంచీలు ఏర్పాటు చేసి రైతులకు, చిరువ్యాపారులకు, స్వయం ఉపాధి కోసం సహాయసహకారాలు అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఆర్.సోములనాయక్, పి.ఎన్.ప్రసన్నకుమార్, వై.రాజారామ్, ఎస్.రామ్మోహన్,రిజనల్ మేనేజర్ జి.జ్యోతియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కెటిఆర్‌కు రూ.5 లక్షల విరాళం అందజేత

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త : టిఆంర్ఎస్ పార్టీ ఢిల్లీలో నిర్మించబోయే పార్టీ భవనానికి రంగారెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు వసిలి చంద్రశేఖరప్రసాద్ రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావుకు మంగళవారం ఈ 5 లక్షల చెక్కును అందించారు. చంద్రశేఖర్ వెంట శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ కూడా ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలన్నీ ఏకమై ఉద్యమించాలి

కవాడిగూడ, జనవరి 8, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు తిప్పికొట్టేందుకు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సార్విత్రిక సమ్మెలో భాగంగా కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఇందిరాపార్కు వద్ద మహాధర్నా జరిపారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్‌రావు, ఎఐటియుసి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు జనక్‌ప్రసాద్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా, హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్‌గౌడ్, టిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భరత్, ఐఎఫ్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోస్, పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.రెడ్డి, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ అధ్యక్షుడు వెంకటేష్, రైతు సంఘం నాయకులు పశ్యపద్మ తదితర సంఘాల నాయకులు మహాధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరే విధానాలతో కార్మిక, ఉద్యోగ రంగాలు పూర్తిగా కుంటుపడుతున్నాయని ఆరోపించారు.

పతంగుల పండుగ నిర్వహణపై సిఎస్ సమీక్ష

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: అంతర్జాతీయ పతంగుల పండుగ, అంతర్జాతీయ మిఠాయిల వేడుకల నిర్వహణను హైదరాబాద్ నగర ఖ్యాతి ఇనుమడించేలా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శి డా.ఎస్.కె.జోషి అధికారులను ఆదేశించారు. జనవరి 13 నుంచి 15వ తేది వరకు పరేడ్ గ్రౌండ్‌లో జరిగే నాలుగవ అంతర్జాతీయ పతంగుల పండగ, మిఠాయి పండగలపై మంగళవారం సచివాలయంలో ప్రధాన కార్యదర్శి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ జోషి మాట్లాడుతూ హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్ పెరిగే విధంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి రోజు మూడు లక్షల మంది సందర్శకులకు తగినట్లు ఏర్పాట్లు ఉండాలన్నారు. బారికేడింగ్, పరిశుభ్రత, ట్రాఫిక్, అగ్నిమాపక వ్యవస్థ, బందోబస్తు, మంచినీటి సరఫరా, వైద్యసేవలు అందివ్వాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా లే అవుట్‌ను రూపొందిచుకని పనులుచేపట్టాలన్నారు.

పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్,జనవరి8: రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులపై ముఖ్యమంత్రి కెసిఆర్ మంగళవారం సంతకం చేశారు. శ్రీనివాస్‌రెడ్డి సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మూడు సార్లు పనిచేశారు. ప్రస్తుతం టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. శ్రీనివాస్‌రెడ్డికి ప్రభుత్వ విప్ మల్లారాజేశ్వర్‌రెడ్డి, ఎంఎల్‌సి కర్నె ప్రభాకర్, ఎంఎల్‌ఏలు యాదయ్య, కోనేరు కోనప్ప, దివాకర్‌రావు, టిఎస్ఐఐసి చైర్మన్ బాలమల్లు, కల్వకుంట్ల వంశీదర్‌రావులు శుభాకాంక్షలు తెలిపారు.



ఫారెస్టు రేంజ్ అధికారి హాఫీజుద్దీన్ సస్పెన్షన్

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన నిర్మల్ జిల్లా ఫారెస్టు డిప్యూటీ రేంజ్ అధికారి హాఫీజుద్దిన్‌ను సస్పెండ్ చేశారు. డిసెంబరు 31న ఇచ్చోడకు చెందిన జి.ప్రకాష్ ఇంట్లో పది కిలోల దుప్పి మాంసాన్ని హాఫీజుద్దిన్ స్వాధీనం చేసుకున్నారు. అయితే దీనికి సంబంధించి వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద ఎలాంటి కేసు నమోదు చేయలేదు. నిందితున్ని అరెస్టులు చేయలేదు. పైగా ఇసుక అక్రమ రవాణాకు ఆయన సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నారు. ఈ మేరకు ఆదిలాబాద్ కంజర్వేటీవ్ ఆఫ్ ఫారెస్టు తగిన విచారణ తరువాత పెంబి డిప్యూటీ రేజంజ్ అధికారిగా పనిచేస్తున్న హాఫీజుద్దిన్‌ను సస్పెండ్ చేయడంతో పాటు వన్య ప్రాణులను వేటాడే విషయంలో సహకరించినందుకు క్రిమినల్ కేసు సైతం నమోదు చేశారు.

ప్రోటెంస్పీకర్‌తో అసెంబ్లీ కార్యదర్శి భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్,జనవరి8: ప్రొటెమ్ స్పీకర్‌గా ముస్లిం వర్గానికి చెందిన ముంతాజ్ అహ్మద్ ఖాన్ నియామకానికి సంబంధించి రాష్ట్ర గవర్నర్ నరసింహన్ మంగళవారంనాడు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయన స్పీకర్ హోదాలో ఉండి ఎమ్మెల్యేల చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తూ జీఓ నెం 4 విడుదల చేశారు. సభ్యులంతా అధికారికంగా స్పీకర్‌ను ఎంచుకునేంత వరకు ఆయన స్పీకర్ విధులు నిర్వహిస్తారు. ఆయన గవర్నర్ వద్ద శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశాక, తర్వాత ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుందని జీఓ నెం.5 ఉత్తర్వు జారీ చేశారు.

అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్‌లు రాజ్యాంగ విరుద్ధం

❑ జస్టిస్ ఈశ్వరయ్య

సైఫాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్‌లు కల్పిస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లు రాజ్యాంగ విరుద్ధమైనదని, ఏ విధంగా చూసినా ఈ బిల్లు చెల్లనేరదని, చివరకి సుప్రీంకోర్టులో కూడా నిలబదని ఆల్ ఇండియా ఓబిసి ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జస్టిస్ వి.ఈశ్వరయ్య హెచ్చరించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాలని, ప్రభుత్వం దిగి వచ్చేవరకు మరో స్వాతంత్ర్య పోరాటాన్ని నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. అఖిల భారత ఓబిసి సమాఖ్య, తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'అగ్రవర్ణాలకు రిజర్వేషన్‌లు-బిసిల భవిష్యత్తు కార్యాచరణ' అనే అంశంపై బిసి సంఘాల అత్యవసర విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాజ్యాంగంలో ఎక్కడ ఇబిసిలకు రిజర్వేషన్‌లు కల్పించాలని లేదని, నాలుగు శాతం ఉన్న అగ్రవర్ణాలకు పది శాతం రిజర్వేషన్‌లు కల్పించడం 56 శాతం ఉన్న బిసిలకు రిజర్వేషన్‌లు తక్కువగా కల్పించడం అన్యాయమన్నారు. కేవలం ఎన్నికల కోసమే కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాలకు రిజర్వేషన్‌ల బిల్లును తీసుకువస్తున్నదని ఆరోపించారు. అగ్రవర్ణాలలోని పేదలకు తాము వ్యతిరేకం కాదని, వారికి వివిధ సంక్షేమ పథకాలు కల్పించి ఆదుకోవాలని, అంతేగాని బిసిల పొట్టలు కొట్టరాదని ఆయన సూచించారు. బిసిలంతా ఐక్యంగా లేకపోవడం వల్లనే ప్రభుత్వాలు బిసిలపట్ల చిన్న చూపు చూస్తున్నాయని, రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా బిసిలంతా ఐక్యంగా ఉండాలని, బిసిలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రజలను చైతన్యపరచాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రసంగిస్తూ అగ్రవర్ణాలకు కేంద్రం కల్పించిన రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా బుధవారం నాడు తెలంగాణ, నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని బిసిలు జిల్లా, నియోజవర్గాలు, మండల కేంద్రాలలో నిరసన ప్రదర్శన నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ నెల 10వ తేదీన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని, ఈ కార్యక్రమానికి దేశంలోని 29 రాష్ట్రాలలో ఉన్న బిసిలు పాల్గొంటారని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని తగ్గించడంతో రాష్ట్ర వ్యాప్తంగా బిసిలు ఉద్యమాలు చేపడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాలకు రిజర్వేషన్‌లు కల్పించడం బిసిలకు అన్యాయం చేయడమేనని ధ్వజమెత్తారు. ఇబిసి పేరుమీద అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్‌లు కల్పించడం రాజ్యాంగంలో ఎక్కడ లేదని, రాజ్యాంగాన్ని రచించిన డా.బి.ఆర్.అంబేద్కర్ పొందుపరచలేదని, ఈ రిజర్వేషన్‌లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. 56 శాతం జనాభా ఉన్న బిసిలకు 27 శాతం రిజర్వేషన్‌లు కల్పించడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం బిసిలకు రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ బిసి సంఘాల నేతలు వి.జి.ఆర్.నారగోని, యు.సాంబశివరావు, ఎ.ఎల్.మల్లయ్య, ప్రొఫెసర్ తిరుమలి, దుర్గయ్యగౌడ్, పార్ధసారధి, నిరంజన్, అంబాల నారాయణగౌడ్, జంగా శ్రీనివాస్, వాడాల భాస్కర్, కనకాల దేవికారాణి, కుందారం గణేషాచారి, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.



బిసిలకు అభివాదం తెలుపుతున్న జస్టిస్ వి.ఈశ్వరయ్య, జాజుల శ్రీనివాస్‌గౌడ్, విజిఆర్ నారగోని తదితరలు

ఉద్యమంలో టిఎన్జీవోల పాత్ర చరిత్రాత్మకం: హారీష్‌రావు

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యోగుల సమస్యలను సిఎం కేసిఆర్ పరిష్కరిస్తారని మాజీ మంత్రి టి. హారీష్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో టిఎన్జీవోలు పాత్ర చారిత్రాత్మకమని కొనియాడారు. టీఎన్జీవోల డైరీని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో హరీష్‌రావు మాట్లాడుతూ చంద్రబాబు ఉద్యోగుల విభజన, ప్రభుత్వ రంగ సంస్థలు, హైకోర్టు విభజనను అడ్డుకున్నారని మండిపడ్డారు. అందుకే ఉద్యోగుల విషయంలో సమస్యలు తలెత్తాయన్నారు. కేంద్రంలో మనబలం ఉంటే సమస్యలు పరిష్కారం చేసుకో వచ్చునన్నారు. అందుకే 17 ఎంపీలు టిఆర్ఎస్‌నే గెలవాలని ఆయన కోరారు. ఉద్యమంలో ఆర్టీఏ కార్యాలయానికి లగడపాటి వస్తే.. ఉద్యోగులకు అండగ నిలబడ్డారని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా స్వామిగౌడ్‌పై దాడి కూడా జరిగిందన్నారు. ఉద్యమంలో ఉద్యోగులు పోలీస్ స్టేషన్‌లో ఉండేందుకు సిద్దపడ్డారన్నారు. టిఎన్జీవోలకు, తెలంగాణ ఉద్యమానికి అవినాభావ సంబంధం ఉందన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు తెలంగాణ పదాన్ని నిషేధిస్తే..తెలంగాణ ఎన్జీవోలుగా పేరు పెట్టుకున్నారని హరీష్‌రావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో గౌరవాధ్యక్షులు, బ్రూవరేజేఎస్ కార్పొరేషన్ చైర్మన్ దేవిప్రసాద్, నాయకులు కారెం రవీందర్‌రెడ్డి, ముజీబ్, రెఫల్, తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి టి. హారీష్‌రావు పుష్పగుచ్ఛం ఇస్తున్న దృశ్యం

పథకాలు అందించడంలో తహశీల్దార్లే కీలకం

రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌తివారీ

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: రెవెన్యూ విభాగంలో ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు అందించడంలో తహశీల్దార్ల పాత్ర కీలకమైందని ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారీ అన్నారు. క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాల అమలులోనూ, ప్రజలకు సేవలకు అందించడంలో వారి సేవలు అద్భుతమని పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి, అధ్యక్షుడు కె.గౌతం కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తివారీ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉద్యోగులకు, సిబ్బందికి, ఉన్నత స్థాయి అధికారులకు వారధిగా తహశీల్దార్లు పనిచేస్తున్నారని కొనియాడారు. తహశీల్దార్లు భవిష్యత్తులో మరింత బాధ్యతతో పనిచేస్తూ రెవెన్యూ శాఖకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌతం కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత ఏడాది ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు బంధు పథకం విజయవంతం కావడానికి తహశీల్దార్లు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశారని తెలిపారు. భూ రికార్డుల ప్రక్షాళన, రైతు బంధు పథకం అమలులో భాగంగా క్షేత్ర స్థాయిలో ఎన్నో సమస్యలు ఎదురైనప్పటికీ సంయమనంతో వ్యవహరించి ప్రభుత్వానికి సహకరించారని పేర్కొన్నారు. తహశీల్దార్లకు ప్రతీ రోజూ తమ వృత్తి నిర్వహణలో భాగంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వ పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో అందాలన్న లక్ష్యంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయనీ, వాటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



నేటి నుంచి జెఇఇ మెయిన్ పరీక్షలు

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త : దేశంలోని ఐఐటి, ఎన్ఐటిల్లో ప్రవేశాల కోసం మంగళవారం జేఈఈ మెయిన్-2 ఆన్‌లైన్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్షలకు దేశవ్యాప్తంగా సుమారు 9.65 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా..మన రాష్ట్రం నుంచి 80 వేలకు పైగా మంది పరీక్షలు రాయనున్నారు. హైదరాబాద్, నల్లగొండ, ఖమ్మం, వరంగల్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, కరీంగనర్ కేంద్రాల్లో ఈపరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే బిటెక్ కోర్సుల్లో ప్రవేశానికి జేఈఈ మెయిన్ పేపర్-2 రాయాల్సి ఉండగా బుధవారం నుంచి 12 వరకు నాలుగు రోజుల పాటు..రోజుకు రెండు విడతులగా ఆన్‌లైన్ పరీక్షలు రుగుతాయి. పేపర్-1 ఉదయం 9-30 గంటల నుంచి 12-30 గంటల వరకు, మళ్లీ మధ్యాహ్నం 2-30 గంటల నుంచి సాయంత్రం 5-30 గంటల వరకు రెండు దఫాలుగా నిర్వహిస్తారు.

కాగా దేశవ్యాప్తంగా జేఈఈ మెయిన్ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు 5 రోజుల పాటు జరగనుండగా మొదటి రోజు అర్కిటెక్చర్ కోర్సుల్లో ప్రవేశానికి మంగళవారం పేపర్-2 నిర్వహించారు. బుధవారం గణితం, ఆప్టిట్యూడ్ ప్రశ్నలను ఆన్‌లైన్ (కంప్యూటర్)లో నిర్వహిస్తారు. డ్రాయింగ్‌కు మాత్రం రాత (ఆన్‌లైన్) పరీక్ష ఉంటుంది. ఈ పరీక్షక దేశవ్యాప్తంగా సుమారు 1.50 లక్షల మంది దరఖాస్తు చేరినట్లు సమాచారం. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 20 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. పేపర్-2న ఉదయం 9-30 గంటలకు ప్రారంభమైంది. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలతోపాటు ఆధునిక ఎల్రక్టానిక్ పరికరాల ద్వారా అక్రమాలకు పాల్పడకుండా జామర్లు ఏర్పాట్లు చేశారు.

ఎఐసిసి ప్రధాన కార్యదర్శిగా ట్రాన్స్‌జెండర్

క్షహైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తొలి ట్రాన్స్‌జెండర్ అప్సరా రెడ్డిని ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ నియమించారు. ఈమేరకు మంగళవారం రాహుల్ గాంధీ తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా వెల్లడించారు.

సాయికృష్ణ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం: కెటిఆర్



కెటిఆర్‌ను కలుసుకున్న సాయి తల్లిదండ్రులు

❑ అమెరికా వెళ్లే ఖర్చులు భరిస్తాం
❑ అత్యవసర వీసాల కోసం కాన్సులేట్ జనరల్‌తో చర్చ

ప్రభాతవార్త ప్రతినిధి - వరంగల్: అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లి దుండగుల చేతిలో కాల్పులకు గురైన సాయికృష్ణ కుటుంబాన్ని అన్ని విధాల తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హామీ ఇచ్చారు. మానుకోట సాయికృష్ణ కుటుంబ సభ్యులు మంగళవారం రాజధానికి వెళ్లి కెటిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సహకారాన్ని అర్థించ డమేకాక సాయి కృష్ణకు మెరుగైన చికిత్స అందేలా చేయూత నందించాలని కోరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ప్రస్తుతం సాయికృష్ణ ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారని అయితే పలు శస్త్రచికిత్సలు అవసరమైనందు వల్ల తమ సహకారం అందిస్తామన్నారు.

సాయికృష్ణ తల్లిదండ్రులు అమెరికా వెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని ఈ మేరకు వారికి అత్యవసర వీసాలు అందించాల్సిందిగా హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ కేథరిన్‌హెడ్డాతో కెటిఆర్ ఫోన్‌లో మాట్లాడారు. అంతేకాకుండా ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చేసేందుకు వీలుగా ముఖ్యమంత్రి కార్యాలయ స్పెషల్ సెక్రెటరీ రాజశేఖర్‌రెడ్డితో కెటిఆర్ మాట్లాడారు.

అమెరికా వెళ్లేందుకు అవసరమైన ఆర్థికక సహాయం తక్షణం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మానుకోట ఎంపి సీతారాంనాయక్ కేంద్ర మంత్రి సుష్మస్వరాజ్‌ను కలుసుకుని మాట్లాడారని ఆయన వైద్యానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని కెటిఆర్ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కెటిఆర్ ఇచ్చిన హామీకి సాయికృష్ణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కెటిఆర్‌ను కలుసుకున్న వారిలో సాయికృష్ణ తండ్రి ఎల్లయ్య, తల్లి శైలజ, చెల్లె మౌనిక తదిరులు ఉన్నారు.



భారత్‌లోనే ఐపిఎల్

మార్చి 23న ప్రారంభం

త్వరలోనే షెడ్యూల్ విడుదల...





న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2019 సీజన్‌కి ముహూర్తం ఖరారైంది. ఐపిఎల్ 2019 భారత్‌లోనే నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఐపిఎల్ జరిగే సమయంలో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో భద్రతా కారణాల దృష్ట్యా ఐపి ఎల్‌ని విదేశాల్లో నిర్వహించనున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ వార్తలకు బీసీసీఐ బ్రేక్ వేసింది. బోర్డు మాత్రం ఐపిఎల్ 2019 సీజన్‌ను భారత్‌లోనే నిర్వహించాలని నిర్ణయించింది. ఎన్నికల కారణంగా గత ఏడాది కంటే ముందే లీగ్ ప్రారంభం కానుంది. కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.దీనిపై మంగళవారం బీసీసీఐ అధికారిక ప్రకటన చేసింది. ఐపిఎల్ వేదికల విషయమై చర్చించేందుకు సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిటీఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్ మంగళవారం న్యూ ఢిల్లీలో సమావేశం అయ్యారు.ఐపిఎల్ 2019 సీజన్‌ను ఎక్కడ నిర్వహించాలనే దానిపై మంగళ వారం బీసీసీఐ పాలకుల కమిటీ ఢిల్లీలో సమావేశ మైంది. ప్రాథమిక చర్చల అనంతరం జాతీయ, రాష్ట్ర ఏజెన్సీల అంచనా ప్రకారం 12న ఎడిషన్‌ను భారత్‌లోనే నిర్వహించాలని నిర్ణయించారని బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది.

మార్చి 23నుంచి సీజన్ ప్రారంభం...

మార్చి 23, 2019 సీజన్ ప్రారంభమవుతుంది. బోర్డు అధికారులతో సమావేశమైన తర్వాత పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే విడుదల చేస్తాం. ఐపిఎల్ 2019 షెడ్యూల్‌ను ప్రకటించడానికి ముందు స్టేక్ హోల్డర్స్‌తో బీసీసీఐ పాలకుల కమిటీ సమావేశం కానుందని బీసీసీఐ అందులో పేర్కొంది. గత సీజన్‌ను ఏప్రిల్ 7 నుంచి ప్రారంభించగా. ఈసారి అంతకుముందే ఐపిఎల్ ప్రారంభం కానుంది. ఐపి ఎల్ 2019 సీజన్ మ్యాచ్‌లు జరిగే సమయంలో ఎన్నికలుకూడా జరగనుండటంతో...భద్రతా ఏర్పాట్లు చేయలేమనిఇప్పటికే నిర్వాహకులకి అధికారులు తేల్చి చెప్పేశారు. టోర్నీలోని 8 ఫ్రాంఛైజీలు...భారత్ వెలుపల మ్యాచ్‌లు నిర్వహిస్తే భారీగా ఆదాయం కోల్పోవాల్సి వస్తుందని ఆ నిర్ణయం విముఖత వ్యక్తం చేశాయి. దీనిని పరిగణనలోకి తీసుకున్న బోర్డు ఐపిఎల్ 2019 సీజన్‌ను భారత్‌లోనే నిర్వహించాలని నిర్ణయించింది.

కోహ్లీసేనకు పాక్ ప్రధాని శుభాకాంక్షలు



లాహోర్: ఆసీస్ గడ్డపై చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్న టీమిండియాకు ప్రశంసల వర్షం కొనసాగుతూనే ఉంది. తాజాగా టీమిండియాకు పాకిస్తాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు ఏ ఆసియా జట్టుకు సాధ్యం కాని రికార్డును సాదించిందని ట్విట్టర్ వేదికగా పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కోహ్లీసేనకు అభినందనలు తెలిపారు. ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ గెలిచిన తొలి ఆసియా జట్టుగా నిలిచిన కోహ్లీ, భారత జట్టుకు శుభాకాంక్షలని ఇమ్రాన్ ట్వీట్ చేశారు.

ఆస్ట్రేలియాకు పయనమైన ధోని, రోహిత్, జాదవ్...





న్యూఢిల్లీ: ఆసీస్ గడ్డపై తొలిసారి టెస్టు సిరీస్‌ని గెలుచుకుని చరిత్ర సృష్టించిన టీమిండియా మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో భారత క్రికెటర్లు మహేంద్రసింగ్ ధోని, రోహిత్ శర్మ, కేదార్ జాదవ్, ఖలీల్ అహ్మద్ ఆస్ట్రేలియాకు పయనమయ్యారు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య తొలి వన్డే జనవరి 12న సిడ్నీ వేదికగా జరగనుంది. దీంతో మూడు వన్డేల సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో వీరు సభ్యులుగా ఉన్నారు. ఈ క్రమంలో వీరు విమానం ఎక్కిన తర్వాత తీసుకున్న సెల్ఫీని కేదార్ జాదవ్ సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకున్నాడు. నిజానికి రోహిత్ శర్మ టెస్టు జట్టులో సభ్యుడిగా ఉన్నప్పటికీ కుమార్తె పుట్టడంతో సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్టుకు దూరమైన సంగతి తెలిసిందే. ఆసీస్‌తో జరిగిన నాలుగు టెస్టుల సిరీస్‌ను భారత్ 2-1తో కైవసం చేసుకోగా...అంతకుముందు ఇరు జట్ల మధ్య జరిగిన టీ20 సిరీస్ సమం అయింది. ఆసీస్‌తో మూడు వన్డేల సిరీస్ అనంతరం కోహ్లీసేన న్యూజిలాండ్ పర్యటనకు బయిల్దేరనుంది. న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా టీమిండియా ఐదు వన్డేలు, మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. ఆస్ట్రేలియాతో జరగబోయే వన్డే మ్యాచ్‌లు, న్యూజిలాండ్ పర్యటనలో బుమ్రా ఆడట్లేదని బీసీసీఐ ప్రకటించింది. అతడి స్థానంలో హైదరాబాద్ కుర్రాడు మహ్మద్ సిరాజ్‌కు అవకాశం కల్పించింది. తర్వాత సిరీస్‌లను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం బుమ్రాకు విశ్రాంతి ఇవ్వడమే మంచిదని భావించాం. ఆస్ట్రేలియాతో వన్డే మ్యాచ్‌లు, న్యూజిలాండ్ పర్యటనలో బుమ్రా స్థానంలో మహ్మద్ సిరాజ్ ఆడతాడని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. తాజా టెస్టుల్లో బుమ్రా అద్భుత ప్రదర్శన చేసిన విషయం తెలిసిందే. కేవలం 12నెలల క్రితమే టెస్టుల్లో అరంగేట్రం చేసిన బుమ్రా.....ప్రస్తుతం కీలక పేసర్‌గా మారిపోయాడు. ఆసీస్‌తో జరిగిన నాలుగు టెస్టుల సిరీస్‌లో 21 వికెట్లు తీయడం విశేషం. జనవరి 12 నుంచి భారత్-ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఈసిరీస్ అనంతరం ఐదు వన్డేలు, మూడు టీ20లు ఆడేందుకు టీమిండియా న్యూజిలాండ్ బయిల్దేరుతుంది. జనవరి 23నుంచి న్యూజిలాండ్ సిరీస్ ప్రారంభం కానుంది.

మూడు వన్డేల సిరీస్‌కు భారత్ జట్టు..

విరాట్ కోహ్లీ (కెప్టెన్), రోహిత్ శర్మ, కెఎల్ రాహుల్, శిఖర్ ధావన్, అంబటి రాయుడు, దినేశ్ కార్తీక్, కేదార్ జాదవ్, మహేంద్రసింగ్ ధోని, హార్థిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చాహల్, రవీంద్ర జడేజా, భువనేశ్వర్ కుమార్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ, ఖలీల్ అహ్మద్.

నిజమైన కుంబ్లే జోస్యం...



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగు టెస్టుల సిరీస్‌ని టీమిండియా 2-1తో కైవసం చేసుకుని సరికొత్త చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ విజయంతో ఆస్ట్రేలియా గడ్డపై 72ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. 1947నుంచి ఆస్ట్రేలియా పర్యటనకి 12సార్లు వెళ్లిన భారత జట్టు...అక్కడ టెస్టు సిరీస్ గెలవడం మాత్రం ఇదే తొలిసారి. గతంలో 1980-81, 1985-86, 2003-04 పర్యటనల్లో భారత్ టెస్టు సిరీస్‌ను డ్రా చేసుకోగలిగింది. కానీ, విజయం మాత్రం సాధించలేదు. ఈ సిరీస్‌కు ముందు పలువురు మాజీ క్రికెటర్లు ఆసీస్ గడ్డపై భారత్ విజయం సాధిస్తుందని అంచనా వేశారు. టీమిండియా మాజీ కోచ్ అనిల్ కుంబ్లే మాత్రం 2-1తేడాతో గెలుస్తుందని జోస్యం చెప్పిన సంగతి తెలిసిందే. సిరీస్ ప్రారంభానికి ముందే ఓ క్రికెట్ వెబ్‌సైట్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో కుంబ్లే ఈ విషయాన్ని స్పష్టం చేశారు. అయితే, నాలుగు టెస్టు మ్యాచ్‌ల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ విషయంలో చివరకు కుంబ్లే అంచనానే నిజమైంది. ఏ మ్యాచ్ అయినా డ్రాగా ముగిసే అవకాశం ఉందా...? అన్న ప్రశ్నకు కూడా కుంబ్లే సరిగ్గా బదులిచ్చారు. వర్షం కారణంగా ఒక టెస్టు డ్రా కావొచ్చంట కుంబ్లే అంచనా వేశారు. ఆయన అంచనాలకు తగ్గట్టుగానే ఈ సిరీస్‌లో చివరిదైన సిడ్నీ టెస్టు వర్షం కారణంగా డ్రాగా ముగిసింది. దీంతో ఈ సిరీస్‌ను 2-1తేడాతో కోహ్లీసేన సొంతం చేసుకుని చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.

రన్నరప్‌గా నిలిచిన ఉస్మానియా మహిళల జట్టు...

హైదరాబాద్: ఆలిండియా ఇంటర్ జోనల్ టెన్నిస్ టోర్నీలో ఉస్మానియా వర్సిటీ మహిళ జట్టు రన్నరప్‌గా నిలిచింది. కర్ణాటకలోని మణిపాల్ యూనివర్సిటీలో జరిగిన ఈ టోర్నీలో 16 యూనివర్సిటీ జట్లు టైటిల్ కోసం తలపడగా గుజరాత్ జట్టు విజేతగా నిలిచింది. శ్రావ్య శివాని, శ్రీయ, సాయిదేదీప్య, అనూష కొండవీటి సభ్యులుగా ఉన్న ఉస్మానియా జట్టు ఫైనల్లో 1-2తో గుజరాత్ వర్సిటీ చేతిలో ఓటమి పాలైంది. తొలి సింగిల్స్‌లో శ్రావ్య శివాని (ఓయూ) 6-7, 4-6తో వైదేహి (గుజరాత్ యూనివర్సిటీ)చేతిలో ఓడిపోయింది.

ఆస్ట్రేలియాకు ఓపికేది...?: సైమన్ కటిచ్...



సిడ్నీ: ఆస్ట్రేలియా గడ్డపై టెస్టు సిరీస్‌లో భారత బౌలర్లు సహనంతో బౌలింగ్ చేశారని ఆసీస్ మాజీ క్రికెటర్ సైమన్ కటిచ్ ప్రశంసించాడు. ఆస్ట్రేలియాతో సోమవారం ముగిసిన నాలుగు టెస్టుల సిరీస్‌ని 2-1తో చేజిక్కించుకున్న భారత్...72ఏళ్లలో తొలిసారి ఆ గడ్డపై సిరీస్ గెలిచిన తొలి ఆసియా జట్టుగా అవతరించింది. అయితే....సిరీస్‌లో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ఓపికతో క్రీజులో నిలవలేకపోయారని విమర్శించిన కటిచ్....వారిని ఒత్తిడిలోకి నెట్టడంలో భారత బౌలర్లు సఫలమయ్యారని చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా గడ్డపై గతంలో భారత బౌలర్లు ఎవరూ ఈ తరహాలో టెస్టుల్లో రాణించలేదు. ముఖ్యంగా....ఫాస్ట్ బౌలర్లు అత్యద్భుతంగా బౌలింగ్ చేస్తూ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌ని పూర్తిగా ఒత్తిడిలోకి నెట్టేశారు. పిచ్ నుంచి పేస్ రాబడుతూనే, బంతిని రెండువైపులా స్వింగ్ చేశారు. దీంతో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ కనీసం క్రీజులో కూడా నిలవలేకపోయారు. ఇంకా చెప్పాలంటే వికెట్లు పడుతున్నా దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించారు తప్ప...ఓపికగా క్రీజులో నిలవాలనే ఆలోచనే వారికి లేకపోయింది. మరోవైపు ఆస్ట్రేలియా బౌలర్లు కూడా సొంతగడ్డపై తేలిపోయారని కటిచ్ వెల్లడించాడు. భారత్ తరుపున టెస్టు సిరీస్‌లో మొత్తం ఐదు శతకాలు నమోదవగా...ఆస్ట్రేలియా ఒక్క సెంచరీ కూడా సాధించలేకపోయింది. పుజారా మూడు, కోహ్లీ, రిషబ్‌పంత్ తలో శతకం బాదారు. మరోవైపు జస్‌ప్రీత్ బుమ్రా 21 వికెట్లు పడగొడితే...మిచెల్ స్టార్క్ తీసిన వికెట్లు 13 మాత్రమే.


ధోనీని వెనక్కినెట్టిన పంత్....



దుబాయ్: ఆసీస్‌తో జరిగిన చివరి టెస్టులో శతకం సాధించి ఆస్ట్రేలియాలో ఆ ఘనత సాధించిన తొలి టీమిండియా వికెట్ కీపర్‌గా రికార్డు సృష్టించిన రిషబ్ పంత్...తాజాగా అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) టెస్టు ర్యాంకింగ్స్‌లో సైతం అరుదైన ఘనతను అందుకున్నాడు. ఒక్కసాఇగా 21 స్థానాలు ఎగబాకి 17వ స్థానంలో నిలిచాడు. రిషబ్ ఫంత్ 673రేటింగ్ పాయింట్లతో తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకున్నాడు. ఫలితంగా భారత్ తరుపున బెస్ట్ ర్యాంక్ సాధించిన స్పెషలిస్ట్ వికెట్ కీపర్ల జాబితాలో ఫరూఖ్ ఇంజనీర్ సరసన నిలిచాడు. 1973, జనవరిలో పరూఖ్ ఇంజనీర్ 17 ర్యాంకును సాదించగా, ఇప్పుడు అతని సరసన పంత్ చేరాడు. కాగా, ఈ క్రమంలోనే ఎంఎస్ ధోని అత్యుత్తమ టెస్టు ర్యాంకును పంత్ బ్రేక్ చేశాడు. ధోని టెస్టు కెరీర్‌లో 19వ ర్యాంకే అత్యుత్తమ ర్యాంక్ కాగా, ధోని టెస్టు కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్ పాయింట్లు 662గా ఉంది. ఇక టెస్టు నంబర్‌వన్ ర్యాంకింగ్‌ను విరాట్ కోహ్లీ నిలబెట్టుకున్నాడు. ఆసీస్‌తో జరిగిన సిరీస్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన పుజారా మూడో స్థానాన్ని ఆక్రమించాడు. మరోకవైపు రవీంద్ర జడేజా, మయాంక్ అగర్వాల్ కూడా బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో తమ స్థానాలను మెరుగుపరుచుకున్నాడు. ఆరు స్థానాలు ఎగబాకిన భారత ఆల్‌రౌండర్ జడేజా 57వ స్థానంలో నిలవగా, మయాంక్ ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని 62వ స్థానంలో నిలిచాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో పలువురు టీమిండియా బౌలర్లు తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు. కుల్దీప్ యాదవ్ ఏడు స్థానాలు ఎగబాకి 45వ స్థానంలో నిలవగా, బుమ్రా 16, షమీ 22వ స్థానాల్లో నిలిచారు.

సచిన్, కోహ్లీని దాటేసిన రాస్ టేలర్...

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ రాస్ టేలర్ వన్డేల్లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. భీకర ఫామ్‌లో ఉన్న టేలర్ శ్రీలంకతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో ఆఖరి వన్డేలో 137 పరుగులతో శతకం సాధించాడు. దీంతో వన్డేల్లో 20 సెంచరీలు చేసిన తొలి న్యూజిలాండ్ ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. ఓ విషయంలో భారత్ ఆటగాళ్ల సచిన్, విరాట్ కోహ్లీలను సైతం దాటేశాడు. వన్డేల్లో వరుసగా ఆరుసార్లు 50 స్కోర్లు చేసిన ఆటగాడిగా టేలర్ నిలిచాడు. గత ఆరు వన్డేల్లో 181, 80, 89, 54, 90, 137 స్కోర్లను టేలర్ సాధించాడు. సచిన్, కోహ్లీ వన్డేల్లో వరుసగా ఐదుసార్లు 50+పరుగులు చేశారు. కోహ్లీ 2012లో వరుసగా ఐదు వన్డేల్లో 133, 108(శ్రీలంక), 66(బంగ్లాదేశ్), 183(పాకిస్తాన్), 106(శ్రీలంక) స్కోర్లు సాధించాడు. టేలర్ ఇప్పుడు వీరిద్దరిని దాటేసి తన దేశానికి చెందిన కేన్ విలియమ్‌సన్ సరసన చేరాడు. ఈ విషయంలో పాక్ మాజీ దిగ్గజ ఆటగాడు జావేద్ మియందాద్ అగ్రస్థానంలో ఉన్నాడు.



'తప్పు'లో కాలేసిన ప్రీతీజింటా...

ముంబయి: ఆస్ట్రేలియాలో తొలిసారి టెస్టు సిరీస్‌ను సాధించిన భారత క్రికెట్ జట్టును అభినందించే క్రమంలో బాలీవుడ్ నటి, ఐపిఎల్ ఫ్రాంఛైజీ కింగ్స్ ఎలెవన్ పంజాబ్ సహ యజమాని ప్రీతి జింటా 'తప్పు'లో కాలేశారు. టెస్టు సిరీస్ విజయం అని అనకుండా టెస్టు మ్యాచ్ విజయం సాధించిన టీమిండియాకు అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. ఆస్ట్రేలియాపై టెస్టు మ్యాచ్' నెగ్గిన బాయ్స్ ఇన్ బ్లూకు అభినందనలు. టీమిండియా విజయంలో ఛతేశ్వర్ పుజారా కీలక పాత్ర పోషించాడని ట్వీట్ చేసింది. దీనిపై నెటిజన్ల ఆగ్రహానికి గురయ్యారు ప్రీతిజింటా. అలాగే, 'బాయ్స్ ఇన్ బ్లూ' అని వాడటంపైనా మండిపడ్డారు. టీమిండియా ఆటగాళ్లు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మాత్రమే బ్లూ జెర్సీ ధరిస్తారని అది కూడా తెలియదా..? అని ఎద్దేవా చేశారు. సగం తెలివి చాలా ప్రమాదకరమని దుమ్మెత్తిపోశారు. నెటిజన్ల కామెంట్లతో ఉక్కిరిబిక్కిరయిన ప్రీతి తన ట్వీట్‌ను డిలీట్ చేశారు.

కోహ్లీసేనకు బిసిసిఐ నజరానా...



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా గడ్డమీద తొలి టెస్టు సిరీస్ గెలిచిన టీమిండియాకు బిసిసిఐ నజరానా ప్రకటించింది. జట్టు సభ్యులకు ఒక్కొక్కరికి రూ.15లక్షల చొప్పున నగదు బహుమానం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఆటగాళ్లు అందుకోబోయే బోనస్ మ్యాచ్ ఫీజుకి సమానం. రిజర్వ్ ఆటగాళ్లకు రూ.7.5లక్షల నజరానా అందించనున్నట్లు తెలిపింది. ఆటగాళ్లతో పాటు కోచ్‌లకు కూడా ప్రోత్సాహకాన్ని బిసిసిఐ ప్రకటించింది. కోచ్‌లకు రూ.25లక్షల చొప్పున నగదు బహుమానం అందించనున్నట్లు తెలిపింది. సపోర్టింగ్ స్టాఫ్‌కు వేతనంతో సమానమైన నజరానా అందజేయనున్నట్లు కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్ స్పష్టం చేసింది. గతంలో బిసిసిఐ మహిళా, అండర్ 19 జట్లకు కూడా నజరానా ప్రకటించింది. 2017 ప్రపంచకప్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన భారత మహిళల జట్టుకు ఒక్కో క్రీడాకారిణికి రూ.50లక్షల చొప్పున బిసిసిఐ నగదు రివార్డు అందజేసింది. అండర్-19 ప్రపంచకప్ గెలిచిన కుర్రాళ్ల జట్టుకు కూడా బిసిసిఐ గతంలో బహుమానం ప్రకటించింది. ఒక్కో ఆటగాడికి రూ.30లక్షలు ప్రకటించిన బిసిసిఐ....ప్రధాన కోచ్ అయిన ద్రవిడ్‌కు రూ.50లక్షలు, సహాయక సిబ్బందికి రూ.20లక్షల చొప్పున నజరానా ప్రకటించింది. తనకంటే సిబ్బందికి తక్కువ రివార్డు ప్రకటించడం పట్ల ద్రవిడ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. తనకొచ్చే రివార్డు తగ్గించాలని కోరాడు. దీంతో అందరికీ సమానంగా రూ.25లక్షల చొప్పున నజరానా అందజేసింది.

ఆనందంతో కన్నీళ్లొచ్చాయి: గవాస్కర్



ముంబయి: ఆసీస్ గడ్డపై చరిత్రాత్మక టెస్టు సిరీస్‌ను చేజిక్కించుకున్న అనంతరం టీమిండియా నిర్డోన్నలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని అందుకోవడం చూసి ఆనందంతో తనకు కన్నీళ్లొచ్చాయని మాజీ క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అన్నారు. క్రికెట్ ఆస్ట్రేలియా నిర్వాహకుల తప్పిదం కారణంగా ఆయన ట్రోఫీ బహుకరణ కార్యక్రమానికి హాజరుకాలేకపోయాడు. ఆస్ట్రేలియాలో భారత్ 2-1తేడాతో తొలిసారి చారిత్రక సిరీస్ విజయాన్ని సొంతం చేసుకుంది. చాలా గర్వంగా ఉంది. ఈ చారిత్రక సన్నివేశాన్ని చూసిన తర్వాత ఆనందంతో నా కళ్లు చెమర్చాయి. ఇదొక గొప్ప రోజు కాబట్టి నేను అక్కడ ఉండి ట్రోఫీని అందిస్తే ఇంకా అద్భుతంగా ఉండేది. వారి గెలుపు ట్రోఫీని అందుకోవడాన్ని చూడటం నిజంగా మధురానుభూతి అని గవాస్కర్ మీడియాతో తన సంతోషాన్ని పంచుకున్నారు. అలెన్ బోర్డర్, సునీల్ గవాస్కర్ పేర్లమీద ఏర్పాటు చేసిన ఈ ట్రోఫీ ప్రెజెంటేషన్ కార్యక్రమానికి ప్రతిసారి గవాస్కర్ హాజరవుతారు. అయితే సిడ్నీలో జరిగిన చరిత్రాత్మక ఈవెంట్‌కు మాత్రం ఆయన మిస్సయ్యారు. అక్కడికి వెళ్లలేకపోవడంపై మాజీ కెప్టెన్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

అహ్మదాబాద్‌లో సిద్ధమవుతోన్న ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం...



అహ్మదాబాద్: ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సిద్ధమవుతోంది. లక్షమంది కూర్చొనే సామర్థ్యంతో అహ్మదాబాద్‌లోని మొతేరాలో ఈ స్టేడియాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈ స్టేడియం ఫోటోలను గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పరిమల్ సత్వాని ట్వీట్ చేశారు. ఇది గుజరాత్ క్రికెట్ బోర్డు డ్రీమ్ ప్రాజెక్టు అని ట్వీట్‌లో పేర్కొన్నాడు. ఈ స్టేడియం పూర్తయితే, దేశానికే తలమానికంగా నిలుస్తుందని చెప్పారు. కాగా, ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ క్రికెట్ స్టేడియం ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్దది. మొతేరాలోని స్టేడియం నిర్మాణం పూర్తయితే మెల్‌బోర్న్ పేరిట ఉన్న రికార్డు చెరిగిపోనుంది.

మొతేరా స్టేడియం విశేషాలు...

- స్టేడియం నిర్మాణానికి 2018 జనవరిలో శంకుస్థాపన జరిగింది.
- ఈ ప్రాజెక్టు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచన. గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేడియం నిర్మాణం పూర్తవుతోంది.
- ఈ స్టేడియాన్ని ప్రముఖ ఆర్కిటెక్చర్ సంస్థ పాపులస్ డిజైన్ చేసింది. నిర్మాణ బాధ్యతలను ఎల్ అండ్ టి సంస్థ చేజిక్కించుకుంది.
- ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద స్టేడియంగా ఉన్న మెల్‌బోర్న్ క్రికెట్ స్టేడియంను కూడా పాపులస్ సంస్థే డిజైన్ చేసింది.
- మొత్తం 63ఎకరాల స్థలంలో నిర్మిస్తోన్న ఈ స్టేడియంలో ఒకేసారి 1.10లక్షల మంది కూర్చోవచ్చు. మెల్‌బోర్న్ స్టేడియం కెపాసిటీ 90వేలు.
- స్టేడియం నిర్మాణానికి అయ్యే ఖర్చు రూ.700కోట్లు.
- స్టేడియంలో మొత్తం నాలుగు డ్రెస్సింగ్ రూమ్‌లు ఉంటాయి. 50 గదులతో క్లబ్ హౌస్ ఉంటుంది. 76కార్పోరేట్ బాక్సులు, పెద్ద స్విమ్మింగ్ పూల్ ఉంటాయి.
- స్టేడియంలో మూడువేల కార్లు, పదివేల మోటార్ సైకిళ్ల పార్కింగ్ చేసుకునే సామర్థ్యం ఉంటుంది.